అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

ఆదివారం 13-8-2023

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 9 | సంచిక : 224 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | www.navatelangana.com | 16 పేజీలు + సోపతి (వెబ్‌లో) | వెల : 8.00

చర్చలు స్వల్పం..బిల్లులు అధికం

ఆమోదించుకున్న కేంద్రం


(ఫైల్)

న్యూఢిల్లీ : లోక్‌సభ వర్షాకాల సమావేశాలు శుక్రవారం ముగిశాయి. ఢిల్లీ సర్వీసులు, డేటా ప్రొటెక్షన్ వంటి వివాదాస్పద బిల్లులు సహా మొత్తం 22 బిల్లులను ఆమోదించారు. అయితే వీటిలో పది బిల్లులపై కనీసం గంట చొప్పున కూడా చర్చ జరగకపోవడం గమనార్హం. కొన్ని బిల్లులను నిమిషాల వ్యవధిలోనే ఆమోదించేశారు. ఢిల్లీ ...9లో

"తిరగబడదాం... తరిమికొడదాం"

బీఆర్ఎస్ వైఫల్యాలపై కాంగ్రెస్ నినాదాస్త్రం

- బీజేపీ, బీఆర్ఎస్‌లపై ప్రజాచార్జిషీట్
- నెల రోజుల ప్రచార కార్యాచరణ
- ప్రచార పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణబ్యూరో–హైదరాబాద్

బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలపై కాంగ్రెస్ పార్టీ లాంఛనంగా ప్రజాకోర్టును ప్రారంభించింది. తొమ్మిదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రభుత్వం చేసిన అక్రమాలు, అవినీతి, దోపిడీ, ప్రజలకు చేసిన మోసం తదితర కీలకాంశాలపై ప్రజాకోర్టులో విచారణ చేపట్టింది. దళితులు, బీసీలు, గిరిజనులు, మైనార్టీలకు సర్కారు ఇచ్చిన హామీలు...అమలు చేయని వైనాన్ని ప్రజా కోర్టులో అభియోగాలు నమోదు చేసింది. ఇదే తరహాలో గ్రామాల్లోనూ నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చింది. శనివారం హైదరాబాద్‌లోని బోయిన్‌పల్లిలో గాంధీ నాలెడ్జి సెంటర్‌లో టీపీసీసీ ప్రచార కమిటీ నిర్వహించిన ప్రజా కోర్టుకు ప్రొఫెసర్ కంచ ఐలయ్య జడ్జిగా వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి మజీ ఎంపీ మధుయాష్కీగౌడ్ సమన్వయకర్తగా వ్యవహరించారు. అంతకు ముందుకు ఎన్నికల ప్రచార శంఖారావాన్ని కాంగ్రెస్ పార్టీ పూరించింది. 'తిరగబడదాం...తరిమికొడదాం' అనే నినాదాస్త్రాంతో ఎన్నికల్లో ప్రచారం నిర్వహించాలని పిలుపునిచ్చింది. తోడు దొంగలు బీజేపీ, బీఆర్ఎస్‌లపై 'ప్రజాచార్జిషీట్' విడుదల చేసింది. ఈ సందర్భంగా ప్రజాగాయకుడు గద్దర్, సియాసత్ ఎడిటర్ జహీర్‌అలీఖాన్‌కు సంతాపం తెలియజేసింది. 'తెలంగాణ రాష్ట్ర విభజన చట్టం ఆమోదం పొందే సందర్భంలో సోనియాగాంధీ, అప్పటి కేంద్రహోంమంత్రి పి. చిదంబరం, స్పీకర్ మీరాకుమార్ వ్యాఖ్యలను వీడియో రూపంలో విడుదల చేసి ప్రజలకు మరోసారి గుర్తు చేసింది. అదే క్రమంలో బీఆర్ఎస్ పాలనలో అప్పులపాలై ఆగమై ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలు పడుతున్న హృదయ విదారకమైన ఆవేదనల వీడియోను విడుదల చేసింది'. వీటన్నింటిని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, నాయకుడు రాష్ట్రంలోని 72లక్షల కుటుంబాలకు వద్ద తీసుకెళ్లాలని కోరింది. ఇంటింటి ప్రచారం సందర్భంగా పోస్టుకార్డుపై సర్కారుపై వెల్లువెత్తిన అభియోగాలను నమోదు చార్జిషీట్ విడుదల చేయాలని ...9లో



మౌనం వెనుక?



- ఏం చేసినా రాజకీయ లబ్ది కోసమే

ప్రధాని నరేంద్ర మోడీ తన మౌనాన్నే శక్తివంతమైన రాజకీయ ఆయుధంగా మలుచుకుంటున్నారు. అవిశ్వాస తీర్మానంపై లోక్‌సభలో జరిగిన చర్చ సందర్భంగా ప్రతిపక్ష ఇండియా కూటమి ఎన్ని విమర్శనాస్త్రాలు సంధించినా ఆయన మౌనాన్నే ఆశ్రయించారు. మణిపూర్‌లో జాతుల మధ్య రగిలిన పోరును, ఆ తర్వాత నూహ్, పల్వాల్, గురుగ్రామ్‌లో తలెత్తిన మత ఘర్షణలను ప్రతిపక్షాలు పదే పదే ప్రస్తావించినా ఆయన ఉలకలేదు...పలకలేదు. రెండు గంటల పాటు ప్రసంగించినప్పటికీ ఇండియా కూటమి సభ్యులు లేవనెత్తిన ఏ ఒక్క ప్రశ్నకూ ఆయన సరైన సమాధానం ఇవ్వలేదు. పైగా వారి పైనే ఎదురు దాడి చేశారు. ఆయన ప్రసంగం ఎన్నికల ప్రచారాన్నే తలపించింది.

న్యూఢిల్లీ : మూడు నెలలుగా మణిపూర్‌లో పౌర యుద్ధం జరుగుతోంది. రాష్ట్రం రెండుగా చీలిపోయింది.అయినప్పటికీ మోడీ మౌనాన్ని వీడడం లేదు. శాంతి భద్రతలను కాపాడడంలో ఘోరంగా విఫలమైన రాష్ట్ర ముఖ్యమంత్రి బీరేన్ సింగ్‌ను పల్లెత్తు మాట అన లేదు. ప్రధాని మౌనాన్ని భగ్నం చేయాలన్న ఉద్దేశంతోనే ప్రతిపక్షాలు అవిశ్వాస బాణాన్ని ప్రయోగించాయి. అయినా తన రెండు గంటల ప్రసంగంలో మోడీ మణిపూర్ గురించి మాట్లాడింది కేవలం రెండు నిమిషాలు మాత్రమే.

విరుగుడు మందు అదేనా?

లోక్‌సభలో తనపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం ఎలాగూ వీగిపోతుందని మోడీకి తెలుసు. దానిని గురించి ఆయనకు చింతే లేదు. ప్రతిపక్ష కూటమి రోజు రోజుకూ బలపడడం మాత్రం ఆయన్ని బాగా కలవరపెడుతోంది. 2024 ఎన్నికలలో బీజేపీని ఎలాగైనా మట్టి కరిపించాలని ప్రతిపక్షాలు కృతనిశ్చయంతో ఉన్నాయి. వాటిని ఎదుర్కొనేందుకు ప్రధాని ఇప్పుడు విరుగుడు మందును కనిపెట్టే పనిలో పడ్డారు. 2019 లోక్‌సభ ఎన్నికల సమయంలో గుజరాత్‌లో ఏం జరిగిందో గుర్తుందా? ముస్లింలు, ఇతర మైనారిటీలకు వ్యతిరేకంగా హిందువులలో విష బీజాలు నాటారు. ఫలితంగా మెజారిటీ హిందూ ఓట్లను కొల్లగొట్టారు. ఇప్పుడు కూడా మణిపూర్ హింసను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకునేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. నాలుగు ...6లో

అబద్ధాలు..అసత్యాలే..

ఈశాన్యంపై అర్ధ సత్యాలతో కడుపు నింపిన మోడీ

మణిపూర్‌లో బంద్‌లు, రాస్తారోకోలు లేనే లేవట

న్యూఢిల్లీ : లోక్‌సభలో ప్రతిపక్ష ఇండియా కూటమి ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానానికి ప్రధాని నరేంద్ర మోడీ సమాధానమిస్తూ ఈశాన్య రాష్ట్రాల గురించి, తన హయాంలో అవి సాధించిన ప్రగతి గురించి పదే పదే ప్రస్తావించారు. మణిపూర్‌లో బంద్‌లు, రాస్తారోకోలు గత జ్ఞాపకాలని, ఇప్పుడు ఆ ప్రాంతంలో అంతా సజావుగానే ...6లో

కేంద్రంలో వచ్చేది సంకీర్ణమే

బీఆర్ఎస్‌దే కీరోల్

చేనేత కార్మికులకు వచ్చే నెల నుంచే రూ.3000

రూ.50 కోట్లతో ఫ్రేమ్ మగ్గాలు

- కాంగ్రెస్, బీజేపీ నేతలు ఢిల్లీకి బానిసలు
- రాబోయే ఎన్నికల్లో పైళ్ల శేఖర్‌రెడ్డిని గెలిపించాలి : ఐటీపరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్



నవతెలంగాణ –భూదాన్‌పోచంపల్లి

కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వం వస్తుందని.. అందులో మన పాత్ర తప్పకుండా ఉంటుందని ఐటీ పరిశ్రమల శాఖ జౌళి శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు స్పష్టం చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లిలో శనివారం కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. కళాపూర్ణిమ సాయి భరత్ ఇంటిగ్రేటెడ్ హ్యాండ్లూమ్ యూనిట్‌ను ప్రారంభించారు. చేనేత కార్మికులతో మంత్రి ముఖాముఖి మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. పోచంపల్లి హ్యాండ్లూమ్ పార్క్ సందర్శన అనంతరం పద్మశాలి మహాజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నేతన్న విగ్రహావిష్కరణతోపాటు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. బాలాజీ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సభలో ...9లో

ప్రయివేటీకరణను అడ్డుకుందాం

బెఫీ సదస్సు ప్రారంభోత్సవంలో తపన్‌సేన్

చెన్నై : ప్రభుత్వ రంగాన్ని మొత్తంగా నిర్వీర్యం చేసి ప్రయివేటీకరణను పెద్ద ఎత్తున అమలు చేయడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యంగా వుందని సీఐటీయూ ప్రధాన కార్యదర్శి తపన్ సేన్ విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ ప్రయివేటీకరణ చర్యలను ...9లో

జోకర్లను లీడర్లుగా చేస్తే చూడాల్సింది సర్కస్సే

దేశగాయాలపై మౌనంగా ఉంటే రాచపుండుగా మారే ప్రమాదం



- కులం, మతం నాన్సెన్స్..విసర్జించాల్సిందే : సమూహ సెక్యులర్ రైటర్స్ ఫోరం ఆవిర్భావ సభలో సినీ నటుడు ప్రకాశ్‌రాజ్

నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

జోకర్లను లీడర్లుగా చేస్తే మనం చూడాల్సింది వారి సర్కస్‌ను మాత్రమేనని సినీ నటుడు ప్రకాశ్‌రాజ్ అన్నారు. 'దేహానికి గాయాలైతే మౌనంగా ఉన్నా కొద్ది కాలం తర్వాత మానిపోతాయి. దేశానికి తగులుతున్న గాయాలపై మౌనంగా ఉంటే అది రాచపుండు మాదిరిగా ప్రమాదకరంగా మారి కబళించివేస్తుంది. ఇప్పుడు మనం అదే పరిస్థితిలో ఉన్నాం. ఇలాంటి పరిస్థితుల్లో సమూహ ఏర్పడటం మంచి పరిణామం. అందరూ మేల్కొని దేశాన్ని రక్షించుకోవాలి' అని సినీనటుడు ప్రకాశ్ రాజ్ అన్నారు. శనివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సమూహ సెక్యులర్ రైటర్స్ ఫోరం ఆవిర్భావ సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'సమాజం నేడు సందిగ్ధ పరిస్థితుల్లో ఉంది. కేవలం ప్రతిభ ఉంటేనే రచయితలు, కవులు కాలేరు. చంద్రుడు, పూలు, నక్షత్రాలు, ప్రకృతి మీద కవితలు రాయొచ్చు. కానీ, మనం వెళ్తున్న దారిలో ...6లో

గ్రూప్-2 పరీక్షలు వాయిదా

నవంబర్ లో నిర్వహణ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్


ఈ నెల 29, 30 తేదీల్లో నిర్వహించాల్సిన గ్రూప్ 2 పరీక్షలు వాయిదా పడ్డాయి. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. వాయిదాకు సంబంధించి టీఎస్ పీఎస్సీ చైర్మెన్, కార్యదర్శితో సమీక్షించామని సీఎస్ తెలిపారు. అన్ని విషయాలను సమగ్రంగా పరిశీలించిన తర్వాత ఆ పరీక్షలను నవంబర్ కు వాయిదా వేసినట్టు సీఎస్ తెలిపారు. కాగా 18 శాఖల్లోని 783 పోస్టుల భర్తీకి గత ఏడాది డిసెంబర్ 29న గ్రూప్ 2 నోటిఫికేషన్ ను టీఎస్ పీఎస్సీ విడుదల చేసింది. ఈ పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా 5,51,943 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్న విషయం తెలిసిందే.

లక్షలాది మందికి ఉపశమనం : కేటీఆర్

టీఎస్ పీఎస్సీ తీసుకున్న నిర్ణయం వల్ల రాష్ట్రంలో లక్షలాది మంది నిరుద్యోగులకు ఉపశమనం కలుగుతుందని రాష్ట్ర మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన శనివారం ట్వీట్ చేశారు.

మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు చేస్తారా..లేదా..?

ఎందుకని అఫిడవిట్ దాఖలు చేయలేదు.. ఎందుకు సిగ్గు పడుతున్నారు ?



- కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించిన సుప్రీంకోర్టు
- సీపీఐ(ఎం) ఒక్కటే తమ వైఖరి తెలిపింది.... మిగతా పార్టీలేవీ ముందుకు రాలేదు
- రాజకీయ పార్టీల విముఖత ఆశ్చర్యంగా ఉంది :సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా

నవతెలంగాణ–న్యూఢిల్లీ బ్యూరో

లోక్‌సభ, రాష్ట్ర శాసనసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పీఐఎల్)పై కేంద్ర ప్రభుత్వం ఎందుకు అఫిడవిట్ దాఖలు చేయలేదని అత్యున్నత న్యాయస్థానం ప్రశ్నించింది. నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఉమెన్ (ఎన్ఎఫ్ఐడబ్ల్యూ) దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఎస్.వి.ఎన్ భట్టిలతో కూడిన ధర్మాసనం విచారించింది. కేంద్ర ప్రభుత్వ న్యాయవాది అదనపు సొలిసిటర్ జనరల్ (ఎఎస్‌జీ) కెఎం నటరాజ్‌ను ధర్మాసనం ప్రశ్నించింది. "మీరు రిప్లై దాఖలు చేయలేదు. ఎందుకు సిగ్గుపడుతున్నారు?" అంటూ అఫిడవిట్ దాఖలు చేయడానికి కేంద్రం విముఖతపై జస్టిస్ సంజీవ్ ఖన్నా ...9లో

జనరిక్ మందులు రాయకుంటే వైద్యులపై కఠిన చర్యలు

ఎన్ఎంసీఆర్ఎంపీ కొత్త నిబంధనలు జారీ



న్యూఢిల్లీ : వైద్యులు తమ వద్దకు వచ్చే రోగులకు చౌకగా లభించే జనరిక్ ఔషధాలను రాయాలని నేషనల్ మెడికల్ కమిషన్ రిజిస్టర్డ్ మెడికల్ ప్రాక్టిషనర్స్ (ఎన్ఎంసీఆర్ఎంపీ) ఆదేశాలు జారీ చేసింది. లేదంటే వైద్యులపై కఠిన చర్యలు తీసుకోవాల్సివుంటుందని, అవసరమైతే లైసెన్సు కూడా సస్పెండ్ చేస్తామని హెచ్చరించింది. ఈ మేరకు ఎన్ఎంసిఆర్ఎంపి కొత్త ...6లో

జాలి చూపించండి..



- స్పౌజ్ బదిలీలను వెంటనే చేపట్టండి : మంత్రి హరీశ్ రావుకు స్పౌజ్ ఉపాధ్యాయ దంపతుల వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నరకయాతన అనుభవిస్తున్న తమ పట్ల జాలి చూపించాలని 13 జిల్లాల స్పౌజ్ ఉపాధ్యాయ దంపతులు వేడుకున్నారు. శనివారం హైదరాబాద్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆయన జిల్లాల నుంచి వచ్చిన ఉపాధ్యాయ దంపతులు తమ గోడును వెళ్లబోసుకున్నారు. 19 నెలలుగా కుటుంబాలకు దూరమైన తమకు విముక్తి కల్పించాలని విజ్ఞప్తి చేశారు. తమ వారందరూ శోక సముద్రంలో ఉన్నారనీ, సమస్య పరిష్కరించాలని కోరారు. మహిళా ఉపాధ్యాయులు మంత్రి ఎదుట కన్నీటి పర్యంతమయ్యారు.



సీపీఎస్‌ను రద్దు చేయాలి

వెంటనే బదిలీలు, ఉద్యోగోన్నతులు చేపట్టాలి

- ప్రభుత్వ విద్యారంగాన్ని రక్షించాలి : టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జంగయ్య,చావ రవి

నవతెలంగాణ- విలేకరులు

సీపీఎస్ విధానాన్ని రద్దుచేయాలని, బదిలీలు, ఉద్యోగోన్నతులను వెంటనే చేపట్టాలని, ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జంగయ్య, చావ రవి డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్‌పీసీ) ఆధ్వర్యంలో శనివారం రాష్ట్ర వ్యాప్తంగా ర్యాలీలు, ధర్నాలు చేశారు. హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు, రంగారెడ్డి జిల్లా తుర్కయాంజల్ చౌరస్తాలో ఉపాధ్యాయుల పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జంగయ్య, చావ రవి మాట్లాడారు. సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రెండో పీఆర్సీని నియమించాలని కోరారు. నూతన విద్యావిధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ ధర్నాలో టీపీటీఫ్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ముత్యాల రవీందర్, టీఎస్‌యూటీఎఫ్, టీపీటీఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని దుండిగల్ తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. వికారాబాద్ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఆర్డీఓ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో స్థానిక టీటీడీ కళ్యాణ మండపం వద్ద ధర్నా చేశారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ ఎదుట నిరసన ...9లో

పోషకాహారం అందట్లేదు..





ఆఫ్రికా దేశాల కంటే భారత్ వెనకబాటు

- గ్రామీణ ప్రాంతాల్లో ఆందోళనకరం : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పని తీరుపై ఆరోగ్య నిపుణులు, విశ్లేషకుల ఆందోళన

భారత్‌లో పోషకాహార లోపం ఆందోళనను కలిగిస్తున్నది. ప్రజలలో పోషకాహార స్థాయిలు క్ర తగ్గిపోతున్నాయి. పలు ప్రభుత్వ నివేదికలు సైతం ఇదే విషయాన్ని వెల్లడించాయి. అయితే, ప్రభుత్వాల పనితీరులో మాత్రం మార్పు కనబడటం లేదని ఆరోగ్య నిపుణులు, విశ్లేషకులు తెలిపారు. గత మూడు దశాబ్దాలుగా భారతీయ జనాభా యొక్క పోషకాహార స్థితి నెమ్మదిగా దిగజారుతున్నదని అన్నారు. భారతదేశంలో పోషకాహారం తీసుకోవడంపై ఐదు సంవత్సరాల జాతీయ నమూనా సర్వే (ఎన్ఎస్ఎస్) ఇదే విషయాన్ని వెల్లడించింది.

న్యూఢిల్లీ : పోషకాహార క్షీణత గ్రామీణ భారత్‌లో ఎక్కువగా ఉన్నది. ఆ తర్వాత పట్టణ ప్రాంతాలు ఉన్నాయి. దేశ జనాభాకు అత్యంత ముఖ్యమైన శక్తి, మాంసకృత్తులకు మూలమైన ఆహారధాన్యాలు అందటం లేదని ఆరోగ్య నిపుణులు చెప్తున్నారు. మూడు దశాబ్దాల నయా–ఉదారవాద సంస్కరణల కాలంలో తలసరి ...9లో

బీఎస్పీ సత్యాగ్రహ దీక్షను అడ్డుకున్న పోలీసులు

- గ్రూప్-2 పరీక్షలను వాయిదా వేయాలని డిమాండ్
- గన్‌పార్క్ వద్ద అరెస్ట్

నవతెలంగాణ- హిమాయత్‌నగర్

గ్రూప్-2 పరీక్షలను వాయిదా వేయాలని డిమాండ్ చేస్తూ బీఎస్పీ చేపట్టిన సత్యాగ్రహ దీక్ష కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకున్నారు. బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ ఇచ్చిన పిలుపు మేరకు శనివారం హైదరాబాద్ నగరంలోని గన్‌పార్క్, అమరవీరుల స్థూపం వద్ద శాంతియుత సత్యాగ్రహ దీక్షకు ప్రయత్నించిన నాయకులు, కార్యకర్తలను పోలీసులు అడ్డుకున్నారు. పోలీసులు, కార్యకర్తల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ క్రమంలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. బీఎస్పీ కార్యకర్తలు చేతుల్లో ప్లకార్డులు పట్టుకుని జై భీం అంటూ నినాదాలు చేస్తూ ప్రధాన రోడ్డు నుంచి గన్‌పార్క్‌కు పరుగులు తీయగా.. పోలీసులు అడ్డుకుని బలవంతంగా లాకెళ్లి అరెస్టు చేశారు. ఒక్కరోజు ముందుగానే సత్యాగ్రహ దీక్ష సమాచారం అందుకున్న పోలీసులు గన్‌పార్క్ వద్ద పెద్దఎత్తున మొహరించారు. వచ్చిన నాయకులు, కార్యకర్తలను వచ్చినట్టే అరెస్టు చేసి వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు.

టీడీపీ బస్సుయాత్రపై సమాలోచనలు

తొమ్మిది కమిటీల ఏర్పాటు

- పార్టీ కార్యక్రమాలపై ప్రత్యేకంగా క్యాలెండర్
- రంగం సిద్ధం చేస్తున్న కాసాని



నవతెలంగాణ-హైదరాబాద్

తెలుగుదేశం తెలంగాణ శాఖ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ నిర్వహించనున్న బస్సుయాత్రకు సన్నాహాలు ప్రారంభమయ్యాయి. ఈ మేరకు ఇటీవల ఆ పార్టీ ముఖ్యనేతల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బస్సుయాత్ర, ఇతర అంశాలపై చర్చించారు. ఇందులో పొలిట్‌బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి, బక్కని నర్సింహులుతో పాటు కేంద్ర కమిటీ సభ్యులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆగస్టు మూడవ వారంలో బస్సుయాత్ర నిర్వహించాలనీ, బస్సుయాత్ర నిర్వహణ కోసం తొమ్మిది కమిటీలను ఏర్పాటు చేశారు. యాత్రను విజయవంతంగా నిర్వహించే విధంగా చూసేందుకు అవసరమైన అన్నీ ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు. రాబోయే మూడు నెలల్లో పార్టీ చేసే కార్యక్రమాల క్యాలెండరును సైతం సిద్ధం చేయాలని నిర్ణయించారు. ఈ నెల 28, 29 రెండు రోజుల పాటు హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ భవన్‌లో వర్క్‌షాప్ చేపట్టనున్నారు. మొదటి రోజు భువనగిరి, చేవెళ్ల, హైదరాబాద్, జహీరాబాద్, మహబూబ్‌నగర్, మల్కాజ్‌గిరి, మెదక్, సికింద్రాబాద్, నల్లగొండ నియోజకవర్గాల నేతలతో మాట్లాడనున్నారు. రెండవ రోజు కరీంనగర్, ఖమ్మం, మహబూబాబాద్, నాగ ర్కర్నూల్, నిజామాబాద్, పెద్దపల్లి, ఆదిలాబాద్, వరంగల్ నాయకులతో వర్క్ షాపు జరగనుంది. ఈ వర్క్‌షాపులో బస్సుయాత్ర రూట్ మ్యాపు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ చేయనున్నారు. ప్రజా సమస్యలు చర్చ జరుగుతుంది. వీటి పై నాయకుల అభిప్రాయాలు, సూచనలు తీసుకొని కార్యాచరణను రూపొందించనున్నారు. టీడీపీ చేసిన అభివద్ధి, సంక్షేమాన్ని బస్సు యాత్రలో ప్రజలకు వివరి స్తామని టీటీడీపీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ అంటు న్నారు. తెలుగుదేశం పార్టీ ప్రజల కోసం ఏమి చేయబోతు న్నదో కూడా ఈ యాత్రలో వివరించి వచ్చే ఎన్నికల్లో గెలిపించాలంటూ ప్రజల ఆశీర్వాదం కొరనున్నారు.

SHALIMAR AGENCIES LIMITED

Regd Off. : Flat No.202-A, 2nd Floor, MJR Magnifique Building, Nanakramguda Cross Road, Serilingampally, Hyderabad-500008
CIN No. L51226TG1981PLC114084
Web: www.shalimaragencieslimited.com Email: shalimaragenciesltd@gmail.com

30 జూన్, 2023తో ముగిసిన 1వ త్రైమాసికం కొరకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలు

(మొత్తం రూ.లక్షల్లో ఐపిఎస్ మినహా)

వివరాలు	ముగిసిన ప్రస్తుత త్రైమాసికం 30-06-2023 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన ముందరి 3 నెలలకు 31-03-2023 (ఆడిట్‌చేసినవి)	గత సంవత్సరం లో ముగిసిన త్రైమాసికం 30-06-2022 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన గత సంవత్సరం 31-03-2023 (ఆడిట్‌చేసినవి)
ఆపరేషన్ల నుండి మొత్తం ఆదాయం (నికర)	-	-	-	-
పన్నుకు ముందు కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటం తరువాత)	(0.13)	(2.80)	(1.07)	(8.61)
పన్ను తరువాత కాలవ్యవధి నికరలాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటం తరువాత)	(0.03)	(2.79)	(1.07)	(8.57)
కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	(0.03)	(2.79)	(1.07)	(8.57)
ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ.10/- చొప్పున)	300.10	300.10	300.10	300.10
వాటా ఒక్కంటికి రాబడి (కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు) (రూ.10/- చొప్పున)				
బేసిక్	(0.03)	(0.10)	(0.04)	(0.29)
డైల్యూటెడ్	(0.03)	(0.10)	(0.04)	(0.29)

గమనికలు:

పై ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు అదే తేదిన నిర్వహించబడిన సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ద్వారా ఆమోదించబడినవి.

గత సంవత్సరం/ కాలవ్యవధుల యొక్క అంకెలు అవసరమైనచోట రీగ్రూప్/ రీ-క్లాసిఫైడ్ చేయబడినవి.

సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజీలతో దాఖలుచేయబడిన పై పేర్కొన్నవి జూన్, 2023తో ముగిసిన 1వ త్రైమాసికం కొరకు ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారాంశం. ముగిసిన త్రైమాసిక ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజ్ వెబ్‌సైట్లు అనగా www.msei.in & www.bseindia. com మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.shalimaragencieslimited.com పై కూడా అందుబాటులో ఉంటాయి.

For Shalimar Agencies Limited
సం/-
సోమల శ్రీనివాస్
DIN: 07496152
పూర్తి కాలపు డైరెక్టర్

ప్రదేశం: హైదరాబాద్
తేది: 11-08-2023

ఫారం నెం.యుఆర్‌సి-2

చట్టంలోని చాప్టర్ XXI లోని పార్ట్ I క్రింద రిజిస్ట్రేషన్ గురించి నోటీసు ఇవ్వడం ద్వారా ప్రకటన

(కంపెనీల చట్టం 2013లోని సెక్షన్ 374 (బి) మరియు కంపెనీల (అథరైజ్డ్ టు రిజిస్టర్) రూల్స్, 2014లోని రూల్ 4 (1)ను అనుసరిస్తూ)

1. కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 366లోని ఉప సెక్షన్ (2)ను అనుసరిస్తూ ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా కంపెనీ చట్టం 2013లోని చాప్టర్ XXI లోని పార్ట్ I క్రింద మెసర్స్ రాజన్ మెటల్ కంటైనర్, భాగస్వామ్య సంస్థను వాటాల ద్వారా కంపెనీ లిమిటెడ్‌గా రిజిస్టర్ చేయుటకు సెంట్రల్ రిజిస్ట్రేషన్ సెంటర్ వద్ద రిజిస్ట్రార్‌కు ఈ తేదీ నుండి 15 రోజుల తర్వాత అయితే ఈ తేదీ నుండి 30 రోజులు ముగిసేలోగా దరఖాస్తు దాఖలు చేయుటకు ప్రతిపాదించడమైనది

2. కంపెనీ యొక్క ప్రధాన ఉద్దేశాలు దిగువ విధంగా ఉన్నాయి: అన్ని రకాల మెటల్ కంటైనర్స్ మరియు ఇతర మెటీరియల్ మొదలైనవి తయారు చేయుట మరియు / లేదా వ్యవహరించుట వంటి వ్యాపార నిర్వహణ.

3. ప్రతిపాదిత కంపెనీ యొక్క డ్రాఫ్ట్ మెమోరాండం మరియు ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్ కాపీని ఆఫీసు నెం. 19-2-239/4-6/సి, చందులాల్ బరాదరి, హైదరాబాద్, తెలంగాణ-500064 వద్ద తనిఖీ చేసుకోవచ్చును.

4. ఈ దరఖాస్తుకు అభ్యంతరం తెలిపే ఏ వ్యక్తి అయిన తన అభ్యంతరాన్ని రాత పూర్వకంగా రిజిస్ట్రార్, సెంటర్ రిజిస్ట్రేషన్ (సిఆర్‌సి) ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ ఎఫైర్స్ (ఐఐసిఎ), ప్లాట్ నెం. 6,7,8 సెక్టార్ 5, ఐఎంటి మనేసర్, గురుగావ్ జిల్లా, (హర్యానా) 122050 వారికి ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుంచి 21 రోజుల్లోగా తెలియజేయవలేను, 1 కాపీని కంపెనీ రిజిస్ట్రార్ కార్యాలయానికి పంపవలెను.

మెసర్స్ రాజన్ మెటల్ కంటైనర్ కొరకు మరియు తరుపున
సం/-
శ్రీ రాజేష్ గుప్తా
పార్ట్‌నర్

KABSONS INDUSTRIES LIMITED

CIN-L23209TG1993PLC014458
NEW REGD. OFFICE : MADHUW VIHAR, 2ND FLOOR, PLOT NO.17, 8-2-293/82/C/17, JUBILEE HILLS, ROAD NO.7, HYDERABAD - 500 033 (Telangana) Tel: 040-23554970, E-mail: operationslpg@gmail.com
Grievance redressal division E-mail: kilshareholders@gmail.com, website: www.kabsons.co.in

EXTRACT OF THE STANDALONE UNAUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER ENDED 30TH JUNE, 2023

Rs. In Lacs

PARTICULARS	Quarter ended 30.06.2023 Unaudited	Quarter ended 31.03.2023 Audited	Quarter ended 30.06.2022 Unaudited	Year ended 31.03.2023 Audited
Total Income from operations (net)	532.76	534.16	301.32	1767.50
Net Profit / (Loss) for the period before tax, Exceptional and/or Extraordinary items.	42.84	21.42	(29.54)	79.12
Net Profit / (Loss) for the period before tax after Exceptional and/or Extraordinary items.	42.84	21.42	(29.54)	79.12
Net Profit / (Loss) for the period after tax (after Exceptional and/or Extraordinary items).	55.18	21.42	(29.54)	78.97
Total Comprehensive Income for the period [Comprising Profit / (Loss) for the period (after tax) and other Comprehensive income (after tax)]	0	0	0	0
Paid-up equity share capital (Face Value of Rs. 10/- each)	1746.3	1746.3	1746.3	1746.3
Reserves (excluding Revaluation Reserves as per balance sheet of previous accounting year)	502.37	502.37	502.37	502.37
Earnings Per Share (of Rs. 10/- each) - (for continuing and discontinued operations)				
Basic (in Rs.) :	0.32	0.12	(0.17)	0.45
Diluted (in Rs.) :	0.32	0.12	(0.17)	0.45

NOTE:
1. The above results have been reviewed by the audit committee and approved by the Board of Directors at their meeting held on 12th August 2023. The statutory auditors have issued an unmodified opinion on the above results
2. Considering the operations of the company , only small number of employees, are employed and In view of this the requirements of Ind AS-19 Employee Benefits in respect of gratuity could not be complied with. However provision for gratuity as required under Payment of Gratuity Act has been provided for and is being paid as and when the liability arises.
3. The Company is engaged in Trading in LPG and leasing out bottling plants temporarily. There are no other reportable segments as per Indian Accounting Standard (Ind AS - 108).
4. The above is an extract of the detailed format of Unaudited Financial Results for the quarter ended 30th June, 2023 filed with the Stock Exchange under Regulation 33 of the SEBI (Listing and Other Disclosure Requirements) Regulations, 2015. The full format of the Quarterly Un-Audited Financial Results are available on the Stock Exchange website (www.bseindia.com) and on the Company's website (www.kabsons.co.in)

For **Kabsons Industries Limited**
Sd/-
(RAJIV KABRA)
Managing Director
DIN:00038605

Place:Hyderabad
Date:12.08.2023

KOBO BIOTECH LIMITED

CIN: L24110TG1993PLC016112
Regd. Office : 505, Plot No.193 & 193/1, Chandi Nilayam, Samatha Nagar, Bhagyanagar 3rd Phase, Kukatpally, Hyderabad - 500 085
Corp. Office : Unit 505, Hyde Park, Saki Vihar Road, Opp. Ansa Industrial Estate, Andheri (E), Mumbai - 400 072

30 జూన్, 2023తో ముగిసిన త్రైమాసికం కొరకు ఆడిట్ చేయబడని ఆర్థిక ఫలితాల సారాంశం

(మొత్తం రూ.లక్షల్లో)

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం 30.06.2023 (ఆడిట్‌చేయనివి)	31.03.2023 (ఆడిట్‌చేసినవి)	30.06.2022 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన సంవత్సరం 31.03.2023 (ఆడిట్‌చేసినవి)
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	1.52	0.00	1.52	1.52
2	పన్ను& మినహాయింపు ఐటంలకు ముందు కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం)	(122.57)	(179.34)	(146.69)	(555.34)
3	పన్నుకు ముందు కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం)	(122.57)	(179.34)	(146.69)	(555.34)
4	పన్ను తరువాత కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం)	(122.57)	(179.34)	(146.69)	(555.34)
5	కాలవ్యవధిలో పూర్తి సమగ్ర ఆదాయం	(122.57)	(179.34)	(146.69)	(555.34)
6	ఈక్విటీ వాటా మూలధనం	-	-	-	2,382.50
7	రిజర్వులు (రివాల్యుయేషన్ రిజర్వు మినహా)	-	-	-	(15,180.65)
8	వాటా ఒక్కంటికి రాబడులు				
	1. బేసిక్	(0.51)	(0.75)	(0.62)	(2.33)
	2. డైల్యూటెడ్	(0.51)	(0.75)	(0.62)	(2.33)

గమనిక:
సెబీ (లిస్టింగ్ & అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజితో దాఖలుచేసిన త్రైమాసికం/వార్షిక ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మెట్ యొక్క సారాంశం పై విధంగా ఉన్నది. త్రైమాసిక/వార్షిక ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజిల వెబ్‌సైట్లు మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.kobobiotech.com వద్ద అందుబాటులో ఉంటాయి.

బోర్డువారి ఉత్తర్వుల మేరకు
For Kobo Biotech Limited
సం/-
అజిత్ కామత్
డైరెక్టర్

ప్రదేశం: ముంబయి
తేది: 12/08/2023

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (SHRIRAM Finance)

సమోదిత కార్యాలయం : శ్రీ.టవర్స్, ప్లాట్ నం.14ఎ, సౌత్ ప్లాజా, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం : 6వ అంతస్తు (లెవెల్-2), భవనం నం.క్యూ2, అరం క్యూ పార్క్, జెన్ 4/1, టిటిసి, థానే బేలాపూర్ రోడ్డు, ఘన్‌సోలి, నవి ముంబై-400710.

డిమాండ్ నోటీసు

ఎదైతే, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేర్కొనబడినది, శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తో సమ్మిళితమైనది, తదనంతరం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది) నుండి రుణగ్రహీతలు/సహ రుణగ్రహీతలు/హామీదారులు క్రింద పేర్కొన్న ఆర్థిక సహాయాన్ని పొందారు. ... సెక్యూర్డ్ అసెట్స్‌ను రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలపై రుణగ్రహీత దృష్టిని ఆహ్వానించడమైనది.

పైన పేర్కొన్న పరిస్థితులలో, పైన పేర్కొన్న రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు/లేదా వారి హామీదారులకు (వర్తించే చోట) భవిష్యత్తు వడ్డీ మరియు వర్తించే ఛార్జీలతో పాటు పైన పేర్కొన్న బకాయిలను చెల్లించమని నోటీసు ఇవ్వబడింది. ... నోటీసులో సూచించిన అతని సురక్షిత ఆస్తులను అమ్మకం, లీజు లేదా ఇతర మార్గాల ద్వారా బదిలీ చేయకూడదు.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (SHRIRAM Finance)

సమోదిత కార్యాలయం : శ్రీ.టవర్స్, ప్లాట్ నం.14ఎ, సౌత్ ప్లాజా, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం : 6వ అంతస్తు (లెవెల్-2), భవనం నం.క్యూ2, అరం క్యూ పార్క్, జెన్ 4/1, టిటిసి, థానే బేలాపూర్ రోడ్డు, ఘన్‌సోలి, నవి ముంబై-400710.

డిమాండ్ నోటీసు

ఎదైతే, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ ... రుణగ్రహీత దృష్టిని ఆహ్వానించడమైనది.

పైన పేర్కొన్న పరిస్థితులలో, పైన పేర్కొన్న రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు/లేదా వారి హామీదారులకు (వర్తించే చోట) భవిష్యత్తు వడ్డీ మరియు వర్తించే ఛార్జీలతో పాటు పైన పేర్కొన్న బకాయిలను చెల్లించమని నోటీసు ఇవ్వబడింది. ... నోటీసులో సూచించిన అతని సురక్షిత ఆస్తులను అమ్మకం, లీజు లేదా ఇతర మార్గాల ద్వారా బదిలీ చేయకూడదు.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (SHRIRAM Finance)

సమోదిత కార్యాలయం : శ్రీ.టవర్స్, ప్లాట్ నం.14ఎ, సౌత్ ప్లాజా, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం : 6వ అంతస్తు (లెవెల్-2), భవనం నం.క్యూ2, అరం క్యూ పార్క్, జెన్ 4/1, టిటిసి, థానే బేలాపూర్ రోడ్డు, ఘన్‌సోలి, నవి ముంబై-400710.

డిమాండ్ నోటీసు

ఎదైతే, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ ... రుణగ్రహీత దృష్టిని ఆహ్వానించడమైనది.

పైన పేర్కొన్న పరిస్థితులలో, పైన పేర్కొన్న రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు/లేదా వారి హామీదారులకు (వర్తించే చోట) భవిష్యత్తు వడ్డీ మరియు వర్తించే ఛార్జీలతో పాటు పైన పేర్కొన్న బకాయిలను చెల్లించమని నోటీసు ఇవ్వబడింది. ... నోటీసులో సూచించిన అతని సురక్షిత ఆస్తులను అమ్మకం, లీజు లేదా ఇతర మార్గాల ద్వారా బదిలీ చేయకూడదు.

Tyche Industries Limited

CIN;L72200TG1998PLC029809
H.No. C-21/A, Road No.9, Film Nagar, Jubilee Hills, Hyderabad, Telangana, Hyderabad - 500096

30 జూన్, 2023తో ముగిసిన 1వ త్రైమాసికం కొరకు ఆడిట్‌చేయని ఫలితాల నివేదిక

(రూ.లక్షల్లో)

వివరాలు	ముగిసిన త్రైమాసికం 30.06.2023 ఆడిట్‌చేయనివి	31.03.2023 ఆడిట్‌చేసినవి	30.06.2022 ఆడిట్‌చేయనివి	ముగిసిన సం॥నికి 31.03.2023 ఆడిట్‌చేసినవి
ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికర)	1834.22	2622.77	1668.77	8021.32
కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల ఐటంలు మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	363.17	562.31	423.12	1920.37
పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల ఐటంలు మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	363.17	562.31	423.12	1908.42
పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల ఐటంలు మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	271.49	410.39	316.62	1417.15
కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	271.49	400.54	316.62	1407.31
ఈక్విటీ వాటా మూలధనం (వాటా ఒక్కంటికి చెల్లించిన విలువ రూ.10/-)	1,024.53	1,024.53	1,024.53	1024.53
వాటా ఒక్కంటికి రాబడి (ముఖ విలువ వాటాకు రూ.10/- చొప్పున) కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు				
(ఎ) బేసిక్:	2.65	3.91	3.09	13.74
(బి) డైల్యూటెడ్:	2.65	3.91	3.09	13.74

1) 30.06.2023తో ముగిసిన త్రైమాసికం కొరకు పై ఆడిట్‌చేయని ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 11 ఆగష్టు, 2023న నిర్వహించబడిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి.
2) 30.06.2023తో ముగిసిన త్రైమాసికం కొరకు ఆర్థిక ఫలితాల యొక్క పరిమిత సమీక్షను చట్టబద్ధమైన ఆడిటర్లు నిర్వహించారు.
3) ఫలితాల వివరాలు కంపెనీ వెబ్‌సైట్: www.tycheindustries.net పై మరియు స్టాక్ ఎక్ఛేంజీల వెబ్‌సైట్: www.bseindia.com నందు అందుబాటులో ఉంటాయి.
4) కంపెనీ ప్రత్యేకంగా ఒకేఒక రిపోర్టబుల్ బిజినెస్ సెగ్మెంట్ అనగా 'ఫార్మాస్యూటికల్స్'ను నిర్వహిస్తున్నది.
5) గత కాలవ్యవధి కొరకు అంకెలు ప్రస్తుత కాలవ్యవధి కొరకు అవసరమైనచోట అంకెలు రీ-గ్రూప్ చేయబడినవి/ రీ-అరెంజ్ చేయబడినవి.

For and on behalf of Board of Directors of Tyche Industries Limited
సం/-
(జి.గణేష్ కుమార్)
మేనేజింగ్ డైరెక్టర్

ప్రదేశం: హైదరాబాద్
తేది: 11-08-2023

నవతెలంగాణ మాజీ సీజీఎం పీవీ శ్రీనివాస్ హఠాన్మరణం

గుండెపోటుతో హైదరాబాద్‌లో కన్నుమూత

- సీపీఐ (ఎం), 'నవతెలంగాణ' దిగ్భ్రాంతి
- నివాళులర్పించిన పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు టి.జ్యోతి, సంతాపం తెలిపిన బి.వెంకట్, ఎస్.వీరయ్య
- సీజీఎం ప్రభాకర్, యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి చావ రవి సహా పలు సంఘాలు, నేతల నివాళి
- భద్రాచలానికి భౌతికకాయం
- నేడు అంత్యక్రియలు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నవతెలంగాణ దినపత్రిక మాజీ చీఫ్ జనరల్ మేనేజర్ పీవీ శ్రీనివాస్ (50) హఠాన్మరణం చెందారు. శనివారం మధ్యాహ్నం హైదరాబాద్ నారాయణగూడలోని తన నివాసంలో తీవ్రమైన గుండెపోటు రావటంతో ఆయన అక్కడికక్కడే మరణించారు. ఆయనకు భార్య స్వర్ణ జ్యోతి, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పీవీ మరణం పట్ల సీపీఐ (ఎం), నవతెలంగాణ సంస్థ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశాయి. ఆయన ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎస్ఎఫ్ఐ నాయకుడిగా, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడిగా, ఆ సంఘానికి రాష్ట్ర సహాయ కార్యదర్శిగా, అనంతరం ప్రధాన కార్యదర్శిగా పని చేశారు. పట్టణ పేదల సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్‌గా కూడా బాధ్యతలు నిర్వర్తించారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రజాశక్తి బుక్‌హౌస్ జనరల్ మేనేజర్‌గా సేవలందించారు. రాష్ట్ర విభజన అనంతరం 2014 నుంచి 2020 ఫిబ్రవరి వరకూ నవతెలంగాణ సీజీఎంగా పని చేశారు. ఆయన భార్య స్వర్ణ జ్యోతి భద్రాచలం జిల్లాలో ఉపాధ్యాయురాలిగా పని చేస్తూ యూటీఎఫ్‌లో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు.

పీవీ మరణవార్త తెలియగానే పత్రిక సీజీఎం పి.ప్రభాకర్, ఫీచర్స్ ఎడిటర్ కె.ఆనందాచారి, పలువురు మేనేజర్లు, బోర్డు సభ్యులు ఆయన నివాసానికి వెళ్లి భౌతికకాయానికి నివాళులర్పించారు. భార్యతోపాటు కుటుంబ సభ్యులను పరామర్శించి, సానుభూతిని వెలిబుచ్చారు. ఆయన మరణం పట్ల తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మెన్ జూలూరు గౌరీశంకర్ పీవీకి నివాళులర్పించారు. అనంతరం పీవీ భౌతికకాయాన్ని బాగ్‌లింగంపల్లిలో గల ఎమ్‌హెచ్ భవన్ (నవతెలంగాణ హెడ్డాఫీసు)కు తరలించారు. అక్కడ ప్రభాకర్ అధ్యక్షతన సంతాప సభను నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు టి.జ్యోతి, టీపీఎస్‌కే కన్వీనర్ జి.రాములు, ప్రభాకర్ కలిసి పీవీ భౌతికకాయంపై ఎర్రజెండాను కప్పి ఘన నివాళులర్పించారు. అనంతరం జ్యోతి మాట్లాడుతూ... ప్రజా సంఘాలకు, పార్టీకి, నవ తెలంగాణకు పీవీ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలిగా తాను, డీవైఎఫ్ఐ కార్యదర్శిగా పీవీ ఒకే కాలంలో ఉన్నామని తెలిపారు. ఆ సమయంలో అనేక ఉద్యమాల్లో సమన్వయంతో కలిసి పని చేశామని తెలిపారు. విద్యార్థి, యువజన, పట్టణ పేదల సంఘంతోపాటు ప్రజాశక్తి, నవతెలంగాణకు ఆయన సేవలందించారని చెప్పారు. ఆయన మరణం పట్ల సీపీఐ (ఎం) రాష్ట్ర కమిటీ తరపున తీవ్ర సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.

నవతెలంగాణ ఇన్‌ఛార్జి ఎడిటర్ రాంపల్లి రమేశ్, ఎస్వీకే బాధ్యులు ఎన్.సోమయ్య, జి.బుచ్చిరెడ్డి, సోషల్ మీడియా బాధ్యులు జగదీశ్, నవతెలంగాణ పూర్వ బోర్డు సభ్యులు జి.రాజకుమారి, సీపీఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు జె.బాబూరావు, ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, నగర కార్యదర్శివర్గ సభ్యులు ఎమ్.శ్రీనివాసరావు, సీఐటీయూ నేతలు జె.వెంకటేశ్, ఎస్.రమ, శ్రీకాంత్, గిరిజన సంఘం ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీరాం నాయక్, ప్రజాశక్తి బుక్‌హౌస్ జనరల్ మేనేజర్ కె.లక్ష్మయ్య, వీరప్రసాద్, ఇన్సూరెన్స్ రంగం సీనియర్ నాయకులు కెఎస్ఎన్ రాజు, వ్యకాస ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్, డీవైఎఫ్ఐ ఉమ్మడి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎమ్.బాలకాశి, ఏపీ ప్రజా సంఘాల బాధ్యుడు నూర్ మహ్మద్‌తోపాటు నవతెలంగాణ సిబ్బంది, ఉద్యోగులు.. పీవీకి ఘన నివాళులర్పించారు.

ఆయన మరణం పట్ల అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ తీవ్ర సంతాపాన్ని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అనేక విద్యార్థి, యువజనోద్యమాల్లో తామిద్దరం కలిసి పని చేశామని గుర్తు చేసుకున్నారు.

రాష్ట్ర కేంద్రానికి వచ్చిన తర్వాత పార్టీ మహాసభల నిర్వహణ, అనేక పోరాటాల్లోనూ ఆయన అత్యంత చొరవను ప్రదర్శించేవారని తెలిపారు. పీవీతోనూ, ఆయన కుటుంబంతోనూ తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా వెంకట్ గుర్తు చేసుకున్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పీవీ మరణం పట్ల నవతెలంగాణ పూర్వ సంపాదకులు, సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య తీవ్ర సంతాపాన్ని తెలిపారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. వ్యకాస రాష్ట్ర అధ్యక్షుడు జి.నాగయ్య, ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకటరాములు, సీఐటీయూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చుక్క రాములు, పాలడుగు భాస్కర్, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేశ్, కార్యదర్శి అనగాని వెంకటేశ్ కూడా పీవీ మరణం పట్ల సంతాపాన్ని, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. సంతాప సభ అనంతరం... పీవీ భౌతికకాయాన్ని భద్రాచలానికి తరలించారు. ఆదివారం అంత్యక్రియలు నిర్వహిస్తామని కుటుంబ సభ్యులు తెలిపారు.

గ్రూప్-2 పరీక్షలను వాయిదా వేయాలి

- సీఎం కేసీఆర్‌కు తమ్మినేని లేఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రభుత్వ ఉద్యోగాల కోసం వరుస నోటిఫికేషన్లు ఉన్నందున అభ్యర్థులు గ్రూప్-2 పరీక్షకు దూరమయ్యే ప్రమాదముందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు. కావున గ్రూప్-2 పరీక్షలను మూడు నెలలపాటు వాయిదా వేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావుకు శనివారం ఆయన లేఖ రాశారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక ఉద్యోగాల భర్తీ కోసం వరుసగా నోటిఫికేషన్లను ఇచ్చిందని గుర్తు చేశారు. దీంతో వేర్వేరు పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. గ్రూప్-1 ప్రశ్నాపత్రం లీక్ కావడం వల్ల మళ్లీ పరీక్ష నిర్వహించారని తెలిపారు. దాంతోపాటుగా ఇతర పోటీ పరీక్షలకూ సన్నద్ధమవుతున్నందున సమయం దొరక్క అభ్యర్థులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని పేర్కొన్నారు. నిర్ణయించిన విధంగానే గ్రూప్-2, గురుకుల, జేఎల్, డీఎల్, పాలిటెక్నిక్ లెక్చరర్, హాస్టల్ వార్డెన్ల పరీక్షలు ఈనెల ఒకటి నుంచి 30 వరకు జరుగుతున్నాయని వివరించారు. వాటిలో ఒక్కో పరీక్షకు సిలబస్ వేర్వేరుగా ఉండడంతో ఏదో ఒక పరీక్షకు మాత్రమే అభ్యర్థులు సన్నద్ధం కావాల్సిన పరిస్థితి ఉందని తెలిపారు. గ్రూప్-2 పరీక్షలోని మూడో పేపర్ (ఎకానమీ)లో గతంలోని సిలబస్‌కు అదనంగా 70 శాతం కలిపారని పేర్కొన్నారు. ఇది సన్నద్ధం కావడానికి కూడా కొంత సమయం కావాలని తెలిపారు. ప్రశ్నాపత్రం లీకేజీ ఘటనతో మూడు నెలలు మానసిక ఆవేదనతో సరిగా చదవలేక పోయారని వివరించారు. వయస్సు రీత్యా కొంత మంది అభ్యర్థులకు ఇదే చివరి నోటిఫికేషన్ అని పేర్కొన్నారు. దీనికి తోడు వచ్చే నెలలో టెట్ పరీక్ష కూడా ఉందని తెలిపారు. ఇన్ని పరీక్షలు ఒకేసారి నిర్వహించడం వల్ల వారికి అర్హతలున్నప్పటికీ ఉద్యోగ అవకాశాన్ని కోల్పోతున్నామంటూ అభ్యర్థులు ఆందోళనలో ఉన్నారని పేర్కొన్నారు. వారి పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని గ్రూప్-2 పరీక్షను మూడు నెలలపాటు వాయిదా వేసి, వెసులుబాటు కల్పించాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

గ్రూప్-2 వాయిదా కోరుతూ నిరసన

- మూడు నెలలు వాయిదా వేయాలని డిమాండ్
- ప్రభుత్వ దిష్టిబొమ్మలు దహనం



నవతెలంగాణ- విలేకరులు

గ్రూప్-2 పరీక్షలు మూడు నెలలు వాయిదా వేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా శనివారం నిరసన కార్యక్రమాలు జరిగాయి. ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ, ఇతర వామపక్ష ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ర్యాలీలు తీశారు. ప్రభుత్వ దిష్టిబొమ్మలు దహనం చేశారు.

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని శాతవాహన యూనివర్సిటీ వద్ద, పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బస్టాండ్ వద్ద ఎస్ఎఫ్ఐ నాయకులు నిరసన తెలిపారు. డీవైఎఫ్ఐ, పీవైఎల్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఖమ్మం పట్టణంలోని ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్ వద్ద రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ, పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శులు బషీరుద్దీన్, ఎన్‌వి రాకేష్, ఏఐవైఎఫ్ రాష్ట్ర నాయకులు శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ.. అభ్యర్థులు రెండు వారాలుగా అభ్యర్థించినా అధికారులు పట్టించుకోకపోవడం సరికాదన్నారు. పరీక్షలు వాయిదా వేయకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి కే అశోక్ రెడ్డి మాట్లాడుతూ.. ఈనెల 23వ తేదీ వరకు గురుకుల బోర్డు పరీక్షలు, జూనియర్ లెక్చరర్ల పరీక్షలు ఉన్నందున 29, 30 తేదీల్లో టీఎస్‌పీఎస్సీ నిర్వహించే గ్రూప్ 2 పరీక్షలను మూడు నెలలు వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. గ్రూప్ 2 అభ్యర్థులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తేయాలన్నారు.

అలాగే ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన పలువురు విద్యార్థి సంఘాల నేతలను, అభ్యర్థులను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ విద్యార్థి జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు మాసంపల్లి అరుణ్ కుమార్ మాట్లాడుతూ.. అభ్యర్థులను గందరగోళానికి గురిచేసేలా ప్రభుత్వం పరీక్షలను నిర్వహించేందుకు సిద్ధమవటం సరికాదన్నారు. ఇప్పటికే పేపర్ లీకేజీలతో అయోమయంలో ఉన్న వారిని.. ఒత్తిడికి గురిచేసేలా వరుసగా పరీక్షలు నిర్వహిస్తే వారి జీవితాలు నాశనమవుతాయన్నారు. ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు.

విలీనం పేరుతో నిర్వీర్యం చేయొద్దు


- ఆర్టీసీ చైర్మెన్ వ్యాఖ్యలతో ప్రజల్లో భయం : సీఐటీయూ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఆర్టీసీ కార్మికుల్ని విలీనం చేస్తున్నామనే పేరుతో ఆ సంస్థను నిర్వీర్యం చేయొద్దనీ, ప్రజల అవసరాల మేరకు బస్సులు, డిపోల సంఖ్యను పెంచి మౌలిక వసతులు మెరుగుపర్చాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఒక ప్రకటన విడుదల చేశారు. 'జీతాల భారం తగ్గిన తర్వాత కొన్నేండ్లుగా తగ్గించిన బస్సులను పునరుద్ధరించాలి. కొత్త రూట్లలో బస్సులు నడపాలి. కాలం చెల్లిన బస్సుల స్థానంలో కొత్తవాటిని కొనుగోలు చేయాలి. విద్యుత్ బస్సులను అద్దెకు తీసుకోవడం పేరుతో కార్పొరేట్లకు దోచిపెట్టకుండా, ప్రభుత్వమే విద్యుత్ బస్సులను కొనుగోలు చేసి నడపాలి. కేంద్ర ప్రభుత్వం విద్యుత్‌బస్సులకు ఇస్తున్న సబ్సిడీ కేవలం ప్రయవేటు సంస్థలకు మాత్రమే ఇవ్వటం దారుణం. ఈ పద్ధతిని మార్చి ఆర్టీసీకి కేంద్ర నిధులు ఇచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలి. కానీ, కొత్త బస్సులు, కొత్త కొత్త డిపోలు, బస్ స్టేషన్లు ఉండబోవని ఆ సంస్థ చైర్మెన్ చేసిన ప్రకటన ప్రభుత్వ ఉద్దేశాన్ని స్పష్టం చేస్తున్నదని భావించాల్సి ఉంటుంది. విలీనం వల్ల నష్టం జరుగుతుందేమోనన్న భయాన్ని ప్రజల్లో పెంచింది. విలీనం పేరుతో నిర్వీర్యం చేసే చర్యలను ఆపాలి. చైర్మెన్ ప్రకటనపై ప్రభుత్వం వివరణ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం' అని పేర్కొన్నారు.

ఎయిర్‌పోర్ట్‌లో 8 కిలోల బంగారం పట్టివేత

- బంగారం విలువ రూ.4.86 కోట్లు
- నలుగురు ప్రయాణికుల అరెస్ట్



నవతెలంగాణ-శంషాబాద్

శంషాబాద్ అంత ర్జాతీయ విమానాశ్రయంలో 8 కిలోల బంగారాన్ని శని వారం హైదరాబాద్ కస్టమ్స్ అధికారులు పట్టు కున్నారు. విదేశాల నుంచి బంగారాన్ని తరలిస్తున్న నలుగురిని అరెస్టు చేశారు. బంగారం విలువ సుమారు రూ. 4 కోట్ల 86 లక్షలు. హైద రాబాద్ కస్టమ్స్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. బ్యాంకాక్ నుంచి తెల్లవారుజామున హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి వచ్చిన ప్రయాణికుడు ట్రోజర్స్‌లో రూ.కోటి 21 లక్షల 34 వేల బంగారం తెచ్చాడు. గమనించిన కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మరో ప్రయాణికుడు బ్యాంకాక్ నుంచి హైదరాబాద్‌కు వచ్చాడు. అతని వద్ద 1.78 కిలో గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ సుమారు రూ. కోటి 8లక్షల 81వేల 165 ఉంటుంది. షార్జా నుంచి హైదరాబాద్‌కు వచ్చిన ప్రయాణికుడి వద్ద 2.17 కిలోల బంగారాన్ని అధికారులు పట్టుకున్నారు. దీని విలువ రూ.కోటి 31లక్షల 77వేల 524 ఉంటుందని అంచనా వేశారు. దుబాయ్ నుంచి మరో ప్రయాణికుడు 2.05 కిలోల బంగారం తీసుకురాగా, అధికారులు స్వాధీనం చేసుకున్నారు. నలుగురి వద్ద మొత్తం ఎనిమిది కిలోల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అదుపులోకి తీసుకుని, కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చందానగర్ జేపీ సినిమా హాల్లో

అగ్నిప్రమాదం..దగ్ధమైన స్క్రీన్లు

- తెల్లవారుజామున 5 గంటల సమయంలో ఘటన



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

రంగారెడ్డి జిల్లా చందానగర్ డివిజన్‌లోని గంగారంలోని తపాడియా షాపింగ్ మాల్‌లోని ఐదో అంతస్తులో గల జేపీ సినిమా హాల్లో శనివారం తెల్లవారుజామున భారీ అగ్ని ప్రమాదం జరిగింది. భారీగా మంటలు చెలరేగి స్క్రీన్లు కాలిపోయాయి. డిస్ట్రిక్ ఫైర్ ఆఫీసర్ గిరిధర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. జేపీ సినిమా హాల్‌లో ఉదయం 5 గంటలకు మంటలు చెలరేగాయి. కిచెన్‌లో నుంచి మంటలు రావడం అందులో పనిచేసే సిబ్బంది గుర్తించారు. వెంటనే వారు ఫైర్ కంట్రోల్ రూమ్‌కు ఫిర్యాదు చేశారు. వారు వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని గమనించారు. మాదాపూర్, పటాన్‌చెరు, జీడిమెట్ల, అన్నపూర్ణ స్టూడియో నుంచి వాటర్ ట్యాంకర్లు, ఫైర్ ఇంజిన్లు తెప్పించారు. ఫైర్ సిబ్బంది ముందు వైపు ఉన్న అద్దాలను పగలగొట్టి లోపలికి ప్రవేశించి, మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. సినిమా హాల్లో మొత్తం ఏడు స్క్రీన్లు ఉండగా అందులో 1, 2, 3, 4 స్క్రీన్లు దగ్ధమయ్యాయి. తెల్లవారుజామున కావడంతో జనాలు ఎక్కువ లేకపోవడం వల్ల ప్రాణ నష్టం జరగలేదు. ఆస్తి నష్టం ఎంత జరిగిందనేది అంచనా వేసి.. ఫైర్ సేఫ్టీ అనుమతులు ఉన్నాయా లేవా అనేది విచారిస్తామని అధికారులు తెలిపారు. శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, జీహెచ్ఎంసీ సిబ్బందితో కలిసి అగ్నిప్రమాదం జరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు. 5వ అంతస్తుల ఉన్న భవంతికి అనుమతులు ఉన్నాయా లేవా అనేది తమ పరిధిలోకి రాదని, ఉన్నతాధికారులతో చర్చించి, ఆస్తి నష్టం ఎంత జరిగిందనేది అంచనా వేస్తామని తెలిపారు. జెపి సినిమా హాల్ యజమాని జరిపేటి జైపాల్ పరిస్థితి పరిశీలించారు.



రాజకీయ ప్రయోజనాల కోసమే విద్వేషాలు

ఆర్థిక అసమానతలు.. సామాజిక వివక్ష తొలగలే..

- మతోన్మాద బీజేపీ ప్రభుత్వాన్ని గద్దెదించాలి : ఆవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అబ్బాస్

నవతెలంగాణ-సూర్యాపేట

ఐక్యంగా ఉన్న దేశ ప్రజల మధ్య రాజకీయ ప్రయోజనం కోసం బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు విద్వేషాలను సృష్టిస్తున్నాయని ఆవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహ్మద్ అబ్బాస్ విఅన్నారు. 'ఉమ్మడి పౌరస్మృతి - మణిపూర్ పరిణామాలు- బీజేపీ ప్రభుత్వ విధానాలు' అంశంపై శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సెమినార్‌లో అబ్బాస్ ప్రసంగించారు. బీజేపీ అధికారంలోకొచ్చిన 9 ఏండ్ల నుంచి దేశ ప్రజల మధ్య, ముస్లిం మైనార్టీలపై ఘర్షణలు.. దాడులు చేయిస్తూనే.. ప్రశ్నించే గొంతులను హత్యలు చేయిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. సోదర భావంతో మెలుగుతున్న ప్రజల మధ్య ఉమ్మడి పౌరస్మృతి పేరుతో చీలికలు తెచ్చే కుతంత్రాలకు పూనుకుంటుందని విమర్శించారు.

75 ఏండ్ల స్వాతంత్ర్య దేశంలో నేటికీ ఆర్థిక అసమానతలు అంతరించలేదన్నారు. సామాజిక వివక్ష తొలగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. భిన్నత్వంలో ఏకత్వం అనే స్ఫూర్తితో ఎన్నో మతాలు, జాతులు, సంస్కృతులు, సంప్రదాయాలు, భాషలు, ఆచార వ్యవహారాలు ఉన్న ఈ దేశంలో కుల, మత ఘర్షణలకు తావులేదన్నారు.

బడుగు, బలహీన వర్గాలు, దళిత, గిరిజనులను దోపిడీ చేసి దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టే దురుద్దేశంతో బీజేపీ పని చేస్తుందని చెప్పారు. ఇటీవల మణిపూర్‌లో జరిగిన ఘటనలు మనుధర్మంలో భాగమేనన్నారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని బీజేపీ ప్రజల మధ్య చిచ్చు పెట్టేందుకు పూనుకుందని విమర్శించారు. ఆర్ఎస్ఎస్, బీజేపీ అనుసరిస్తున్న ప్రజాస్వామ్య, లౌకిక, రాజ్యాంగ వ్యతిరేక విధానాలను, మతోన్మాద చర్యలను ప్రజలంతా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.

మూడు నెలల నుంచి మణిపూర్‌లో మారణహోమం జరుగుతుంటే ప్రధాని మోడీ ఆ రాష్ట్రంలో పర్యటించి శాంతిని నెలకొల్పలేక పోయారని విమర్శించారు. ప్రారంభంలోనే ప్రధాని స్పందించి ఉంటే ఇంతటి దారుణాలు.. వందల కొద్ది మరణాలు, మహిళలపై సామూహిక లైంగికదాడులు జరిగేవి కావన్నారు. మణిపూర్‌లో బీజేపీ ప్రభుత్వాన్ని భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.

ఆ రాష్ట్రంలో శాంతిని నెలకొల్పేందుకు సుప్రీంకోర్టు ఆధ్వర్యంలో కమిటీని వేసి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. మతోన్మాద విధానాలకు పాల్పడుతున్న బీజేపీని గద్దె దించేవరకు ప్రజలంతా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అధ్యక్షతన జరిగిన సెమినార్‌లో నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షులు డేవిడ్ రాజు, ముస్లిం మైనార్టీ నాయకులు ముఫ్తి అస్సాన్ సాబ్, హఫీస్ ఇమ్రాన్, నాయకులు బోనగిరి లింగయ్య, మీసాల గోవర్ధన్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, బుర్రి శ్రీరాములు, పారేపల్లి శేఖర్‌రావు, మట్టిపల్లి సైదులు, కోటగోపి, చెరుకు ఏకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



అభ్యుదయవాదులకు అక్షర సత్కారం

- కే శ్రీనివాస్, ఖాదర్ మొయినుద్దీన్‌లకు మువ్వా పద్మావతి రంగయ్య పురస్కారం
- కే ఆనందాచారికి ఆవంత్స సోమసుందర్ పురస్కారం
- మువ్వా శ్రీనివాసరావు పుస్తకాల ఆవిష్కరణ

యువ కవులకు నవ స్వరాంజలి సత్కారాలు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

అక్షర యోధులకు, అభ్యుదయవాదులకు ఘన సత్కారం జరిగింది. దీనికి హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రం వేదిక అయ్యింది. తెలంగాణ సాహితీ, జాషువా సాహిత్య వేదిక, ఖమ్మం మువ్వా పద్మావతి రంగయ్య ఫౌండేషన్ సంయుక్తాధ్వర్యంలో బహిరంగ సభలను తలదన్నేలా సాహిత్య సభ జరిగింది. సాహిత్య రంగంలో యోధానుయోధులైన మహా కవులు, రచయితలు భారీ సంఖ్యలో హాజరైన ఈ కార్యక్రమానికి ప్రముఖ కవి, పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్ అధ్యక్షులుగా వ్యవహరించారు. 2021వ సంవత్సరానికి గానూ ప్రముఖ కవి ఖాదర్ మొహియుద్దీన్‌కు, 2022 సంవత్సరానికి ఆంధ్రజ్యోతి సంపాదకులు కే శ్రీనివాస్‌కు మువ్వా పద్మావతి రంగయ్య పురస్కారాలను అందచేశారు. మరో ప్రముఖ కవి, రచయిత కే ఆనందాచారికి ఆవంత్స సోమసుందర్ పురస్కారాన్ని అందచేశారు. ఈ సందర్భంగా 366 మంది రచయితలు రాసిన వ్యాసాలతో 1,347 పేజీలతో కూడిన కవితాంతరంగ విశ్లేషణల గ్రంథం 'అనితరుడు'ను ఆచార్య కొలకలూరి ఇనాక్ ఆవిష్కరించారు. తొలి ప్రతిని రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారి మౌళిరావుకు అందచేశారు. కోయి కోటేశ్వరరావు గ్రంథ పరిచయం చేశారు. అనంతరం ఆ పుస్తక సంపాదకవర్గానికి సన్మానం చేశారు. కొండ్రెడ్డి వెంకట్‌రెడ్డి రచించిన 'దృశ్యంఏ576 మెగాపిక్సెల్' పుస్తకాన్ని ప్రముఖ కవి శివారెడ్డి ఆవిష్కరించి, విక్టర్ రాజుకు తొలి ప్రతిని అందచేశారు. ఆచార్య పులికొండ సుబ్బాచారి పుస్తక పరిచయం చేశారు. శాంతసుందరి హిందీ అనువాద రచన 'సమాంతర ఛాయలు' పుస్తకాన్ని ప్రముఖ కవి నగ్నముని ఆవిష్కరించి, తొలి ప్రతిని రచయిత జీవిత భాగస్వామి గణేశ్వరరావుకు అందచేశారు. ఈ పుస్తకాన్ని ఖాదర్ మొయినుద్దీన్ సభకు పరిచయం చేశారు. అనంతరం ఇదే పుస్తకం కన్నడ అనువాదాన్ని తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మెన్ జూలూరి గౌరీశంకర్ ఆవిష్కరించి, తొలి ప్రతిని కొండపల్లి పవన్‌కు అందచేశారు. కన్నడ అనువాదాన్ని లక్కూరి ఆనంద్ చేశారు. ఈ సందర్భంగా పురస్కార గ్రహీతలు తమ శుభాభినందనలు తెలిపారు. సాంప్రదాయ సన్మానాలకు డిజిటల్ ప్రత్యామ్నాయం రావాలంటూ కే శ్రీనివాస్ చెప్పగా, సాహిత్య సభలను బహిరంగ సభలుగా నిర్వహించడం మొవ్వా శ్రీనివాసరావుకే చెల్లిందంటూ ఆనందాచారి అన్నారు. అనంతరం యువ కళాకారులకు 'నవ స్వరాంజలి' పేరుతో సన్మానించారు. కార్యక్రమంలో కవి, రచయిత, ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న, ప్రెస్ అకాడమీ చైర్మెన్ అల్లం నారాయణ, ఆచార్య కాత్యాయనీ విద్మహే, తోటకూర ప్రసాద్, గుంటూరు లక్ష్మీనర్సయ్య, ఎన్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు. మువ్వా పద్మావతి రంగయ్య ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు మొవ్వా శ్రీనివాసరావు కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. ఆవంత్స సోమసుందర్ లిటరరీ ట్రస్ట్ (పిఠాపురం) సభ్యులు ఆనందాచారిని సత్కరించారు.



మౌనం



మౌనం పాటించిన 'మన్ కీ బాతీయుడు' ఎట్టకేలకు మౌనం వీడాడు. దొంగలు పడిన ఆరు నెలలకు కుక్కలు మొరిగిన చందాన మనవాడు మౌనం వీడాడు. కేవలం మాట్లాడించడానికి మహాపోరాటం చేయాల్సి వచ్చింది. అంతా చేస్తే ఏం మాట్లాడిండు. రక్తం చిందిన ఘటనకు కన్నీరు రాలేదు. అనాగరిక దుర్మార్గంపై కండ్లూ ఎర్రబడలేదు. అధికార దర్పమూ, వ్యంగ్యపు చలోక్తులు, అహంకారోక్తులు! ప్రజలు గమనిస్తున్నారు. మౌనం వహించేవారి వ్యూహాలనూ పసికడుతున్నారు. ఈ ద్వేషపూరిత మౌనాలపై గొంతులెత్తాల్సిన సమయమిది!

మునిలా మౌనమెందుకు నేస్తం, ఏదైనా మాట్లాడు అని మన మిత్రులను పలకరిస్తుంటాము. కొందరు చాలా మౌనంగానే ఉంటారు. మితభాషులుగా కనిపిస్తారు. కానీ లోపల ఎన్నెన్నో ఆలోచనలు తిరుగుతుంటాయి. మౌనం అనే మాట నేడు దేశంలో ఆవేశాన్ని తెప్పిస్తోంది. ఎందుకంటే మౌనం అనేది మునులకు, యోగులకు, తాపసులకు మాత్రమే అవసరమైనది. పాటించేది. గుడిలో అర్చకులు, బడిలో గురువులు, రైల్వేస్టేషన్‌లో ఎనౌన్సర్‌లు, శాసనసభలో ప్రజా ప్రతినిధులు, చట్టసభలలో నాయకులు మౌనంగా ఉంటామంటే కుదరదు. అంతే కాదు, ఆ ఉద్యోగాలకు అనర్హులవుతారు కూడా. మాట్లాడకుండా మౌనంగా ఉంటే, మేము జ్ఞానులమని అనుకుంటే కుదరనే కుదరదు. సూర్యుడు ఉదయించడం, కోడి పొద్దుటే కూత పెట్టటం, కుక్కలు మొరగటం సహజమైన ప్రకృతి నియమాలు అవి అలా జరగటం లేదంటే వికృతి ఏదో జరుగుతున్నట్లు. నియమమేదో తప్పినట్లు. నీటిని నిలువునా పాతేసినట్లుగా భావించాలి. అదే రకమైన నియమ రహిత, నీతి రహిత, ధర్మ రహిత ఆచరణను మనదేశనాయకుడిలో 'మౌనం' పేర చూస్తున్నాము. గత మూడు నెలలుగా దేశంలోని ఒక రాష్ట్రం కాలిపోతోంటే, మానవ హననం జరుగుతోంటే, పాలకుడు, రక్షకుడు మౌనం వహించడమా! ఇది మునుల మౌనానికే అవమానకరమైనది. పాలకుడుగా అనర్హుడవ్వాలి కదా!

మౌనం గురించి ఆధ్యాత్మికంగా ఆలోచిస్తే మంచి సాధనగానే వివరిస్తారు. మౌనం అంటే ఐహికమైన ఏ విషయాన్నీ పట్టించుకోకూడదు. అదుపు తప్పి మాట్లాడటం, అతిగా మాట్లాడటం తగ్గించుకోవటానికి మౌనం సాధన చేస్తుంటారు. మౌనంగా ఉండటమంటే లౌకిక ప్రపంచంలో కొంపలు అంటుకుపోతున్నా బెల్లం కొట్టిన రాయిలా మాట్లాడకుండా దేనికీ సమాధానం చెప్పకుండా ఉండటం కాదనీ శాస్త్రాలు వివరిస్తున్నాయి. తపస్సు చేసే ముని మౌనం పాటిస్తేనే ధ్యానం చేయగలడు. రాజ్యాన్ని పాలించేవాడు మాట్లాడకపోతే అధికారాన్ని కోల్పోతాడు. మౌనం వహిస్తున్న నేత ఎప్పటికీ మౌనాన్ని పాటిస్తున్నాడా! అంటే అదీ కాదు. తన గొప్పలు చెప్పుకోవడానికి అనర్గళంగా మాట్లాడుతూ తప్పులను కప్పిపుచ్చుకోవడమెలాగో తెలియక మౌనం వహించడాన్ని జ్ఞానుల మౌనంగా భావించలేము కదా! ఏమి చెప్పాలో తెలియనివారు, సహేతుక సమాధానాలు చెప్పలేనివారు మాత్రమే మౌనంగా ఉంటారు. నేరస్థుడు మౌనం వహిస్తే, నేరం అంగీకరించిన భావమే వస్తుంది. మౌనం సమస్యను సంక్లిష్టపరుస్తుంది. ఏడుస్తున్న పసివాన్ని చూసి మౌనంగా ఉండగలమా! కళ్ళెదుట రక్తం చిందుతుంటే గొంతు మూగపోతుందా! ఇవి ముని మౌనాలు కాదు. వ్యూహాత్మక మౌనాలు. కపట మౌనాలు. నేరపూరిత మౌనాలు!

సంపాదకీయం

మౌనంగానే ఉంటే ఈ వానరం నరునిగా మారదు. మాట మనిషి లక్షణం. మాట్లాడుకోవడం నాగరిక మానవులకు అవసరం. సకల జీవరాశులలో మనిషికే దక్కిన వరం మాట్లాడటం. మాటల కలబోతలోంచి మహాజ్ఞానం పుట్టుకు వచ్చింది. అలాంటి మాటకు దూరంగా ఉండి, మౌనంగా ఉండి సాధించేది ఏమీ ఉండదు. అన్యాయాలు, అక్రమాలు జరుగుతున్నప్పుడు గొంతెత్తక పోవడం నేరంగానే భావించాల్సి వస్తుంది. ఆనాడు కౌరవ సభలో ద్రౌపది వస్త్రాపహరణం జరుగుతుంటే ధృతరాష్ట్రుడుతో సహా భీష్మ ద్రోణాది మహామహులందరూ ఒక్కమాట మాట్లాడకుండా మౌనంగా ఉండిపోయారు. అందుకనే కురుక్షేత్ర యుద్ధం జరిగి కౌరవుల అన్యాయం నశించింది. రావణుడు అక్రమంగా సీతను మాయావేషంతో అపహరించుకుపోతుంటే వనంలోని ఏ మునీ వారించలేకపోయారు. అందుకే రామ రావణయుద్ధం జరిగి చెడును ఓడించటం జరిగింది. పురాణాల్లో, యితిహాసాల్లోనయినా అన్యాయాలు చేసినప్పుడు యుద్ధాలే జరిగాయి. న్యాయం, ధర్మం గెలిచింది. ఇప్పుడు కూడా మణిపూర్‌లో ఆదివాసీలను వివస్త్రలను చేసి, అత్యాచారాలు, హత్యలు యథేచ్ఛగా కొనసాగుతుంటే పరిపాలకుడయినవాడు మౌనం వహించడం ఎంత దుర్మార్గం! ఎంతటి అమానుషం! "మౌనం గొప్పది కాదు! మౌనం సమస్యలకు భాష్యం కాదు, మౌన వాఖ్య ప్రకటితం, అప్రకటిత హింసనాపదు. కళ్లముందే కీచకులు చెలరేగితే, ఆశలన్నీ అగ్నికి ఆహుతువుతుంటే మరణ మృదంగాన్ని హింస వినిపిస్తుంటే, నిప్పులు ప్రవహించాల్సిన దేహంలో, నీరు పుడుతోందా? ఈ మౌనం గతి మార్చే ధ్యానం కాదు" అన్యాయాలను చేయిస్తున్న ఘోరం! అంటాడు కవి.

మౌనం పాటించిన 'మన్ కీ బాతీయుడు' ఎట్టకేలకు మౌనం వీడాడు. దొంగలు పడిన ఆరు నెలలకు కుక్కలు మొరిగిన చందాన మనవాడు మౌనం వీడాడు. కేవలం మాట్లాడించడానికి మహాపోరాటం చేయాల్సి వచ్చింది. అంతా చేస్తే ఏం మాట్లాడిండు. రక్తం చిందిన ఘటనకు కన్నీరు రాలేదు. అనాగరిక దుర్మార్గంపై కండ్లూ ఎర్రబడలేదు. అధికార దర్పమూ, వ్యంగ్యపు చలోక్తులు, అహంకారోక్తులు! ప్రజలు గమనిస్తున్నారు. మౌనం వహించేవారి వ్యూహాలనూ పసికడుతున్నారు. ఈ ద్వేషపూరిత మౌనాలపై గొంతులెత్తాల్సిన సమయమిది!

బీసీ జనగణనపై దాగుడుమూతలెందుకు?

ఆర్. రాజేశమ్

2024 పార్లమెంటు ఎన్నికల వ్యూహాల 'మన్ కీ బాత్'ని ప్రధాని నరేంద్రమోడీ బయటపెట్టాడు. విదేశీ పర్యటనల అనంతరం దేశానికి రాగానే భోపాల్‌లో జరిగిన బీజేపీ కార్యకర్తల సమావేశంలో ప్రసంగించాడు. ఉమ్మడి పౌరస్మృతి విషయంలో ప్రతిపక్షాలు అకారణంగా ప్రజలను రెచ్చగొడుతున్నాయని, ఒకే దేశంలో రెండు చట్టాలను ఉండనీయమని, ఉమ్మడి పౌరస్మృతిని అమలు చేయాలని రాజ్యాంగం నిర్దేశిస్తున్నదని ప్రకటించాడు. యూసీసీ - యూనిఫాం సివిల్ కోడ్ (ఉమ్మడి పౌరస్మృతి)ని తేవాలని నరేంద్ర మోడీ తొందరపడుతుంటే... దానికంటే ముందు బీసీసీ - బీసీ సెన్సస్ (బీసీ జనగణన) చేపట్టాలని దేశంలోని మెజార్టీ వర్గాలైన బీసీ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. యూసీసీ అనేది మోడీకి తన మాతృసంస్థ ఆర్ఎస్ఎస్ నిర్దేశించిన లక్ష్యమైతే నరేంద్ర మోడీని ఓట్లేసి ప్రధాని పదవిలో కూర్చుండబెట్టిన మెజారిటీ ప్రజల 'మన్ కీ బాత్' మాత్రం బీసీసీ వైపే నిలిచి ఉన్నది.

త్వరలో చేపట్టనున్న జనాభా లెక్కలలో కులాల వారి జనాభా లెక్కలు సేకరించడంతో పాటు బీసీ వర్గాల జనగణన, వారి సామాజిక ఆర్థిక స్థితిగతుల గణాంకాలనూ సేకరించాలనే డిమాండ్ నేడు దేశవ్యాప్తంగా బీసీ వర్గాలు ముందుకు తెస్తున్నాయి. ప్రభుత్వ నిధులు, సంక్షేమ పథకాల విషయంలో తమకు దక్కాల్సిన వాటా, తమ రిజర్వేషన్ల కోటా తేలాలంటే తమ జనాభా లెక్కలు తేలితేనే సాధ్యమవుతుందని ఆ వర్గాలు ఆశిస్తున్నాయి. నరేంద్ర మోడీ గొప్పగా చెప్పుకున్న సబ్ కా సాథ్, సబ్ కా వికాస్ అర్థం ఇదేనని సైతం వారు గుర్తుచేస్తున్నారు. బీసీ వర్గాల జనాభా లెక్కలు సేకరిస్తామని బీజేపీ ప్రభుత్వం సైతం గతంలో హామీనిచ్చింది. 2018లో పార్లమెంట్ వేదికగా నాటి హోంశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ 2021లో జరగనున్న జనాభా లెక్కలలో బీసీ జనగణన సైతం చేపడతామని తెలిపారు. అగ్రవర్ణాల ఒత్తిళ్లకు తలొగ్గిన నరేంద్ర మోడీ ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన హామీ విషయంలో వెనక్కు తగ్గి బీసీ జనాభా లెక్కలు సేకరిస్తే దేశంలో కులతత్వం పెరిగి పోతుందంటూ అహేతుక వాదనలను ముందుకు తీసుకొచ్చి, మెజారిటీ ప్రజల

2001లో జరగనున్న జనాభా లెక్కల్లో బీసీల జనాభా లెక్కలు తేల్చాలని పార్లమెంటులో ఏకగ్రీవ తీర్మానం ద్వారా ప్రకటించింది. ఆనాడు అధికారంలో ఉన్న వాజ్‌పేయి నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం... ఆర్ఎస్ఎస్ ఆదేశాలకు అనుగుణంగా.. 'మా ప్రభుత్వం బీసీ జనగణన చేపట్టబోదు' అంటూ ప్రకటించింది. ఆ కారణంగా స్వతంత్ర్య భారతదేశంలో చేపట్టాల్సిన మొట్టమొదటి బీసీ జనగణన అటకెక్కింది. 2011నాటికి అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం దశాబ్దపు జనాభా లెక్కల్లో కాకుండా... ప్రత్యేకంగా బీసీ జనాభా లెక్కలు సేకరించి... సదరు నివేదిక వెలువడక ముందే దిగిపోయింది. 2014లో అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం 2011 బీసీ జనగణన నివేదికని విడుదల చేయకుండా తొక్కిపట్టేసింది.

న్యాయమైన డిమాండ్‌ను తిరస్కరించాలని చూస్తున్నది.

మన దేశంలో జనాభా లెక్కల సేకరణ 1865లో మొదలైంది. బ్రిటన్‌లో ఉన్న పద్ధతికనుగుణంగా ప్రతి పదేండ్లకోసారి దేశవ్యాప్తంగా జనాభా లెక్కల సేకరణ జరిగేది. బ్రిటిష్ హయాంలో జరిగిన జనాభా లెక్కలన్నింటిలోనూ కులగణన కూడా విధిగా చేసేవారు. ఆ విధంగా 1865 నుండి 1941 వరకు జరిగిన అన్ని జనాభా లెక్కల్లో కులాల వారీ జనాభా లెక్కలు సైతం సేకరించారు. 1941లో జనాభా లెక్కల సేకరణ జరిగినా నాడు చెలరేగిన రెండవ ప్రపంచ యుద్ధపు అల్లకల్లోల పరిస్థితి కారణంగా ఆ రిపోర్టుల ప్రచురణ సరిగా జరగలేదు. ఆ విధంగా బ్రిటిష్ హయాంలో జరిగిన చివరి జనాభా లెక్కలుగా 1931 లెక్కలే సరిగా నమోదైనవని చెప్పుకోవాలి. స్వతంత్ర్య భారతదేశంలో మొదటి జనాభా లెక్కల సేకరణ 1951లో జరిగింది. నవ భారతంలో కులతత్వం సమసిపోతుందనే ఒక ఆదర్శ పూర్వక భావనతో నాటి ప్రభుత్వం కులగణన చేపట్టలేదు. 1950లో ఆమోదించిన రాజ్యాంగం ప్రకారం ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పించబడ్డాయి కాబట్టి ఎస్సీ, ఎస్టీల జనాభా లెక్కలు మాత్రమే సేకరించారు. 1980లో వెలుగు చూసిన మండల్ కమిషన్ నివేదిక ఎస్సీ, ఎస్టీల లాగా ఇతర వెనుకబడిన తరగతుల వారు సైతం అనేక రకాల వివక్షకు గురవుతున్నారని, ఆ వర్గాలకు విద్యావకాశాల్లో, ప్రభుత్వ ఉద్యోగాలలో సమప్రాతినిధ్యం ఇంకా దక్కలేదని తేల్చి చెప్పింది.

1990లో విశ్వనాథ్‌సింగ్ ప్రభుత్వం మండల్ కమిషన్ నివేదికని ఆమోదించడంతోపాటు, బీసీ వర్గాలకు విద్యావకాశాలు, ప్రభుత్వ ఉద్యోగాలలో రిజర్వేషన్స్ సౌకర్యం కల్పించింది. మండల్ కమిషన్ సమర్పించిన నివేదికలో జనాభా లెక్కల ఆధారంగా రిజర్వేషన్ పరిమాణం ఉండాలని తేల్చిచెప్పి, తాజా లెక్కలు లేవు కాబట్టి 1931 నాటి జనాభా లెక్కలనే ప్రాతిపదిక తీసుకుని బీసీ రిజర్వేషన్లను 27శాతంగా నిర్ణయించింది. బీసీల రిజర్వేషన్ సక్రమంగా అమలు కావాలంటే రాబోయే జనాభా లెక్కల్లో విధిగా బీసీ వర్గాల జనాభా లెక్కలు సైతం సేకరించాలని మండల్ కమిషన్ సిఫార్సు చేసింది. దానికనుగుణంగా 1996లో నాటి దేవగౌడ ప్రభుత్వం... 2001లో జరగనున్న జనాభా లెక్కల్లో బీసీల జనాభా లెక్కలు తేల్చాలని పార్లమెంటులో ఏకగ్రీవ తీర్మానం ద్వారా ప్రకటించింది. ఆనాడు అధికారంలో ఉన్న వాజ్‌పేయి నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం... ఆర్ఎస్ఎస్ ఆదేశాలకు అనుగుణంగా.. 'మా ప్రభుత్వం బీసీ జనగణన చేపట్టబోదు' అంటూ ప్రకటించింది. ఆ కారణంగా స్వతంత్ర్య భారతదేశంలో చేపట్టాల్సిన మొట్టమొదటి బీసీ జనగణన అటకెక్కింది. 2011నాటికి అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం దశాబ్దపు జనాభా లెక్కల్లో కాకుండా... ప్రత్యేకంగా బీసీ జనాభా లెక్కలు సేకరించి... సదరు నివేదిక వెలువడక ముందే దిగిపోయింది. 2014లో అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం 2011 బీసీ జనగణన నివేదికని విడుదల చేయకుండా తొక్కిపట్టేసింది.

అధికార బీజేపీ పార్టీకి మాతృసంస్థ అయిన ఆరెస్సెస్ మొదటినుంచీ మనుస్మృతిని శిరోధార్యంగా భావిస్తూ వస్తున్నది. మనుస్మృతిని అమలు పరచడమే తమ ఉద్దేశమని ఎన్నోమార్లు స్పష్టంగా తెలిపిన సంస్థ అది. మనుస్మృతి సమాజంలోని మైనారిటీ వర్గాలకే పెద్దపీట వేసిందని... మెజారిటీ వర్గాల ప్రయోజనాలకు మనుస్మృతి వ్యతిరేకమని మహాత్మాఫూలే, అంబేద్కర్లు తమ పరిశోధనలలో నిగ్గు తేల్చారు. "బ్రహ్మ శూద్రులకు ఒకటే ధర్మం నిర్దేశించెను. అదేమనగా పై మూడు ద్విజ వర్ణాలకు గుణనింద చేయక వారికి సేవ చేయటం (మనుస్మృతి 1-91) శూద్రుని సమక్షంలో వేదాలు పఠించరాదు (మను 4-99)" అనేవి మనుస్మృతి చాటి చెప్పిన కొన్ని ఆణిముత్యాలు! ఆ భావజాలానికి అనుగుణంగానే బీజేపీ పార్టీలోని అగ్ర నాయకులు బహుజన వర్గాల ప్రయోజనాలకు విరుద్ధంగా ఎన్నోమార్లు మాట్లాడారు. నరేంద్ర మోడీ మొదటి ప్రభుత్వ హయాంలో లోక్‌సభ స్పీకర్‌గా వ్యవహరించిన సుమిత్రా మహాజన్ "బీసీ, ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లు ఇంకెన్నాళ్లు? తాము అను భవిస్తున్న రిజర్వేషన్ల కారణంగా సమాజ విచ్ఛిన్నానికి కారకులమవు తున్నామని బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజలు గుర్తించా లంటూ" వ్యాఖ్యానించారు. ఆ పార్టీ ఓబీసీ మోర్చా నాయకులు కె.లక్ష్మణ్ సైతం... బీసీ, ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లు రద్దుచేసి ఆర్థిక ప్రాతిపదికన అందరికీ రిజర్వేషన్స్ కల్పించాలని పేర్కొన్నారు. ఈ రీతిన స్పష్టమైన మనువాద అనుకూల వైఖరి కలిగి ఉన్నారు. కాబట్టే బీజేపీ నాయకులు బీసీ జనగణనకు మోకాలడ్డుతున్నారని నేడు బీసీ వర్గాల ప్రజలు భావిస్తున్నారు.

2021 ఆగస్టు 23న బీహార్ రాష్ట్రం నుంచి ముఖ్యమంత్రి నితిష్ కుమార్ నాయకత్వంలోని అఖిలపక్ష బృందం ప్రధాని నరేంద్ర మోడీని కలిసి... రానున్న జనాభా లెక్కల సేకరణలో భాగంగా బీసీవర్గాల జన గణన సైతం చేపట్టాలని డిమాండ్ చేయడంతో ఈ ఉద్యమం కొత్త రూపం తీసుకున్నది. "ఈ దేశంలో కుక్కలకి, కోళ్ళకి, పశు సంపదకు సైతం లెక్కలు ఉంటాయి.. మా బీసీ వర్గాల జనాభా ఎంతో తేల్చడానికి అభ్యంతరం ఏమిటి?" అంటూ ఆ రోజు బీహార్ ప్రతిపక్ష నేత తేజస్వి యాదవ్ వేసిన



ప్రశ్న... మెజారిటీ ప్రజల మనోగతాన్ని తెలియజేస్తున్నది. నేడు దేశంలోని అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు బీసీ జనగణనకి మద్దతుగా నిలిచాయి. కాంగ్రెస్, ఆర్జేడీ, జేడీయూ, సీపీఐ(ఎం), సీపీఐ, ఆప్, బీజేడీ, డీఎంకే, టీఆర్ఎస్, టీడీపీ, వైఎస్సార్సీపీలు సైతం బీసీ జనగణనకు మద్దతు తెలిపాయి. తెలంగాణ, ఏపీ, బీహార్, ఒరిస్సా రాష్ట్రాల అసెంబ్లీలలో ఏకగ్రీవ తీర్మానాలు ఆమోదించబడ్డాయి. బీజేపీ సైతం అధికారంలో రాకముందు స్వయంగా బీసీ జనగణనకు మద్దతునిచ్చింది. కాబట్టి ఈ అంశంపై దేశవ్యాప్తంగా ఏకాభిప్రాయం ఉన్నదని నిరూపితమైంది. అయినా నరేంద్రమోడీ ప్రభుత్వంలో ఎలాంటి కదలిక లేకపోవడాన్ని మెజార్టీ వర్గాల ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. సామాజిక వివక్షకు గురైన తమకు సామాజిక న్యాయం అందించాలని ఒకవైపు బీసీ వర్గాలు ఉద్యమిస్తుంటే వారి ఉమ్మడి ప్రయోజనాలను దెబ్బతీసేలా అగ్రవర్ణాల 10శాతం రిజర్వేషన్స్‌కు నరేంద్ర మోడీ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మరోవైపు రిజర్వేషన్లకు ఆధారంగా నిలిచిన ప్రభుత్వరంగ సంస్థల ప్రయివేటీకరణ దూకుడుగా సాగుతున్నది. ఈ పరిణామాలతో మరింత అగ్రహించిన బడుగులు జనాభాలో తమ శాతమెంతో, ప్రభుత్వ పథకాలలో తమకు దక్కుతున్న వాటా ఎంతో

దేశ ప్రజలకు సామాజిక న్యాయం అందించడమనేది ఆయా వర్గాలకు అందించే భిక్షగా భావించరాదు. దేశ పునర్నిర్మాణ ప్రక్రియలో అది ఒక భాగం. ఈ దేశంలో గతంలో రెండువేల ఏండ్లుగా అమలైన సంకుచిత మనుస్మృతి విధానాల కారణంగా మెజారిటీ శ్రామిక వర్గాలు వివక్షకు గురయ్యారన్న వాస్తవాన్ని గుర్తించి వారికి దక్కాల్సిన సమన్యాయం అందించే ప్రక్రియ దేశ ప్రజల మధ్య ఐక్యత పెంపొందిస్తుంది. అదే అసలైన దేశాభివృద్ధి. వివిధ వర్గాల ప్రజల మధ్య కొనసాగుతున్న అసమతుల్య అభివృద్ధి... ప్రజల మధ్య విభేదాలను పెంచి పోషించడంతోపాటు దేశ ఐక్యతకు విఘాతంగా నిలుస్తుంది.

నిగ్గుతేల్చాలని నిలదీసి అడుగుతున్నారు.

కులాల వారీ జనాభా లెక్కలు సేకరిస్తే దేశంలో కులతత్వం పెరిగిపోతుందనే వాదనలో ఎలాంటి హేతుబద్ధతా లేదు. ప్రభుత్వ గణాంకాలకు ఆయా వర్గాల మనోభావాలకు ఎలాంటి సంబంధం లేదు. గణాంకాల సేకరణ ఒక శాస్త్రీయ ప్రక్రియ. ఎవరికి నచ్చినా, నచ్చకపోయినా నేడు దేశంలో నెలకొన్న పరిస్థితిని గణాంకాలు తేల్చిచెబుతాయి. ఏ దేశంలోనైనా గణాంకాల సేకరణ విషయంలో ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలు తమ ఇష్టాలను రుద్దే రీతిలో ప్రవర్తించరు. నేటి వరకు కొనసాగుతున్న విధానంలో భాగంగా జనాభా లెక్కల్లో ఆయా మతాల వారీ లెక్కలు సేకరిస్తున్నారు. వివిధ భాషలను మాట్లాడేవారి జనాభా ఎంతో సైతం తేలుస్తున్నారు. జనాభా లెక్కల కారణంగా మత వైషమ్యాలు పెరుగుతున్నాయని, భాషా విభేదాలు చెలరేగుతున్నాయనే వాదనలు నేటివరకు ఎవ్వరూ లేవనెత్తలేదు. కులాల వారీ జనాభా లెక్కల సేకరణ సైతం అదే రీతిలో ఎలాంటి అవాంఛిత పరిణామలకు దారి తీయదు. సామాజిక వివక్ష కారణంగా సమ అభివృద్ధికి నోచుకోని వర్గాలకు సామాజిక న్యాయం అందించడానికి తోడ్పడడంతో పాటు ఆయా వర్గాల ప్రజల మధ్య అనవసర గొడవలను నివారించి దేశ ఐక్యతకు సహకరిస్తుంది ఆ విధానం. బీసీ జనగణన చేపట్టడానికి నయా పైసా అదనపు ఖర్చు చేయాల్సిన అవసరం లేదు. జనాభా లెక్కల సేకరణ పత్రంలో 8వ కాలంలో ప్రస్తుతం ఇలా ఉన్నది: "ఇతడు/ ఈమె, ఎస్సీ, ఎస్టీ వర్గానికి చెందినవారా? అయిన పక్షంలో ఎస్సీ అయితే 1 అని, ఎస్టీ అయితే 2 అని పక్కనున్న బ్రాకెట్‌లో రాయండి" అని ఉంటుంది. బీసీ జనగణన చేపట్టడానికి అదే కాలంలో "సదరు వ్యక్తి ఓబీసీ అయితే 3 అని రాయండి" అని సవరిస్తే సరిపోతుంది.

దేశ ప్రజలకు సామాజిక న్యాయం అందించడమనేది ఆయా వర్గాలకు అందించే భిక్షగా భావించరాదు. దేశ పునర్నిర్మాణ ప్రక్రియలో అది ఒక భాగం. ఈ దేశంలో గతంలో రెండువేల ఏండ్లుగా అమలైన సంకుచిత మనుస్మృతి విధానాల కారణంగా మెజారిటీ శ్రామిక వర్గాలు వివక్షకు గురయ్యారన్న వాస్తవాన్ని గుర్తించి వారికి దక్కాల్సిన సమన్యాయం అందించే ప్రక్రియ దేశ ప్రజల మధ్య ఐక్యత పెంపొందిస్తుంది. అదే అసలైన దేశాభివృద్ధి. వివిధ వర్గాల ప్రజల మధ్య కొనసాగుతున్న అసమతుల్య అభివృద్ధి... ప్రజల మధ్య విభేదాలను పెంచి పోషించడంతో పాటు దేశ ఐక్యతకు విఘాతంగా నిలుస్తుంది. మహాత్మ ఫులే, అంబేద్కర్లు కోరుకున్న రీతిలో ప్రజలకు సామాజిక న్యాయం అందించడమనేది ఈ దేశ పాలకులు తాము చేపట్టాల్సిన తప్పనిసరి కర్తవ్యంగా స్వీకరించాల్సిన అవసరం ఉన్నది.

సెల్: 9440443183

నరంలేని నాలుక

ఆయన మాటలు అస్సలు పట్టించుకోవద్దు, ఆయనది నరంలేని నాలుక. ఈ డైలాగ్ ఎప్పుడో ఒకప్పుడు ఎవరో ఒకరి నోటినుండి వినే ఉంటారందరూ. అది అలా అలా పాకి పాకి ఇంకొందరు ఆ మాటలు నేర్చుకుంటారు. నేర్చుకోవడమే కాదు సమయం, సందర్భం వచ్చినా, రాకున్నా దాన్ని సృష్టించి మరీ వాడతారు. నరం లేని నాలుక అంటారు కాని అది అబద్ధం. నాలుకకూ ఓ నరముంటుంది. దాని పేరు హైపోగ్లాసల్ నరం. నాలుకకు నరం ఉండదని చెప్పడం అబద్ధమైతే, ఎన్నో అబద్ధాల్ని ఆ నాలుక ద్వారానే చెబుతారు. అయినా నాలుకేం చేస్తుంది పాపం, మెదడు ఎలా మాట్లాడమంటే అలా మాట్లాడుతుంది, అస్సలు మాట్లాడొద్దు అని మెదడు చెబితే మౌనంగా ఉంటుంది. అవసరాన్ని బట్టి పోతుంది. ఏది జరిగినా, ఎందరు ఏమన్నా వినీ విననట్టు ఉండు నేను నోరు విప్పమన్నప్పుడే విప్పు అని చెబితే అలాగే చేస్తుందది.



జె. రఘుబాబు
9849753298

మాట్లాడినా, మౌనంగా ఉన్నా పదిమంది మంచికోరేవాళ్ళకు చాలా ఉపయోగపడుతుంది నాలుక. తనకు, తమవాళ్ళకు అవసరమనుకుంటే అది ఊరకే ఉంటుంది. దేశమంతా మంటల్లో ఉన్నప్పుడు నాయకుడు నోరు విప్పడు. అది అతడి మెదడు సందేశం. ఎక్కువమంది విన్నప్పుడే ఏదైనా చెబుతాను అని భీష్మించుకుని కూచుంటే ఎవరూ ఏమీ చేయలేరు. అది వారి తెలివి. ఈ మధ్య కృత్రిమ తెలివి అంటూ చెబుతున్నారు. మనిషి మెదడు అవకాశం కొద్దీ ఎలాగైతే పనిచేస్తుందో ఈ కృత్రిమ తెలివి కూడా అంతే. మనుషుల అవసరాలకు స్పందించేలా మాత్రమే దాన్ని వాడతారు. రుద్రాలిక నయనజాలిక, కలకత్తా కాళిక నాలిక, కావాలోయ్ నవకవనానికి అని నవకవితలో మహాకవి శ్రీశ్రీ చెబుతారు. రాబందుల రెక్కల చప్పుడు, పొగగొట్టపు భూంకార ధ్వని గురించి కూడా చెబుతాడాయన. రాబందు నిశ్శబ్దంగా తనపని తాను చేసుకుపోతుంది. ఏదైనా ప్రాణిని చంపి తినాలన్నప్పుడు మాత్రం తన రెక్కలను ఉపయోగించుకొని, తనక్కావలసిన పద్ధతిలో వాటిని కొడుతుంది. ఆ శబ్దం ఎవ్వరూ వినుండకపోవచ్చు కాని మహాకవి విన్నాడు. ఎందుకంటే ఆయన ప్రజల మనిషి కాబట్టి.

మహాకవి కాబట్టి, నవ్యతకు మార్గ నిర్దేశకుడు కాబట్టి మహాకవి ఎన్నెన్నో రాశాడు. ఆ కొత్తదనం వద్దు, ప్రాచీన కాలానికి ఎన్ని వందల సంవత్సరాలు వీలైతే అన్ని సంవత్సరాలు వెనక్కు తీసుకుపోవాలనుకునే నాయకుడికి కలకత్తా కాళిక నాలిక అవసరం లేదు. రంగులు మార్చే ఊసరవెల్లి నాలుక కావాలతనికి. అతని వెనుక కూచొని, టీవీల్లో చూస్తూ, సెల్లుల్లో వింటూ చప్పట్లు చప్పట్లు కొట్టేవారిది కూడా అదే పరిస్థితి. వీలైంతగా దేశాన్ని వెనక్కు, వెనక్కు ఎంత వీలైతే అంత వెనక్కు తీసుకునిపోవడం. ఆ చప్పట్లు చరిచేవారిదీ ఇందులో భాగం ఉంటుంది, బాధ్యత ఉంటుంది. వాళ్ళకు దేశభక్తి ఉంది కదా! అందుకే ఆ పక్షాన ఉన్నారని చెప్పేవాళ్ళూ ఉన్నారు. ఇక వాళ్ళకేనా దేశభక్తి ఇతరులంతా దేశద్రోహులా, సమాధానం ఉండదు. మౌనమే పూర్తి అంగీకారం, సగం కానేకాదు. ఓ నాలుకా నీకెందుకే ఇన్ని కళలు? తెలీనివారికి తెలపడం సులభం, తెలిసినవాళ్ళకు చెప్పవలసిన పనిలేదు, తెలిసీ తెలియనట్టు నటించేవాళ్ళకు మాత్రం తెలపటం కష్టం.

సగటు ఆలోచనాపరుడికి చాలా కష్టమైన, క్లిష్టమైన, సంక్లిష్టమైన కాలం ఇది. దేశకాల పరిస్థితుల్ని చూస్తే కడుపు తరుక్కుపోతుందొక పక్క. అసత్యాలు రాజ్యమేలుతుంటాయి, సత్యం బట్టలు లేకుండా సంచరిస్తుంటుంది. భరతమాత గురించి వేరే విధంగా

సురుకు



మాట్లాడకూడదట. వాళ్లుచెప్పినట్టే వినాలట. ఏమన్నా అంటే ఇలా ఇంతవరకూ ఎవ్వరూ అనలేదన్న అపవాదు. ఇంగ్లీషు పేరొచ్చేలా దేశపు పేరును వాడొద్దట. దాన్ని అపహాస్యం చేస్తారు. నిజాలు చెప్పవలసిన చట్టసభల్లో జోకులేస్తారు, వీరంగం చూపిస్తారు.

వాళ్లు ఎన్ని గాలి కబుర్లు చెప్పినా వినాలి అంతే కాని ఇటు పక్క కూచున్న వాళ్ళు గాలిలో చేతులు ఊపకూడదు. కేసు పెట్టినా పెడతారు. మాట్లాడవలసిన అసలు విషయాన్ని ఊరకే అలా టచ్ చేసి మిగతా సమయాన్ని అంటే ప్రజల సమయాన్ని తమకు వాడుకుంటారు. ప్రజల డబ్బంటే లెక్క లేనివాళ్ళకు ప్రజల సమయం ఓ లెక్కనా? ఇక నరం లేని నాలుక లాగే ఎముక లేని చేయి ఒకటుంది. బాగా దానం చేసేవాళ్ళ చేయికి ఎముక ఉండదంటారు. అంటే ఉత్త కండరాలు ఆత్రమే ఉండాలి లెక్క ప్రకారం. ఇది కూడా శుద్ధ అబద్ధం. ప్రజలకు ఇచ్చే విషయంలో గట్టి గట్టి ఎముకలుంటాయి. అవే ఎముకలు మిత్రులకు ప్రజల సొమ్ము ధారబోసే విషయంలో తమ శరీరంలో ఉన్న ఎముకలు, కండరాలు, నరాలు ఒకటేమిటి ఏవీ పనిచేయవు. సర్వం అప్పజెబుతారు.

చివరాఖరికి చెప్పేదేమంటే నాలుక ఉంటుంది కాని పని చేయించరు. ఎముకలు ఉంటాయి కాని లేనట్టే ఉంటారు. సమయం ఉంటుంది కాని కేటాయించరు. అయినా నోరు విప్పించే మార్గాలు, విప్పిన నోట్లోనుంచి మాటలు తెప్పించే మార్గాలు, ఎముకలు విరగ్గొట్టి మిత్రులకు దానాలు చేయించేవారిని నివారించే మార్గాలు, ప్రజల సమయాన్ని ప్రజలకే వాడాలన్న విషయం తెలిపే మార్గాలు అనేకం ఉంటాయి. వాకిలి వేసి గదిలో పిల్లి వెంట పడితే అది రెండు మూడు రవుండ్లు అయ్యాక తిరగబడుతుంది, ఎదురు తిరుగుతుంది. అదే విధంగా మాట్లాడని నోటికి, నాలుకకున్న నరానికి కరెంటు షాకు కొట్టించి మరీ తెరిపిస్తారు, మాట్లాడేలా చేస్తారు. ■

దిగజారుతున్న రాజ్యాంగ స్ఫూర్తి - ఒక పరిశీలన

కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రతిపాదించిన "జాతీయ రాజధాని ప్రాంత ఢిల్లీ ప్రభుత్వ చట్ట సవరణ బిల్లు" పూర్తిగా రాజ్యాంగ వ్యతిరేకమైనది. భారత రాజ్యాంగంలో సమైక్య నిర్మాణాన్ని గురించి స్పష్టమైన లిఖిత అధికరణాలున్నాయి. ఇవి సమాఖ్య వ్యవస్థలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమకు రాజ్యాంగపరంగా ఇవ్వబడిన అధికార నియమ, నిబంధనల మేరకే అవి నడుచుకోవాలి. ఒకదాని అధికార పరిధిలోకి మరొకటి చొచ్చుకొని వస్తే, అది పాలనా వ్యవస్థను గందరగోళంలో పడవేసి వ్యవస్థను స్తంభింపజేస్తుంది. ఇంత పెద్ద దేశంలో కేంద్ర- రాష్ట్ర ప్రభుత్వాలు రూపొంధించిన చట్టాలు సక్రమంగా అమలు కావాలంటే పాలనాపరమైన వ్యవస్థా నియమాలు (ఆర్గనైజేషనల్ సిస్టమ్ ప్రిన్సిపుల్స్) ఆ పాలనా వ్యవస్థలో భాగమైన ప్రతి విభాగం, సిబ్బంది తప్పక వాటిని పాటించాల్సిందే. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన 'బిల్లు' దేశ రాజధాని ఢిల్లీ పరిధిలోని ఎన్నికైనటువంటి మంత్రివర్గ అధికారాలను నిర్వీర్యం చేసేందుకు ఉద్దేశింపబడింది. ప్రభుత్వం అధికారుల పోస్టింగులపై, బదిలీలపై లెఫ్టినెంట్ గవర్నర్ (ఎల్జీ)కి సంపూర్ణ నియంత్రణను మంజూరు చేసేందుకు ఉద్దేశించింది. దీనిని అనుమతించినట్లయితే ఎన్నికైన ప్రతినిధులకు ఇవ్వబడిన ప్రజాస్వామ్య అధికారం బలహీనమైపోతుంది. భారత రాజ్యాంగాల్లో పొందుపరచబడిన కేంద్ర-రాష్ట్ర సూత్రాలకు అది సంపూర్ణంగా విరుద్ధమైనది. రాజ్యాంగంలోని ఒకటో అధికరణం భారతదేశం "రాష్ట్రాలు యూనియన్"గా ఉంటుందని స్పష్టంగా పేర్కొంది. ఈ నిర్వచనం



డాక్టర్ కె.రామ్‌కిషోర్

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఏర్పడిన ఒక 'ఆర్గానిక్ లింక్' వంటిది. భిన్నత్వంలో ఏకత్వంతో కూడిన'దేశ ఐక్యత'ను ఇది సూచిస్తుంది. సహకార సమాఖ్య (కోపరేటీవ్ ఫెడరల్) స్ఫూర్తిని కలిగివుంది.

రాష్ట్రాలలో సమర్థవంతమైన పాలన అందించడానికి ఎన్నుకోబడిన ప్రభుత్వాలకు కొన్ని హక్కులు, బాధ్యతలను రాజ్యాంగం ఇచ్చింది. రాజ్యాంగంలో ఆర్టికల్ 239 ఢిల్లీ నేషనల్ క్యాపిటల్ టెర్రిటరీ (ఎన్‌సీటీడీ) ప్రత్యేకమైన గుర్తింపుని ఇస్తుంది. ఇది కేంద్ర పాలిత ప్రాంతం (యూనియన్ టెరిటరీ) అయినప్పటికీ, రాష్ట్రస్థాయితో సమానమైనటువంటి హోదాను అది మంజూరు చేస్తున్నది. ఈ ప్రత్యేక నిబంధన ఢిల్లీలో ఎన్నుకోబడిన ప్రభుత్వానికి వివిధ పరిపాలన విషయాలపై గణనీయమైన అధికారాలను కలిగి ఉండేలా చేస్తుంది. ప్రజాస్వామిక వ్యవస్థలో ప్రజల ఓటుద్వారా ఎన్నికైన ప్రభుత్వానికి ఉద్యోగ బృందంపై పూర్తి అధికారాలుంటాయి. ఉద్యోగులను నియమించటం, ప్రమోషన్లు ఇవ్వటం, క్రమశిక్షణా చర్యలు తీసుకోవడం, అవార్డులు, రివార్డులను ప్రకటించటం, సస్పెండ్ చేయటం, అవసరమైతే పూర్తిగా ఉద్యోగం నుండి తొలగించటం మొదలైన క్రమశిక్షణాయుతమైన పాలనాపరమైన అధికారాలు ప్రభుత్వానికి ఉంటాయి. కాబట్టి ఉద్యోగులు ప్రభుత్వానికి లోబడి బాధ్యత వహించాలి. ఎన్నికైన ప్రభుత్వం ప్రజలకు బాధ్యత వహిస్తుంది. ఇది ప్రజాస్వామ్య పాలనా వ్యవస్థలో భాగం. ఇదే విషయాన్ని 2018లో సుప్రీంకోర్టు ఢిల్లీ పరిపాలన వ్యవస్థ స్వరూప, స్వభావాన్ని నొక్కి చెప్పింది.



కేంద్రపాలిత ప్రాంతం అయినప్పటికీ లెఫ్టినెంట్ గవర్నర్‌కు ఇతర రాష్ట్రాలలో గవర్నర్‌కు ఉన్న విధి, విధానాలే వర్తిస్తాయి. అంతకు మించి అదనపు అధికారాలు, హోదా ఉండవు. 2023 మే 1న ఇచ్చిన తీర్పులో ఎన్‌సీటీడీలో అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్‌లపై ఢిల్లీ ప్రభుత్వ అధికారమే అంతిమమని సుప్రీంకోర్టు పునరుద్ఘాటించింది.

సుప్రీంకోర్టు సమైఖ్య పాలనా సూత్రాలనే మరోసారి సమర్థించింది. ఇక్కడ ఎన్నికైన ప్రజా ప్రతినిధులకే అధికారాలు, బాధ్యతలు కలిగి ఉంటారు. వారు పౌర సేవకులు. ఓటర్లకు జవాబుదారీగా ఉంటారు. కనుక, లెఫ్టినెంట్ గవర్నర్(ఎల్జీ) ఢిల్లీ అసెంబ్లీలో ఎన్నికైన ప్రభుత్వ శాసన,పాలనా అధికారాల విషయంలో జోక్యం చేసుకోకూడదని స్పష్టం చేసింది. అయినప్పటికీ ప్రతిపాదిత సవరణ బిల్లు నగరపాలక సంస్థలో అధికారుల బదిలీ, పోస్టింగ్‌లపై లెఫ్టినెంట్ గవర్నర్‌కి సంపూర్ణ నియంత్రణను కల్పించాలని కోరింది. ఈ చర్య రాజ్యాంగ స్ఫూర్తిగా విరుద్ధం. ఇది దేశ ప్రజాస్వామ్య నిర్మాణాన్ని బలహీనపరుస్తుంది. నామినేటెడ్ లెఫ్టినెంట్ గవర్నర్ (ఎల్‌జీ)కి ఎన్నికైన ప్రభుత్వానికి అనవసరంగా పాలనా పరంగా ఘర్షణలు తలెత్తుతాయి. ఎల్‌జీ అనేది కేంద్ర ప్రభుత్వానికి ప్రాతినిధ్య వహించే నామినేటెడ్ పోస్ట్. పరిపాలన వ్యవహారాలపై 'ఎల్జీ'కి విస్తృత అధికారాలు ఇస్తే, ప్రజల చేత ఎన్నికైన ప్రభుత్వం నామ మాత్రం అవుతుంది. ఇది పూర్తిగా అప్రజాస్వామిక, అసంబద్ధ చర్య. ఈ బిల్లు పార్లమెంట్ ఆమోదం పొందితే సమైఖ్య నిర్మాణం బలహీనపడుతుంది. ఎన్నికైన రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రి మండలికి అర్థం లేకుండా పోతుంది. అధికారం ఒకచోట, బాధ్యతలు మరోచోట ఉండటం సహేతుకం కాదు. ఈ ప్రతిపాదిత బిల్లు సుప్రీంకోర్టు తీర్పును రద్దు చేసేలా కనిపిస్తుంది. దానిని 'బేఖాతర్' చేస్తుంది. ఈ బిల్లుకు ఆమోదం లభిస్తే అది ప్రమాదకరమైన దుష్ట సంప్రదాయానికి దారితీస్తుంది. ఇతర రాష్ట్రాల పాలనలో జోక్యం మరింతగా పెరిగిపోతుంది. క్రమంగా అధికార కేంద్రీకరణ జరిగి నియంతృత్వానికి దారితీస్తుంది. ఇప్పటికే మోడీ ప్రభుత్వం రాష్ట్రాలకు చట్టబద్ధంగా రావాల్సిన నిధులలో కోతలు పెడుతోంది. అన్ని అర్హతలు ఉన్నా బ్యాంకుల నుండి, ఇతర సంస్థలనుండి రుణాలు పొందకుండా ఆంక్షలు విధిస్తోంది. మోడీ గుజరాత్ ముఖ్య మంత్రిగా ఉండగా గవర్నర్ల వ్యవస్థను తీవ్రంగా వ్యతిరేకించాడు. పరిపాలనా విషయంలో కేంద్ర ప్రభుత్వ జోక్యం ఏమిటంటూ ఘాటుగా ప్రశ్నించాడు. రాష్ట్రాలకు రావాల్సిన నిధులు తగ్గినా, సకాలంలో నిధులు విడుదల కాకున్నా కాంగ్రెస్ ప్రభుత్వంపై ధ్వజమెత్తిన వ్యక్తే మళ్లీ అదేబాటలో నడుస్తున్నాడు. కేవలం ఈ బిల్లు విషయంలోనే కాకుండా భారతదేశాన్ని పాలించటంలో మోడీ మన రాజ్యాంగ ప్రవేశిక (ప్రియాంబుల్)ను అర్థం చేసుకోవాలనీ, మన దేశ ప్రజాస్వామ్య సూత్రాలను గౌరవించి పాటించాలని, పౌరులు, ప్రతిపక్షాల నాయకులు కూడా కోరుతున్నారు. మన దేశ సమైక్యతను, సమగ్రతను కాపాడటానికి సహకార సమాఖ్యా నిర్మాణమే ఉత్తమమైనది. మన రాజ్యాంగాన్ని కాపాడుకోవడంలో పౌరులు, ప్రజాస్వామిక సంస్థలు, మీడియా అందరు ఐక్యంగా నిలబడాలి. పూర్తి పరిరక్షణకు చేయి చేయి కలపాల్సిన అవసరం ఉంది. ప్రజల చైతన్యం, జాగరూకతపైనే ప్రజాస్వామ్య సౌధం నిలబడుతుంది.

సెల్: 9849328496

ఉద్యమకాలంలో ఉస్మానియా యూనివర్సిటీదే కీలక పాత్ర

- విద్యార్థులు, అధ్యాపకుల పట్ల గౌరవం
- నిజాంకాలేజీ హాస్టల్ భవన శంకుస్థాపనలో మంత్రి కేటీఆర్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఉద్యమ కాలంలో ఉస్మానియా యూనివర్సిటీ కీలకపాత్ర వహించిందని, విద్యార్థులు, అధ్యాపకుల పట్ల తమకు ప్రత్యేక గౌరవం ఉందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. వారి కోసం ఎంత అవసరమైతే అంత సహాయం చేస్తామని ప్రకటించారు. రూ.18.75కోట్లతో నిర్మించనున్న నిజాం కాలేజీ బాలుర హాస్టల్‌కు శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ '1993-96 వరకు ఈ కాలేజీలోనే చదువుకున్నాను. ఇక్కడికి వచ్చిన ప్రతిసారి నా విద్యార్థి జీవిత జ్ఞాపకాలు గుర్తుకొస్తాయి. నిజాం కాలేజీలో చదువుకున్నందుకు గర్వపడతాను. నిజాం కాలేజీకి గొప్ప పేరు ఉంది. నేను విదేశాలకు వెళ్ళినప్పుడు కూడా నిజాం కాలేజీలో చదువుకున్న విషయాన్ని గర్వంగా చెబుతాను. యూనివర్సిటీల్లో ఉస్మానియా యూనివర్సిటీ నాలుగో అత్యుత్తమ స్థానాన్ని సాధించడం సంతోషకరం. ఉస్మానియా యూనివర్సిటీ అభివృద్ధి కోసం ప్రభుత్వం పాటుపడుతుంది. యూనివర్సిటీ అభివృద్ధిలో పూర్వ విద్యార్థులను భాగస్వామ్యం చేసేలా ప్రారంభించిన కార్యక్రమం బాగుంది.

టీశాట్‌తో ఉస్మానియా టీవీ ఏర్పాటు చేయడం ద్వారా మారుతున్న పరిస్థి తులు, సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా విద్యను మరింతమందికి అందజేసేలా ప్రయత్నాలు చేయడం స్వాగతించదగిన విషయం. మాజీ సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి నిజాం కాలేజ్ విద్యార్థి అయినప్పటికీ తెలంగాణకు ఒక్క రూపాయి కూడా ఇవ్వనన్న ఆయన నిజాం కాలేజీ కోసం కూడ నిధులు ఇవ్వలేదు. డిగ్రీ బాలికల కోసం హాస్టల్ వసతి లేనప్పుడు వెంటనే స్పందించి హాస్టల్ నిర్మాణం చేసి, ప్రారంభించుకున్నాం. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన పేద విద్యార్థులకు వసతి సౌకర్యం ఉండాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టాం. విద్యాశాఖ నిధులకు అదనంగా పురపాలక శాఖలోని హెచ్‌ఎండీఏ ఆధ్వర్యంలో రూ.40.75 కోట్లు ఇచ్చాం. బాలుర హాస్టల్‌తో పాటు పది అదనపు తరగతి గదులను నిర్మించుకోబోతున్నాం. 15 నెలల్లో ఈ కార్యక్రమం పూర్తి చేస్తాం. నిజాం కాలేజీకి అవసరమైతే అదనపు నిధులను కూడా ఇస్తాం. కాలేజీ గ్రౌండ్‌కు ఇబ్బంది రాకుండా ఈ భవన నిర్మాణాలు చేపట్టాలి. ఇందుకోసం అదనపు అంతస్తుల్లో భవనాలు నిర్మించుకునేందుకు అవసరమైతే ప్రత్యేకంగా అనుమతులు ఇస్తాం. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి అడిక్‌మెట్ వరకు రూ.16 కోట్లతో లింకు రోడ్‌ను వెంటనే మంజూరు చేస్తున్నాం' అని అన్నారు. విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ గురుకుల విద్యాసంస్థల ఏర్పాటు తర్వాత బాలికలు ఉన్నత విద్యా రంగంలోనూ రాణిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ విద్యారంగ సంస్థల్లో దాదాపు 60 నుంచి 70శాతం బాలికలు, మహిళలు ఉండడం ఒక మహిళా మంత్రిగా గర్వంగా ఉందన్నారు.

ఫ్యాక్స్‌కాన్ సిద్ధంగానే ఉంది

కేటీఆర్ ట్వీట్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

'ఫ్యాక్స్‌కాన్ తన వాగ్దానాలను నెరవేర్చడానికి సిద్ధంగానే ఉంది. ఆ గ్రూపుతో తమ స్నేహం స్థిరంగానే ఉంది.ఈ పెట్టుబడులు తెలంగాణ అభివృద్ధిని రుజువు చేస్తున్నాయి' అంటూ మంత్రి కేటీఆర్ శనివారం ట్వీట్ చేశారు. రంగారెడ్డి జిల్లా పరిధిలోని కొంగరకలాన్‌లో ఫాక్స్‌కాన్ తయారీ ప్లాంట్ నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని, ఈ యూనిట్‌లో రూ.1,656 కోట్ల పెట్టుబడులు పెట్టనుందని ఆయన తన ట్విట్టర్ ద్వారా ప్రకటించారు. ఈ నిర్మాణ పనులకు మే 15న కేటీఆర్ భూమి పూజ చేసిన సంగతి తెలిసిందే.

గ్రూప్-2 పరీక్షలు వాయిదావేసే వరకు పోరాటం

- దీక్ష విరమించిన ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

గ్రూప్-2 పరీక్షలు వాయిదా వేయాల్సిందేనని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఇదే అంశంపై శనివారం తన నివాసంలో సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. గత అర్ధరాత్రి పోలీసులు ఆయన గృహనిర్బంధం చేశారు. దీంతో ఉదయం 10 గంటలకు శాంతియుతంగా మొదలైన దీక్ష సాయంత్రం 4 గంటలకు ముగిసింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రూప్-2 పరీక్షలు వాయిదా వేయడం కోసం లక్షలాది మంది అభ్యర్థుల పక్షాన పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఇది 5.75లక్షల నిరుద్యోగుల పోరాటమని చెప్పారు. కేసీఆర్ నిరంకుశ పోకడలకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా బీఎస్పీ ఆధ్వర్యంలో సత్యాగ్రహ దీక్షలు జరిగాయని తెలిపారు. హైదరాబాద్‌లోని గన్‌పార్కు వద్ద అమరవీరుల స్థూపం దగ్గర టీజేఎస్ అధ్యక్షులు కోదండరాంతో కలిసి శాంతియుత దీక్ష చేయాలనే తన నిర్ణయాన్ని పోలీసుల నిర్బంధంతో ప్రభుత్వం జరగన్విలేదని తెలిపారు. శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు రాజ్యాంగం కల్పించిందని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణను జైలుగా మార్చిందని విమ ర్శించారు. రాజకీయ ప్రయోజనాలతోనే బీఆర్ఎస్ ప్రభుత్వం నోటిఫికే షన్లు వేస్తుందని తెలిపారు. అభ్యర్థుల ఆకాంక్షల మేరకు గ్రూప్-2 పరీక్ష ను వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. ఒకే అభ్యర్థి ఒకే రోజు ఇన్ని పరీక్షలు ఎలా రాస్తాడని ప్రశ్నించారు. గ్రూప్-2 పరీక్ష నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాత సిలబస్ మార్చారని తెలిపారు. మారిన సిలబస్‌కు ఇప్పటి వరకు మెటీరియల్ ఇవ్వలేదని చెప్పారు. ప్రశ్నిస్తే నాన్‌బెయిల్‌బుల్ కేసులు నమోదు చేయటమేంటని ప్రశ్నించారు.

ఆ 183 ఎన్‌కౌంటర్ల వివరాలివ్వండి

- యూపీ ప్రభుత్వాన్ని ఆదేశించిన సుప్రీంకోర్టు
- కేసుల పెరుగుదలపై న్యాయస్థానం ఆందోళన

న్యూఢిల్లీ: యూపీలో యోగి పాలనలో చోటు చేసుకున్న ఎన్‌కౌంటర్లపై దేశ సర్వోన్నత న్యాయస్థానం స్పందించింది. యూపీలో 2017 నుంచి ఇప్పటి వరకు జరిగిన 183 ఎన్‌కౌంటర్‌లకు సంబంధించిన విచారణ, దర్యాప్తు స్థితిగతులను వివరించే అఫిడవిట్‌ను సమర్పించాలని సుప్రీంకోర్టు.. ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ ఏడాది ఏప్రిల్‌లో గ్యాంగ్‌స్టర్ అతిక్ అహ్మద్, అతని సోదరుడు అష్రఫ్‌ల పోలీసు కస్టడీ మరణాలపై విచారించేందుకు రిటైర్డ్ సుప్రీంకోర్టు జడ్జి నేతృత్వంలో కమిషన్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్ల విచారణ సందర్భంగా.. కేసుకు మించిన పరిధిని విస్తరించినట్టు కోర్టు వెల్లడించింది. ఇటు యూపీలోనే కాకుండా దేశవ్యాప్తంగా ఇతర రాష్ట్రాల్లో కూడా పెరుగుతున్న పోలీసు ఎన్‌కౌంటర్‌లు, కస్టడీ మరణాల సంఘటనల పై జస్టిస్ ఎస్ఆర్ భట్ నేతృత్వంలోని ధర్మాసనం ఆందోళన వ్యక్తం చేసింది. ఇలాంటి ఘటనలపై దర్యాప్తు పురోగతిని పర్యవేక్షించడానికి క్రియాత్మక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయవలసిన అవసరాన్ని నొక్కి చెప్పింది.



హైదరాబాద్‌లో.. బంగారం ధరలు

(10 గ్రాములకు రూ.లలో)

24 క్యారెట్లు	- 59,620	▲ 110
22 క్యారెట్లు	- 54,650	▲ 100
కిలో వెండి	- 76,200	▼ -----



చికెన్ ధరలు

హైదరాబాద్

బ్రాయిలర్ చికెన్

ఫారం రేటు	రూ. 111
రిటైల్ (లైవ్)	రూ. 133
స్కిన్‌తో	రూ. 193
స్కిన్‌లెస్	రూ. 219

మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సహా 11 మందిపై కేసు

- ఎన్నికల అఫిడవిట్ టాంపరింగ్ వివాదంలో..
- 11 మందిపై మహబూబ్‌నగర్‌లో కేసు నమోదు

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఎన్నికల అఫిడవిట్ టాంపరింగ్ వివాదంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సహా 11 మందిపై మహబూబ్‌నగర్ రెండో పట్టణ పీఎస్‌లో కేసు నమోదు చేశారు. నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టు ఆదేశాల మేరకు శ్రీనివాస్ గౌడ్, పలువురు ఎన్నికల అధికారులపై పోలీసులు కేసు నమోదు చేశారు. మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఎన్నికల అఫిడవిట్ టాంపరింగ్‌కు పాల్పడ్డారని ఆరోపిస్తూ ప్రజాప్రతినిధుల కోర్టులో పిటిషన్ దాఖలైన విషయం తెలిసిందే. గతంలో పిటిషన్‌పై విచారణ చేసిన హైదరాబాద్ నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టు.. శ్రీనివాస్‌గౌడ్, పలువురు అధికారులపై కేసు నమోదు చేయాలని మహబూబ్ నగర్ పోలీసులను ఆదేశించింది. న్యాయస్థానం ఆదేశాలను పాటించలేదని.. వారిపై మహబూబ్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేయలేదని పిటిషనర్ రాఘవేంద్ర రాజు మరోసారి కోర్టును ఆశ్రయించారు. దీనిపై ఇవాళ ప్రజాప్రతినిధుల కోర్టు మరోసారి విచారణ చేసింది. వాదనలు విన్న ధర్మాసనం.. కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు వెంటనే సమర్పించాలని పోలీసులను ఆదేశించింది. కేసు నమోదు చేశారా? లేదా? ఒకవేళ నమోదు చేసి ఉంటే ఎఫ్ఐఆర్ సహా పూర్తి వివరాలు సాయంత్రంలోగా కోర్టుకు సమర్పించాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్ (పీపీ), పోలీసులను ఆదేశించింది. మహబూబ్‌నగర్ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోతే దాన్ని కోర్టు ఉల్లంఘన కింద భావించాల్సి వస్తుందని హెచ్చరించింది. కోర్టు ఆదేశాల మేరకు మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సహా 11 మందిపై కేసు నమోదు చేశారు.

జనరిక్ మందులు రాయకుంటే వైద్యులపై కఠిన చర్యలు

(మొదటిపేజీ తరువాయి)

నిబంధనావళిని జారీ చేసింది. కాగా, దేశంలోని ప్రతి వైద్యుడు జనరిక్ మందులనే ప్రిస్క్రైబ్ చేయాలని 2002లోనే భారత వైద్య మండలి (ఐఎంసీ) నిబంధనలు చేసింది. కానీ ఇందుకు భిన్నంగా వ్యవహరించే వైద్యులపై ఎలాంటి చర్యలను అందులో ప్రస్తావించలేదు. దీంతో తాజాగా ఆ నిబంధనల స్థానంలో ఎన్ఎంసీఆర్ఎంపీ నియమావళి-2023 అమల్లోకి తెచ్చినట్లు జాతీయ వైద్య కమిషన్ వెల్లడించింది. ఇందులో నిబంధనలను పాటించని వైద్యులపై చర్యలను కూడా పేర్కొన్నారు. నిబంధనావళిలోని కీలక అంశాలు..

- ప్రతి రిజిస్టర్డ్ మెడికల్ ప్రాక్టిషనర్ తమ వద్దకు వచ్చే రోగులకు జనరిక్ పేర్లతో ఔషధాలను రాయాలి.
- అనవసర మందులు, అహేతుకమైన ఫిక్స్‌డ్ డోస్ కాంబినేషన్ ట్యాబ్లెట్లను సూచించరాదు.
- నిబంధనలను ఎవరైనా ఉల్లంఘిస్తే.. సదరు వైద్యులను హెచ్చరించడంతో పాటు వర్క్‌షాపులకు హాజరయ్యేలా ఆదేశాలు జారీ చేస్తారు.
- ఒకవేళ పదే పదే నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడితే.. ఆ వైద్యుడి లైసెన్సును కొంతకాలం పాటు నిలిపివేస్తారు.
- మందుల చీటీలో ఔషధాల పేర్లను క్యాపిటల్ అక్షరాల్లో రాయాలని జాతీయ వైద్య కమిషన్ ఆ నిబంధనల్లో పేర్కొంది.

పేర్ల మార్పు అభివృద్ధి కాదు

మణిపూర్‌లో దాడులు జరుగుతుంటే ఎందుకు పట్టించుకోలేదు.. : మేడే రాజీవ్ సాగర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీజేపీ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన 9 ఏండ్లలో పేర్ల మార్పు తప్ప చేసిన అభివృద్ధి ఏమీలేదని తెలంగాణ ఫుడ్స్ చైర్మెన్ మేడే రాజీవ్ సాగర్ విమర్శించారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రజల దృష్టి మరల్చేందుకే ఇలాంటి చర్యలకు పూనుకుంటున్నారని విమర్శించారు. మణిపూర్‌లో శాంతి భద్రతల సమస్య తలెత్తిన.. మైనార్టీల మీద దాడులు జరుగుతున్న పట్టించుకోకుండా ఇలా పేర్ల మార్పు అంటూ హడావిడి చేస్తున్నారని తెలిపారు. మూకదాడులకు మరణ శిక్ష అని పార్లమెంట్ లో బిల్లు ప్రవేశ పెట్టిన కేంద్ర ప్రభుత్వానికి మణిపూర్ లో జరుగుతున్న దాడులు కనిపించడం లేదా.. అని ప్రశ్నించారు. దేశ ప్రజలు మణిపూర్ ఘటన పట్ల కేంద్ర ప్రభుత్వంపై కోపంతో ఉన్నారని వారి దృష్టి తిప్పేందుకే బీజేపీ ప్రయత్నిస్తుందని చెప్పారు. ముందు మణిపూర్‌లో సాధారణ పరిస్థితులు నెలకొనేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుని తరువాత మూక దాడులకు మరణ శిక్ష అంటే సమంజసంగా ఉంటుందన్నారు.

మౌనం వెనుక ?

(మొదటిపేజీ తరువాయి)

సంవత్సరాల క్రితం పుల్వామా ఉగ్ర దాడి బీజేపీ విజయానికి ఎలా దోహదపడిందో తెలుసు కదా. ఇప్పుడు మణిపూర్ హింస కూడా అదే విధంగా తమపై ఓట్ల వర్షం కురిపిస్తుందని ప్రధాని విశ్వాసం. నూహ్, గురుగ్రామ్‌లో జరిగిన మత ఘర్షణలు కూడా ఈ కోణంలోనే చూడాల్సిన అవసరం ఉంది.

నీరో చక్రవర్తిలా...

మణిపూర్ హింసపై ప్రధాని మౌనం మతోన్మాదులకు ఊతమిచ్చింది. గో సంరక్షకులుగా చెప్పు కుంటున్న వారు ముస్లింలు, దళితులపై విచక్షణా రహితంగా దాడులు చేసి యాభై మందిని పొట్టన పెట్టుకున్నారు. జాతుల మధ్య ఘర్షణలతో మణిపూర్ తగలబడిపోతుంటే...రోమ్ తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేలు వాయిస్తూ కూర్చున్న చందంగా పాలకులు నిర్వికారంగా చూస్తూ ఉండిపోయారు. నూహ్, గురుగ్రామ్, పల్వాల్ ప్రాంతాలలో చెలరేగిన మత హింస విషయంలోనూ ప్రధాని ఉద్దేశపూర్వకంగానే మౌనం వహించారు. నూహ్ హింసకు ముస్లిం యువకుడే కారణమంటూ హర్యానా హోం మంత్రి చేసిన ఆరోపణపై కూడా స్పందించలేదు. తద్వారా ఆయన వ్యాఖ్యను పరోక్షంగా సమర్థించారు. బీహార్‌లో ముస్లింలు ప్రశాంత జీవనం గడుపుతుంటే వీహెచ్‌పీ, బజరంగ్‌దళ్ సంస్థలు వారిపై కవ్వింపు చర్యలకు దిగాయి. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

దేశంలోని ఏ ప్రాంతంలో మత ఘర్షణలు జరిగినా మోడీ మౌనంగానే ఉండిపోతున్నారు తప్పించి ఎలాంటి వ్యాఖ్యలు చేయడం లేదు. మరోవైపు బీజేపీ, దాని అనుబంధ సంస్థల నాయకులు మాత్రం హిందువులు, మైనారిటీల మధ్య నిప్పు రాజేసి, దానితో చలి కాచుకొని, రాబోయే లోక్‌సభ ఎన్నికలలో మతపరమైన ఉద్వేగాలను ఎలా సొమ్ము చేసుకోవాలా అని ఆలోచిస్తున్నాయి. ఉదాహరణకు హర్యానాలో ముస్లింల ఆస్తుల విధ్వంసం ప్రారంభమైన నాలుగు రోజుల తర్వాత ఈ నెల 9న రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఓం ప్రకాష్ ధన్‌కర్ ఓ ప్రకటన చేస్తూ అల్లర్లకు కాంగ్రెస్, ఆమ్‌ఆద్మీ పార్టీలే కారణమని నిందించారు. నూహ్‌లో పర్యటించకుండానే ఆయన, ఆయన బృందం ఈ నిర్ణయానికి వచ్చేసింది. నూహ్‌లో పరిస్థితులను చూసేందుకు బయలుదేరిన కాంగ్రెస్ బృందాన్ని మాత్రం పోలీసులు అడ్డుకున్నారు. ఆప్ నేతలకు కూడా ఇదే అనుభవం ఎదురైంది.

రాబోయే లోక్‌సభ ఎన్నికల వరకూ ఇలా ఉన్మాద ధోరణులు ప్రబలుతూనే ఉంటాయి. ఒకవేళ ఎన్నికలలో బీజేపీ విజయం సాధిస్తే కొందరు ప్రజాస్వామ్య వాదులు భయపడుతున్నట్లు ఇవే మన దేశానికి చిట్టచివరి ఎన్నికలు అవుతాయేమో!

అబద్ధాలు.. అసత్యాలే

(మొదటిపేజీ తరువాయి)

ఉన్నదని ఆయన చెప్పుకొచ్చారు. తన హయాంలోనే తొలిసారిగా అగర్తలకు ఇతర ప్రాంతాలతో రైల్వే కనెక్టివిటీ జరిగిందని గొప్పలు పోయారు. ఈశాన్య ప్రాంతంలో ఎయిమ్స్ వంటి సంస్థలు ఏర్పడడం కూడా తన పాలన సాధించిన ఘనతేనని తెలిపారు. అంతేకాదు... మిజోరంలో ఆల్ ఇండియా మాస్ కమ్యూనికేషన్ ఇన్‌స్టిట్యూషన్, మణిపూర్‌లో క్రీడా విశ్వవిద్యాలయం ప్రారంభం కావడం కూడా తన పుణ్యమేనని అన్నారు. వీటితో పాటు ఈశాన్య రాష్ట్రాలలో తమ ప్రభుత్వ హయాంలో సాధించిన అనేక ఘనకార్యాలను ఏకరువు పెట్టారు. అయితే లోక్‌సభ సాక్షిగా మోడీ చెప్పిన విషయాలలో వాస్తవమెంత అనే విషయాన్ని పరిశీలిస్తే అవన్నీ అబద్ధాలు, అర్థ సత్యాలతో నిండినవేనని అర్థమవుతుంది.



రైల్వే కనెక్టివిటీపై అసత్యాలు

ఈశాన్య రైల్వే వెబ్‌సైట్ ప్రకారం త్రిపురలో 1964లోనే మొట్టమొదటి రైల్వే లైన్ నిర్మాణం జరిగింది. దానిని 1990 నాటికి కామర్‌ఘాట్ రైల్వే స్టేషన్‌కు పొడిగించారు. అయితే త్రిపుర రాజధాని అయిన అగర్తలకు ఇప్పటి వరకూ రైలు సౌకర్యం లేదు. 2008లో ముందుగా మీటర్‌గేజ్ ద్వారా అగర్తలకు రైల్వే కనెక్టివిటీ కల్పించారు. ఆ సంవత్సరంలో లంబ్డింగ్ నుండి అగర్తల వరకూ మీటర్‌గేజ్ మార్గంలో మొట్టమొదటి రైలును నడిపారు. దీంతో ఈశాన్య రాష్ట్రాల రైల్వే మ్యాప్‌లో చోటు దక్కిన రెండో రాజధానిగా అగర్తల రికార్డులోకి ఎక్కింది. అంతకుముందే అస్సాం రాజధాని గౌహతికి రైలు సౌకర్యాన్ని కల్పించారు. అగర్తల వరకూ పట్టాలు నిర్మించే పని ఇప్పటికీ సవాలుగానే ఉండిపోయింది. ఉగ్రవాద కార్యకలాపాలు జరుగుతుండడం, కొండ ప్రాంతం కావడం, వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేకపోవడం వంటి కారణాలతో 109 కిలోమీటర్ల రైల్వే లైనును నిర్మించడానికి పదిహేను సంవత్సరాలు పట్టింది.

బీబీసీ నివేదిక ప్రకారం ట్రాక్ నిర్మాణ పనులు జరుగుతుండగా 28 ఉగ్రవాద దాడులు జరిగాయి. ఈ దాడులలో ట్రాక్ కార్మికులు, గార్డులు సహా 36 మంది ప్రాణాలు కోల్పోయారు. అంతేకాదు... 67 మంది అపహరణకు గురయ్యారు. ఉగ్రవాదులు కోరినంత డబ్బు చెల్లించి కేవలం 19 మంది మాత్రమే వారి చెర నుండి బయట పడ్డారు. మిగిలిన వారి జాడ గురించి సమాచారమే లేదు. అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ దీనిని జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించారు. 2016లో అగర్తలను బ్రాడ్ గేజ్ రైల్వే లైనుతో అనుసంధానం చేశారు. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం అగర్తలకు 2008లో రైల్వే మ్యాప్‌లో చోటు దక్కింది. రైలు సర్వీసు ప్రారంభమైంది. 2016లో... అంటే నరేంద్ర మోడీ హయాంలో మాత్రం మీటర్ గేజ్ మార్గాన్ని బ్రాడ్ గేజ్ మార్గంగా మార్చారు. అంతే. తన పాలనలోనే అగర్తలకు మొట్టమొదటి సారిగా రైల్వే కనెక్టివిటీ ఏర్పడిందన్న మోడీ వాదన ప్రజలను తప్పుదోవ పట్టించడానికి ఉద్దేశించిందే అనడంలో ఎలాంటి సందేహం లేదు.

ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మాస్ కమ్యూనికేషన్ సంస్థ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం మిజోరంలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మాస్ కమ్యూనికేషన్‌ను 2011 ఆగస్టు 8న ప్రారంభించారు.

ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పీఐబీ) విడుదల చేసిన నోట్ కూడా దీనినే ధృవీకరిస్తోంది. ఆ నోట్ ప్రకారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము 2022 నవంబర్ 3న ఇన్‌స్టిట్యూట్ నూతన భవనాన్ని ప్రారంభించారు. అంతేకానీ ఐజ్వాల్‌లోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మాస్ కమ్యూనికేషన్ కాదు. 2011 నుండి యూనివర్సిటీ ప్రాంగణంలో ఇన్‌స్టిట్యూట్ పని చేస్తోంది. దీనిని బట్టి బీజేపీ పాలనలోనే మిజోరంలో ఆల్ ఇండియా మాస్ కమ్యూనికేషన్ వంటి సంస్థలు ప్రారంభమయ్యాయంటూ మోడీ చేస్తున్న వాదన శుద్ధ అబద్ధమని తేలిపోయింది.

గౌహతి ఎయిమ్స్‌లో సిబ్బంది కొరత

తన హయాంలోనే ఈశాన్య ప్రాంతంలో మొట్టమొదటి ఎయిమ్స్ ప్రారంభమైందని మోడీ చేస్తున్న వాదన మాత్రం నిజమే. ప్రధానమంత్రి స్వాస్థ్య సురక్షా యోజన కింద 2017 మే 26న గౌహతిలో ఎయిమ్స్ నిర్మాణానికి మోడీ శంకుస్థాపన చేశారు. ఈ సంవత్సరం ఆగస్టు 1వ తేదీన రాజ్యసభలో ఓ ప్రశ్నకు ఆరోగ్యం-కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి భారతీ పవార్ సమాధానమిస్తూ గౌహతిలో ఎయిమ్స్ నిర్మాణ పనులు 91% పూర్తయ్యాయని తెలిపారు. 2020-21 నుండి తాత్కాలిక భవనంలో ఎంబీబీఎస్ తరగతులు ప్రారంభమయ్యాయి. అంతకు ముందు 2022 మార్చి 15న రాజ్యసభలో ఓ సభ్యుడు అడిగిన ప్రశ్నకు మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇస్తూ గౌహతి ఎయిమ్స్‌కు 183 మంది బోధనా సిబ్బంది పోస్టులు మంజూరు కాగా 21 పోస్టులు భర్తీ అయ్యాయని తెలిపారు. సీనియర్ రెసిడెంట్ పోస్టులు 40 మంజూరు కాగా ఏడు భర్తీ అయ్యాయని, 40 జూనియర్ రెసిడెంట్ పోస్టులు మంజూరైతే ఒకే ఒక్కటి భర్తీ అయిందని, 1018 బోధనేతర సిబ్బంది పోస్టులు భర్తీ చేయాల్సి ఉండగా ఏడు మాత్రమే భర్తీ అయ్యాయని వివరించారు. గౌహతి ఎయిమ్స్ సంస్థ సిబ్బంది కొరతతో సతమతమవుతుంటే ప్రధాని మాత్రం ఆ సంస్థ ఏర్పాటే ఓ ఘనకార్యమని చెప్పుకోవడం విడ్డూరమే.

స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లోనే యూనివర్సిటీ

బీజేపీ పాలనలో మణిపూర్‌లో క్రీడా యూనివర్సిటీ ప్రారంభమైందని మోడీ గొప్పగా చెప్పుకొచ్చారు. ఆయన చెప్పింది నిజమే. జాతీయ క్రీడా యూనివర్సిటీ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం ఇంఫాల్‌లో విశ్వవిద్యాలయ నిర్మాణానికి 2018 మార్చి 16న ప్రధాని శంకుస్థాపన చేశారు. ప్రస్తుతం ఈ విశ్వవిద్యాలయం ఖుమన్ లంపక్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో నడుస్తోంది. ప్రస్తుతం యూనివర్సిటీ భవన నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి.

మణిపూర్‌లో అంతా ప్రశాంతమా?

మణిపూర్‌లో బంద్‌లు, రాస్తారోకోలు ఒకప్పటి మాట అని ప్రధాని తెలిపారు. ఆయన మాటలు అందరినీ ఆశ్చర్యపరిచాయి. ఎందుకంటే ఆ రాష్ట్రం గత మూడు నెల లుగా హింసాకాండతో అట్టుడుకుతున్న కఠోర వాస్తవాన్ని ప్రపంచమంతా గమనిస్తూనే ఉంది. హింసాకాండలో 98 మంది చనిపోయారని, సహాయ శిబిరాలలో 37,450 మంది తలదాచుకుంటున్నారని జూన్ 2న సాక్షాత్తూ ముఖ్యమంత్రి కార్యాలయమే తెలియజేసింది. అప్పటి నుంచి నేటి వరకూ రాష్ట్రంలో ఘర్షణలు, అకృత్యాలు నిత్యకృత్యమైపోయాయి. సుమారు నూట యాభై మంది ప్రాణాలు కోల్పోయారని, నాలుగు వేల నివాస గృహాలను నామరూపాలు లేకుండా చేశారని, 300 ప్రార్థనా స్థలాలను ధ్వంసం చేశారని, 60 వేల మంది ప్రజలు సహాయ శిబిరాలలో తలదాచుకుంటున్నారని వార్తలు అందాయి. ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించి, సామూహిక అత్యాచారం జరిపిన దారుణ సంఘటనకు సంబంధించిన వీడియో వైరల్ అయింది. ఇన్ని అఘాయిత్యాలు, అకృత్యాలు, అమానవీయ ఘటనలు జరుగుతున్నప్పటికీ అంతా ప్రశాంతంగా ఉందని, ఎలాంటి ఆందోళనలు లేవని ప్రధాని చెప్పుకోవడం చూస్తుంటే మాటల గారడీతో ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రయత్నించారన్న విషయం అర్థమవు తుంది. ప్రధాని వాదనలకు ఎలాంటి ఆధారాలు లేవు. ఒక్క మాటలో చెప్పాలంటే అవన్నీ తప్పుల తడకలు.

రచయిత, సంపాదకులపై మణిపూర్‌లో కేసు

ఇంఫాల్ : 2018లో ప్రచురించబడిన ఓ పుస్తకం రాష్ట్ర చరిత్రను వక్రీకరిస్తోందంటూ వచ్చిన ఫిర్యాదు మేరకు మణిపూర్ పోలీసులు ఒక రచయిత, ఇద్దరు సంపాదకులపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. రిటైర్డ్ కల్నల్ డాక్టర్ విజయ్ చెంజీ ఈ పుస్తకాన్ని రాశారు. దీనిని జేఎన్‌యూ అసిస్టెంట్ ప్రొఫెసర్లు జాంగ్‌ఖోమాంగ్ గూటే, థాంకోలాల్ హాకిప్ సవరించారు. చెంజీపై ఈ నెల 9న, మిగిలిన ఇద్దరిపై ఈ నెల 7న ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. ఈ పుస్తకంలో 1917-1919 కాలంలో జరిగిన కుకీ తిరుగుబాటును ఆంగ్లో-కుకీ యుద్ధంగా చిత్రించారని, తద్వారా తప్పుడు కథనాన్ని సృష్టించి శాంతికి విఘాతం కలిగించారని ఫిర్యాదులో ఆరోపించారు. బ్రిటన్ దళాలకు, కుకీలకు మధ్య ఎన్నడూ యుద్ధమే జరగలేదని ఫిర్యాదుదారులు తెలిపారు. కుకీ తిరుగుబాటు కారణంగా కొండ ప్రాంతంలో నాగాలు ఊచకోతకు గురయ్యారని, లోయలో మైతీలు, ముస్లింలను చంపేశారని వారు వివరించారు. దీంతో వివిధ సెక్షన్ల కింద పుస్తక రచయిత పైన, సంపాదకుల పైన ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు.

జోకర్లను లీడర్లుగా చేస్తే

చూడాల్సింది సర్కస్సే

(మొదటిపేజీ తరువాయి)

రక్తం కనిపిస్తే దానిపైనా రాయాల్సిన బాధ్యత కూడా కవులపై ఉంది. వాటిని డాక్యుమెంట్ చేయాల్సిన అవసరమూ ఉంది' అని నొక్కి చెప్పారు. 'ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో నువ్వా? నేనా? అనే డిబేట్ కాంపిటేషన్ నడిచింది. అందులో రాజకీయం తప్ప వేరేదేం లేదు. వంద రోజులుగా మణిపూర్ మండిపోతున్నా మాట్లాడిందేం లేదు. మణిపూర్ గురించి ప్రస్తావిస్తే బెంగాల్, హర్యానా అంటూ అసలు విషయాన్ని దారిమళ్లించారు. హడావిడిగా బిల్లులు ప్రవేశపెట్టారు. సమావేశాల్లో పెద్దగా చెప్పుకోవడానికేం లేదు' అని చెప్పారు. దేశంలో రైళ్లను ప్రారంభించుకుంటూ పోతున్న స్టేషన్ మాస్టర్‌ను మణిపూర్ వెళ్లే రైలు ఏ సమయానికి వస్తుందని అడిగితే సమాధానమే లేదన్నారు. జోకర్లను లీడర్లుగా చేస్తే మనం చూడాల్సింది వారి సర్కస్ మాత్రమేనని ఎద్దేవా చేశారు. నేతలను ఎన్నుకునే విషయంలో ప్రజల్లో మార్పు రావాలని ఆకాంక్షించారు. మన బొటనవేలు తెగిపోతే ఏం కాదు..అదే ఏకలవ్యుడి బొటన వేలు తెగిపోతే అది సమాజానికి నష్టమనీ, అలా జరగకుండా చూడాలని అన్నారు. 70 ఏండ్ల తర్వాత దేశం ఎక్కడున్నది? అసలేం జరుగుతున్నది? దానికి మూలకారణమేంటి?ప్రజల్ని చైతన్యపర్చటానికి మనం చేయాల్సిందేంటి? అనే వాటిపై ప్రశ్నించే, ఆలోచించే సమయం వచ్చిందనీ, ముఖ్యంగా కళాకారులు, ప్రజ్ఞావంతులు, రచయితలపై ఆ బాధ్యత ఎక్కువగా ఉందని నొక్కి చెప్పారు. కులం, మతం నాన్సెన్స్ అని కొట్టిపడేశారు. మలం, కులం దేశానికి చాలా ప్రమాదకరమనీ, వాటిని విసర్జించాలని పిలుపునిచ్చారు.

నడిరోడ్డులో ఉన్నాం... పోరాడాల్సిందే : ప్రొఫెసర్ కాశీం

గోల్వాల్కర్ బంచ్ ఆఫ్ థాట్స్ ప్రకారం అన్ని వ్యవస్థలనూ నాశనం చేసుకుంటూ అధ్యక్షత తరహా పాలన తీసుకురావడానికి కంకణం కట్టుకుని బీజేపీ ముందుకెళ్తున్నదనీ, వ్యవస్థల నిర్వీర్యంతో నడిరోడ్డున పడ్డాం. వెనక్కి వెళ్లలేం.. ముందుకెళ్లలేం...నిలబడ్డ చోటు నుంచే పోరాడాల్సిందేనని ప్రొఫెసర్ కాశీం పిలుపునిచ్చారు. ముస్లింలు, కమ్యూనిస్టులు, అంబేద్కరిస్టులపై హిందూత్వ శక్తులు తప్పుడు ప్రచారాలకు పూనుకున్నాయన్నారు. రాజ్యాంగానికి ఆత్మలాంటి ప్రజల ప్రాథమిక హక్కులను హరించివేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సోషలిస్టు భావన అనే పేరు ఉండొద్దనే కారణంతో పంచవర్ష ప్రణాళికలను మోడీసర్కారు రద్దు చేసి నిటిఆయోగ్‌ను కేంద్రం తెచ్చిందని విమర్శించారు. శాసన, న్యాయ, కార్యనిర్వాహక వ్యవస్థలను పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నదన్నారు. మీడియాను తన గుప్పిట్లో పెట్టుకుని ముందుకెళ్తున్న తీరును వివరించారు. ఎన్సీఆర్టీ నుంచి చరిత్రకారులు, మేధావులను తీసేసి ఆర్ఎస్ఎస్ వాళ్లను నింపారన్నారు. యూజీసీ చైర్మెన్‌గా ఆర్ఎస్ఎస్ వ్యక్తి ఉన్నారన్నారు. సెంట్రల్ యూనివర్సిటీలను టార్గెట్ చేశారనీ, తెలంగాణ, ఏపీలకు చెందిన ఆర్ఎస్ఎస్ భావజాలమున్న నలుగురిని వీసీలుగా, 80 మందిని ప్రొఫెసర్లుగా నియమించారని ఆందోళన వ్యక్తం చేశారు.

ఎన్నికలొచ్చిన ప్రతిసారీ ఏదో ఒక అంశం తెరపైకి : ప్రొఫెసర్ పద్మజా షా

ఎన్నికలొచ్చిన ప్రతిసారీ ఏదో ఒక వివాదాస్పద అంశాన్ని తెరపైకి తీసుకొచ్చి రాజకీయ లబ్ది పొందటం బీజేపీకి అలవాటుగా మారిందని ప్రొఫెసర్ పద్మజా షా విమర్శించారు. గత ఎన్నికల్లో రామమందిరం, త్రిబుల్ తలాక్‌ను తీసుకొచ్చారనీ, ఈ ఎన్నికల ముందు కామన్ సివిల్ కోడ్‌ను ఎత్తుకున్నారని వివరించారు. 21వ లా కమిషన్ ఆ కోడ్ అవసరం లేదని చెబితే..దాన్ని మార్చేసి కొత్త లా కమిషన్ వేస్తున్నారని తెలిపారు. కామన్ సివిల్ కోడ్‌ను హిందూ-ముస్లిం సమస్యగా సృష్టించారని విమర్శించారు. ముస్లిం మతంలోనే దాష్టికాలున్నాయనీ, హిందూ మతంలో అన్నీ మంచే ఉన్నాయని చెప్పే ప్రయత్నం జరుగుతున్నదన్నారు. ముస్లింలపై పదేపదే చర్చ పెడుతున్న కార్పొరేట్ మీడియా హిందూ మతంలో మూఢనమ్మకాలను, దురాచారాలను ఎందుకు ఎత్తిచూపడం లేదని ప్రశ్నించారు. ప్రశ్నించే మీడియా గొంతుకలను మోడీ సర్కారు నొక్కివేస్తున్నదనీ, పత్రికా స్వేచ్ఛలో మన దేశం ఆఫ్ఘనిస్థాన్ కంటే దిగువ స్థాయిలో ఉందని చెప్పారు.

భిన్న సాంస్కృతిక సమూహాలను నిత్యం కలవాలి : కె.శ్రీనివాస్

ఇతర మతాల్లోని, సొంత మతంలోని వైవిధ్యాలు తెలియకుండా పోతున్నాయనీ, వాటిని తెలుసుకునేందుకు భిన్న సాంస్కృతిక సమూహాలను నిత్యం కలవాలని రచయితలు, కవులకు ఆంధ్రజ్యోతి ఎడిటర్ కె.శ్రీనివాస్ సూచించారు.

ముస్లింల ఇండ్లకు వెళ్లాలి...వారిని మన ఇండ్లకు ఆహ్వానించాలన్నారు. తక్షణ విషయాలపై స్పందిం చడానికే పరిమితమవుతున్నారనీ, దీర్ఘకాలిక అంశాలపై అంతగా స్పందించట్లేదని ఆందోళన వ్యక్తం చేశారు. దక్షిణాది రాష్ట్రాల్లో బీజేపీని ప్రశ్నించేవారిపై కమ్మీలు, చైనా ఏజెంట్లు అనే ముద్ర వేస్తున్నారన్నారు. భావజాల వ్యాప్తి కోసం ఏం రాయాలి? ఎలా రాయాలి? ఎన్ని పుస్తకాలు తీసుకురావాలి? అనే కార్యక్రమాన్ని కచ్చితంగా కలిగి ఉండాలని నొక్కి చెప్పారు. ఎంచుకునే పదజాలంలో జాగ్రత్తలు తీసుకోవాలనీ, సోదరభావాన్ని ప్రమోట్ చేయాలని కోరారు. వచనంలో ఎక్కువగా రాయాలనీ, ఆలోచనను అడ్రస్ చేసే మంచి ప్రక్రియ అదేనని తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. సామాజిక మాధ్యమాల్లో జరిగే తప్పుడు ప్రచారాలను ఎత్తిచూపాలన్నారు. ఎంతో ప్రశాంతంగా ఉండాలని చూస్తున్నా ఎలా రెచ్చగొట్టాలి? రోడ్ల మీదకు ఎలా రప్పించాలి? వారి మీద ఎలా దాడులు చేయాలి? కేసులు ఎలా పెట్టించాలి? వాటిని జనం నమ్మేలా ఎలా ప్రచారం చేయాలి? అనే విషయాల్లో ఆర్ఎస్ఎస్ సక్సెస్ అవుతున్న దన్నారు. దీనిని ఎదుర్కొనేందుకు మెలకువతో వ్యవహరించాలన్నారు.

ఆలోచన..అక్షరం..రచన సమాజాన్నే మారుస్తాయి : ప్రొఫెసర్ భంగ్యా భూక్యా

ఆలోచన..అక్షరం..మంచి రచన సమాజాన్నే మార్చేస్తాయని ప్రొఫెసర్ భంగ్యా భూక్యా తెలిపారు. ప్రజల్ని చైతన్యపరుస్తున్నాడనే నెపంతో గ్రాంసీని ముస్సోలిని ప్రభుత్వం జైల్లో పెట్టిందనీ, ఆయన అక్కడ నుంచీ తన రచనలతో సమాజాన్ని చైతన్యపరిచారన్నారు. 'సమాజాన్ని మార్చే గ్రాంసీ మెదడు ప్రమాదకరం, ఆలోచనలు మిగులొద్దు అని గ్రాంసీ చంపేశారు' అని చెప్పారు. నేడు మన దేశంలోనూ అదే జరుగుతున్నదనీ, ప్రశ్నించే కవులు, రచయితలను చంపేస్తున్నారనీ, ఉపా కేసులు పెట్టి వేధిస్తున్నారని చెప్పారు. దోపిడీ ఎక్కువ జరిగే దేశంలోనే శతకోటీశ్వర్ల సంఖ్య ఎక్కువగా ఉంటుందనీ, అందుకే అంబానీ, అదానీ ఆస్తులు విపరీతంగా పెరిగిపోతున్నాయని వివరించారు. దోపిడీ, మతం, జాతీయ వాదం కలయిక దేశ భవిష్యత్తుకు అత్యంత ప్రమాదకరమన్నారు. అమెరికాలో దేవుడిని నమ్మే వారి సంఖ్య వేగంగా తగ్గుతూ నెలకు నాలుగైదు చర్చీలు మూతపడుతుంటే మన దేశంలో మాత్రం నెలకు నాలుగైదు కొత్త దేవాలయాలు పుట్టుకొస్తున్నాయన్నారు. రచయితలు విస్తృతంగా అధ్యయనం చేయకపోతే శత్రువును ఎదుర్కోవడం అంత సులువు కాదన్నారు. మోడీ బ్రాండ్‌ను పెంచేందుకు కార్పొరేట్ శక్తులు పనిచేస్తున్నాయన్నారు. కార్పొరేట్ ఇమేజ్ సెంటర్ బేస్ బ్రాండేనన్నారు. మాల్‌కు పోయి షాపింగ్ చేస్తేనే గొప్ప అనే భావనను ప్రజల్లో కల్పిస్తున్నారన్నారు. బయట మార్కెట్‌లో 300 ఉండే షర్ట్‌ను అదే మాల్‌లో రూ.3000 పెట్టి అమ్ముతున్నారన్నారు. కార్పొరేట్ షాపింగ్ మాల్‌కు పోవడం మానేయాలనీ, మోడీని కూడా ఒక ప్రొడక్ట్‌గానే భావించి బయటపడాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్క కవి, రచయిత యూట్యూబ్ ఛానళ్లను తెరవాలనీ, సోషల్‌మీడియా ద్వారా ప్రజలను చైతన్యపరచాలని కోరారు. ఆయా సెషన్లకు కవులు, రచయితలు అయిన కాత్యాయని విద్మహే, స్కైబాబా, పసునూరి రవీందర్, సంగిశెట్టి శ్రీనివాస్, సుంకిరెడ్డి నారాయణరెడ్డి అధ్యక్షత వ్యహరించగా.. జి.నిరంజన్, జ్వలిత, యాకూబ్, నరేశ్‌కుమార్ సూఫీ సమన్వయకర్తలుగా ఉన్నారు.

సమూహ(సెక్యులర్ రైటర్స్ ఫోరం) కమిటీ ఎన్నిక

సమూహ (సెక్యులర్ రైటర్స్ ఫోరం) కమిటీని శనివారం ఎన్నుకున్నారు. సలహా మండలి సభ్యులుగా డాక్టర్ శివారెడ్డి, ఖాదర్ మొహియుద్దీన్, నందిని సిధారెడ్డి, నారాయణ స్వామి, జూపాక సుభద్ర ఉన్నారు. కన్వీనర్లుగా యాకూబ్, పసునూరి రవీందర్, ఎ.కె.ప్రభాకర్, మెట్టు రవీందర్, భూపతి వెంకటేశ్వర్లు, కాత్యాయనీ విద్మహే, నరేశ్ సూఫీ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా జిలుకర శ్రీనివాస్, సుంకిరెడ్డి నారాయణరెడ్డి, దాసోజు లలిత, కటుకోజ్వల ఆనందాచారి, మెర్సీ మార్గరెట్, నాళేశ్వరం శంకరం, స్కైబాబా, మల్లారెడ్డి, రూపారుక్మిణి, జగన్‌రెడ్డి, జ్వలిత, అమృత్‌రాజు, గాజోజు నాగభూషణం, గుడిపల్లి నిరంజన్, మన్నె ఎలియా, మువ్వా శ్రీనివాసరావు, ఏ.శంకర్, రాపోలు సుదర్శన్, సిద్దంకి యాదగిరి, పాలమూరు అధ్యయన వేదిక ఒకరు ఉండనున్నారు. పరిశీలకులుగా చల్లపల్లి స్వరూపారాణి, బండి నారాయణస్వామి, వి.ప్రతిమ, కృష్ణారావు, మల్లిపురం జగదీశ్, తదితరులు ఉండనున్నారు.

సీపీఎస్‌ను రద్దు చేసి

దేశానికే తెలంగాణ దిక్సూచి కావాలి

రాష్ట్రంలో పాత పెన్షన్‌ను పునరుద్ధరించాల్సిందే

- ఓపీఎస్‌ను అమలు చేస్తే కేసీఆర్‌తోనే మేము : సీపీఎస్ యూనియన్ అధ్యక్షులు స్థితప్రజ్ఞ విజ్ఞప్తి
- హైదరాబాద్‌లో పాత పెన్షన్ సాధన సాకార సభ





నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోనూ పాత పెన్షన్ విధానాన్ని (ఓపీఎస్) పునరుద్దరించాల్సిందేనని తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ (టీఎస్‌సీపీఎస్‌ఈయూ) రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ డిమాండ్ చేశారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్)ను రద్దు చేసి దేశానికే తెలంగాణ మరోసారి దిక్సూచి కావాలని కోరారు. ఓపీఎస్‌ను అమలు చేస్తే సీఎం కేసీఆర్‌తోనే ఉంటామని స్పష్టం చేశారు. సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్దరించాలంటూ టీఎస్‌సీపీఎస్‌ఈయూ ఆధ్వర్యంలో శనివారం చలో హైదరాబాద్ కార్యక్రమంలో భాగంగా పాత పెన్షన్ సాధన సాకార సభను నిర్వహించారు. ఎగ్జిబిషన్‌గ్రౌండ్‌కు వేలాదిగా ఉద్యోగ, ఉపాధ్యాయులతోపాటు వారి కుటుంబ సభ్యులు కూడా హాజరయ్యారు. 'సీపీఎస్ అంతం... ఓపీఎస్ పంతం'అంటూ పెద్దఎత్తున నినదించారు. గతనెల 16న జోగులాంబ గద్వాల జిల్లాలో పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర ప్రారంభమై అదేనెల 31న యాదాద్రిలో ముగిసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా స్థితప్రజ్ఞ మాట్లాడుతూ ఆఫీస్ సబార్డినేట్ నుంచి అధికారిదాకా, డ్రైవర్ నుంచి డాక్టర్ దాకా, ఎస్జీటీ నుంచి గెజిటెడ్ హెడ్మాస్టర్ దాకా, పోలీసు నుంచి క్లర్క్ దాకా పనిచేస్తున్న ఉద్యోగులందరికీ ఓపీఎస్‌ను పునరుద్దరించాలని కోరారు. సీపీఎస్ అంతం కోసమే ఈ సంఘం ఆవిర్భవించిందని గుర్తు చేశారు. సీపీఎస్‌ను రద్దు చేస్తే ఈ సంఘంతో పనిలేదన్నారు. టీఎస్‌సీపీఎస్‌ఈయూ, ఇతర ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల సహకారంతో సీఎం కేసీఆర్ సీపీఎస్ ఉద్యోగులకు గ్రాట్యూటీ, కుటుంబ పెన్షన్‌ను వర్తింపజేశారని అన్నారు. సీఎంపై పూర్తి నమ్మకంతో ఉన్నామని చెప్పారు. ఈ సమస్య తీవ్రతను కేసీఆర్‌కు చేరవేయడంలో అధికారులు, సంఘాల నాయకులు విఫలమయ్యారని విమర్శించారు. అవకాశమిస్తే ప్రభుత్వానికి తమ సమస్యను వివరిస్తామని అన్నారు. అయితే సీపీఎస్‌ను రద్దు చేసే దక్షిణాది రాష్ట్రాల్లో తెలంగాణ మొదటిది కావాలని కోరారు.

ఇప్పుడే సీపీఎస్‌ను రద్దు చేస్తే ప్రభుత్వానికి నయాపైసా భారం ఉండబోదన్నారు. రూ.16,500 కోట్ల పెన్షన్ నిధి సమకూరుతుందని వివరించారు. పెన్షన్ నిధిని తిరిగి రాష్ట్రాలకు చెల్లించాలంటూ అక్టోబర్ ఒకటిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని రాంలీల మైదానంలో చేపడతామని చెప్పారు. 14 ఏండ్ల సర్వీసు పూర్తిచేసి ఇటీవల రిటైరైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలంలో ఖదీర్‌కు రూ.1,954 పెన్షన్ తీసుకుంటున్నారని వివరించారు. అతను రూ.7,500కు కూరగాయల దుకాణంలో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారంటూ వీడియోను ప్రదర్శించారు. ఎన్ఎంఓపీఎస్ జాతీయ అధ్యక్షులు విజయ్‌కుమార్ బంధు, జార్ఖండ్ అధ్యక్షులు విక్రమ్ సింగ్, మహారాష్ట్ర అధ్యక్షులు వితేష్ ఖండేల్కర్, ఏపీ అధ్యక్షులు పల్లెల రామాంజనేయులు, ఛత్తీస్‌ఘడ్ అధ్యక్షులు రాకేశ్ సింగ్, తమిళనాడు అధ్యక్షులు ఆరోగ్యదాస్, కర్నాటక అధ్యక్షులు శాంతారామ్, పంజాబ్ అధ్యక్షులు సుఖ్‌దీప్‌సింగ్, జ్యుడీషియరీ ఎంప్లాయిస్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు లక్ష్మారెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు సుబ్బయ్య, ఎస్టీయూటీఎస్ అధ్యక్షులు సదానందంగౌడ్, టీఆర్టీఎఫ్ ప్రధాన కార్యదర్శి కటకం రమేష్, ఎస్టీటీయూ అధ్యక్షులు మహిపాల్‌రెడ్డి, తపస్ ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్ మాట్లాడుతూ సీపీఎస్‌ను రద్దు చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేయాలని కోరారు. దాన్ని రద్దు చేసి అసెంబ్లీ ఎన్నికలకు వెళ్లాలని సూచించారు. ఏపీలో తెచ్చే జీపీఎస్‌తో ఉద్యోగులకు ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. సీపీఎస్ కంటే మరింత ఘోరమైంది జీపీఎస్ అని విమర్శించారు. ఉద్యోగులకు సామాజిక భద్రత కావాలంటే ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌సీపీఎస్‌ఈయూ ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్, కోశాధికారి నరేష్‌గౌడ్, సాంస్కృతిక కార్యదర్శి చింతల రాకేశ్ భవాని, పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి, వెటర్నరీ ఫోరం అధ్యక్షులు అభిషేక్‌రెడ్డి, బ్లైండ్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి అనిల్, టీటీఎఫ్ అధ్యక్షులు లక్ష్మణ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

గుట్టుగా కేజీబీవీ నియామకాలు!

మొన్న ఫలితాలు నిన్న అభ్యంతరాల స్వీకరణ

- నేటి సాయంత్రం 5లోగా చేరాల్సిందే
- అభ్యర్థులకు సరైన గడువివ్వని వైనం
- సెలవు రోజుల్లోనే హడావుడిగా ప్రక్రియ పూర్తి
- రిజర్వేషన్లకు తిలోదకాలు
- సమగ్ర శిక్ష అధికారుల ఇష్టారాజ్యం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాలు (కేజీబీవీ), అర్బన్ రెసిడెన్షియల్ స్కూళ్లు (యూఆర్ఎస్)లో కాంట్రాక్టు పోస్టుల భర్తీ ప్రక్రియ అంతా గుట్టుగా సాగుతున్నది. పాఠశాల విద్యాశాఖలో సమగ్ర శిక్ష అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గురువారం సాయంత్రం పరీక్షా ఫలితాలను విడుదల చేసి, శుక్రవారం ఉదయం 10 గంటలకే అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలనకు రావాలంటూ అధికారులు ఆదేశాలు జారీచేశారు. వచ్చిన వాళ్లతో ఆ ప్రక్రియను మమా అనిపించి, శనివారం తుది జాబితాను ప్రకటించారు. ఆయా పోస్టులకు ఎంపికైన వారు ఆదివారం సాయంత్రం ఐదు గంటల్లోపు చేరాలంటూ ఆదేశాలిచ్చారు. అసలు ఫలితాలను సరిగ్గా చూసుకోక ముందే రెండ్రోజుల్లోనే అదీ సెలవు దినాల్లో ఈ ప్రక్రియను పూర్తి చేస్తుండడంపై పలు అనుమానాలకు తావిస్తున్నది. అభ్యర్థులు ఫలితాలను చూసుకుని, అభ్యంతరాలను చెప్పేందుకు సరిపోయినంతగా గడువు ఇవ్వకపోవడమే అందుకు నిదర్శనం. ఇంకోవైపు ఈ నియామకాల్లో రిజర్వేషన్లకు తిలోదకాలిచ్చారంటూ అభ్యర్థులు విమర్శిస్తున్నారు. ఇంత గుట్టుగా నియామకాలు చేపట్టడం వెనుక ఎంపికైన అభ్యర్థుల నుంచి అధికారులు ముడుపులు తీసుకోవడమే కారణమని పలువురు ఆరోపిస్తున్నాయి.

వర్షాల సమయంలోనూ పరీక్షల నిర్వహణ

కేజీబీవీ, యూఆర్ఎస్‌లో ఖాళీగా ఉన్న 1,241 సీఆర్టీ, పీజీసీఆర్టీ, స్పెషల్ ఆఫీసర్ తదితర పోస్టులకు గతనెల 24,25,26 తేదీల్లో సమగ్ర శిక్ష అధికారులు ఆన్‌లైన్‌లో పరీక్షలను నిర్వహించారు. ఈ పోస్టులకు మొత్తం 43,056 మంది దరఖాస్తు చేసుకుంటే, 34,797 మంది పరీక్షలకు హాజరయ్యారు. పరీక్షల నిర్వహణ సమయంలో భారీ వర్షాలు వచ్చినా.. ప్రభుత్వం అధికారికంగా సెలవులు ప్రకటించినా వాటిని మాత్రం యధాతథంగా నిర్వహించారు. ఈ సమయంలో చాలామంది అభ్యర్థులు అనేక ఇబ్బందులతో పరీక్షలకు హాజరుకాగా, కొందరు వర్షాలతో రాయలేకపోయారు. గురువారం రాత్రి వాటి ఫలితాలను విడుదల చేసి, పాఠశాల విద్యాశాఖ వెబ్‌సైట్‌లో వ్యక్తిగత ర్యాంకు కార్డులను అందుబాటులో ఉంచారు. ఒక్కో పోస్టుకు 1:3 నిష్పత్తిలో శుక్రవారం ఉదయం 10 గంటలకే డీఈఓ కార్యాలయాల్లో ధ్రువపత్రాల పరిశీలనకు రావాలంటూ అభ్యర్థులను ఆదేశించారు. రాత్రి ఎనిమిది నుంచి 12 గంటల వరకు డీఈవో కార్యాలయాల్లోని అధికారులు ఫోన్ చేసి సమాచారం అందించారు. అయితే కొందరు అభ్యర్థుల ఫోన్ కలవకపోవడంతో వారికి సమాచారం అందలేదు. మరికొందరు హైదరాబాద్‌లో ఇతర పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్నారు. ఇంకొందరు గురుకుల బోర్డు నిర్వహిస్తున్న పరీక్షలు రాస్తున్నారు. కొందరు ధ్రువపత్రాలు కాలేజీల్లో ఉన్నాయంటూ సమాచారమిచ్చారు. ఇలా వివిధ కారణాలతో చాలా మంది అభ్యర్థులు హడావుడిగా ధ్రువపత్రాల పరిశీలనకు హాజరు కాలేకపోయారు. అయితే చాలా మంది అభ్యర్థులకు ఎస్ఎస్ఏలోని కొందరు అధికారులు ధ్రువపత్రాలను అందుబాటులో ఉంచుకోవాలంటూ ముందుగానే సమాచారం ఇచ్చారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కనీసం 1:3 అభ్యర్థుల మెరిట్ లిస్టు కూడా బయట పెట్టకుండా చేయడం ఏంటని అభ్యర్థులు ప్రశ్నిస్తున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్‌లో ఓ సబ్జెక్టు టాపర్‌కు సమాచారం అందలేదని తెలిసింది. ఇంకోవైపు ధ్రువపత్రాల పరిశీలనకు కనీసం వారంరోజులపాటు సమయం ఇవ్వాల్సి ఉంటుందని అభ్యర్థులు వాపోతున్నారు. ఈ నియామక కమిటీకి చైర్మెన్‌గా కలెక్టర్, వైస్ చైర్మెన్‌గా జాయింట్ కలెక్టర్ ఉన్నారు. సెలవు రోజుల్లో వారు అందుబాటులో ఉంటారో ఉండరో అనే విషయాన్ని పరిగణనలోకి తీసుకోకుండా ఉత్తర్వులివ్వడంపై డీఈఓలూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనివెనుక భారీగా డబ్బులు చేతులు మారాయంటూ అభ్యర్థులు విమర్శలు చేస్తున్నారు. మరోపక్క కొందరు కోర్టును ఆశ్రయించాలని భావిస్తున్నారు.

ఎన్ఐటీహెచ్ఎంలో ప్రవేశాలకు ఆహ్వానం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కేంద్ర పర్యాటక, రాష్ట్ర పర్యాటక శాఖల ఆధ్వర్యంలో పర్యాటకం, ఆతిథ్య రంగాల నిర్వహణ కోర్సులకు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ (ఎన్ఐటీహెచ్ఎం) క్యాంపస్ హొటల్ మేనేజ్‌మెంట్ కోర్సులకు ఆసక్తిగల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తుంది. ఎంబీఏ రెండేండ్ల కోర్సు, బీబీఏ నాలుగేండ్ల కోర్సు, బీఎస్సీ మూడేండ్ల కోర్సులకు ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఎన్ఐటీహెచ్ఎం క్యాంపస్ సూచించింది. మరింత సమాచారం కోసం www.nithm.ac.in వెబ్‌సైట్‌లో చూడాలని పేర్కొంది. మరిన్ని వివరాలకు 9553700035, 7842455581, 9515241607 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని సూచించింది.

ఏడేండ్ల బాలికపై లైంగిక దాడి
నిందితులను కఠినంగా శిక్షించాలి : ఐద్వా

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కొంపెల్లిలో ఏడేండ్ల బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డ నిందితులను కఠినంగా శిక్షించాలని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్ అరుణజ్యోతి, మల్లు లక్ష్మి శనివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మేడ్చల్ జిల్లాకు బతుకుదెరువుకోసం వలసొచ్చి కొంపల్లిలో నివాసముంటూ కూలిపని కోసం తల్లిదండ్రులు వెళ్లగా.. పక్కింట్లో ఉంటున్న తండ్రీ, కొడుకు పాపపై లైంగిక దాడికి పాల్పడ్డారని తెలిపారు. ఇంతటి దుర్మార్గమైన ఘటనపట్ల పోలీసు ఉన్నతాధికారులు స్పందించి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

మంజుల హత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి

మంజుల హత్యకు కారకులైన దోషులను కఠినంగా శిక్షించాలని ఐద్వా రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శనివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం సాయిఎన్‌క్లేవ్ ప్రాంతంలో గురువారం రాత్రి మంజుల అనే మహిళను హత్యచేసి, డీజిల్ పోసి, మృతదేహాన్ని తగుల బెట్టడం దారుణమని పేర్కొన్నారు. శంషాబాద్ ఏరియాలో జన సంచారం తక్కువగా ఉన్న ప్రాంతాలను ఎంచుకుని ఇటువంటి అనేక దారుణాలు జరుగుతున్నాయనీ, ఆయా ప్రాంతాల్లో సీసీటీవీలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

అనాథల భవిష్యత్తే ప్రభుత్వ ధ్యేయం

మంత్రి సత్యవతి రాథోడ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అనాథల బంగారు భవిష్యత్తుకుప్రభుత్వం కృషి చేస్తున్నదని రాష్ట్ర స్త్రీ-శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ తెలిపారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు శనివారం విశాఖపట్నంలోని భీమునిపట్నం వద్ద గల ఎస్వోఎస్ చిల్డ్రన్స్ విలేజ్‌ని సీఎంవో ప్రధాన కార్యదర్శి స్మితా సబర్వాల్, సీఎం కార్యాలయ ఓఎస్డీ ప్రియాంక వర్గీస్, మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి భారతి హెూలీ కేరి, హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, స్నేహ శబరీష్ జీహెచ్ఎంసీ అడిషనల్ కమిషనర్ ఇతర అధికారులతో కలసి మంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనాథలను రాష్ట్ర ప్రభుత్వం అక్కున చేర్చుకుంటుందని తెలిపారు. వారిని అనాథలుగా కాకుండా రాష్ట్ర పిల్లలుగా భావిస్తామని పేర్కొన్నారు. వారి బంగారు భవిష్యత్తే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. అనాథల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ సబ్ కమిటీని ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. వారు స్థిర పడే విధంగా, ఓ కుటుంబాన్ని ఏర్పరచుకునే వరకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. వారి భవిష్యత్ అంధకారంగా మారకుండా విద్యా, ఉద్యోగం, ఉపాధి ఏర్పటు చేసుకునే విధంగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తెలిపారు. విశాఖలోని ఎస్వోఎస్ చిల్డ్రన్స్ విలేజ్‌లో ఆశ్రయం పొందుతున్న చిన్నారుల సమస్యలను తెలుసుకునేందుకు సబ్‌కమిటీ సభ్యులు సమావేశమయ్యారు.

లైంగిక దాడులపై చర్యలు తీసుకోవాలి

మహిళ కమిషన్‌కు తెలుగు మహిళల వినతి

నవతెలంగాణ - హైదరాబాద్

మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు , దౌర్జన్యాలపై చర్యలు తీసుకోవాలనీ, రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు భద్రత కలిపించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్‌కు టీడీపీ తెలుగు మహిళా సంఘం విజ్ఞప్తి చేసింది. ఈమేరకు శనివారం మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీత లక్ష్మారెడ్డికి రాష్ట్ర తెలుగు మహిళా అధ్యక్షురాలు భవనం షకీలారెడ్డి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలపై నిరంతరం జరుగుతున్న అఘయిత్యాలను ప్రభుత్వం నిరోధించాలని కోరారు. అలా కాకుండా సర్కారు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నదని విమర్శించారు.

కార్యాలయంలో కమిషన్ చైర్‌పర్సన్ అందుబాటులో లేక పోవడంతో ఆఫీస్ ఇన్‌ఛార్జి అరుణకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు మంకు ఇందిరా, నిర్మలా గౌడ్, కార్యాలయ కార్యదర్శి శాంతి, కార్యనిర్వాహక కార్యదర్శులు లలితా తగిరిశ, కార్యదర్శులు కనక దుర్గ, వట్టినేని సురేఖ, శీలం రత్న, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను
భారీ మెజారిటీతో గెలిపించుకుంటాం

బీఆర్ఎస్ లీగల్ సెల్ రాష్ట్ర ప్రతినిధుల సమావేశంలో తీర్మానం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ తీర్మానించింది. శనివారం తెలంగాణ భవన్ లో సీనియర్ న్యాయవాది, రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ భరత్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఆ పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర స్థాయి ప్రతినిధుల సమావేశానికి 33 జిల్లాల నుంచి న్యాయవాదులు హాజరయ్యారు న్యాయవాదుల సంక్షేమం కోసం గతంలో ప్రకటించిన రూ.100 నిధికి అదనంగా మరో రూ.200 కోట్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా 25,000 వేల మంది న్యాయవాదులకు అమలు చేస్తున్న హెల్త్ ఇన్సూరెన్స్‌ను మరో 10,000 వేల మంది న్యాయవాదులకు కూడా వర్తింప చేయాలని కోరుతూ తీర్మానం చేశారు. ఇండ్లు లేని న్యాయవాదులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలనీ, టెన్యూర్ పీ.పీ.లను కొనసాగించాలనీ, పీ.పీ, జీ.పీ., ఏ.జీ.పీ.ల సమస్యలను పరిష్కరించాలని కోరారు.

సీఎం దృష్టికి తీసుకెళ్తా : బోయినపల్లి

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ సమావేశంలో తీర్మానించిన అంశాలను ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని హామీనిచ్చారు. రాష్ట్ర ఆవిర్భావ సమయం 2014లో 7,778 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి స్థాయి ఉండగా, స్వరాష్ట్రం తెలంగాణ సిద్ధించిన తర్వాత ప్రస్తుతం 18,000 మెగా వాట్స్ విద్యుత్ ఉత్పత్తి జరుగుతున్నదని తెలిపారు. రానున్న కొద్ది నెలల్లోనే 25,000 మెగా వాట్స్ విద్యుత్ ఉత్పత్తి స్థాయికి రాష్ట్ర చేరుకుంటుందని వివరించారు. ఆసరా పెన్షన్లు, ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీ విద్యార్థులకు వెయ్యి గురుకుల పాఠశాల ఏర్పాటు, రైతు బంధు, రైతు బీమా, దళిత బంధు, మిషన్ కాకతీయ వంటి అనేక కార్యక్రమాలను అమలు చేసిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానిదేనని కొనియాడారు. ఈ సమావేశంలో సీనియర్ న్యాయవాదులు గండ్ర మోహన్ రావు, సహెూదర రెడ్డి, గణేష్, తిరుమల రావు, వెంకటేశ్వర్లు, దేవేందర్ రెడ్డి, రమణా రెడ్డి, అంజయ్య, రాజ్‌కుమార్, మధుసూదన్‌రావు, కళ్యాణ్‌రావు, లలితారెడ్డి, 33 జిల్లాల న్యాయవాదులు పాల్గొన్నారు.

నారాయణ యాజమాన్యంపై
క్రిమినల్ కేసులు నమోదు చేయాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నారాయణ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎల్.మూర్తి, కార్యదర్శి పి.నాగరాజు ఒక ప్రకటన విడుదల చేశారు. నారాయణ మాదాపూర్ బ్రాంచ్‌లో ఆత్మహత్య చేసుకుని చనిపోయిన కనకరాజు కుటుంబాన్ని ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ప్రస్తుత విద్యాసంవత్సరంలో కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఐదుగురు ఆత్మహత్య చేసుకోగా, నారాయణ విద్యా సంస్థల్లో ఇది రెండోదని తెలిపారు. వీటిపై ప్రభుత్వం, ఇంటర్ విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ లేదని విమర్శించారు. ఇండ్లకు వెళ్లి వచ్చిన విద్యార్థులను వెంటనే ఫీజులు చెల్లించాలని తీవ్రంగా వేధిస్తూ ప్రాణాలను తీసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రతి కళాశాలలో కౌన్సిలింగ్ కోసం కౌన్సిలర్లను నియమించాలని హెచ్చరించినా కార్పొరేట్ కళాశాలలు పాటించడం లేదని చెప్పారు.

నారాయణ విద్యాసంస్థలను నిషేధించాలి

నారాయణ విద్యాసంస్థలను నిషేధించాలనీ, ఈ ఏడాది అడ్మిషన్ల ప్రక్రియను నిలిపివేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు పి.మహేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.శ్రీకాంత్ డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు ఒక ప్రకటన విడుదల చేశారు. నిషేధం విధించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

కోదండరాం, ఆర్ఎస్పీల అరెస్టులకు ఖండన : సీపీఐ (ఎం-ఎల్) ప్రజాపంథా

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

టీజేఎస్ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం, బీయస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ తదితరులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని సీపీఐ (ఎం-ఎల్) ప్రజాపంథా రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి యం.హన్మేశ్ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. వచ్చే ఎన్నికల దృష్టితోనే పరీక్షలు వరుసగా నిర్వహిస్తున్నందున, రాయడానికి ఇబ్బంది అవుతుందని నిరుద్యోగులు వాయిదా వేయాలని కోరుతున్నారని గుర్తుచేశారు. వెంటనే గ్రూప్ -2 పరీక్షను వాయిదా వేయాలని వారు డిమాండ్ చేశారు.

19, 20 తేదీల్లో సీఎం జిల్లాల పర్యటన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సీఎం కేసీఆర్ ఈ నెల 19, 20 తేదీల్లో జిల్లాల్లో పర్యటించనున్నారు.19న మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయం, జిల్లా పోలీసు (ఎస్పీ) కార్యాలయాన్ని ఆయన ప్రారంభించనున్నారు. అదే సందర్భంలో.. నిర్మాణం పూర్తి చేసుకున్న మెదక్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తారు. అనంతరం పార్టీ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం కేసీఆర్ పాల్గొంటారు. ఈ నెల 20న ముఖ్యమంత్రి కేసీఆర్ సూర్యాపేట జిల్లాలో పర్యటించనున్నారు. ఆ పర్యటనలో భాగంగా నిర్మాణం పూర్తి చేసుకున్న సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముఖ్యమంత్రి ప్రారంభిస్తారు. అనంతరం అక్కడి ఎస్పీ కార్యాలయాన్ని కూడా ప్రారంభించనున్నారు. అదే సందర్భంలో.. ముఖ్యమంత్రి చేతుల మీదుగా నూతనంగా నిర్మించిన మెడికల్ కాలేజీ ప్రారంభం కానుంది. అనంతరం సూర్యాపేట జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని సీఎం ప్రారంభించి, ప్రసంగిస్తారు.

నీట్ విద్యార్థులకు ఉచిత కోచింగ్


నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



వచ్చే ఏడాదిలో జరిగే నీట్ పరీక్షకు సన్నద్ధమవుతున్న విద్యార్థులకు ఉచిత కోచింగ్‌ను అందిస్తున్నామని మెటామైండ్ నీట్ అకాడమి డైరెక్టర్ మనోజ్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నీట్‌లో ర్యాంక్‌ల సాధనే లక్ష్యంగా ప్రారంభిస్తున్న సూపర్ 30 బ్యాచ్‌కు మెరిట్ ఆధారంగా ఉచిత కోచింగ్‌ను ఇస్తామని పేర్కొన్నారు. ఈ ఏడాదిలో సీటు రాని విద్యార్థులకు ర్యాంక్ సాధనే లక్ష్యంగా అనుభవజ్ఞులైన సీనియర్ అధ్యాపకులతో కోచింగ్, మెంటార్‌షిప్, టెస్ట్ సిరీస్ అందించనున్నట్టు వివరించారు. డాక్టర్ కావడమే లక్ష్యంగా ఉన్న ఇంటర్ బైపీసీ పూర్తి చేసిన బాల, బాలికలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోగలరని సూచించారు. ఉచిత రిజిస్ట్రేషన్ కోసం 7032264910 ఫోన్ నెంబర్‌ను సంప్రదించవచ్చని కోరారు.

తెలంగాణ హౌసింగ్ బోర్డుకు కొత్త అధికారులు





హైదరాబాద్ : తెలంగాణ హౌసింగ్ బోర్డుకు కొత్త అధికారులు నియమితులయ్యారు. ఇటీవల ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ద్వారా నియమించబడిన వీరు బాధ్యతలు స్వీకరించారు. రోడ్లు భవనాల శాఖ చీఫ్ ఇంజనీర్ పి. మధుసూదన రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి. రాజేషం, హౌసింగ్ బోర్డ్ చీఫ్ ఇంజనీర్‌గా, హౌసింగ్ బోర్డ్ సెక్రెటరీగా భాద్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా బోర్డ్ ఉద్యోగులు, ఉద్యోగ సంఘం నాయకులు అధికారులకు అభినందనలు తెలిపినట్టు హౌసింగ్ బోర్డ్ పౌర సంబంధాల అధికారి వాసు తెలిపారు.

సెప్టెంబర్ 6 నుంచి ఐసెట్ కౌన్సెలింగ్

- 8 నుంచి ధ్రువపత్రాల పరిశీలన
- 13 వరకు వెబ్‌ఆప్షన్ల నమోదు
- 17న సీట్ల కేటాయింపు
- షెడ్యూల్ విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో 2023-24 విద్యాసంవత్సరానికి సంబంధించిన ప్రవేశాల కోసం ఐసెట్ కౌన్సెలింగ్ ప్రక్రియ వచ్చేనెల ఆరో తేదీ నుంచి ప్రారంభం కానుంది. ఈ మేరకు సాంకేతిక విద్యాశాఖ కమిషనర్, ఐసెట్ ప్రవేశాల కన్వీనర్ వాకాటి కరుణ శనివారం షెడ్యూల్‌ను విడుదల చేశారు. వచ్చేనెల 6 నుంచి 11 వరకు ఆన్‌లైన్‌లో సమాచారం అందుబాటులో ఉంచడంతోపాటు ప్రాసెసింగ్ ఫీజు చెల్లించాలని కోరారు. అభ్యర్థులు ధ్రువపత్రాల పరిశీలనకు స్లాట్ బుక్ చేసుకోవాలని తెలిపారు. వచ్చేనెల ఎనిమిది నుంచి 12 వరకు ధ్రువపత్రాల పరిశీలన జరుగుతుందని పేర్కొన్నారు. అదేనెల ఎనిమిది నుంచి 13 వరకు అభ్యర్థులు వెబ్‌ఆప్షన్లు నమోదు చేయాలని సూచించారు. 13న వెబ్‌ఆప్షన్లను ఫ్రీజింగ్ చేస్తామని తెలిపారు. వచ్చేనెల 17న ఐసెట్ తొలివిడత కౌన్సెలింగ్ ద్వారా సీట్లు కేటాయిస్తామని పేర్కొన్నారు. 17 నుంచి 20 వరకు ట్యూషన్ ఫీజు చెల్లించడంతోపాటు వెబ్‌సైట్ ద్వారా సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని తెలిపారు. వచ్చేనెల 22 నుంచి ఐసెట్ తుదివిడత కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని వివరించారు. అదేనెల 23న ధ్రువపత్రాల పరిశీలన జరుగుతుందనీ, 24 వరకు వెబ్‌ఆప్షన్ల నమోదుకు అవకాశముందని తెలిపారు. 28న సీట్లు కేటాయిస్తామని పేర్కొన్నారు. అదేనెల 28 నుంచి 30 వరకు ట్యూషన్ ఫీజు చెల్లించడంతోపాటు వెబ్‌సైట్ ద్వారా సెల్ఫ్‌రిపోర్టింగ్ చేయాలని సూచించారు. అదేనెల 29, 30 తేదీల్లో కేటాయించిన కాలేజీల్లో అభ్యర్థులు చేరాలని కోరారు. ఇతర వివరాలకు https://tsicet.nic.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు. స్పాట్ అడ్మిషన్ల మార్గదర్శకాలను వచ్చేనెల 29న విడుదల చేస్తామని తెలిపారు.

పీఆర్ ఇంజినీరింగ్ శాఖలో
పదోన్నతుల హడావిడి

వంద మందికి అవకాశం ?

- జాబితాల రూపకల్పనకు కసరత్తు

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

రాష్ట్ర పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖను భారీగా పునర్వ్యవస్థీకరించిన నేపథ్యంలో పదోన్నతుల హడావిడి ప్రారంభమైంది. ఈ మేరకు కసరత్తును ఆ శాఖ ఉన్నతాధికారులు చేపట్టారు. ప్రస్తుతం జాబితాలను రూపొందించే పని జరుగుతున్నది. సందట్లో సడేమియలా ఇంజినీర్లు, అధికారులు, సిబ్బంది పైరవీలకు దిగుతున్నారు. మంత్రులు, ఎమ్మెల్యేల చేత సిఫారుసు లేఖలతో ఉన్నతాధికారుల దగ్గర ప్రత్యక్షమవుతున్నారు. కొందరు ఐఏఎస్‌లతోనూ సంప్రదింపులు చేస్తూ తమకు కావాల్సిన చోటకు వెళ్లేందుకు శక్తివంచలేకుండా ప్రయత్నిస్తున్నారు. ప్రమోషన్లు సర్వీసు సీనియార్టీ ప్రకారం జరుగుతాయనేది అందరికి తెలిసిందే. అయింతే ఇందులో ఎవరికి అన్యాయం జరగకపోయినా, పోస్టింగ్‌ల కోసం మాత్రమే భారీగా ప్రయత్నాలు సాగుతున్నాయి. ఫోన్లు చేయించుకోవడం, ఉత్తరాలు తెచ్చి అధికారులకు ఇస్తుండటంతో పోటీవాతావరణం నెలకొంది. డిపార్ట్‌మెంటల్ ప్రమోషన్ కమిటీ(డీపీసీ)కి త్వరలో పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ అర్హులైన అధికారులు, ఇంజినీర్లతో కూడిన జాబితాలు త్వరలో వెళ్లనున్నాయి. ఈ సందర్భంగా ప్రమోషన్లకు అనేక అవాంతరాలు ఎదురయ్యే అవకాశాలు ఉన్నట్టు సమాచారం. ఉమ్మడి రాష్ట్రంలో సమయానుకూలంగా ప్రమోషన్లు ఇవ్వకపోవడంతోపాటు పంచాయతీరాజ్ శాఖ నుంచి మిషన్ భగీరథకు వెళ్లిన కొంత మంది ఇంజినీర్లకు సాంకేతిక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. సీనియార్టీ సమస్య ముందుకొస్తున్నది. దీంతో ప్రమోషన్లు అంత సులభం కాదనే ప్రచారం అధికారులు, ఇంజినీర్ల మధ్య చర్చోపచర్చలుగా సాగుతున్నాయి. శాఖ పనితీరును మెరుగుపరిచేందుకు దాదాపు 87 పోస్టులను రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా మంజూరు చేస్తూ ఆదేశాలు ఇచ్చిన విషయం విదితమే. ఈ మేరకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ జీవో 18ని విడుదల సంగతీ తెలిసిందే. అలాగే ఆయా హోదాల్లో ఉన్న ఇంజినీర్లకు అధికారాల బదలాయింపును సైతం చేసింది. దీనికోసం మరో జీవో నెంబరు 19 జారీ అయింది. దీంతో పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ మరింత బలోపేతమయ్యేందుకు సానుకూల వాతావరణం ఏర్పడింది. రాష్ట్ర విద్యుత్, ఆర్ అండ్ బీ, సాగునీటి పారుదల శాఖ తరహాలోనే పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖను సైతం బలోపేతల చేయాలని ప్రభుత్వం భావించింది. ఈమేరకు ప్రతిపాదనలను పంపాలని గత ఏడాది నవంబరులో ఆ శాఖ ఉన్నతాధికారులను ప్రభుత్వం ఆదేశించింది. దీంతో ఆ శాఖలో పని, ప్రస్తుతం ఉన్న పోస్టులు, అదనంగా కావాల్సిన పోస్టుల వివరాలతో సమగ్రంగా నివేదిక పంపింది. దీన్ని పరిశీలించిన సీఎం మరోసారి ప్రతిపాదనలపై సమాలోచనలు చేసిన అనంతరం కొత్త నివేదికను పంపాలని ఆదేశించారు. ఈ బాధ్యతను ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, పంచాయతీరాజ్ శాఖ ఎర్రబెల్లి దయాకర్‌రావుకు అప్పగించారు. ఆయా దశలు, స్థాయిల్లో సంప్రదింపుల అనంతరం పంపిన ప్రతిపాదలను ఆమోదించారు. దీనికి క్యాబినెట్ ఆమోదముద్ర సైతం పడింది. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన ప్రకారం కొత్తగా నాలుగు చీఫ్ ఇంజినీర్, 12 సర్కిల్ ఇంజినీర్, 11 డివిజనల్ ఇంజినీర్, 60 సబ్ డివిజినల్ ఇంజినీర్ పోస్టులను మంజూరు చేసింది. కాగా ప్రస్తుతం డీఈ స్థాయి అధికారులుగా ప్రమోషన్లు ఇచ్చే అవకాశం లేదని ప్రచారం జరుగుతున్నది. దీనికి కారణం సాంకేతిక సమస్యల కారణమని చెబుతున్నవారూ ఉన్నారు.

ఒక్కరోజు చదివినా మొత్తం ఫీజు చెల్లించాల్సిందే

ప్రయివేటు కాలేజీల ఇష్టారాజ్యం..!

- మరో కాలేజీలో జాయిన్ అయ్యేందుకు మెలిక
- టీసీ, మెమో ఇవ్వకుండా ఇబ్బందులు
- ప్రభుత్వ నిబంధనలు బేఖాతర్
- అధికారుల మీనమేషాలు

నవతెలంగాణ- సిటీబ్యూరో

మేడ్చల్‌కు చెందిన ఓ విద్యార్థి ఓ ప్రయివేటు జూనియర్ కాలేజీలో జాయిన్ అయ్యాడు. ఐదు రోజులు కాలేజీకి వెళ్లాడు. వ్యక్తిగత కారణాల రీత్యా మరో కాలేజీలో చేరాలనుకున్నాడు. టీసీ, పదో తరగతి మెమో కావాలని కాలేజీలో దరఖాస్తు చేసుకున్నాడు. అప్పటికే కొంత ఫీజు చెల్లించగా.. మిగిలిన ఫీజు మొత్తం చెల్లిస్తేనే టీసీ, మెమో ఇస్తామని కాలేజీ యాజమాన్యం మెలిక పెట్టింది. దాంతో ఆ విద్యార్థి ఫీజు మొత్తం చెల్లించి మరో కాలేజీలో చేరాల్సి వచ్చింది.

కుత్బుల్లాపూర్‌కు చెందిన మరో విద్యార్థి ఓ జూనియర్ కాలేజీలో జాయిన్ అయ్యాడు. ఇతను కేవలం రెండ్రోజులు మాత్రమే కాలేజీకి వెళ్లాడు. అనుకోని కారణాలతో మరో కాలేజీలో చేరాలనుకున్నాడు. టీసీ, మెమో అడిగితే మొత్తం ఫీజు చెల్లిస్తేనే ఇస్తామనడంతో గత్యంతరం లేక చెల్లించాడు.

ఇప్పటికే పెరుగుతున్న ధరలతో సామాన్యుడు కుస్తీ పడుతుంటే, మరోవైపు పిల్లల చదువులు, వారి ఫీజులు గుండె గుబేల్‌మనిపిస్తున్నాయి. చదువులపై తల్లిదండ్రుల్లో నెలకొన్న మానసిక పరిస్థితిని ఆధారం చేసుకుని ప్రయివేటు, కార్పొరేట్ కాలేజీలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. జాయిన్ చేయించుకునే వరకు సుతిమెత్తగా మాట్లాడుతూ.. ఫీజుల వసూళ్లలో ప్రతాపం చూపిస్తున్నాయి. కాలేజీల కాసుల వేటలో విద్యార్థుల తల్లిదండ్రులు అల్లాడుతున్నారు. వేరే కాలేజీలో చేరతామని చెప్పినా వినిపించుకునేందుకు ససేమిరా అంటున్నాయి. ఒకవేళ మారాలనుకుంటే ఒక్క రోజు కాలేజీకి వెళ్లినా మొత్తం ఫీజులు చెల్లించాలని విద్యార్థులను వేధిస్తున్నాయి.

ఈ సమస్య కేవలం మేడ్చల్, కుత్బుల్లాపూర్ ప్రాంతాలకు చెందిన విద్యార్థులదే కాదు.. ఇంటర్ చదివే విద్యార్థులందరూ ఎదుర్కొంటున్నారు. మేడ్చల్-మల్కాగిజిరి జిల్లాలో దాదాపు 250 వరకు ప్రయివేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీలు ఉన్నాయి. విద్యార్థులపై యాజమాన్యాలు ఫీజుల పడగ విప్పుతున్నాయి. ఒక్క రోజు నుంచి పది రోజుల వరకు తరగతులకు హాజరయ్యాక ఏదైనా కారణంతో మరో కాలేజీలో జాయిన్ అవ్వాలంటే ఇబ్బందులు తప్పడం లేదు. మొత్తం ఫీజు చెల్లిస్తేనే టీసీ, మెమో ఇస్తామని మెలిక పెడుతున్నారు. దీంతో ఇక్కడ మొత్తం ఫీజు చెల్లించి.. మరో కాలేజీలో జాయిన్ అయితే అక్కడా మొత్తం ఫీజు చెల్లించేందుకు తల్లిదండ్రులు నానాకష్టాలు పడుతున్నారు.

చదువుపట్ల పిల్లలపై చూపుతున్న ప్రేమను ఈ రకంగా పలు కాలేజీలు ఉపయోగించుకుంటున్నాయని తల్లిదండ్రులు వాపోతున్నారు. ప్రయివేటు కాలేజీల ఫీజు దోపిడీపై విద్యార్థి సంఘాలు అనేక ఫిర్యాదులు చేస్తున్నప్పటికీ అధికారులు అవేమీ పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు.

దోపిడీ ఇలా..?

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని కార్పొరేట్ కాలేజీల్లో ఏడాది ఫీజు రూ.50 వేల నుంచి రూ.లక్ష వరకు ఉంది. ఇక సాధారణ జూనియర్ కాలేజీలోని సీఈసీ, హెచ్ఈసీ కోర్సులకు ఏడాది ఫీజు దాదాపు రూ.20 వేల నుంచి రూ.30 వేల వరకు ఉంది. ఎంపీసీ, బైపీసీ కోర్సులకు రూ.30వేల నుంచి రూ.50వేల వరకు వసూలు చేస్తున్నారు. మొదట కాలేజీలో చేరేందుకు విద్యార్థి నుంచి అడ్మిషన్ ఫీజు రూపంలో రూ.2-5వేల వరకు వసూలు చేస్తున్నారు.

ఆ తర్వాత మొత్తం ఫీజులో రూ.10-20 వేల వరకు వసూలు చేస్తున్నారు. ఒకటి నుంచి పది రోజుల వరకు ఆ కాలేజీలో క్లాసులకు హాజరైన తర్వాత ఆ కాలేజీ నచ్చకనో, మరే ఇతర కారణాలతోనో వేరే కాలేజీలో చేరాలనుకుంటే మాత్రం చుక్కలు కనిపిస్తున్నాయి. మిగిలిన ఫీజు చెల్లిస్తేనే టీసీ, మెమో ఇస్తామంటూ ఇబ్బందులకు గురిచేస్తున్నారు.

ఇలా మధ్యలో వెళ్లిపోతే తమకు ఒక సీట్ లాస్ అవుతుందని, అందుకే ఫీజు మొత్తం చెల్లించాలని కాలేజీ యాజమాన్యాలు చెబుతున్నాయి. విద్యార్థికి ఏదైనా కాలేజీ నచ్చకపోతే వేరే కాలేజీలో చేరాలనుకుంటే మొత్తం ఫీజులు వసూలు చేయొద్దనే ప్రభుత్వ నిబంధన ఉన్నా ఎక్కడా అమలు కావడం లేదు. చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మీన మేషాలు లెక్కిస్తుండటంతో జూనియర్ కాలేజీల ఆగడాలు మితిమీరిపోతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు జూనియర్ కాలేజీలపై నిఘా పెట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

అధికారులు స్పందించాలి

రాథోడ్ సంతోష్
ఎస్ఎఫ్ఐ కార్యదర్శి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా



జూనియర్ కాలేజీల దోపిడీపై జిల్లా ఇంటర్ విద్యాధికారులు స్పందించాలి. ఆ కాలేజీల గురించి తల్లిదండ్రులకు తెలియక పిల్లలను జాయిన్ చేస్తున్నారు. కొన్ని రోజులు తరగతులకు హాజరయ్యాక అక్కడ నచ్చకుంటే మరో కాలేజీకి మారాలంటే మొత్తం ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదు. కానీ, ప్రయివేట్ కాలేజీల్లో ప్రభుత్వ రూల్స్‌కు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. వెంటనే ఆయా కాలేజీలు టీసీ, మెమోలు ఇచ్చేలా అధికారులు ఉత్తర్వులు జారీ చేయాలి. జూనియర్ కాలేజీ యాజమాన్యాల ఆగడాలకు అడ్డుకట్ట వేయాలి.

పాకిస్థాన్ తాత్కాలిక ప్రధానిగా
అన్వర్ ఉల్ హక్ కాకర్

ఇస్లామాబాద్: పాకిస్థాన్ తాత్కాలిక ప్రధానమంత్రిగా అన్వర్ ఉల్ హక్ కాకర్ ఎన్నికయ్యారు. పాకిస్థాన్ జాతీయ అసెంబ్లీ రద్దు కావడంతో పదవీ విరమణ చేసిన ప్రధాని షెహబాజ్ షరీఫ్, ప్రతిపక్ష నాయకుడు రాజా రియాజ్ శనివారం సమావేశమయ్యారు. తాత్కాలిక ప్రధానిగా ఎవరిని ఎన్నుకోవాలి అన్న దానిపై చర్చించి ఒక అభిప్రాయానికి వచ్చారు. చిన్న ప్రావిన్స్‌కు చెందిన బలూచిస్థాన్ అవామీ పార్టీ (బీఏపీ) చట్టసభ్యుడు కాకర్‌ను తాత్కాలిక ప్రధానిగా ఎంపికచేశారు. ఆయన నియామకాన్ని పాక్ అధ్యక్షుడు ఆరీఫ్ అల్వీ ఆమోదించారు. పాకిస్థాన్ ప్రధానమంత్రి కార్యాలయం ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదలచేసింది.

తిరుమలలో విషాదం..

ఆరేళ్ల చిన్నారిని చంపేసిన చిరుత..!



తిరుపతి : అలిపిరి నడకదారిలో లక్షిత అనే ఆరేళ్ల చిన్నారి తప్పిపోయిన ఘటన తీవ్ర కలకలం రేపింది. రాత్రి కుటుంబ సభ్యులతో కలిసి కాలినడకన తిరుమలకు వస్తున్న సమయంలో లక్షిత తప్పిపోయింది. పాప కోసం ఎంత వెతికినా కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. చిన్నారి కోసం పోలీసులు గాలించగా.. ఉదయం నరసింహ స్వామి ఆలయం వద్ద చిన్నారి మృతదేహం లభించింది. ఒంటిపై గాయాలు ఉండటంతో పాపను చిరుత చంపేసి ఉంటుందని భావిస్తున్నారు. నెల క్రితం ఓ బాలుడిపై చిరుత దాడి చేసిన ప్రాంతంలోనే చిన్నారి కూడా తప్పిపోవడం గమనార్హం.

జున్ను తిందామా..!



పోషక విలువలు పాలకంటే అధిక మోతాదులో జున్నులో ఉంటాయి. ఈ జున్నుతో రకరకాల వంటకాలు చేసి తీసుకుంటారు. దీనిని ఎలా తీసుకున్నా ఆరోగ్యానికి మంచిదేనని చెప్తున్నారు వైద్యులు. రోగనిరోధక శక్తిని పెంచుకునేందుకు కూడా ఇదో మంచి మార్గం. జున్ను తీసుకుంటే కలిగే మరికొన్ని ఆరోగ్య ప్రయోజనాల గురించి ఓ సారి చూద్దాం...

■ జున్నులో క్యాల్షియం ఎక్కువగా ఉంటుంది. ఇది ఎముకలు, దంతాల బలానికి ఎంతో దోహదపడుతుంది.

■ గర్భిణి స్త్రీలు ప్రతిరోజూ రెండుపూటలా జున్నులో కొద్దిగా చక్కెర లేదా తేనె కలిపి తీసుకుంటే శిశువు ఆరోగ్యానికి ఎంతో సహాయపడుతుంది. తల్లిపాలు కూడా వృద్ధి చెందుతాయి.

■ జున్నులోని విటమిన్ బి2, ఎ, కె, డి వంటివి జీవక్రియలు సరిగ్గా జరిగేలా చేస్తాయి. జున్ను తరచుగా తీసుకోవడం ద్వారా చర్మం సౌందర్యం కూడా రెట్టింపవుతుంది.

■ కొంతమంది చూడటానికి చాలా బక్కగా, సన్నగా ఉంటారు. అలాంటివారు ప్రతిరోజూ జున్ను తీసుకుంటే మంచిదని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. జున్నులోని ప్రోటీన్స్ శరీరానికి కావలసిన ఎనర్జీని అందిస్తాయి. తరచూ దీనిని తింటే.. జ్ఞాపకశక్తి కూడా పెరుగుతుంది.

■ జున్ను విరేచనాలు, మలబద్ధక సమస్యలను తొలగిస్తుంది.

■ మధుమేహ వ్యాధితో బాధపడేవారు రోజుకు ఒక్కసారైనా జున్ను తింటే వ్యాధి తగ్గుముఖం పడుతుంది.

■ శరీరంలో విటమిన్ డి కారణంగా ఆస్టియోపోరోసిస్ లోపానికి గురికావలసి వస్తుంది. జున్నులో విటమిన్ డి అధికంగా ఉండటం వల్ల ఈ లోపాన్ని తొలగించుటలో దోహదం చేస్తుంది.

మీరేంటో నిరూపించుకోండి



నలుగురిలో ఉన్నప్పుడు కాదు ఒక్కరిగా ఉన్నప్పుడుండేదే నిజమైన ప్రవర్తన. అదే మీరేంటో తెలియజేస్తుంది. అదే నిన్ను నిన్నుగా నిలబెడుతుంది. ఎలాంటి పరిస్థితులనైనా అధిగమించగలిగే శక్తినిస్తుంది. క్లిష్టపరిస్థితులు వచ్చినప్పుడు తప్పించుకుని పారిపోకుండా ఎంత కష్టమైనదానినైనా ఇష్టంగా పూర్తి చేస్తారు. మరి అలాంటి ఆత్మవిశ్వాసం ఎలా కలుగుతుంది. దాన్ని మనలో నింపుకునేందుకు వ్యక్తిత్వ వికాస నిపుణులు ఏం చెప్తున్నారో తెలుసుకుందాం...

■ మనిషికి మొదట కావాల్సింది ఆత్మగౌరవం. తనను తాను ప్రేమించుకోలేనివారు, గౌరవించుకోలేనివారు ఇతరులను గౌరవించలేరు. ప్రేమించనూ లేరు. కాబట్టి మిమ్మల్ని మీరు ప్రేమించుకోవడం, మీ మీద మీరు గౌరవం పెంచుకోవడం చేయండి. నేను అందరికంటే తక్కువ అనే భావనను తీసేయండి.

■ ఎలాంటి పరిస్థితుల్లోనయినా ఆశావాహ దృక్పథంతో ఉండాలి. రాదు.. చేయలేను.. అంటూ తప్పించుకునే ప్రయత్నం చేయకూడదు. అధిగమించే సమయంలో అనేక సమస్యలు రావొచ్చు. ఒక్కోసారి అది సఫలం అవ్వొచ్చు, కాకపోవచ్చు. కానీ ఆ అనుభవం మీలో ఆత్మ విశ్వాసాన్ని పెంచుతుంది. భవిష్యత్‌లో మరెన్నో విజయాలకు బాటలు వేస్తుంది.

■ ఒక్కోసారి నేనేమీ చేయలేనేమో అనిపిస్తుంది. అలాంటి మానసిక పరిస్థితిలో మంచి మోటివేషనల్ సినిమాలు చూడటమో, విజయగాథలను చదవడమో చేయాలి. ఎన్నో సక్సెస్‌లు సాధించిన ఇతరులతో పోల్చుకోవాలి. వాళ్లేమీ అన్నీ పుట్టుకతోనే నేర్చుకోలేదు. సాధనతోనే సాధ్యమయ్యాయి. కాబట్టి ఏదో ఒకరోజు విజయం మన సొంతమవుతుంది. పుస్తకాలు చదవడం, మంచి సినిమాలు చూడటం వల్ల నమ్మకం ఏర్పడుతుంది. అయితే ఆ ప్రేరణను అప్పటి వరకే పరిమితం చేయకుండా కొనసాగించాలి.

■ ఏదయినా పని మొదలు పెట్టేముందు దగ్గరి వారితో షేర్ చేసుకోండి. ఒక్క అడుగు ముందుకు పడినా ఆ ఆనందాన్ని పంచుకోండి. ఆ ప్రోత్సాహం మిమ్మల్ని మరిన్ని అడుగులు వేసేలా చేస్తుంది. మీలో ఆత్మవిశ్వాసాన్ని నింపుతుంది.

సుష్మ బహుముఖ ప్రజ్ఞ



పువ్వు పుట్టగానే పరిమళిస్తుందన్నమాట ఆమె నిజం చేసింది. నిండా పాతి కేండ్లు లేని ఆమె కుంచెలోని కౌశలం, కలంలోని పరిణతి సీనియర్ కళా కారులను, కవులను ఆశ్చర్యానికి గురి చేస్తుంది. పెన్సిల్ ఆర్ట్, వాటర్ పేంట్, కార్టూన్స్, సృజనాత్మకమైన ఫొటోగ్రఫీ ఆమెకు అలవోకగా అలవాడిందా, ఏకసంధాగ్రాహిత్వం చిత్రకళకు కూడా వర్తిస్తుందా అనే ఆశ్చర్యం కలుగక మానదు **పి. సుష్మ**ను చూస్తే. నగరానికి దూరంగా వ్యవసాయం తప్ప ఇతరేతరాలు తెలియని కుటుంబం నుండి రసాయన శాస్త్రం చదవడం ఆశ్చర్యం కాకపోవచ్చు. కానీ కరాన్ని సునిశిత కార్యానికి ఉపయోగిం చగల ఆమె నేర్పు ఆశ్చర్యం మీద ఆశ్చర్యం కలిగిస్తుంది. అక్కడితో ఆగకుండా కవిత్వంలో కొత్త ఊహలను అందిపుచ్చుకొని రాస్తున్నది. అది కూడా భావ లోకంలో విహరిస్తూ అసలు లోకాన్ని మరిచే భ్రమల కవిలా కాదు, నిరంతరం సామాన్యుల చుట్టూ తిరిగే బాధ్యతా యుతమైన ఆ కవయిత్రి పరిచయం ఆమె మాటల్లోనే...

మాది నారాయణపేట జిల్లా మక్తల్ మండలం సోమేశ్వర బండలో మధ్యతరగతి కుటుంబం. అమ్మ ప్రమీల, నాన్న పర మేశ్వరరెడ్డి. ఇద్దరూ వ్యవసాయం చేస్తారు. నేను ఎంఎస్సి ఆర్గానిక్ కెమిస్ట్రీ చేస్తు న్నాను. నాకు వచన కవిత్వం, మినీ కవితలు, నానీలు, వ్యాసాలు రాయడం తో పాటు కార్టూన్స్, ఫొటోగ్రఫీ అంటే చాలా ఇష్టం. వార్త, నవతెలంగాణ, హాస్య నందం, తెలుగువన్, నవమల్లె తీగ మ్యాగజైన్స్‌లో నా కార్టూన్స్ ప్రచురితమైనవి. ఉక్రెయిన్, రష్యా వార్ సందర్భంగా ఇండియన్ టూన్స్ (Indian Toons) వారు నిర్వహిం చిన ఇంటర్నేషనల్ కార్టున్ ఎగ్జిబిషన్‌లో నా కార్టూన్ ఉత్తమమైన కార్టూన్‌గా ఎంపికైంది. వివిధ సంస్థలు నిర్వహించిన పుస్తకాలలోనూ నా కార్టూన్స్, క్యారికేచర్స్ ప్రచురించబడ్డాయి.



కవిత్వంతోనే సాంత్వన

పదవ తరగతిలో ఉన్నప్పటి నుండే చిన్న చిన్న కవితలు రాస్తూ ఉండేదాన్ని. ఇంటర్మీడియట్ హాస్టల్లో చేరాను. ఇంటికి దూరంగా ఉన్న నాకు కవితలు రాయడం ద్వారానే సాంత్వన దొరికేది. నన్ను నేను మోటివేట్ చేసుకునేందుకు మొదట్లో మోటివేషనల్ పోయెమ్స్ రాసేదాన్ని. నన్నే కాదు మా మిత్రులను మోటివేట్ చేయడానికి కూడా ఆ కవితలు చాలా దోహదపడేవి. అప్పుడే అక్షరానికి ఉన్న బలం నాకు అర్థమయింది. దాంతో నలుగురి కోసం కవిత్వం రాయాలని గట్టిగా నిర్ణయించుకున్నాను. అయితే రాసిన కవితలను పుస్తకంలో దాచుకునేదాన్ని. ఒకసారి మా ఆర్బీవీఆర్ఆర్ ఉమెన్స్ డిగ్రీ కాలేజి మ్యాగజైన్‌లో నా తొలి కవిత ప్రచురితమయింది. ఆ తర్వాత సర్వేపల్లి సురేష్ కుమార్ ద్వారా ఎంతో మంది కవులు పరిచయమయ్యారు.

రాయగలననే నమ్మకం...



కరోనా సమయంలో ఓ తెలుగు పత్రిక వారు నిర్వహిస్తున్న కరోనాపై కథనం పోటీకి కవిత పంపాను. ఆ కవిత బహుమతికి ఎంపిక కావడమే కాదు వారం రోజుల వరకు నాకు ఫోన్లు వస్తూనే ఉన్నాయి. అయితే అన్ని ఉదయాలు ఒకేలా ఉండవు బహుమతి వచ్చిందన్న ఆనందం కంటే నేనూ కూడా రాయగలననే సంతోషం నాలో నమ్మకాన్ని కలిగించింది. ఆ రోజుని నేను ఎప్పటికీ మర్చిపోలేను. అలాగే సామాజిక సమరసతా వేదిక నిర్వహించిన కవితల పోటీలో ద్వితీయ బహుమతిని మాజీ గవర్నర్ విద్యాసాగర్ చేతుల మీదుగా అందుకోవడం మర్చిపోలేని మరో జ్ఞాపకం. బహుమతులు ప్రతిభకు కొలమానం కాదు కానీ ప్రోత్సాహం నమ్మకం కలిగిస్తాయి. అలా చాలా కవితలు రాయగలిగాను. ఈనాడు, సాహితీకిరణం, శ్రీశ్రీ కళా వేదిక, గోవిందరాజు సీతాదేవి వేదిక, సూరేపల్లి రాములమ్మ మల్లెతీగ మాసపత్రిక, నవభారత నిర్మాణ సంఘం, కళపత్రిక, తానా బెనారస్ హిందూ విశ్వ విద్యాలయం, తెలంగాణ సామాజిక రచయితల సంఘం, మొదలయిన వారు వివిధ సందర్భాల్లో నిర్వహించిన కవితల పోటీలో ఎన్నో బహుమతులు వచ్చాయి.



గళం విప్పి గర్జిస్తేనే...

సూక్ష్మంగా పరిశీలిస్తే సమాధానం లేని సవాలక్ష ప్రశ్నలు సమాజం నిండా ఉన్నాయి. తరానికి తరానికి మధ్య అభివృద్ధి అపోహలో బతుకుతున్నాం. ఆకలి చావులు ఆగలేదు, అంటరానితనం పోలేదు. ప్రపంచాన్ని మార్చే శక్తి కలానికి, గళానికి ఉంది అని నేను నమ్ముతాను. అందుకే అభ్యుదయ కవిత్వాన్ని రాయడానికి ఎక్కువ ఇష్టపడతాను. అణచివేతను, నియంతృత్వాన్ని, ఆడవారిపై జరుగుతున్న అన్యాయాలను ఏ ప్రభుత్వాలు పరిష్కరించలేకపోయాయి. ఇప్పటి వరకు వచ్చిన మార్పులు సైతం అన్ని కలాలు కలిసి గళం విప్పి గర్జిస్తేనే వచ్చాయి. సాహిత్యానికి, అక్షరానికి అంత శక్తి ఉంది కాబట్టే నేను రాయడానికి అమితంగా ఇష్టపడతాను.



ఆలోచనా ధోరణి మార్చాలనే...

గురజాడ గురించి నేను రాసిన 'మళ్ళీ పుట్టవూ' కవితకు సినీగేయ రచయిత భువనచంద్ర ప్రశంసలు ఎప్పటికి మరువలేనిది. అన్నింటికంటే ముఖ్యంగా రష్య ఉక్రెయిన్ యుద్ధం సమయంలో శాంతి గీతం కవితకు పాఠకులనుంచి వచ్చిన ప్రశంసలు, ప్రభుత్వ పాలన గురించి నేను రాసిన 'ఉద్యమించే పద్యం కావాలి' కవిత ఓ పెద్దమనిషి చదువుతూ కన్నీళ్లు పెట్టుకోవడం ఇంకా గుర్తుంది. సాహిత్యం ద్వారా సమాజంలో పూర్తి మార్పు రాలేకపోయినా కనీసం ఆలోచనా ధోరణి మార్చాలనే ముఖ్య ఉద్దేశంతో నేను కవితలు రాస్తున్నాను. 'అక్షర రూపం దాల్చిన ఒక సిరా చుక్క లక్ష మెదళ్లకు కదలిక' అన్న కాళోజి మాట స్ఫూర్తితో నేను కవిత్వం రాస్తున్నాను.





"జీవితానికి జీవితాన్ని తగలేసి
అతను వెళ్ళిపోయాడు
ఎదురుచూపులను వాకిట్లో విసిరేసి
ఆమె వెళ్లిపోయింది
వారసత్వంగా వచ్చిన ఆకలితో
వారిద్దరూ సహజీవనం చేస్తున్నారు'

– సుష్మ

- బూర్గు గోపికృష్ణ, 7995892410

ఐదుగురు పోలీసు అధికారులకు కేంద్ర హెూంశాఖ పతకాలు

నవతెలంగాణ -న్యూఢిల్లీ బ్యూరో

కేంద్ర హెూంశాఖమంత్రి పరిశోధనా ప్రతిభ పతకాలు 2023 సంవత్సరానికి గాను రాష్ట్రం నుంచి ఐదుగురు పోలీసులు అధికారులు ఎంపికయ్యారు. నేర పరిశోధనలో అత్యున్నతమైన వృత్తిపరమైన ప్రమాణాలను ప్రోత్సహించడం, పరిశోధనలో చూపిన ప్రతిభను గుర్తించేందుకుగానూ కేంద్ర హెూం శాఖ ఈ పతకాలను 2018లో ప్రవేశపెట్టింది. ప్రతి ఏటా ఆగస్టు 12న ప్రకటిస్తారు. వివిధ రాష్ట్రాల్లోని పోలీసు అధికారులతో పాటు సీబీఐ, ఎస్ఐఏతో కలిపి 140 మందికి పతకాలు ప్రకటించారు. ఈ ఏడాదికి తెలంగాణ నుంచి మూల జితేందర్ రెడ్డి (అసిస్టెంట్ సీపీ), భూపతి శ్రీనివాసరావు (అసిస్టెంట్ సీపీ), మేకల తిరుపతన్న (అదనపు ఎస్పీ), రాజుల సత్యనారాయణ రాజు (డిప్యూటీ ఎస్పీ), కమ్మాయిపల్లె మల్లికార్జున కిరణ్ కుమార్ (డిప్యూటీ ఎస్పీ)లు ఎంపికయ్యారు.

తిరగబడదాం...తరిమికొడదాం

(మొదటిపేజీ తరువాయి)

నిర్ణయించింది. ప్రజా యుద్ధానికి సిద్ధమైతే మిస్డ్‌కాల్ 7661899899 ద్వారా నమోదు చేయవచ్చునని తెలిపింది. తద్వారా లక్షలాది కుటుంబాల గుండెను తట్టాలని సూచించింది. 12వేల గ్రామపంచాయతీల్లో సభలు, మూడువేల డివిజన్లలో విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని భావిస్తున్నది. గ్రామాలు, తండాలు, గూడాల్లో నెలరోజులపాటు ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయించింది. అందుకు కార్యాచరణను ప్రకటించింది. అందుకు సంబంధించి రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి మాణిక్‌రావు ఠాక్రే, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క, ఎమ్మెల్యే సీతక్కతోపాటు మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు, కార్యనిర్వాహణ అధ్యక్షులు, ఏఐసీసీ జాతీయ కార్యదర్శులతో కలిసి పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఠాక్రే మాట్లాడుతూ బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక సీఎం కేసీఆర్ ప్రజల ఆకాంక్షలకు వ్యతిరేకంగా పని చేస్తున్నారని విమర్శించారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రజల శత్రువు అని చెప్పారు. వారిని పొలిమేర దాటించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ చేపట్టే ప్రజాకోర్టుల ద్వారా బీఆర్ఎస్ దోపిడీ, అక్రమాలను బహిర్గతం చేయాలని కోరారు. భట్టి మాట్లాడుతూ తెలంగాణలో ప్రజలకు స్వేచ్ఛ, సమానత్వం లేకుండా బీఆర్ఎస్ అడ్డగోడగా నిలబడిందని విమర్శించారు. దాన్ని కూల్చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం చేపట్టిన ప్రజాకోర్టు బోనులో సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కటౌట్లు పెట్టి విచారణ చేపట్టారు. బడుగుల సమస్యలపై మహేష్‌కుమార్‌గౌడ్ తన వాదన వినిపించారు. దళితుల సమస్యపై మల్లురవి, ముస్లింలపై షబ్బీర్‌అలీ, బీఆర్ఎస్ సర్కారు అవినీతిపై చల్లా వంశీచంద్‌రెడ్డి, స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసి వైనంపై మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, చట్ట సభల పనితీరుపై మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజాకోర్టులో వివరించారు. గిరిజనలు ఎదుర్కొంటున్న సమస్యలపై కేంద్ర మాజీ ఎంపీ బలరాంనాయక్ ఏకరువు పెట్టారు. తెలంగాణ ఉద్యమంలో యూనివర్సిటీ విద్యార్థుల పాత్ర అనే అంశంపై అజహరుద్దీన్‌ను వివరించారు.

మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు చేస్తారా..లేదా..?

(మొదటిపేజీ తరువాయి)

సూటిగా నిలదీశారు. కౌంటర్ అఫిడవిట్ సమర్పించేందుకు గత ఏడాది నవంబర్‌లో కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు గడువు ఇచ్చింది.

కానీ ప్రభుత్వం స్పందించలేదు.ఎఎస్‌జీ కేంద్రప్రభుత్వాన్ని సమర్థించే ప్రయత్నం చేయగా..వెంటనే జోక్యం చేసుకున్న జస్టిస్ సంజీవ్ ఖన్నా అది వేరని అన్నారు. "మీరు ఎందుకు అఫిడవిట్ దాఖలు చేయలేదు? మీరు మహిళా రిజర్వేషన్ అమలు చేయాలనుకుంటున్నారా? లేదా? అది చెప్పండి. ఇది చాలా ముఖ్యమైన సమస్య. ఇది మనందరికీ సంబంధించినది" అని అన్నారు.

పిటిషన్ పై స్పందించడానికి ,రాజకీయ పార్టీలు తమ 'వైఖరి' తెలపడానికి ముందుకు రావడానికి విముఖత వ్యక్తం చేయడంపై న్యాయమూర్తి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. "ఎవరూ వైఖరి తీసుకోవడానికి ముందుకు రాకపోవడం నాకు ఆశ్చర్యంగా ఉంది" అని జస్టిస్ సంజీవ్ ఖన్నా అన్నారు.ఎన్ఎఫ్ఐడబ్ల్యూ తరపున సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ వాదనలు వినిపిస్తూ చాలా రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టోల్లో పార్లమెంట్, రాష్ట్రాల అసెంబ్లీల్లో మహిళలకు రిజర్వేషన్‌ను ప్రవేశపెట్టే అంశాన్ని చేర్చాయని తెలిపారు. "రాజకీయ పార్టీలు ఏమి చెబుతాయో తెలుసుకోవాలని నేను ఆసక్తిగా ఉన్నాను. సీపీఐ(ఎం) తప్ప ఏ పార్టీ కూడా తమ వైఖరిని స్పష్టం చేయడానికి ముందుకు రాలేదు" అని జస్టిస్ సంజీవ్ ఖన్నా అన్నారు. "మీరు సమాధానం దాఖలు చేసి ఉండాల్సింది" అని ఎఎస్‌జీ నటరాజ్‌కు జస్టిస్ సంజీవ్ ఖన్నా సూచించారు. తదుపరి విచారణను ధర్మాసనం అక్టోబర్‌కు వాయిదా వేసింది.

ఎనిమిదేండ్ల కిందట పార్లమెంట్‌లో రద్దయిన 'మహిళా రిజర్వేషన్ బిల్లు'ను పునరుద్ధరించాలని కోరుతూ దాఖలైన పిల్‌పై 2022 నవంబర్‌లో సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వం నుంచి స్పందన కోరింది. ఆరు వారాల్లోగా సమాధానం ఇవ్వాలని కేంద్రాన్ని ఆదేశించిన అత్యున్నత న్యాయస్థానం, న్యాయ, న్యాయ మంత్రిత్వ శాఖ దాఖలు చేయనున్న అఫిడవిట్‌పై స్పందించేందుకు పిటిషనర్‌కు మరో మూడు వారాల గడువు ఇచ్చింది. కాని ఇప్పటికీ కేంద్రం అఫిడవిట్ దాఖలు చేయలేదు.

మహిళలకు 33 శాతం సీట్లు రిజర్వ్ చేసే మహిళా రిజర్వేషన్ (రాజ్యాంగం 108 సవరణ) బిల్లు, 2008 అని మరింత అధికారికంగా పిలవబడుతుంది. ఈ ప్రతిపాదిత సవరణ లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌ను ప్రవేశపెట్టాలని స్పష్టం చేస్తుంది. ఈ బిల్లును 2010లో రాజ్యసభ ఆమోదించినప్పటికీ, ఇంకా లోక్‌సభ ముందు ప్రవేశపెట్టలేదు.

చర్చలు స్వల్పం.. బిల్లులు అధికం

(మొదటిపేజీ తరువాయి)

సర్వీసుల బిల్లుపై మాత్రం దాదాపు ఐదు గంటల పాటు చర్చ జరిగింది. ఐపీసీ, సీఆర్‌పీసీ, ఎవిడెన్స్ చట్టాలను పూర్తిగా ప్రక్షాళన చేసేందుకు ఉద్దేశించిన మూడు బిల్లులను చివరి రోజు పార్లమెంటులో ప్రవేశపెట్టారు. 2019లో 17వ లోక్‌సభ ఏర్పడినప్పటి నుండీ పని గంటలు క్రమేపీ తగ్గిపోతున్నాయి. ముందుగా నిర్ణయించుకున్న ప్రకారం కూడా ఉభయ సభలు జరగడం లేదు. వర్షాకాల సమావేశాలు అయితే నిర్ణయించుకున్న షెడ్యూలు సమయంలో 43% మాత్రమే నడిచాయి. లోక్‌సభతో పోలిస్తే రాజ్యసభ కొంచెం మెరుగు. అయినా షెడ్యూల్ సమయంలో 55% మాత్రమే నడిచింది. నిర్ణయించుకున్న సమయంలో సగం కంటే తక్కువే పని చేసినప్పటికీ లోక్‌సభ వర్షాకాల సమావేశాలలో 25 బిల్లులను ప్రవేశపెట్టి 22 బిల్లులను ఆమోదించారు. 2019 తర్వాత ఇంత పెద్ద సంఖ్యలో బిల్లులను ఆమోదించిన సందర్భాలు రెండే ఉన్నాయి. 2019 బడ్జెట్ సమావేశాలలో 35 బిల్లులు, 2020 వర్షాకాల సమావేశాలలో 25 బిల్లులు ఆమోదం పొందాయి.ఈసారి రాజ్యసభ 25 బిల్లులను ఆమోదించింది. 17వ పార్లమెంట్ తొలి సమావేశాలలో 29 బిల్లులు ఆమోదం పొందాయి. ఆ తర్వాత ఇంత పెద్ద సంఖ్యలో ఎగువసభలో బిల్లులు ఆమోదం పొందడం ఈ సమావేశాలలోనే జరిగింది. దిగువసభతో పోలిస్తే ఎగువసభలో ప్రవేశపెట్టిన బిల్లుల సంఖ్య తక్కువే. లోక్‌సభ సమావేశాలలో 22 బిల్లులు ఆమోదం పొందినప్పటికీ వాటిపై చర్చ జరిగింది మొత్తంగా 14 గంటలే. అన్ని కార్యకలాపాలు కలిపి లోక్‌సభ 43 గంటల పాటు నడిచింది.

ఢిల్లీ ప్రాదేశిక (సవరణ) బిల్లు, అనుసంధాన్ జాతీయ పరిశోధనా సంస్థ బిల్లు మినహా మిగిలిన బిల్లుల పైన కనీసం గంట చొప్పున కూడా చర్చ జరగలేదు. సగటున చూస్తే ఒక్కో బిల్లు పైన 40 నిమిషాల పాటు చర్చించి ఆమోదించారు. వస్తువులు, సేవల పన్నుకు సంబంధించిన రెండు బిల్లులపై కేవలం రెండేసి నిమిషాల పాటు మాత్రమే చర్చ జరిగింది. జాతీయ నర్సింగ్, డెంటల్ కమిషన్లపై బిల్లులను మూడేసి నిమిషాల పాటు చర్చించారు. ఢిల్లీ సర్వీసుల బిల్లుపై మాత్రం 4 గంటల 54 నిమిషాల సేపు చర్చ జరిగింది. రాజ్యసభలో ప్రభుత్వానికి మెజారిటీ చాలా తక్కువగా ఉండడంతో లోక్‌సభలో కంటే బిల్లులపై ఎక్కువ సమయం చర్చించారు. బీజేపీ ప్రభుత్వ హయాంలో లోక్‌సభలో కంటే రాజ్యసభలో ఎక్కువ సమయం బిల్లులపై చర్చ జరపడం ఇది మూడోసారి. ఉదాహరణకు ఢిల్లీ సర్వీసుల బిల్లుపై రాజ్యసభలో ఎనిమిది గంటలకు పైగా చర్చ జరిగింది. సభలో ఆమోదించిన 25 బిల్లులలోనూ 10 బిల్లులపై మాత్రమే గంట కంటే తక్కువ సమయం చర్చ జరిగింది.

రెండు బిల్లులకు రాష్ట్రపతి ఆమోదం

- **ఇకపై చట్టాలుగా ఢిల్లీ సర్వీసులు, డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ బిల్లులు**

పార్లమెంట్ ఉభయ సభల ఆమోదం పొందిన ఢిల్లీ సర్వీసుల బిల్లుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదముద్ర వేశారు. శనివారం రాష్ట్రపతి ఆ బిల్లుపై సంతకం చేశారు. దీంతో బిల్లు చట్టరూపం సంతరించుకుంది. ఈమేరకు కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చింది. ఢిల్లీ సర్వీసుల బిల్లును ఆగస్టు 3న మూజువాణి ఓటుతో లోక్‌సభ ఆమోదించింది. రాజ్యసభలో ఆగస్టు 7న ఈ బిల్లు ఆమోదం పొందింది. అలాగే డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ బిల్లుకూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోద ముద్ర వేశారు. దీంతో ఈ బిల్లు కూడా చట్టరూపం దాల్చింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది.

కేంద్రంలో వచ్చేది సంకీర్ణమే

(మొదటిపేజీ తరువాయి)

మంత్రి ప్రసంగించారు. నరాలను పోగులుగా చేసి రక్తాన్ని రసాయనాలుగా రంగరించి దేశానికి అద్భుతమైన నాగరికతను నేర్పించింది చేనేత కార్మికులని కొనియాడారు. అలాంటి నేతన్నల కోసం చేనేత మిత్ర పథకం త్రిఫ్ట్ కింద ప్రతి కార్మికునికీ నెలకు రూ.3000 ఇస్తామన్నారు. చేనేత మీద 5శాతం జీఎస్టీ వేసిన మొట్టమొదటి ప్రధాని నరేంద్రమోడీ అని విమర్శించారు. మోడీని సాగనంపినప్పుడే దేశం, రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఢిల్లీకి బానిసలు.. దద్దమ్మలు అని విమర్శించారు. ఢిల్లీలో కేసీఆర్ లాంటి దమ్మున్న నాయకుడు ఉండాలని, అప్పుడే దేశం బాగుంటుందని చెప్పారు. చేనేతకు 200 కోట్ల రుణాలు డీసీసీబీ టెస్కోప్ ద్వారా అందిస్తామని తెలిపారు. చేనేతలు తమ నివాసాల వద్ద గృహలక్ష్మి పథకం కింద షెడ్లు నిర్మించుకునేందుకు సాయం చేస్తామన్నారు. నేతన్నకు చేయూత ద్వారా 59 నుంచి 75 ఏండ్ల వయస్సు వరకు బీమా అమలు చేస్తామని తెలిపారు. ఈ పథకం ద్వారా ఐదు లక్షల బీమా కల్పిస్తామన్నారు. నేటి నుంచి తెలంగాణ చేనేత మగ్గం పథకం అమలు చేస్తున్నట్టు తెలిపారు. చేనేత కార్మికుల కోసం 50 కోట్ల రూపాయలతో ఫ్రేమ్ మగ్గాలు అందుబాటులోకి తెస్తామని చెప్పారు. వ్యవసాయం తర్వాత అతిపెద్ద రంగం చేనేత అన్నారు. కోకాపేటలో రెండున్నర ఎకరాల స్థలంలో పద్మశాలీల కోసం ప్రత్యేక భవనం రూ.10 కోట్లతో నిర్మిస్తున్నామని చెప్పారు. కార్మికుల కుటుంబానికి టెస్కో సహాయం రూ.5 వేల నుంచి 25 వేలకు పెంచుతామని తెలిపారు. నేతన్నల కోసం చేనేత హెల్త్ కార్డులు ప్రారంభిస్తున్నామన్నారు. ఈ కార్డుల ద్వారా ఓపి నేతలకు రూ.25000 ఇస్తామని ప్రకటించారు.ఉప్పల్‌లో అద్భుతమైన హ్యాండ్లూమ్ మ్యూజియం నిర్మిస్తున్నామని తెలిపారు. పోచంపల్లి హ్యాండ్లూమ్ పార్కును ప్రభుత్వం రూ.1260 కోట్లతో కొనుగోలు చేసిందన్నారు. ఈ పార్కును పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకొచ్చి దీని ద్వారా వచ్చిన లాభాలను చేనేత కార్మికులకు అందిస్తామన్నారు. రాబోయే ఎన్నికలలో పైళ్ల శేఖర్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, జెడ్పీ చైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, ఎమ్మెల్యేలు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, గాదరి కిషోర్‌కుమార్, చిరుమర్తి లింగయ్య, సైదిరెడ్డి, ఎమ్మెల్సీ ఎల్.రమణ, ఆనంద భాస్కర్, కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, జెడ్పీటీసీ కోట పుష్పలత, హ్యాండూమ్ కార్పొరేషన్ చైర్మెన్ చింత ప్రభాకర్, పవర్‌లూమ్ కార్పొరేషన్ చైర్మెన్ గూడూరు ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్‌ను రద్దు చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

తెలిపారు. సిరిసిల్ల, జగిత్యాల జిల్లా కేంద్రాల్లో ర్యాలీ, ధర్నా చేశారు. యాదాద్రిభువనగిరి కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించిన అనంతరం గడియారం సెంటర్ వద్ద ధర్నా చేశారు. యూఎస్‌పీసీ రాష్ట్ర నాయకులు ఎం.రాజశేఖర్‌రెడ్డి మాట్లాడారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వాణిజ్యభవన్ కేంద్రంలో ఉపాధ్యాయుల మహాధర్నా నిర్వహించారు. ధర్నాకు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు మద్దతు పలికారు.ఖమ్మం జిల్లా కేంద్రంలో పెవిలియన్ గ్రౌండ్ నుంచి పాత బస్టాండ్ మీదుగా పాత కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి ధర్నా చేశారు. భద్రాద్రి కొత్తగూడెంలోని పాత బస్ డిపో నుంచి సూపర్ బజార్, పోస్ట్ ఆఫీస్ సెంటర్ మీదుగా ఉపాధ్యాయ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సెంటర్‌లో ధర్నా చేశారు. ఈ సందర్భంగా టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.రాజు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉందన్నారు. వేతన సవరణ సంఘం పీఆర్సీ 2023ను వెంటనే వేయాలని, జులై 1, 2023 నుంచి మధ్యంతర భృతి ఐఆర్‌ను ప్రకటించాలని, సీపీఎస్‌ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో అధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఉపాధ్యాయులు డీఈఓ కార్యాలయం నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీగా వచ్చి ధర్నా చేశారు.

పోషకాహారం అందట్లేదు..

(మొదటిపేజీ తరువాయి)

తృణధాన్యాల వినియోగం తగ్గిందన్నారు. చాలా సంవత్సరాలుగా భారతదేశం వినియోగ స్థాయిని నమోదు చేసింది. ఇది ఆఫ్రికా స్థాయి కంటే చాలా తక్కువ. అలాగే, తక్కువ అభివృద్ధి చెందిన దేశాల స్థాయి కంటే తక్కువ కావటం గమనార్హం.

భారత్‌లో ఆహారంపై తలసరి వాస్తవ వ్యయం దశాబ్దాలుగా అలాగే పడిపోతున్నది. తలసరి జీడీపీ వృద్ధి రేటు అధికంగా ఉన్నదని చెప్తున్న భారత్ వంటి దేశానికి ఆహారంపై తక్కువ ఖర్చు చేయటం గమనార్హం. తలసరి ఆహార వ్యయంలో దీర్ఘకాలిక పతనాన్ని సమర్థించేందుకు ఆర్థికవేత్తలు అన్ని రకాల తప్పుడు వాదనలను ముందుకు తెచ్చారని నిపుణులు, విశ్లేషకులు తెలిపారు. ఇది ప్రభుత్వ వైఫల్యాన్ని దాచటంలో భాగమని అన్నారు.

పోషకాహార లోపం వంటి సమస్యలు చిన్నారులు, మహిళల్లో ఇంకా అధికంగా ఉన్నదని తెలిపారు. ఇలాంటి కారణంతో వారు రక్తహీనత, తక్కువ బరువు వంటి అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆరోగ్య నిపుణులు, సామాజిక వేత్తలు ఆందోళన వ్యక్తం చేశారు. ఇకనైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయంపై దృష్టిని సారించి పోషకాహారం ప్రజలకు అందేలా చేయాలని వారు సూచించారు. ఈ విషయంలో సంబంధిత శాఖకు కేటాయించిన నిధులు మురిగిపోకుండా, పక్కదారి పట్టకుండా తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు.

ప్రయివేటీకరణను అడ్డుకుందాం

(మొదటిపేజీ తరువాయి)

వ్యతిరేకించాల్సిందిగా పిలుపునిచ్చారు. బ్యాంక్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (బీఈఎఫ్ఐ-బెఫీ) 11వ అఖిల భారత సదస్సును తపన్‌సేన్ ఇక్కడ ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో ఆయన ప్రసంగించారు. దేశ ఆర్థిక రంగ వ్యవహారాలకు సంబంధించి ప్రభుత్వం పాల్పడుతున్న నేరాలను, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లడం కార్మికవర్గం కర్తవ్యమని తపన్‌సేన్ అన్నారు. 1991లో సరళీకత ఆర్థిక విధానాలు అమల్లోకి వచ్చినప్పటి నుంచి ఈ ప్రజా వ్యతిరేక విధానాలు ముమ్మరమయ్యాయన్నారు. 1960వ దశకంలో అమలు చేయబడిన బ్యాంకులు, బీమా సంస్థల జాతీయాకరణ వంటి ప్రయోజనకరమైన నిర్ణయాలకు నేడు ఎదురుదెబ్బ తగిలిందన్నారు. బ్యాంకింగ్ రంగంలో కొత్త సంస్కరణలను వేగంగా అమలు చేయడంతో బ్యాంకుల స్వరూపమే మారిపోయిందని అన్నారు. సదస్సు ప్రారంభోత్సవానికి ముందు నగరంలోని వైఎంసీఏ నుంచి సదస్సు జరిగే సభా స్థలి వరకు జరిగిన ర్యాలీలో పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు. బెఫీ అఖిల భారత అధ్యక్షులు సిజె నందకుమార్ జెండాను ఎగురవేశారు. అనంతరం అమరవీరుల మండపం వద్ద పూలమాలలు వేసి అమరవీరులకు నివాళులర్పించారు. ప్రారంభ సభకు నందకుమార్ అధ్యక్షత వహించారు. నిర్వాహక కమిటీ వైస్ చైర్మెన్ సింగరవేలన్ స్వాగతం పలికారు. ఈ సదస్సు సందర్భంగా సంస్థ తొలితరం నాయకులు, మాజీ ఆఫీస్ బేరర్లను సన్మానించారు. బ్యాంకింగ్ , బ్యాంకింగ్‌యేతర రంగాలకు చెందిన ట్రేడ్ యూనియన్ నాయకులు మరియు ప్రజా సంఘాల నాయకులు ప్రారంభ సభలో ప్రసంగించారు. బెఫీ తమిళనాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి రవికుమార్ కతజ్ఞతలు తెలియచేశారు. ఈ సదస్సు సోమవారం వరకు కొనసాగనుంది.

సిటీ కళాశాలలో
అతిథి అధ్యాపకుల దరఖాస్తులు

నవతెలంగాణ - ధూల్‌పేట్
ప్రభుత్వ సిటీ కళాశాల (అటానమస్)లో 2023-24 సంవత్సరానికి గాను ఆంగ్ల విభాగంలో తాత్కాలిక అతిథి అధ్యాపకుల నియామకానికి అర్హులైన అభ్యర్థులు ఇంటర్వ్యూకు హాజరు కావాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బాల భాస్కర్ శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆంగ్ల విభాగంలో ఉన్న రెండు పోస్టులకు గాను పీజీలో 55 శాతం మార్కులు ఉండాలన్నారు. అభ్యర్థులు ఈ నెల 14న సోమవారం ఉదయం 11.00 గంటలకు సిటీ కళాశాలలో హాజరు కావాలని సూచించారు. పీహెచ్‌డీ, యంఫిల్, నెట్, సెట్ వంటి అదనపు అర్హతలతో పాటు బోధన అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు.

'ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగించుకోవాలి'



నవతెలంగాణ- బడంగ్ పేట్
ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కార్పొరేటర్ బోయపల్లి దీపికా శేఖర్ రెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ వినాయక హిల్స్ పార్క్‌లో హస్తినాపురం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శనివారం కామినేని హాస్పిటల్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని కార్పొరేటర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ నాయకత్వంలో పేద ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. ఈ వైద్య శిబిరంలో రోగులకు వివిధ వైద్య పరీక్షలు చేసి..ఉచితంగా మందులు పంపిణీ చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, వివిధ కాలనీల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మహిళలపై లైంగిక దాడులను
అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలం

- ఐద్వా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వినోద



నవతెలంగాణ-సిటీబ్యూరో
మహిళలు, చిన్నారులపై రోజు రోజూ లైంగికదాడులు పెరిగిపోతున్నా అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఐద్వా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వినోద అన్నారు. కొంపల్లిలో లైంగిక దాడికి గురైన చిన్నారి కుటుంబ సభ్యులను శనివారం పరామర్శించి మాట్లాడారు. పసి పాపపై పైశాచికంగా కండ కావరంతో మగాలు తండ్రి కొడుకులు లైంగిక దాడికి పాల్పడ్డారని, వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. చిన్నారి తల్లిదండ్రులు కూలి పనికి వెళ్తే చిన్నారులకు రక్షణ లేకపోతే మహిళలకు అర్ధరాత్రులు ఎలా రక్షణ ఉంటుందని ప్రశ్నించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని చట్టాలను తీసుకొచ్చినా మహిళలపై లైంగిక దాడులను మాత్రం అరికట్టడంలో విఫలమవుతున్నారని చెప్పారు. వెంటనే ప్రభుత్వం స్పందించి బాధిత కుటుంబానికి డబుల్ బెడ్‌రూం, రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి, చిన్నారిని చదివించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా పాధ్యక్షురాలు ఎస్.పద్మ సీఐటీయూ నాయకులు బి.లింగుస్వామి, సత్యం, లక్ష్మయ్య, శ్రీను, చందు, కౌన్సిలేరు కుమార్, స్థానికులు పాల్గొన్నారు.

అభివృద్ధి చేస్తున్న నాకు 20వేల మెజార్టీ ఇవ్వండి

- ప్రజలను కోరిన మంత్రి సబితా ఇంద్రారెడ్డి
- రూ. 2 కోట్ల 58 లక్షల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన





నవతెలంగాణ - మీర్ పేట్
అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న తనకు జిల్లెలగూడ నుండి వచ్చే ఎన్నికల్లో 20వేల మెజార్టీ ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రజలను కోరారు. కార్పొరేషన్ లోని 39,40,43 వార్డులలో 2కోట్ల 58 లక్షల రూపాయల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శనివారం మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల ప్రత్యేక చొరవతో మీర్‌పేట్ కార్పొరేషన్‌లో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేస్తున్నట్టు చెప్పారు. తాజాగా రూ. 150 కోట్ల నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్..మీర్ పేట్ కార్పొరేషన్‌కు రూ.50 కోట్లను వివిధ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గంలోని అన్ని పట్టణ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్టు పేర్కొన్నారు. తాగునీటి సమస్య లేకుండా చేయడానికి రూ.210 కోట్లతో మిషన్ భగీరథ ద్వారా పనులు చేపడుతున్నట్టు తెలిపారు. నూతన పైప్ లైన్లు, ట్యాంకులు, రిజర్వాయర్లు నిర్మాణం చేస్తున్నట్టు వివరించారు. ట్యాంకుల నిర్మాణం జరిగితే జీహెచ్ఎంసీలో నీళ్ల ఉచితంగా ఇస్తున్నట్టు .. ఇక్కడ కూడా ప్రతి రోజు మంచినీళ్ల ఇస్తామని ప్రకటించారు. కార్పొరేషన్‌లో వివిధ అభివృద్ధి పనులకు దాదాపు రూ.270 కోట్లు ఇప్పటివరకు ఖర్చు చేసినట్టు చెప్పారు. తెలంగాణ రాష్ట్రం రాకముందు ఉన్న అభివృద్ధి.. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత అభివృద్ధిని ప్రజలు గమనించాలని కోరారు. వికలాంగులు, వితంతువులు, వృద్ధాప్య పెన్షన్లు పెంచి నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్ద మనసుతో ఆర్టీసీ కార్మికులకు భద్రత కల్పిస్తూ ప్రభుత్వంలో విలీనం చేశారని కొనియాడారు. రాష్ట్రం ఆదాయాన్ని కూడా పెంచుతూ అభివృద్ధిలో ముందుకెళ్తున్నామని చెప్పారు. అనాథ పిల్లలను దత్తత తీసుకొని, తానే తల్లి, తండ్రి అయి..వారు పెద్ద అయ్యే వరకూ ప్రభుత్వమే పోషణ తీసుకుంటుందని వివరించారు. ఇన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న నాకు కేవలం జిల్లెలగూడ నుండి వచ్చే ఎన్నికల్లో 20వేల మెజార్టీ ఇవ్వాలని ప్రజలను కోరారు. ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న తెలంగాణ బీఆర్ఎస్ పార్టీకి అండగా ప్రజలు నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట్ కార్పొరేషన్ మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, కమిషనర్, డీఈ, ఏఈ, స్థానిక కార్పొరేటర్లు, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీవాసులు పాల్గొన్నారు.

గద్దె విజయ్ నేత ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ- వనస్థలిపురం
బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ ఎన్జీవోస్ కాలనీలోని వివేకానంద పార్క్ ఆవరణలో శనివారం గద్దె విజయ్ నేత ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో కిడ్నీ, గుండె, లివర్ వ్యాధులు, షుగర్, బీపీలకు సంబంధించిన టెస్టులను ఉచితంగా చేశారు. ఈ సందర్భంగా విజయ్ నేత మాట్లాడుతూ ముత్తూట్ ఎంజార్జ్ ఫౌండేషన్ సంస్థ వారి సహకారంతో ఈ ఉచిత శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సుమారుగా 150 మందికి వైద్య సేవలు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్తూట్ ఫౌండేషన్ మేనేజర్ లక్ష్మీనారాయణ, కశ్యప్, బాలరాజ్, హరి, శివ నేత, గిరి శ్రీరామ్ రెడ్డి సాయి, రాజు జై సింహా గౌడ్, ప్రసాద్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

ధర్నాకు బయలుదేరిన కార్పొరేటర్



నవతెలంగాణ-వనస్థలిపురం
ఇందిరా పార్క్ వద్ద బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహా ధర్నాకు శనివారం బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ జీహెచ్ఎంసీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ కార్యకర్తలు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రాజీ రెడ్డి, శంకరయ్య గౌడ్, రఘురాం నేత, నరసింహారెడ్డి, విష్ణు వర్ధన్ రావు, శరత్ కుమార్, విష్ణు వర్ధన్ రెడ్డి, మహిళా సెల్ ప్రధాన కార్యదర్శి భ్రమరాంబ, జైపాల్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, శ్రీధర్ రావు, శ్రీనివాస్ రెడ్డి, రవి శంకర్, విజయ్, నరసింహారెడ్డి, కామేష్, పవన్ రెడ్డి, కిషోర్, గోపి, వెంకటేష్, సురేష్, కిరణ్, ప్రేమ్, దుర్గా ప్రసాద్, పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.

నిమ్స్ 'ర్యాగింగ్ ఫ్రీ' హాస్పిటల్



- వేలాది మంది వైద్య విద్యార్థులకు భరోసా
- ప్రత్యేక కమిటీతో రక్షణ
- నిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ నగరి బీరప్ప
- హాస్పిటల్‌లో ర్యాగింగ్ వ్యతిరేక అవగాహనా వారోత్సవాలు

నవతెలంగాణ-సిటీబ్యూరో
పంజాగుట్ట నిమ్స్ 'ర్యాగింగ్ ఫ్రీ' హాస్పిటల్ అని డైరెక్టర్ ప్రొఫెసర్ నగరి బీరప్ప అన్నారు. ర్యాగింగ్ వ్యతిరేక అవగాహనా వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం నిజాం వైద్య విజ్ఞాన సంస్థలో ఉదయం 8 గంటలకు సంస్థ బంజారాగేట్ నుంచి పంజాగుట్ట మెయిన్ గేట్ వరకు ర్యాగింగ్ వ్యతిరేక అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ నగరి బీరప్ప. అతిథులుగా డీన్ డాక్టర్ రాజశేఖర్, మెడికల్ సూపరింటెండెంట్ ప్రొఫెసర్ నిమ్మ సత్యనారాయణ, ఎక్జిక్యూటివ్ రిజిస్ట్రార్ డాక్టర్ శాంతివీర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డైరెక్టర్ బీరప్ప మాట్లాడుతూ నిజాం వైద్య విజ్ఞాన సంస్థలో ఇప్పటి వరకు రాగింగ్‌కి ఎలాంటి తావు లేదన్నారు. ప్రతి విద్యార్థి సేవా, అంకిత భావంతో విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. నిమ్స్ రాగింగ్ ఫ్రీ హాస్పిటల్ అని తెలిపారు. దేశంలోనే ప్రముఖ హాస్పిటల్‌గా నిమ్స్ నిత్యం వేలాది మందికి సేవలు అందిస్తున్నదని, అందులో విద్యార్థుల పాత్ర చాలా ఉందన్నారు. దాదాపు 30కి పైగా విభాగాల్లో వివిధ సేవలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ సహాయ సహకారాలతో దేశంలోనే అత్యున్నత స్థాయి రోగ నిర్ధారణ, చికిత్సలో ఉపయోగించే వివిధ పరికరాలను సమకూర్చుకోవడం ద్వారా ఖచ్చితమైన రోగ నిర్ధారణ, చికిత్సలు అందుబాటులోకి వచ్చాయి అని తెలిపారు. సంస్థలో ఉన్న అధునాతన వసతులను ఉపయోగించుకుని ఫిజియోథెరపీ, నర్సింగ్, వైద్య అనుబంధ వత్తి విజ్ఞాన విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అభిలషిం చారు. రోగులకు సేవ చేయడం గొప్ప వరం, అవకాశంగా భావించాలని ఉద్బోధించారు. విద్యార్థులు వారికి ఎలాంటి ఇబ్బందులు ఉన్నా ప్రిన్సిపాల్స్ దష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ ర్యాలీలో ఫిజియోథెరపీ కళాశాల, వైద్య అనుబంధ వత్తి విజ్ఞాన కళాశాల, నర్సింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ముఖ్య కో-ఆర్డినేటర్ డాక్టర్ శ్రవణ్, ఫిజియోథెరపీ వైద్య అనుబంధ వత్తి విజ్ఞాన కళాశాల ప్రిన్సిపాల్ శిరందాస్ శ్రీనివాస్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ద్రాక్షాయని, డాక్టర్ లక్ష్మీభాస్కర్, నోడల్ ఆఫీసర్ డాక్టర్ కష్ణా రెడ్డి, మీడియా ఇన్‌చార్జి సత్యగౌడ్ పాల్గొన్నారు.

స్వాతంత్ర్య వేడుకలు
సామాజిక ఐక్యతను బలోపేతం చేస్తాయి



నవతెలంగాణ - ధూల్ పేట్
స్వాతంత్ర్య వేడుకలు ప్రజల సామాజిక ఐక్యతను బలోపేతం చేస్తాయని తెలంగాణ రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ అన్నారు. 76వ భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 'మేరీ మతి మేరా దేశ్' ప్రచారంలో భాగంగా ఈ నెల 13 నుండి 15వ తేదీ వరకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ సంస్థలు, ఇల్లు, నివాస అపార్ట్‌మెంట్లలో జాతీయ జెండాను ఎగురవేయాలన్న పిలుపు మేరకు ఆయన సాలార్జంగ్ మ్యూజియంలో శనివారం ఆ మ్యూజియం డైరెక్టర్ డాక్టర్ ఏ. నాగేందర్ రెడ్డికి జాతీయ జెండాను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడాది స్వాతంత్ర్య దినోత్సవం రోజు హర్ ఘర్ తిరంగా అభియాన్ కోసం దేశం మొత్తం ఏకతాటిపైకి వచ్చిందని గుర్తుచేశారు. అలాగే ఈ ఏడాది కూడా మనం ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర వీపీ మైనారిటీ మోర్చా అల్క మనోజ్, అశోక్ గాంధీ, సయ్యద్ అబ్బాస్ రజాఖాన్, మీర్ అబ్రార్ రజ్వీ పాల్గొన్నారు.

వెబ్‌సైట్‌లో మెరిట్ లిస్ట్

మేడ్చల్-మల్కాజిగిరి డీఈఓ విజయకుమారి



నవతెలంగాణ-సిటీబ్యూరో
జిల్లాలోని అర్బన్ రెసిడెన్సియల్ పాఠశాలలో ఇంగ్లీష్ సీఆర్‌టీ పోస్టు కోసం డీఈఓ వెబ్‌సైట్ **https://deomedchal.com**లో మెరిట్ లిస్ట్‌ను పొందుపర్చినట్టు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా విద్యాధికారి విజయకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. ఎవరికైనా ఏమైనా అభ్యంతరాలు ఉంటే నేడు ఉదయం 12 గంటల వరకు డీఈఓ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

మహిళా వికలాంగుల సాధికారత సంఘం దశాబ్ది వేడుకలు



నవతెలంగాణ- చైతన్యపురి
మహిళా వికలాంగుల సాధికారత సంఘం దశాబ్ది ఉత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించినట్లు ఆ సంస్థ ఫౌండర్, అధ్యక్షురాలు కే. రాజ్యలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వికలాంగుల మహిళలు, విద్యార్థులకు వివిధ రకాల ఆటల పోటీలు..కల్చరల్ ప్రోగ్రామ్స్ (క్యారం, చెస్, షార్ట్ పు, డాన్స్, ముగ్గులు, స్కిప్పింగ్, పాటలు, అంతాక్షరి) నిర్వహించినట్లు తెలిపారు. వారిలో ఉన్న కలలు, ప్రతిభను వెలికితీయడం కోసమే పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. దాదాపు 100 మంది ఈ పోటీల్లో పాల్గొన్నట్లు చెప్పారు. అనంతరం పేద విద్యార్థులకు నోటు పుస్తకాలను పంచిపెట్టారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి ఈ నెల 26న రవీంద్రభారతిలో మినిస్టర్ చేతుల మీదుగా అవార్డ్స్, రివార్డులను అందజేయనున్నట్లు తెలిపారు.

తల్లి పాలు చిన్నారులకు అమృతం



కార్పొరేటర్ స్వప్న జంగారెడ్డి

నవతెలంగాణ-బడంగ్‌పేట్
తల్లి పాలు చిన్నారులకు అమృతం అని కార్పొరేటర్ బీమిడి స్వప్న జంగారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 30వ డివిజన్ పరిధిలో ఉన్న సుబ్రహ్మణ్యం కాలనీలో అంగన్ వాడీ కేంద్రం-1లో శనివారం తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్ వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు, బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు పౌష్టిక ఆహారాన్ని అందిస్తుందని చెప్పారు. అనంతరం ఓ గర్భిణికి శ్రీమంతం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ సూపర్‌వైజర్ జ్ఞానకుమారి, టీచర్ రేణుక, గర్భిణులు, బాలింతలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్



నవతెలంగాణ-మీర్ పేట్
పేకాట స్థావరాలపై ఎస్‌వోటీ పోలీసులు దాడి చేసి పేకాటరాయుళ్లను అరెస్ట్ చేశారు. ఈ ఘటన మీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అల్మాస్ గూడ జయ శంకర్ కాలనీలో గుట్టు చప్పుడు కాకుండా పేకాట ఆడుతున్నట్లు ఎల్బీనగర్ ఎస్‌వోటీ పోలీసులకు సమాచారం అందింది. వెంటనే పేకాట స్థావరాలపై దాడి చేసి 6 గురిని (చాత చిరంజీవి, తన్నేరు శ్రీనివాస్, కర్రె సుభాష్, వల్లెపు రాజు, ధారవత్ పిగ్లు నాయక్, లోక రాజు) అరెస్ట్ చేసి.. వారివద్ద 4 సెట్ల కార్డ్స్, రూ. 8350, 5సెల్ ఫోన్స్‌లను స్వాధీనం చేసుకున్నారు. తర్వాత మీర్ పేట్ పోలీసులకు అప్పగించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ కె.కిరణ్ తెలిపారు.

ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికే ప్రజావాణి



నవతెలంగాణ-సిటీబ్యూరో
ప్రజా సమస్యలు సత్వర పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 14వ తేదీ నుంచి హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. దరఖాస్తులతో వచ్చిన అర్జీదారుల సమస్యలను తెలుసుకొని తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. హైదరాబాద్ జిల్లాలోని తహసీల్దార్లందరూ వీడియోకాన్ఫరెన్స్ ద్వారా పాల్గొని వచ్చిన ఫిర్యాదులు వెంటనే పరిష్కరిస్తారని కలెక్టర్ తెలిపారు.

చదువుతోనే మంచి భవిష్యత్



ప్రముఖ సినీ నటుడు ప్రదీప్

నవతెలంగాణ-చైతన్యపురి
చదువుతోనే మంచి భవిష్యత్ ఉంటుందని ప్రముఖ సినీ నటుడు ప్రదీప్ అన్నారు. కొత్తపేటలోని బాబు జగ్జీవన్ రామ్ భవనంలో శనివారం తపస్య కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్ మెంట్ దిలుసుఖ్‌నగర్ బ్రాంచ్ సీఏ, సీఎంఏ ఫౌండేషన్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించి పాసైన విద్యార్థులకు, వారి తల్లితండ్రులకు 'ఉద్దాన్ టాపర్స్ టాక్' నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై అభినందించారు. అనంతరం ప్రదీప్ మాట్లాడుతూ చదువు సమాజంలో మంచి గుర్తింపును, గౌరవాన్ని ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డీజీఎం వెంకటరెడ్డి, వర్టికల్ హెడ్స్ సతీష్, శ్రీధర్, ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

యూఎస్‌పీసీ
మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ధర్నా







నవతెలంగాణ-సిటీబ్యూరో
మేడ్చల్ జిల్లాలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్‌పీసీ) ఆధ్వర్యంలో గండి మైసమ్మ తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు జయసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి రమేష్‌కుమార్, టీపీటీ3ఫ్ జిల్లా అధ్యక్షులు బ్రహ్మచారి, మల్కాజిగిరి అధ్యక్షులు శ్రీనివాస్, టీఎస్‌యూటీఎఫ్ జిల్లా, మండలాల నాయకులు, యూఎస్‌పీసీ నాయకులు పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయుల ఉద్యోగ పాలిట శాపంగా మారిన సీపీఎస్‌ను వెంటనే రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరణ చేసి మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా నిలవాలన్నారు. పీఆర్సీ కమిటీ వేసి, జులై నుంచి వర్తించే విధంగా ఐర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు, పెండింగ్ బిల్స్, 01-09-2004కు ముందే నియామక ప్రక్రియ పూర్తయిన ఉపాధ్యాయులకు ఓపీఎస్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

- మంత్రి సబితా ఇంద్రారెడ్డి





నవతెలంగాణ- బడంగ్‌పేట్
గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు అని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రంగారెడ్డి జిల్లా కేంద్ర గ్రంథాలయంలో శనివారం జాతీయ గ్రంథాలయ పితామహుడు పద్మశ్రీ డాక్టర్ ఎస్.ఆర్.రంగనాథన్ జయంతి సందర్భంగా...జాతీయ గ్రంథ పాలకుల దినోత్సవాన్ని పురస్కరించుకొని సరస్వతీ దేవి విగ్రహాన్ని, ఇంటర్నెట్ డిజిటలైజేషన్ సెక్షన్, సీసీ కెమెరాలను పట్టభద్రుల ఎమ్మెల్సీ సురభి వాణి దేవి, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ అయాచితం శ్రీధర్, మేయర్ పారిజాత నర్సింహారెడ్డి, కార్పొరేటర్ సూర్లగంటి అర్జున్‌లతో కలిసి మంత్రి ప్రారంభించారు. తర్వాత పద్మశ్రీ డాక్టర్ ఎస్ ఆర్ రంగనాథన్ చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు. అనంతరం రంగారెడ్డి జిల్లా కేంద్ర గ్రంథాలయ చైర్మన్ సత్తు వెంకట్ రమణారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రంథాలయాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని కొనియాడారు. ఇప్పటికే జిల్లాలో కోట్లాది రూపాయల నిధులతో అనేక గ్రంథాలయాలను నిర్మించడంతో పాటు పాత వాటిని ఆధునీకరిస్తున్నట్లు తెలిపారు. దేశం అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరూ చదువుకోవాలన్నారు. గ్రంథాలయ వెబ్సైట్లో 48000 పుస్తకాలను పొందుపరిచినందుకు గ్రంథాలయ సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు. తర్వాత రంగారెడ్డి జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థ ఇంద్రారెడ్డి స్మారక భవనంలో 33 జిల్లాలకు చెందిన ఉత్తమ గ్రంథ పాఠకులను పూలమాలలు, శాలువ, మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్ శ్రీనివాస్ చారి, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి మనోజ్ కుమార్, స్థానిక గ్రంథ పాఠకులు సత్యనారాయణ, వివిధ జిల్లాల కార్యదర్శులు, మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గా దీపులాల్ చౌహాన్, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్లు పంతంగి మాధవి, రాధమ్మ, కార్పొరేటర్లు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

కౌన్సిలర్ శంకర్



నవతెలంగాణ - బడంగ్ పేట్
సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ 19వ వార్డు కౌన్సిలర్ పల్లపు శంకర్ కాంట్రాక్టర్‌కు సూచించారు. శనివారం మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపల్ లోని శ్రీరాం కాలనీలో ఉన్న 19వ వార్డులో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను కాలనీ వాసులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి కాలనీల అభివృద్ధికి కోట్లాది రూపాయల ప్రత్యేక నిధులను మంజూరు చేసిందని కొనియాడారు. రోడ్డు పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని కాంట్రాక్టర్‌కు సూచించారు.

'పూజారి పై దాడి అమానుషం'

నవతెలంగాణ -వనస్థలిపురం
దేవుడికి నిత్యం దీపారాధన చేస్తూ, వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలను అందిస్తున్న పూజారిపై దాడి చేయడం అమానుషం అని వనస్థలిపురం గాయత్రీ భవన్ బ్రాహ్మణ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు.
ఈ మేరకు శనివారం పలువురు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో భీమవరం పంచారామ ఆలయంలో పనిచేస్తున్న పూజారి మీద ఆలయ చైర్మన్ భర్త, వైసీపీ నేత దాడి చేసి, యజ్ఞోపవీతం తెంపివేయడం ఎంతవరకు సమంజసం అని మండిపడ్డారు. ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం.. ఆ దేవస్థాన చైర్మన్, ఆమె భర్త మీద వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పోచంపల్లి శ్రీధర్ రావు, కార్యదర్శి నందిరాజు లక్ష్మీనారాయణ, యుగంధర్, పూజారి సరేంద్ర పవన్ తదితరులు పాల్గొన్నారు.

రియల్ ఎస్టేట్ విస్తరణతో మరింత అభివృద్ధి : మేయర్



నవతెలంగాణ-బోడుప్పల్

రియల్ ఎస్టేట్ విస్తరణతో హైదరాబాద్‌కు అనుకుని ఉన్న ప్రాంతాలు మరింత అభివృద్ధి చెందుతున్నాయని బోడుప్పల్ నగర మేయర్ సామల బుచ్చిరెడ్డి అన్నారు. శనివారం తిరుమల పద్మావతి గార్డెన్‌లో ఏఆర్ ప్రాపర్టీస్ హబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రియల్ ఎస్టేట్ ఎక్స్‌పో ను బీఆర్ఎస్ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డితో స్టాల్స్‌ను సందర్శించారు. స్థిరాస్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ అన్ని వర్గాల వారు సొంతంగా ఇండ్లు, లేదా ప్లాట్ కొనుగోలు చేసేలా స్టాల్స్‌లో సమాచారం ఉందన్నారు. కార్యక్రమంలో నిర్వహకులు రవికుమార్, సందీప్, మనోజ్, అజీత్, కార్పొరేటర్ కొత్త చందర్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రూ.20 లక్షలతో మౌలిక వసతులు ఏర్పాటు



నవతెలంగాణ-ఉప్పల్

చిల్కానగర్ డివిజన్‌లోని కుమ్మరి సామాజిక వర్గం వైకుంఠధామంలో రూ.20 లక్షలతో మౌలిక సదుపాయాల ఏర్పాటు పనులను ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, కుమ్మరి సంఘం పెద్దలతో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం వైకుంఠధామలకు ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఈఈ నాగేందర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎదుల్ల కొండల్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పల్లె నర్సింగరావు, ప్రధానకార్యదర్శి కొక్కొండ జగన్ తదితరులున్నారు.

రాజకీయాలకతీతంగా అభివృద్ధి : ఎమ్మెల్యే



నవతెలంగాణ-ఉప్పల్

రాజకీయాలకతీతంగా నియోజకవర్గ అభివృద్ధి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి అన్నారు. శని వారం రామంతపూర్ డివిజన్‌లోని ప్రగతినగర్‌లో ఓఆర్ ఆర్ ఫేజ్-2 తాగునీరు పైపులైన్ పనులకు స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అభివృద్ధిలో అందరినీ కలుపుకొని ముందుకెళ్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జలమండలి మేనేజర్ రవీందర్, బీఆర్ఎస్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి, గరిక సుధాకర్, డప్పు గిరిబాబు, కంచర్ల సోమిరెడ్డి, రామంతపూర్ ప్రధాన కార్యదర్శి జేసీబీ రాజు, డాన్ శీను, నంది కంటి శివ, వినీష్ రెడ్డి, రెహమాన్, పుట్ట కృష్ణ , ప్రగతి నగర్ అధ్యక్షుడు బొబ్బల వెంకటేశ్వర్ రెడ్డి, స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు



నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయా ఆగస్టు 1 నుంచి 17వ తేదీ వరకు వివిధ విద్యా సంస్థల్లో భారత స్వాతంత్ర పోరాట యోధులు అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు తెలిపారు. విద్యార్థులకు ఈసీఐఎల్ కమలానగర్ సీఐటీయూ ఆఫీసులో వ్యాసరచన పోటీలు నిర్వహించి రాజ్యాంగ పీఠిక ప్రతిజ్ఞ చేయించారు. ఈ పోటీలో 80 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలకు 17వ తేదీన బహుమతులు ప్రదానం చేస్తామని పేర్కొన్నారు. రేపు 10 గంటలకు కమలానగర్ ఆఫీసులో స్వాతంత్ర పోరాట యోధుడు భగత్ సింగ్ అనే అంశంపై డిబేట్ ఉంటుందని వివరించారు. ప్రముఖ విద్యావేత్త జయప్రకాష్ పేపర్లను మూల్యాంకణం చేసి విజేతలను నిర్ణయిస్తారని తెలిపారు. కార్యక్రమంలో విద్యాసంస్థల బాధ్యులు శ్రీమన్నారాయణ, నాగయ్య, సత్యనారాయణ, రాజమల్లు, విద్యార్థి నాయకుడు అరుణ్ పాల్గొన్నారు.

మరో స్వాతంత్ర్య పోరాటానికి విద్యార్థులు సిద్ధం కావాలి



- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మాజీ కార్యవర్గసభ్యులు టి. సత్యప్రసాద్

నవతెలంగాణ-కాప్రా

మరో స్వాతంత్ర్య పోరాటానికి విద్యార్థులు సిద్ధం కావాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) మాజీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు టి. సత్యప్రసాద్ పిలుపునిచ్చారు. ఏఐఎస్ఎఫ్ 88వ ఆవిర్భావ దినోత్స వాన్ని పురస్కరించుకుని ఈసీఐఎల్‌లోని నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ వద్ద ఏర్పాటు చేసిన జెండాను ఎగురవేశారు. అనంతరం "చదువుతూ పోరాడు - చదువుకై పోరాడు" అనే నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్ర్యానికి పూర్వమే దేశంలోనే మొట్ట మొదటి విద్యార్థి సంఘం ఏఐ ఎస్ఎఫ్ అని అన్నారు. ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్, ఆజాద్ ఆశయ సాధనకు బద్రుద్దీన్, ప్రేమ్ నారాయణ, భార్గవ్ నాయకత్వంలో 1936 ఆగస్టు12న ఏఐఎస్ఎఫ్ ఆవిర్భవించిందన్నారు. బ్రిటిషు వారి చెర నుంచి మాతృభూమి విముక్తికై సాగిన స్వాతంత్ర్య ఉద్యమంలో పొత్తిళ్లలోనే పిడికిళ్లు బిగించి స్వాతంత్ర్యం మా జన్మ హక్కు అని నినదించారని కొనియా డారు. పోరాటాలు, త్యాగాలే ధ్యేయంగా ఏర్పాటైన ఈ సంఘం స్వాతంత్ర్యనంతరం ప్రభుత్వ విద్యా పరిరక్షణకై కృషి చేస్తుందన్నారు. మోదీ ప్రభుత్వం వచ్చిన తర్వాత విద్యారంగంలో సంస్కరణల పేరుతో జాతీయ విద్యావిధానం ఎన్ఎస్ఈపీ విద్యను కాషాయీకరణ చేసేందుకు కుట్ర చేస్తున్నారని ఆరోపిం చారు. మతాలు, ప్రాంతాల మధ్య ఘర్షణలు పెడుతూ రాజకీయ లబ్ధిపొందుతున్నారని మండిపడ్డారు. యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని తగ్గించి అభివృద్ధికి నిధులు కేటా యించడం లేదని విమర్శించారు. ప్రభుత్వరంగ సంస్థలైన రైల్వే, విమానాశ్రయాలు, ఓడరేవులు, గ్యాస్, ఆయిలు, స్టీల్ ప్లాంట్లను అదానీ, అంబానీలకు అప్పగించేందుకు మోదీ కుట్ర చేస్తున్నారని వాపోయారు. మోడీ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్త ఆందోళనకు సిద్ధం కావాలన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఉప్పల్ నియోజకవర్గ అధ్యక్షుడు, కార్యదర్శి అజీమ్ పాషా, మహేష్, నేతలు సమీర్, బాషా, కిరణ్, సచిన్, ధీరజ్, బాలు, నదీమ్, రమ్య, భార్గవి, మహిషా, స్రవంతి, కిరణ్మయి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించిన బండారి లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-కాప్రా

కాప్రా డివిజన్ పరిధిలోని శ్రీసాయి శివ కాలనీ కమ్యూనిటీహాల్ భవనాన్ని బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాలనీల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇలాంటి భవనాలు నిర్మించుకోవడంతో ఎలాంటి కార్యక్రమాలైనా భవనంలో చేసుకోవడానికి వీలుంటుం దన్నారు. తను ఎల్లప్పుడూ కాలనీల సంక్షేమం కోసం కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో బండారి నీలం రెడ్డి, బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి బైరి నవీన్ గౌడ్, శ్రీసాయి శివ కాలనీ ప్రెసిడెంట్ అడ్వకేట్ రాధిక, ప్రధాన కార్యదర్శి రామరాజు, వైస్ ప్రెసిడెంట్ సుకుమార్ నాయుడు, రాకేశ్ కుమార్, రోహిత్ కమిటీ సభ్యులు రాజు గోపాల్ రాజు , మహేశ్, రామచందర్, రామరావు, సీతారాం తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలని కార్పొరేటర్‌కు వినతి

నవతెలంగాణ-కాప్రా

కమ్యూనిటీహాల్ ఏర్పాటు, ఇతర సమస్యలను పరిష్కరించాలని ఇంద్ర గృహకల్ప కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్‌కు శనివారం వినతిపత్రం అందజేశారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరారు. కార్పొరేటర్ సానుకూలంగా స్పందించి త్వరలోనే కాలనీ సంబంధించి కమ్యూనిటీ హాల్ ఇతర సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని కాలనీవాసులు తెలిపారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు ఈదురు ముత్యాలు, కాలనీ కార్యదర్శి సీసా సాగర్ గౌడ్, కోశాధికారి చిరుమల్ల శ్యాంప్రసాద్, కాలనీ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షురాలు ఎర్ర సత్తమ్మ, ఉపాధ్యక్షుడు ఎస్కే నజీర్, లలిత, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బొంతు శ్రీదేవిని కలిసిన లక్ష్మీ నరసింహ కాలనీ మహిళలు



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్‌లోని లక్ష్మీ నరసింహ కాలనీకి చెందిన మహిళలు స్థానిక కార్పొరేటర్ శ్రీదేవియాదవ్‌ను శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మించాలని కోరారు. దళిత బంధు పథకాన్ని అర్హులకు అందజేయాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరారు. కేసీఆర్ మహిళలకు అన్ని రంగాల్లో పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. కార్పొరేటర్ శ్రీదేవి మహిళలకు ఉపయోగపడే పథకాలను ప్రజలకు వివరిస్తున్నారని వారు కొనియాడారు. కార్యక్రమంలో కాలనీ మహిళలు స్వరూప, అనసూయ, అనిత, జ్యోతి, సుకన్య చైతన్య, పద్మ, అనురాధ, రాజేశ్వరీ, మంజుల, జులేఖ, మాధవి, రాణి, స్రవంతి, కవిత, దుర్గ, అనూష, జయశ్రీ లక్ష్మి, శోభ, స్వప్న, సుజాత, భారతి, ఆశ, వైశాలి, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

రవాణా కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-నాచారం

రాష్ట్రంలోని ఆటో మోటార్ రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని స్పోర్ట్ జేఏసీ ఆధ్వర్యంలో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు.తెలంగాణ ప్రభుత్వం రవాణా రంగ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ఎంతో కృషి చేస్తుందని వారు అన్నారు. కార్మికుల కుటుంబాలకు ప్రమాద బీమా ఆసరాగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ నెల 17న ట్రాన్స్‌ఫోర్ట్ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించే సదస్సుకు రావాలని ఆహ్వానం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి రూప్ సింగ్, బీఆర్‌టీయూ ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వేముల మారయ్య, సీఐటీయూ నాయకులు శ్రీకాంత్, అజయ్ బాబు, ఏఐటీయూసీ నాయకులు వెంకటేశం ఐఎఫ్టీయూ నాయకులు కిరణ్, టీఏడీఎస్ నాయకులు సత్తిరెడ్డి పాల్గొన్నారు.

సీపీఎస్ విధానాన్ని రద్దుచేయాలి



- టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి

నవతెలంగాణ-సిటీబ్యూరో

సీపీఎస్ విధానాన్ని రద్దుచేయాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా శనివారం హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఉపాధ్యాయులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగ, ఉపాధ్యాయ వ్యతిరేక చర్యలలో భాగంగా తీసుకొచ్చిన సీపీఎస్ విధానాన్ని రద్దుచేయాలని, బదిలీలు, పదోన్నతులను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. టిపీటీఫ్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ముత్యాల రవీందర్ మాట్లాడుతూ గత పీఆర్‌సీలో జరిగిన అన్యాయం పునరావతం కాకుండా ఉండాలంటే వెంటనే పీఆర్‌సీ కమిటీని నియమించాలని, జులై 1 నుంచి వర్తించేలా ఐ ఆర్‌ను ప్రకటించాలని డిమాండ్ చేశారు. వివిధ సంఘాల జిల్లా బాధ్యులు మాట్లాడుతూ ఈహెచ్ఎస్ ను సమర్థవంతంగా అమలు చేయాలని, ఎయిడెడ్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని, గురుకుల పాఠశాల ఉపాధ్యాయులపై పనిభారం తగ్గించాలని, ఎన్‌పీఎస్‌ను రద్దుచేయాలని, ఈ కుబేర్‌లో ఉన్న అన్ని పెండింగ్ బిల్లులను వెంటనే క్లియర్ చేయాలని నినదించారు. కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ నాయకులు సింహాచలం, శారద, రాజారావు, శ్యామ్ సుందర్, టీపీటీఎఫ్ నాయకులు రాంబాబు, ప్రసాద్, సీతారామ శాస్త్రి, రామానందయ్య డీటీఎఫ్ నాయకులు మల్లయ్య, వినోద్ కుమార్ టీటీఏ నాయకులు శ్రీనివాస్ రాథోడ్ తో పాటు ఇతర నాయకులు నరసింహ రెడ్డి, రేణు, వినయ్, సోమిరెడ్డిలతో పాటు పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన వైద్య బృందం

నవతెలంగాణ-సిటీబ్యూరో

రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ ప్రారంభించిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా నిజాం వైద్య విజ్ఞాన సంస్థలో శనివారం హాస్పిటల్ ఆవరణలో డైరెక్టర్ బీరప్ప, వైద్య బందం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణకు అందరూ పాటుపడాలన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి బాధ్యత నిర్వహించాలన్నారు. ప్లాస్టిక్ నిషేధంపై ఎంపీ సంతోష్ కుమార్ పిలుపు మేరకు తమ వంతు సహకారం అందిస్తామన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ఎంపీ కృషి అభినందనీయం అని కొనియాడారు. కార్యక్రమంలో డీన్ రాజశేఖర్, మెడికల్ సూపరింటెండెంట్ నిమ్మ సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ రిజిస్ట్రార్ డాక్టర్ శాంతివీర్, పీఆర్వో సత్యగౌడ్, ఆర్ఎంఒలు, విద్యార్థులు పాల్గొన్నారు.



మెరుగైన వైద్య సేవలు అందించడం అభినందనీయం

- కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి



నవతెలంగాణ-నాచారం

పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో తెలంగాణ ప్రభుత్వం చొరవ అభినందనీయమని మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ పొన్నాల దేవేందర్ రెడ్డి అన్నారు. శనివారం మల్లాపూర్ ఎస్ఎస్ఎల్ ఫంక్షన్ హాల్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నిర్వాహణలో ఫ్రీ మొబైల్ మెడికల్ యూనిట్ ద్వారా 50 మంది వృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్, హరీష్ రావు పర్యవేక్షణలో ఆరోగ్య సేవలను అందరికీ అందిస్తున్నారని చెప్పారు. సీనియర్ సిటిజన్స్‌తో పాటు వికలాంగులకు, మతిస్థిమితం లేని ప్రజలకు వైద్య సేవలను చేశారని తెలిపారు. ప్రతి నెలా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో అందిస్తున్న ఉచిత వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పిఎస్ స్వామి, ప్రధాన కార్యదర్శి సాంబశివరావు స్థానికులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా బొడిగే ఉదయ్ రాజు గౌడ్



నవతెలంగాణ-బోడుప్పల్

పీర్జాదిగూడ నగర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా బొడిగే ఉదయ్ రాజు గౌడ్ ఎన్నికయ్యారు. ఈ మేరకు యూత్ కాంగ్రెస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు కొత్త సుశాంత్‌గౌడ్ నియామ కపు పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉదయ్ రాజు గౌడ్ మాట్లాడుతూ.. పీర్జాదిగూడ నగర పరిధిలోని యువత అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. యువకులు సరైన ఉపాధి లేక నిరుద్యోగులుగా మిగిలిపోయారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైతే నియామకాలు ఉంటాయని భావించిన యువతీ యువకులకు తెలంగాణ ప్రభుత్వం మొండి చెయ్యి చూపిందని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం అసమర్థత కారణంగా పోటీ పరీక్షలు వాయిదా పడే పరిస్థితి వచ్చిందన్నారు. వచ్చే ఎన్నికల్లో యువత సమస్యలపైనే ఫోకస్ చేసి బీఆర్ఎస్ పార్టీ ఓటమి కోసం కృషి చేస్తామన్నారు. తనకు పదవి రావడానికి కృషి చేసిన నియోజకవర్గ కో ఆర్డినేటర్‌లు తోటకూర వజ్రేష్ యాదవ్, సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, నగర అధ్యక్షుడు తుంగతుర్తి రవిలకు ధన్యవాదాలు తెలిపారు.

స్ఫూర్తి కాలేజీలో ఘనంగా ఆహార దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-ఉప్పల్

రామంతపూర్‌లోని స్ఫూర్తి మహిళా డిగ్రీ కళాశాలలో శనివారం తెలంగాణ ఆహార దినోత్సవ వేడుకలను అద్భుతంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల చైర్మెన్ రాపర్తి సురేష్ గౌడ్ హాజరై వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ వంటలలో పలు రకాల ఆహార పదార్థాలు చాలా శ్రేష్టమైనవని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులకు ఆహార పదార్థాలపై అవగాహన కలిగించేందుకే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్వయంగా తయారు చేసిన ఆహార పదార్థాలను వేడుకలలో ప్రదర్శించారు ముఖ్యంగా తెలంగాణ బిర్యానీ, పలావ్ బిర్యానీ, పిండి వంటలు, స్వీట్ ఆహార పదార్థాలను ఏర్పాటు చేశారు. విద్యార్థులు అందరూ ఉత్సాహంగా పాల్గొని వంటలను రుచి చూశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

దుర్గానగర్‌లో.. పైప్ లైన్లు, సీసీ రోడ్లు వేయాలి



నవతెలంగాణ-నాచారం

కాప్రా సర్కిల్, మల్లాపూర్ డివిజన్ పరిధిలోని దుర్గానగర్ లో మంచినీటి పైపులైన్లు, సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలని మల్లాపూర్ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ కలగా సర్వేశ్ ఆధ్వర్యంలో ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. కాలనీ ఏర్పాటు చేసి 30 ఏండ్లు గడుస్తున్న నేటికీ అంతర్గత రోడ్ల నిర్మాణం చేపట్టకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకుని దుర్గానగర్‌కు రోడ్లు, మంచినీటి సౌకర్యం కల్పించాలని విన్నవించారు. కార్యక్రమంలో స్థానికులు శ్రీనివాస్, ఎండీ అన్వర్, హప్సల్ బాయ్, హజ్మతుల్లా, ముస్తఫా, కమురుద్దీ, ఫక్రుద్దీన్, బాలకృష్ణ పాల్గొన్నారు.

విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీయాలి : ప్రిన్సిపాల్



నవతెలంగాణ-ఉప్పల్

విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీయాలని ప్రిన్సిపాల్ సల్లారం నరసింహారెడ్డి అన్నారు. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో శనివారం విద్యార్థులు వివిధ నమూనాలతో రూపొందించిన వైజ్ఞానిక ప్రదర్శనను ప్రారంభించారు. అనంతరం ప్రిన్సిపల్ నరసింహారెడ్డి మాట్లాడుతూ.. వైజ్ఞానిక ప్రదర్శనలతో విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత శక్తి బయటపడుతుందన్నారు. ఈ ప్రదర్శనలో విద్యార్థుల రూపొందించిన నమూనాలు చూస్తుంటే భవిష్యత్తులో ప్రపంచంలోని అన్ని దేశాల్లో భారతీయులే ఎక్కువ సంఖ్యలో శాస్త్రవేత్తలుగా ఉంటారని అనడంలో సందేహం లేదన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

నవ సమాజం నిర్మించడంలో విద్యార్థులు ముందుండాలి



నవతెలంగాణ-ఘట్కేసర్

నవ సమాజం నిర్మించడంలో ప్రతి విద్యార్థినీ విద్యార్థులు ముందుండాలని మోటివేషన్ స్పీకర్ డాక్టర్ చిరంజీవిలు అన్నారు. శనివారం ఘట్కేసర్ మున్సిపాల్టీ పరిధి సంస్కృతి పాలిటెక్నిక్ కళాశాలలో రెండు రోజుల విద్యార్థిని విద్యార్థుల పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విక్రమ్‌రెడ్డి, మోటివేషనల్ స్పీకర్ ఎ.చిరంజీవి పాల్గొని మాట్లాడుతూ.. ఇప్పుడున్న పరిస్థితులలో ప్రతిభకు అవకాశాలకు కొదవలేదన్నారు. నవ సమాజం నిర్మించడంలో విద్యార్థులు ముందు ఉండాలన్నారు. కార్యక్రమంలో కళాశాల చైర్మెన్ ఏ.వీ రమణారెడ్డి, వైస్ చైర్మెన్ శ్రీమతి చరిత రెడ్డి,సెక్రటరీ ఎం.రాజేంద్ర కృష్ణ , డైరెక్టర్ మల్లాడి రమాకాంత్ రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఉదయ్ కిరణ్ , ఇంజనీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శివకేశవ రెడ్డి పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ మోహన్ , ఫార్మసీ ప్రిన్సిపాల్ డాక్టర్ అరవింద రెడ్డి, కళాశాల హెచ్‌వోడీలు, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితుల సమస్యను ప్రభుత్వం పరిష్కరించాలి



- టీపీసీసీ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి

నవతెలంగాణ-కీసర

నాగారం మున్సిపల్ పరిధిలోని వరద బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని టీపీసీసీ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి అన్నారు. వరద బాధితులు ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోక పోవడం సిగ్గుచేటన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలోని ముంపు బాధితులు కాంగ్రెస్ , టీటీడీపీ నేతలతో కలిసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా హరివర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. మంత్రి మల్లారెడ్డి కాలనీల ప్రజలకే కాకుండా ప్రభుత్వ ఖజానాకు కూడా నష్టం చేకూరుస్తున్నాడని విమర్శించారు. రూ.10, రూ.15 కోట్లతో నిర్మాణం పూర్తయ్యే వరద కాలువను రూ.80 కోట్లతో వెచ్చించారని తెలిపారు. అధికార పార్టీ నాయకుల భూములకు నష్టం జరుగుతుందనే అమాయకులైన 20వేల మంది ప్రజలకు అన్యాయం చేయడానికి పూనుకున్నాడన్నారు. కిలోమీటర్ లోపు నిర్మాణం పూర్తి చేసుకునే వరద కాలువను 3 కిలోమీటర్లకు పైగా కాలనీల ప్రజలను అవస్థలకు గురిచేసి, ఇళ్ల మధ్య నుంచి తీసుకువెళ్తున్నాడని పేర్కొన్నారు. ప్రజలు తమ గోడును మంత్రి మల్లారెడ్డికి, మున్సిపల్ పాలకవర్గానికి, జిల్లా కలెక్టర్‌కు తెలియజేసినా ఎవరూ కాలనీల వైపు కన్నెత్తి చూడలేదన్నారు. ప్రజలను గాలికి వదిలేసి వారి స్వలాభం కోసం ప్రభుత్వ ఖజానాకు గండీ కొడుతున్నారని ఆరోపించారు. మంత్రి కేటీఆర్ ఈ దోపిడీని అరికట్టి, ప్రజల ఇక్కట్లను తీర్చాలన్నారు. మల్లారెడ్డి దోపిడీని కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదన్నారు. మల్లారెడ్డి రేపు ఓట్ల కోసం వస్తే తరిమికొట్టాలని విమర్శించారు. 4 నెలల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి కాలనీల వాసులకు నష్టం జరగకుండా చూస్తుందన్నారు. తక్కువ ఖర్చుతో వరద కాలువ నిర్మాణాన్ని పూర్తిచేసి 22 కాలనీలను ముంపు బారి నుండి కాపాడుతమన్నారు. జిల్లా కలెక్టర్ ఇప్పటికైనా ఈ దుర్మార్గాన్ని అరికట్టాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బీ బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, టీటీడీపీ సీనియర్ నాయకుడు సుంకరి వెంకటేష్, నాగారం మున్సిపల్ కౌన్సిలర్లు పంబల్ల సరిత రమేష్, పంగా హరిబాబు, నాగారం మాజీ సర్పంచ్ అశోక్ గౌడ్, టీపీసీసీ మహిళా కార్యదర్శి పాలడుగుల పద్మ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు నానావత్ సురేష్ నాయక్, , నాగారం మున్సిపల్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సుర్వి స్వప్న అరవింద్ గౌడ్, కీసర మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కందాడి శివరాం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అలియాబాద్‌లో మంత్రి మల్లారెడ్డి పాదయాత్ర



నవతెలంగాణ-శామీర్‌పేట

శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ గ్రామంలో శనివారం మంత్రి మల్లారెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి చామకుర మహేందర్ రెడ్డితో కలిసి పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. గ్రామంలో అసంపూర్తిగా ఉన్న ఆలయాలు , రోడ్లు లేని కాలనీలలో సొంత నిధులతో సీసీ రోడ్లు నిర్మాణం చేస్తుండడంతో గ్రామస్తులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ దాసరి ఎల్లూభాయిబాబు, సర్పంచ్ గురక కుమార్, ఉపసర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, ఎంపీటీసీ అశోక్, మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు కంఠం కృష్ణారెడ్డి, తాళ్ల జగదీష్ గౌడ్, వార్డు సభ్యులు లింగం తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో వైద్య శిబిరం



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మున్సిపాల్టీ పరిధిలోని కిష్టాపూర్ 4వ వార్డులోని గురుకుల పాఠశాలలోని విద్యార్థుల తల్లిదండ్రులకు, టీచర్లకు సీఎంఆర్ హాస్పటల్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు కౌన్సిలర్ తుడుం గణేష్ వెల్లడించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ వైద్య శిబిరంలో సుమారు 350మంది విద్యార్థుల తల్లిదండ్రులు,50మంది టీచర్లకు వైద్య పరీక్షలు నిర్వహించామని తెలిపారు. పేద ప్రజల ఆరోగ్యం కోసం వైద్య శిబిరాలు నిర్వహిస్తూ ఉచితంగా మందులను పంపిణీ చేస్తున్న సీఎంఆర్ హాస్పటల్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్లు రియాజ్, అశోక్, ప్రొప్రైటర్ దుర్గ ప్రసాద్‌రెడ్డి, మార్కెటింగ్ సూపర్ వైజర్ మధు, రాజ్ నారాయణ పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ ఫండ్‌ను సద్వినియోగం చేసుకోండి

- కార్పొరేటర్ సబితా అనిల్ కిశోర్ గౌడ్



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

అనారోగ్యంతో బాధపడుతున్న వారికి సీఎంఆర్‌ఎఫ్ ఫండ్ ఒక వరమని వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబితా అనిల్ కిశోర్ గౌడ్ అన్నారు. డివిజన్ పరిధిలోని ఇందిరానగర్ చెందిన పరుశురాంకు నాలుకకు సంబంధించిన చికిత్స కోసం సీఎంఆర్‌ఎఫ్ ఫండ్ కింద మంజూరైన రూ.1 లక్ష మంజూరైనాయి. శనివారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు ఆదేశాల మేరకు కార్పొరేటర్ బాధితుడి కుటుంబ సభ్యులకు చెక్‌ను అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.... సీఎంఆర్‌ఎఫ్ ఫండ్‌ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోసిన్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

డ్రయినేజీ అవుట్‌లెట్ సమస్య పరిష్కరించాలని వినతి



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

డ్రయినేజీ అవుట్‌లెట్ సమస్యకు సంబంధించి అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారిస్తానని మచ్చ బొల్లారం కార్పొరేటర్ రాజ్ జితేందర్‌నాథ్ హామీనిచ్చారు. ఈ మేరకు శనివారం ఆయన కౌకూర్‌లో పర్యటించారు. అనంతరం కార్పొరేటర్ స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మల్లారెడ్డినగర్ ఎక్స్ టెన్షన్ డ్రయినేజీ అవుట్‌లెట్ సమస్యలను పరిష్కరించాలని స్థానికులు, కార్పొరేటర్‌కు వినతిపత్రం అందజేశారు. వెంటనే స్పందించిన కార్పొరేటర్ మాట్లాడుతూ...ఈ సమస్యను జలమండలి అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరానికి చర్యలు తీసుకుంటామనని తెలిపారు.

'కుల వృత్తుల' కుటుంబాలకు సీఎం కేసీఆర్ చేయూత

- బీసీ బంధు నిరంతరం కొనసాగింపు
- రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి



నవతెలంగాణ-సిటీబ్యూరో

కులవత్తులపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలకు సీఎం కేసీఆర్ చేయూతను అందిస్తున్నారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ద్వారా ప్రభుత్వం బీసీ కులవత్తులను ప్రోత్సహిస్తూ అందిస్తున్న రూ.1 లక్ష బీసీ బంధు కార్యక్రమాన్ని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో మంత్రి ప్రారంభించి లబ్దిదారులకు రూ.1 లక్ష చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వా లు కులవత్తులను పట్టించుకోలేదన్నారు. స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ దేశంలోనే ఎక్కడా లేని విధంగా అనేక పథకాలతో భరోసా కల్పిస్తున్నారని చెప్పారు. బీసీ బంధు రూ.1లక్ష సాయం నిరంతరం కొనసాగుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ పంపిణీ చేస్తామన్నారు. గడిచిన తొమ్మిదేండ్లల్లో కనీవినీ ఎరుగని విధంగా సీఎం కేసీఆర్ పాలన కొనసాగుతుందన్నారు. పేదల సంక్షేమం కోసం అనేక పథకాలతో సీఎం కేసీఆర్ చరిత్ర సృష్టించారని తెలిపారు. కరోనా మహమ్మారితో దేశం ఆర్థికంగా నష్టపోతున్నా తెలంగాణలో సంక్షేమ పథకాలను కొనసాగించిన ఘనత కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. బీసీ బంధు రుణాలతో లబ్దిదారులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. ప్రతి ఒక్కరూ డబ్బును వృధా చేయకుండా కష్టపడి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. బీసీ బంధు పథకం నిరంతర ప్రక్రియ అని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతిపక్షాలు రాజకీయ లబ్ది కోసం, ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేక రాద్ధాంతం చేస్తున్నాయని, వాటిని ప్రజలు పట్టించుకోవదన్నారు. రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే వచ్చే ఎన్నికల్లో సీఎం కేసీఆర్‌కు ప్రజలందరూ మద్దతుగా నిలబడాలని కోరారు.

సమస్యలు లేని డివిజన్‌గా అభివృద్ధి చేశాం



- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఫతేనగర్ డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ పండల సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో 11వ రోజు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాదయాత్ర చేపట్టారు. పాదయాత్రలో భాగంగా డివిజన్‌లో మొదటిరోజు పాదయాత్ర సందర్భంగా గౌతంనగర్, నాగార్జున కాలనీ, అక్షయ్ ఎన్మేవ్, శోభనకాలనీ, వాల్మీకి నగర్, మాధవీ నగర్ తదితర ప్రాంతాల్లో పాదయాత్రలో స్థానిక ప్రజలు, నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో తాను ఎమ్మెల్యేగా గెలిచిన 9 సంవత్సరాలలో ఇంటింటికి మంచినీళ్లు, రోడ్లు, డ్రయినేజీలు ఏర్పాటు చేసి ఏ ప్రభుత్వాలు పరిష్కరించని సమస్యలను మంత్రి కేటీఆర్ సహకారంతో పరిష్కరించామన్నారు. పాదయాత్రలో ఫతేనగర్ డివిజన్ కాలనీలలో చిన్న చిన్న సమస్యలు పెన్షన్ల గురించి చెప్పుతున్నారే తప్ప అభివృద్ధి విషయంలో ప్రజలు నీరాజనం పలుకుతూ హర్షం వ్యక్తం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఫతేనగర్ డివిజన్ అధ్యక్షుడు కంచి బిక్షపతి, కూతాడి రాములు, ప్రధాన కార్యదర్శి సుదర్శన్ రెడ్డి, డేవిడ్, దత్తారావు, శశి, జావీద్, నాషు తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-2 అభ్యర్థుల అరెస్టు హేయమైన చర్య



- అభ్యర్థులపై లాఠీచార్జి, అరెస్టులను వ్యతిరేకిస్తున్నాం
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సంతోష్ రాథోడ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఈనెల 29, 30వ తేదీల్లో టీఎస్‌పీఎస్సీ నిర్వహించే గ్రూప్-2 పరీక్షలను మూడు నెలలు వాయిదా వేయాలని, గ్రూప్-2 అభ్యర్థులపై బనాయించిన అక్రమ కేసులను ఎత్తేయాలని ఎస్ఎఫ్ఐ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి రాథోడ్ సంతోష్ డిమాండ్ చేశారు. శనివారం మేడ్చల్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ ఈ నెల 23వ తేదీ వరకు గురుకుల బోర్డు పరీక్షలు, జూనియర్ లెక్చరర్ల పరీక్షలు ఉన్నందున గ్రూప్-2 పరీక్ష ప్రిపరేషన్‌కు అభ్యర్థులకు సమయం సరిపోవడం లేదన్నారు. పరీక్ష సిలబస్ మారడంతో విద్యార్థులు కన్ఫ్యూజన్‌కు లోనవుతున్నారన్నారని తెలిపారు. గ్రూప్-2 అభ్యర్థుల కోరిక మేరకు పరీక్షలను వాయిదా వేసి అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న అభ్యర్థులు, విద్యార్థి సంఘం నాయకులపై అక్రమ కేసులు బనాయించడం. వారిపై లాఠీచార్జి, వారిని అరెస్టులు చేయడం హేయమైన చర్య అన్నారు. తక్షణమే అక్రమ కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ మేడ్చల్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎండీ.ఆదిల్, కిరణ్, ఎస్ఎఫ్ఐ నాయకులు పవన్, ప్రసాద్, రోహిత్ పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులకు విరాళం అందజేసిన కోలన్ హన్మంత్ రెడ్డి



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ ప్రతి నిధి కోలన్ హన్మంత్ రెడ్డి సోమవా రం జీడిమెట్ల132 డివిజన్ పరిధి లోని గాయత్రి హెూమ్స్ వారు నూ తనంగా నిర్మిస్తున్న కళ్యాణ మండ పంని సందర్శించి, నిర్మాణానికి విరాళం అందజేశారు. అనంతరం సుభాష్ నగర్ 130 డివిజన్ పరిధిలోని శ్రీ నల్ల పోచమ్మ, శ్రీ రామాంజనేయ స్వామి ఆలయాలు పునర్నిర్మిస్తున్న సందర్భంగా ఆలయాలను సందర్శించి నిర్మాణానికి విరాళం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గోదావరి హెూమ్స్ కమిటీ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నేత శంభీపూర్ క్రిష్ణ రాజన్న సిరిసిల్ల జిల్లాలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకొని శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వావిలాల పాక్స్ వైస్ చైర్మెన్ విద్యానంద్ రావు, భౌరంపేట పాక్స్ డైరెక్టర్ జీతయ్య, నాయకులు నరేష్, మల్లేష్, బాలు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాల్టీ బౌరంపేట్ గ్రామం పరిధిలోని దుర్గ భవాని ఆలయాన్ని నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ ప్రతినిధి కోలన్ హన్మంత్ రెడ్డి సందర్శించి, విరాళం అందజేశారు. ఈ కార్యక్రమ ంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-దుండిగల్

మణిపూర్ ఘటనపై నిరసన, శాంతి ర్యాలీ



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో మణిపూర్ ఘటనను ఖండిస్తూ సూరారం మెయిన్ రోడ్ నుండి ఐ.డి.పి.ఎల్ చౌరస్తా వరకు క్రైస్తవ, ముస్లిం, హిందూ సోదరులు , మానవతవాదులు నిరసన తెలుపుతూ శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సోమవారం ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ పాల్గొని సంగిభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కులాలు మతాలు అతీతంగా బ్రిటిష్ వారితో పోరాడి తెచ్చుకున్నా భారత దేశం నేడు కుల, మాత బేదాభిప్రాయాలతో విభజించి పాలించడం బీజేపీ ప్రభుత్వం చేస్తుందన్నారు. బీజేపీ అంటేనే బ్లాక్ మెయిలింగ్, మతవిద్వేషాలు, ప్రాంతీయవిద్వేషాలు, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న తీరు ప్రమాదకరంగా మారింది అని, ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టి శాంతి భద్రతలను విషయంలో విఫలమైందని ఆవేదన వ్యక్తం చేశారు. కుత్బుల్లాపూర్ ప్రజా సంఘాలు, దళిత సంఘాల ఐక్యవేదిక చైర్మెన్ గట్టు అశోక్ బృందం ర్యాలీకి మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా గట్టు అశోక్ మాట్లాడుతూ... మణిపూర్‌లో గిరిజన క్రైస్తవులను దారుణంగా కొట్టి చంపడం, మహిళలను వివస్త్రలుగా చేసి అత్యాచారాలు చేయడం దారుణమన్నారు. అక్కడి హింసాత్మక చర్యలపై తక్షణమే కేంద్రం స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చిఫ్అడ్వైజర్ కే.కిషన్ రావు, ప్రభాకర్ రెడ్డి, చిట్టిబాబు, సుమిత్ బాబు, గణేష్ థామస్, గొడే శేఖర్, శౌరి, సత్య నారాయణ, జాన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్: సుభాష్ నగర్ 130 డివిజన్‌లోని అన్ని చర్చి సంఘాల పాస్టర్లు, క్రైస్తవుల ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన శాంతి ర్యాలీలో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి పాల్గొన్నారు. మణిపూర్‌లో జరిగినటువంటి విధ్వంసాన్ని వ్యతిరేకిస్తూ సూరారం భీమ గార్డెన్ నుండి ఐడీపీఎల్ చౌరస్తా వంకు నిరసన శాంతి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మణిపూర్‌లో ప్రజల మధ్య మత ఘర్షణలు జరుగుతున్న ఏమీ చెయ్యకుండా చోద్యం చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ తెలంగాణ ప్రభుత్వం మీకు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ మత సంఘం సభ్యులు, పాస్టార్లు ,తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే శతదినోత్సవ పాదయాత్రకు ప్రజల నీరాజనాలు



- కార్పొరేటర్ కోలన్ వీరేందర్ రెడ్డి

నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గత కొన్ని రోజులుగా స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి నిర్వహిస్తున్న ప్రగతి పాదయాత్ర శనివారం శతదినోత్సవంకు చేరుకుంది. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, కమిషనర్ రామకృష్ణ రావు, ప్రజా ప్రతినిధులతో కలిసి బాచుపల్లి 18వ డివిజన్ పరిధిలో 100వ రోజు ప్రగతి యాత్రలో భాగంగా స్థానిక డివిజన్ కార్పొరేటర్ కోలన్ వీరేందర్ రెడ్డితో, స్థానిక డివిజన్ వాసులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ప్రగతి యాత్ర శతదినోత్సవం సందర్భంగా స్థానిక కార్పొరేటర్ కోలన్ వీరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక డివిజన్ మహిళలు ఎంతో ఘనంగా హారతులతో,పెద్దలు, చిన్నారుల స్వాగతం పలుకుతూ, అదే విధంగా యువకుల గజమాల, బాణసంచతో ఎమ్మెల్యేకి, మేయర్‌కి ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీ హెూమ్స్ కాలనీలో రూ.37 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన, రూ.35లక్షల వ్యయంతో ఎస్‌జేబి హిల్స్ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రయినేజీ, సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ప్రారంభోత్సవం, రూ.59లక్షల వ్యయంతో నందనవనం కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రయినేజీ, సీసీ రోడ్డు నిర్మాణ పనుల ప్రారంభోత్సవం, అదే విధంగా రూ.41.80 లక్షల వ్యయంతో చేపట్టనున్న రేణుక ఎల్లమ్మ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రయినేజీ, సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ప్రారంభోత్సవం, సాయి అనురాగ్ కాలనీలో రూ.65 లక్షల వ్యయంతో చేపట్టనున్న అండ ర్ గ్రౌండ్ డ్రయినేజీ, సీసీ రోడ్డు అనేక నిర్మాణ అభివృద్ధి ప నులకు శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహిచారు. ఎమ్మెల్యే ,మేయర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులు, కావాల్సిన మౌళిక సదు పాయాలు, ,పెండింగ్‌లో ఉన్న పనులపై వివరణ, అదే వి ధంగా నిర్మాణ దశలో ఉన్న పలు అభివృద్ధి పనులు సకాల ంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రజాప్రతినిధులు అధికారులకు సూచించారు. కార్పొరేటర్లు, కో ఆప్షన్, బీఆర్ఎస్ అధ్యక్షులు, ఆయా డివిజన్ అధ్యక్షులు అనుబంధ కమిటీల సభ్యులు సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది, కాలనీవాసులు పాల్గొన్నారు.



100 రోజుల పాదయాత్ర పూర్తి చేసుకున్న ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ప్రారంభించిన "ప్రగతి యాత్ర" కార్యక్రమం సోమవారానికి 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భ ంగ నియోజకవర్గ యువజన అధ్య క్షులు సోమేష్ యాదవ్, జీహెచ్ఎంసీ బీఆర్ఎస్ పార్టీ 130 డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, 129 డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, రుద్ర అశోక్, పి. శ్రీనివాస్ యాదవ్, కార్యకర్తలు, అభిమానులు ఎమ్మెల్యేని కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు.

నీ యాది మనాది..

- గద్దర్ తో గడిపిన మధురస్మృతులు
- నెమరేసుకుంటున్న జేపీసీ చైర్మన్ శివరాత్రి యాదగిరి



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్‌కు చెందిన జగద్గిరిగుట్ట జేపీసీ చైర్మెన్, చైతన్య కళానికేతన్ సాహితీ, సాంస్కృతిక సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, మేడ్చల్ జిల్లా ట్రస్మా అధ్యక్షులు శివరాత్రి యాదగిరి శనివారం నాడు ఆయన కార్యాలయంలో నవతెలంగాణతో మాట్లాడారు. గద్దర్‌తో ఆయనకున్న అనుబంధాన్ని ఆత్మీయతను నెమరేసుకుని దుఃఖించారు. గద్దర్ పేద ప్రజల కోసం వారి సమస్యల పరిష్కారం కోసం తన ఆటపాటలతో అందరి అభిమానాన్ని చూరగొన్నారని అతనితో నాకున్న సంబంధం విడతీయరానిదని విషన్నవదనాలతో తెలిపారు. సామాన్య ప్రజల నుండి తెలంగాణ ఉద్యమకారుల నాయకుల వరకు అందరినీ ఉత్తేజంతో ముందుకు నడిపించిన మహామనిషి గద్దర్ అని కొనియాడారు.. తాడిత పీడిత ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడే గద్దర్ మన మధ్యలో లేకపోవడం దురదృష్టకరమని విచారం వ్యక్తం చేశారు. ఒక ఉద్యమకారుడుగా ఎంతోమంది ఉద్యమకారులకు ఆదర్శంగా, తెలంగాణ ప్రజల యాదిలోనే చిరస్మరణీయంగా ఉంటారన్నారు. గద్దర్ మరణం తెలంగాణ జాతికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. గద్దర్ అన్న మన మధ్య సజీవంగా లేకపోయినా ఆట పాటల రూపంలో మన మనసులోనే పదిలంగా ఉంటారని తెలిపారు.



"చలో కోరుట్ల" ఆత్మగౌరవ సభ విజయవంతం చేయాలి

- పద్మశాలి అధ్యక్షులు ఏర్వ.శంకరయ్య



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

పద్మశాలిలు రాజ్యాధికార సాధన కోసం ఆదివారం "ఛలో కోరుట్ల" పేరుతో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పద్మశాలి ఆత్మగౌరవ సభ (పద్మశాలి రాజకీయ యుద్ధభేరి) సభను విజయవంతం చేయాలని కుత్బుల్లాపూర్ నియోజక వర్గ పద్మశాలి సంఘం అధ్యక్షులు ఏర్వ .శంకరయ్య పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం రంగారెడ్డి నగర్ డివిజన్‌లోని కేపీహెచ్‌బీ కాలనీ లోగల నియోజకవర్గం పద్మశాలి సంఘం కార్యాల యంలో ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పద్మశాలి కులస్తుల సంక్షేమానికి కృషి చేయాలని చేనేత కార్మికులకు అన్ని విధాలుగా అండగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కులస్తులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి



- ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

నవతెలంగాణ- కేపీహెచ్‌బీ

అభివృద్ధి పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెక పూడి గాంధీ అన్నారు. హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని హెచ్ఎంటీ శాతవాహన నగర్, వర్టెక్స్ లేక్ వ్యూ కాలనీలలో రూ.55.00 లక్షల అంచనా వ్యయంతో చెపట్టబోయే సీసీ రోడ్లు, బీటి రోడ్డు నిర్మాణ పనులకు, హెచ్ ఎంటీ హిల్స్ కాలనీలో రూ.1.81 కోట్లతో చేపట్టిన స్మశాన వాటిక (కైలాస వనం) ను కార్పొరేటర్లు నార్నె శ్రీనివాసరావు, దొడ్ల వెంకటేష్ గౌడ్, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగరావులతో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మార్గదర్శకంలో మంత్రి కేటీఆర్‌ల సహకారంతో శేరిలింగంపల్లి నియోజకవర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదిదుతామన్నారు. హైదర్‌నగర్ డివిజన్ అభివృద్ధికి బాటలు వేస్తూ సీసీ, బీటీ రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాల సంతోషకరంగా ఉందన్నారు. సీసీ, బీటీ రోడ్డు వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలన్నారు. నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదన్నారు. మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానన్నారు. స్మశాన వాటికలలో అన్ని రకాల సకల సదుపాయాలతో, అన్ని హంగులతో సుందరవనంగా మరో మహా ప్రస్థానం లాగా తీర్చిదిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డ్ మెంబర్లు, ఏరియా కమిటీ మెంబర్లు, ఉద్యమకారులు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతి నిధులు, కాలనీ వాసులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

నేరేడ్‌మెట్ డివిజన్ పరిధిలోని మధుర నగర్ కాలనీలో రేణుక నగర్ వెళ్లే దారిలో ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ప్రమాదకరంగా మారింది. విద్యుత్ ట్రాన్సుర్ తీగలు బయటకు వేలాడుతున్నాయి. విద్యుత్ అధికారులకు ఎన్ని సార్లు ఈ సమస్యను విన్నవించినా పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. అసలే ఇది వర్షాకాలం.. షార్ట్ సర్క్యూట్ జరుగుతుంటుందని స్థానికులు భయాం దోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ట్రాన్స్ ఫార్మర్ చుట్టూ పిచ్చి మొక్కలు పెరిగాయి. ట్రాన్స్ ఫార్మర్ తీగలు కిందకు అందుతున్నాయి. ఫెన్సింగ్ లేక పోవడంతో సమీప ప్రాంతాల్లో చిన్నారులు ఆడుకోవడానికి వెళ్ళి తీగలు తాకితే ప్రమాదానికి బాధ్యులు ఎవరని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. గతంలో ఇక్కడ పచ్చ గడ్డి, పిచ్చి మొక్కలు తినేందుకు వెళ్ళిన మూగజీవాలు తీగలంటుకొని ప్రమాదవశాత్తు మృత్యువాత పడిన సంఘటనలు ఉన్నాయని స్థానికులు తెలిపారు. ప్రమాదాలకు అవకాశం ఉన్నందున అధికారులు ఇకనైనా స్పందించి, ఈ ట్రాన్స్ ఫార్మర్ చుట్టూ పరిశుభ్రం చేయించి రక్షణగా ఫెన్సింగ్ గోడలు నిర్మించాలని (లేదా) చేతికి అందనంత ఎత్తున ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

విద్యార్థిని చదువుకోసం కొలను శ్రీనివాస్ ఆర్థిక సాయం



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ సర్వే నెంబర్ 191 నిజాంపేట్‌కు చెందిన పేద కుటుంబీకురాలైన మంజుల ఆమె కూతురు నీలిమ డిప్లమా చదవడంతో ఉన్నత చదువుల కోసం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కోలను శ్రీని వాస్ రెడ్డిని సహాయం కోరడంతో నీలిమ చదువు కొనసాగించడం కోసం మానవత దృక్పథంతో శ్రీని వాస్ రెడ్డి రూ.50వేల ఆర్థికసాయం అందజేశారు. విద్యార్థిని నీలిమను ఉన్నతమైన చదువులు చదివి పేరు ప్రఖ్యాతలు పేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవాలని ఆశీర్వదించారు. నీలిమ పై చదువులకు సహకరించిన కొలను శ్రీనివాస్ రెడ్డికి మా కుటుంబం రుణపడి ఉంటామని నీలిమ తల్లి మంజుల తెలిపారు.

డిజిటల్ పరివర్తన దిశగా ఆరోగ్య సంరక్షణ రంగం

- ఐటీ ప్రిన్సిపల్ సెక్రెటరీ జయేష్ రంజన్



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆరోగ్య సంరక్షణ రంగం డిజిటల్ పరివర్తన దిశగా వెళ్తోందని ప్రభు త్వ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ శాఖల ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్ అన్నారు. హైదరాబాద్ కేంద్రంగా స్ప్రింట్ డయా గ్నోస్టిక్స్ శనివారం తమ అధునాతన, వినియోగదారు-అనుకూల మొబైల్ అప్లికేషన్‌ను విడుదల చేసింది. ఐటీ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఈ యాప్‌ను సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సొసైటీ, మమత వేగుంట, మెడికవర్ హాస్పిటల్స్ చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జి.అనిల్ కష్ణ, డాక్టర్ శరత్ రెడ్డి, స్ప్రింట్ డయాగ్నస్టిక్స్ సీఓఓ కష్ణ చైతన్య సమక్షంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా జయేష్ రంజన్ మాట్లాడుతూ రా ష్ట్ర ప్రభుత్వం తమ వంతుగా, కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించడం, డిజిటల్ సేవలను ఎక్కువగా వినియోగిం చటం ప్రోత్సహిస్తుందన్నారు. వాల్యూ-యాడెడ్ హెల్త్‌కేర్ ఫీచర్‌లు, అప్‌డేట్‌లతోపాటు డయాగ్నొస్టిక్ సేవలను కోరుకునే కస్టమర్‌లకు ఈ యాప్ చక్కగా ఉపయోగపడుతుందన్నారు. మమత వేగుంట హెల్త్‌కేర్, వెల్‌నెస్ రంగంలో డిజిటల్ అంశాల ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. 'డయాగ్నోస్టిక్స్, టెలిమెడిసిన్ కోసం మొబైల్ యాప్‌లు ఇక ఎంతమాత్రం విలాస వంతమైన ఎంపిక కాదు, ముఖ్యంగా కోవిడ్-19 తర్వాత అవి అవసరంగా మారాయి" అని పేర్కొన్నారు. డాక్టర్ అనిల్ కష్ణ మాట్లాడుతూ కస్టమర్‌లు తమను తాము అప్‌డేట్ చేసుకోవడంతో పాటు తమ ఆరోగ్య రికార్డులు, కీలకాంశాలను ట్రాక్ చేయడం ద్వారా యాప్‌ను ఉత్తమంగా ఉపయోగించుకోవాలని ఆకాంక్షించారు. స్ప్రింట్ డయాగ్నస్టిక్స్ సీఓఓ కష్ణ చైతన్య మాట్లాడుతూ స్ప్రింట్ డయాగ్నోస్టిక్స్ పలు ఆఫర్‌లను ప్రకటించిందని, ఇందులో పరీక్షల కోసం నగదు సమానమైన 1000 క్రెడిట్‌లు, ఆన్‌లైన్ చెల్లింపులపై పరిమిత కాలం పాటు 20 శాతం తగ్గింపు వంటివి ఉన్నాయని తెలిపారు.

నాలెడ్జ్ ఐకాన్ స్కూల్‌లో ఘనంగా ఎస్‌పీఎల్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సూరారం కాలనీలోని నాలెడ్జ్ ఐకాన్ స్కూల్‌లో శనివారం ఎస్‌పీఎల్ ఎన్నికలపై విద్యార్థులకు అవగాహన కలిగే విధంగా పాఠశాల లీడర్ ఎన్నికలు నిర్వహించామని స్కూల్ కరస్పాండెంట్ రాజేష్ తెలిపారు. ముఖ్యఅతిథిగా సూరారం డివిజన్ ఎస్ఐ.వెంకటేష్, ఏఎస్ఐ.మల్లేష్ హాజరై, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ.వెంకటేష్ మాట్లాడుతూ... విద్యార్థుల వికాసాన్ని ప్రభావితం చేసే అంశాలలో మొదటిది తరగతి గది కార్యక్రమాలు అయితే, రెండవది పాఠశాల నాయకత్వం అని తెలియజేశారు. స్కూల్ కరెస్పాండెంట్ రాజేష్ మాట్లాడుతూ... పాఠశాలలో విద్యా కార్యక్రమాలతో పాటు, సహపాఠ్య కార్యక్రమాలు నిరంతరం ప్రయత్నాలు, ప్రయోగాలు నిర్వహిస్తూ విద్యార్థులలో ప్రేరణ కలిగిస్తూ వారి సమర్థతను పెంపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

ముగిసిన శ్రీ లక్ష్మీ సుదర్శన మహాయజ్ఞం

నవతెలంగాణ-నేరేడ్‌మెట్



అల్వాల్‌లోని బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న శ్రీ లక్ష్మీ సుదర్శన మహాయజ్ఞం శనివారం ముగిసింది. చివరి రోజు ఆలయంలో మహా పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు మాట్లాడుతూ...ఈ యజ్ఞంతో సర్వజనులు సుఖసంతో ఉండాలని తమ ఆకాంక్ష అన్నారు. భక్తుల అభీష్టము మేరకు యాగం నిర్వహించినట్లు తెలిపారు. ఆలయ ఫౌండర్, వంశ పారంపర్య చైర్మెన్ రాజా సంజయ్ గోపాల్ సెంచర్, కార్యనిర్వహణాధికారి ఎం.వీరేశంతో పాటు యజ్ఞచార్యులు సంపత్ కుమార్, విజయ సారథి, ఆచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

గృహలక్ష్మి దరఖాస్తు గడువు పొడిగించాలి



నవతెలంగాణ-తుర్కయాంజల్

గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకునే గడువును ఈ నెల చివరినాటికి పొడిగించి, నిరుపేదలందరికీ దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించాలని ,ఈ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు , కేంద్ర ప్రభుత్వం 10 లక్షల రూపాయలు కేటాయించాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు సామేల్, కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం ప్రకాష్ కారత్ లు డిమాండ్ చేశారు. శనివారం కేవీపీఎస్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా కార్యాలయం రాగన్నగూడలో నిర్వహించారు.వారు మాట్లాడుతూ గృహలక్ష్మి పథకం నిరంతర ప్రక్రియ అని మంత్రులు చెబుతున్నప్పటికీ కింది స్థాయి అధికారులు దరఖాస్తులు తీసుకోవడం లేదన్నారు . ప్రభుత్వం వెంటనే స్పందించి దరఖాస్తు లను తీసుకునే విధంగా కృషి చేయాలన్నారు. ఉపాధ్యక్షులు ఇల్లూరి భాస్కర్, మనోహర్, జిల్లా నాయకులు వెంకటేష్, ఆనంద్, యాదయ్య, మల్లేష్, వీరేశం, చెన్నయ్య పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

- ఆర్టీఐ వెహికల్ ఇన్‌స్పెక్టర్



నవతెలంగాణ - ధూల్‌పేట్

ట్రాఫిక్ నిబ్బంధనలు పాటించాలని బండ్లగుడ సౌత్ జోన్ అర్టీఐ వెహికల్ ఇన్‌స్పెక్టర్ అర్ సోలమన్ అన్నారు. నూతనంగా రిజిస్ట్రేషన్‌కు వచ్చిన స్కూల్ బస్సును శుక్రవారం తోటి సిబ్బందితో కలిసి ఆయన పరిశీలించారు. సీట్ల కెపాసిటీ, ఫస్ట్ ఎయిడ్ బాక్స్, విద్యార్థులు బ్యాగ్స్, టిఫిన్స్ పెట్టుకునే ఏర్పాట్లు, బస్ లోపలి విభాగాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిబ్బంధనలకనుగుంగా బస్ లో సదుపాయాలు అమర్చాలన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలుంటాయన్నారు.

స్వాతంత్ర్య వేడుకలకు భారీ బందోబస్తు

నవతెలంగాణ-సిటీబ్యూరో

పంద్రాగస్టును పురస్కరించుకుని పోలీసులు మరింత అప్రమత్తమయ్యారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భారీ బందోబస్తు ఏర్పాట్లను చేపట్టారు. అదనపు పోలీస్ బలగాలను మోహరించనున్నారు. 76వ స్వాతంత్ర్య వేడుకలు గోల్కొండకోటలో జరగనున్న నేపథ్యంలో పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచారు. పలు ప్రాంతాల్లో అదనంగా సీసీకెమెరాలను ఏర్పాటు చేశారు. అనుమానిత ప్రాంతాలల్లో సిబ్బందిని అప్రమత్తం చేశారు. మూడు పోలీస్ కమిషనరేట్ల పరిధిలో భద్రతను మరింత కట్టుదిట్టం చేస్తున్నారు. పలు ప్రాంతాలల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించనున్నారు. ఆ రోజు సీఎం కేసీఆర్ అమరవీరుల స్థూపం వద్ద నివాళి అర్పించిన అనంతరం, ఉదయం 11 గంటలకు గోల్కొండలో జాతీయ పతాకావిష్కరణ చేయనున్నారు. పంద్రాగస్టు వేడులకు ముఖ్యమంత్రితో పాటు మంత్రులు, రాజకీయ నాయకులు, పోలీస్ అధికారులు, వీఐపీలు, వీవీఐపీలు పాల్గొననుండడంతో ఎలాంటి అంవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భారీ బందోబస్తును ఏర్పాటు చేస్తున్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని సమస్యాత్మక ప్రాంతాలల్లో ప్రత్యేక నిఘావేశారు. పాత నేరస్తుల కదలికలపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు. గోల్కొండ కోటలో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. ఇప్పటికే పతాక ఆవిష్కరణ, సభా ప్రాంగణం ఏర్పాట్లపై ఉన్నతాధికారలు పర్యవేక్షించారు. వివిధ పోలీస్‌స్టేషన్లలోని రౌడీషీటర్ల తోపాటు పాత నేరస్తులను పిలిపించి కౌన్సిలింగ్ అందించారు. నేరాలకు పాల్పడితే చట్టప్రకారం కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించి పంపించారు.

సమాజానికి వాస్తవాలు అందజేయాలి

నవతెలంగాణ-జవహర్‌నగర్



విలేకరులు సమాజానికి వాస్తవాలను అందజేయా లని, మీడియా ముసుగులో నకిలీ విలేకరులు తమ స్వార్థప్రయో జనాల కోసం తప్పుడు వార్తలను ప్రసారం చేస్తూ ప్రజలను భయందోళనకు గురిచేస్తే సహించేది లేదని జవహర్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సీతారాం అన్నారు. శనివారం జవహరనగర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో సీఐ మాట్లాడుతూ మీడి యాపై ప్రజలకు ఎంతో గౌరవం ఉంటుందని, ఫోర్త్ ఎస్టేట్ నిజాలాను నిర్భయంగా బయటకి తీయగలు గుతుందని, ప్రజలకు భరోసా నిచ్చేందుకు మంచి కథనాలు రాయాలని అన్నారు. వ్యక్తిగత ఘర్షణల్లో సైతం గంజాయి ముఠా అంటూ అవాస్త వాలు రాయడం క్షమిం చరాని నేరమని పేర్కొన్నారు. అవాస్తలు రాసే నకిలీ విలేక రులకు నోటీసులు అంద జేస్తామని తెలి పారు. ఎస్సైలు ఇద్రిస్‌అలీ, అనిల్ కుమార్, అనిల్ కుమార్ రెడ్డి, లక్ష్మణ్, విలేకరులు పాల్గొన్నారు.

సమస్యను పరిష్కరించాలని వినతి

- కార్పొరేటర్ కొలుకుల జగన్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



గత కొంతకాలంగా రాంకీ సంస్థ కూల్చి వేసిన ఇండ్ల డీస్మిటల్ తీసుకపో వద్దని తెలప డంతో తమకు సమస్య ఏర్పడుతుందని సమస్య వెంటనే పరిష్కరించాలని స్థానిక కార్పొరే టర్ కొలుకుల జగన్‌కు శనివారం ఫ్రెండ్స్ ట్రాక్టర్స్ ఓనర్స్ యూనియన్ అసోసియే షన్ స భ్యులు మగ్దుమ్ నగర్‌లోని ఆయన కార్యాల యం వద్ద వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అసో సియేషన్ సభ్యులు మాట్లాడుతూ జీహెచ్ఎంసీ రాంకీ సంస్థ వారు భారీ ఫైన్లు వేసి తమను ఇబ్బందులకు గురి చేస్తున్నా రని దాదాపు 100 పైగా ట్రాక్టర్లు ఉన్నాయని వారికి జీవనో పాధి ఈ ట్రాక్టర్ల వల్లనే అని వివరించారు. జీహెచ్ఎంసీ రాంకీ వారి అధికారులతో మాట్లాడి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం కార్పొరేటర్ జగన్ మాట్లాడుతూ సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యని త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు ఏ.ఎల్లేష్, ఉపాధ్యక్షులు డి.శ్యామ్, ప్రధాన కార్యదర్శి శేషి రెడ్డి, కోశాధికారి యాదగిరి, కమిటీ సభ్యులు పరశురాం, భగవాన్, మల్లేష్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.



గొప్ప మానవతావాది జహీర్ అలీఖాన్

- తెలంగాణ విద్యావంతుల వేదిక

నవతెలంగాణ -సుల్తాన్ బజార్



జహీర్ అలీఖాన్ సార్ మరణాన్ని తెలంగాణ లోని ప్రతి మానవ హృదయాన్ని తీవ్రంగా కలిచివేసిందని తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్య అన్నారు.శనివారం తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కమిటీ అధ్వర్యంలో ఆకాల మరణం చెందిన సీయాసత్ ఉర్దూ పత్రిక మేనేజింగ్ ఎడిటర్ జహీర్ అలీఖాన్ సంస్మరణ సభను మదినా ఎడ్యుకేషన్ సెంటర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంలో వారి కుమారులు, కుటుంబ సభ్యులతో కలిసి జహీర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి స్మరించుకున్నారు. ఈ సందర్భంగా అంబటి నాగయ్య అధ్యక్షత వహిస్తూ మాట్లాడుతూ ఫాసిస్టు శక్తులను ఎండగట్టడంలో జహీర్ పాత్ర ఆదర్శనీయ మన్నారు. మతతత్వ శక్తులను నిలదీయడంలో వెనుకడుగు వేయలేద న్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీల మైనారిటీ ఉద్యమాలలోను,విప్లవోద్యమ శక్తుల తోను ఇలా గొప్ప హృదయాన్ని ఏర్పరచుకున్నారన్నారు. తెలంగాణ భావజాల వ్యాప్తిని, ఇంగ్లీష్‌లోనూ ఉర్దూలోను ప్రధానంగా ముస్లిం సమాజానికి దగ్గర చేశారన్నారు.

వీక్షణం వేణుగోపాల్ మాట్లాడుతూ.. తెలంగాణ కోసం ఢిల్లీలో చేసిన ప్రోగ్రాంలో వెయ్యిమంది జర్నలిస్టులతో మా అందరితో కలిసి నడిచారన్నారు.



పాలమూరు జిల్లా లో కరువు కాటాకాలపై ఇలా రెండు తెలుగు రాష్ట్రాలలో అనేక ప్రజాస్వామిక పోరాటాలలో పాల్గొన్నారన్నారు. గంగ యమునా తెహజీబ్‌కు ప్రతిరూపం జహీర్ అలీఖాన్ అని అన్నారు. సంఘ్ పరివార్ దుర్మార్గాలకు వ్యతిరేకంగా కాలికి బల్పం కట్టుకొని తిరిగినాడు అన్నారు. సామాజిక జీవనంలో,పాలనలోను మతం తీసుకురా కూడదని బలంగా ఆకాంక్షించినవారు అన్నారు. లౌకిక వాదిగా, గొప్ప మానవతావాదిగా ముస్లిం మైనార్టీ సమాజంలో ఇలాంటి వారి పాత్ర అరుదైనది అన్నారు.

ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ జహీర్ భాయ్ వైవిధ్యభరితమైన కార్యక్రమాలను నిర్వహించారని అన్నారు. వీటన్నింటి సారాంశం ఒక్కటే.. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసమే ఈ అన్ని కార్యక్రమాలు చేశారన్నారు. పేదలకు ఆర్థిక సహాయం అందించటంలో విశాల హృదయాన్ని చాటార న్నారు. పేద ముస్లింలకు చదువుకోవటానికి సహాయం చేశారన్నారు. మత ఘర్షణల బాధితులకు ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబాలను నిలబెట్టే ప్రయత్నం చేశారని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించారన్నారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న మత ఘర్షణలు నివారణకు తన వంతు కృషి చేశారన్నారు. ప్రజాస్వామ్య విలువల ప్రతిష్టాపన కోసం ఇవాళ మనం జహీర్ చూపిన బాటలో ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. సీనియర్ జర్నలిస్ట్ దేవులపల్లి అమర్ మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టుల పోరాటంలో సియాసత్ నుంచి జహీర్ నుంచి అద్భుతమైన సహకారం అందేదన్నారు. జర్నలిజం స్వతంత్రంగా ఉండాలని కోరుకున్నాడన్నారు. విలువలను పెంపొందించడంలో ప్రతిక్షణం పాటుపడ్డారన్నారు. సమాజానికి సంబంధించి గొప్ప లౌకికవాది అని, అన్న మతాల మిత్రులను ఆదరించే వారని వారన్నారు. చివరి చూపునకు నోచుకోలేకపోవడం తన జీవితంలో వెళితేనని వారన్నారు. సీనియర్ జర్నలిస్ట్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఒక విజినరి ఉన్న వ్యక్తి జహీర్ అలీఖాన్ అన్నారు. వారు అన్ని సెక్షన్ లతో అసోసియేట్ అయ్యారు అన్నారు. జహీర్ అన్ని విషయాలపై స్పందించేవారన్నారు. ఒక్క కమ్యూనిటికి పరిమితం కాలేదన్నారు.ఆయన లేకపోవడం ప్రజాస్వామిక ఉద్యమాలకు,లౌకికవాదానికి చాలా లోటు అన్నారు. మానవ హక్కుల వేదిక జీవన్ కుమార్ మాట్లాడుతూ జహీర్ అలీఖాన్ మాట్లాడుతూ తాను ఇద్దరం కూడా సామాజిక స్నేహితులం అని.. సియాసత్ అనే ఉర్దూ పత్రిక వ్యవస్థలో అనేకమందిని భాగస్వాములు చేశారన్నారు. వేలాదిమందికి ఉచితం వైద్యం అందించిన ఘనత వారిది అన్నారు. డెమోక్రటిక్ మూమెంట్ బిల్డప్ చేయడంలో వారు కీలక పాత్ర పోషించారన్నారు. హక్కుల ఉద్యమాన్ని బలోపేతం చేయడంలో అన్ని రకాల సామాజిక ప్రజాస్వామిక శక్తులతో కలిసి పనిచేశారన్నారు. ఈ సమాజంతో విశాల హృదయాన్ని పంచుకున్న జహీర్ ఆశయాలను ముందుకు తీసుకుపోదాం అన్నారు. ఈ కష్టకాలంలో విడిచిపోవడం ఈ సమాజానికి తీరని లోటని చెప్పారు. సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి మాట్లాడుతూ.. దేశంలోనూ, రాష్ట్రంలోనూ ప్రగతి శీల శక్తులను,పునర్జీవనింప చేయాలని హిందూ ముస్లింల ఐక్యత కోసం సోదరాభావంతో ముందుకు సాగారన్నారు. బరువెక్కిన గుండెతో జహీర్ గురించి మాట్లాడుతున్నాను అన్నారు.స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం జహీర్ ఆలోచనలో,ఆచరణలో స్పష్టం గా కనబడుతుందన్నారు. ప్రొ:రమా మేల్కోటే మాట్లాడుతూ తెలంగాణ సమాజం క్రిటికల్ పొజిషన్ లో ఉన్న సమయంలో జహీర్ మనల్ని విడిచి వెళ్లడం విషాదకరం అన్నారు. గుజరాత్‌లోనూ ఓల్డ్ సిటీ లోనూ జరిగిన అనేక సంఘటనలపై జహీర్ స్పందించిన తీరు తెలంగాణ సమాజానికి ఆదర్శమన్నారు. తెలంగాణ మూమెంట్‌లో ఆయన కమిట్‌మెంట్ గొప్పది అన్నారు. మానవతా విలువలను పెంపొందించడంలో వారి స్ట్రాటజీ విలువైనదన్నారు. సీనియర్ జర్నలిస్ట్ విరాహత్ అలీ మాట్లాడుతూ తెలంగాణ సమాజానికి దశాదిశా నిర్దేశించడంలో వారు కీలకపాత్ర పోషించారన్నారు. సామాజిక మేధావిగా గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. జర్నలిజంలో విలువలను పెంచి పోషించడంలో అనేకమంది జర్నలిస్టులకు మార్గదర్శకమన్నారు. సామాజిక కార్యకర్త కె.సజయ జహీర్ అనేక అంశాల మీద పనిచేశాడని వారన్నారు. ఒక కమ్యూనిటీ కి మాత్రమే పరిమితం కాకుండా అనేకమంది వ్యక్తులకు శక్తులకు దగ్గరయ్యారన్నారు. ఈ సంస్మరణ సభ కార్యక్రమంలో జహీర్ ఆలీఖాన్ కుమారులు అస్గరుద్దీన్ అలీ ఖాన్ ,ప్రక్రుద్దీన్ అలీ ఖాన్ ప్రొ:సూరేపల్లి సుజాత,అరుణోదయ విమలక్క, విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి డీఎస్ఎస్ఆర్ క్రిష్ణ, సుప్రీంకోర్టు న్యాయవాది నిరూప్ రెడ్డి, అజీజ్ పాషా,మలుపు బాల్ రెడ్డి,మంధాల భాస్కర్, పందుల సైదులు,సలీం పాషా, ముస్లీం కవి స్కైబాబా,పి.ఓ.డబ్లు సంధ్య,వెంకట్ రెడ్డి,హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జ్ఞాపకాలను పదిలంగా ఉంచేవి బహుమతులు



అపోలో ఆస్పత్రి జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ సంగీతారెడ్డి

నవతెలంగాణ-బంజారా హిల్స్

జ్ఞాపకాలను పదిలంగా ఉంచేవి బహుమతులేనని ప్రత్యేకంగా పుట్టినరోజు బహుమతి కోసం మీ వన్-స్టాప్ గమ్యంగా నిలుస్తుందని అపోలో ఆస్పత్రి జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ సంగీతా రెడ్డి అన్నారు. శనివారం కావూరిహిల్స్‌లోని బేబీ కూ ప్రీమియం గిఫ్టింగ్ స్టోర్ గ్రాండ్ ఓపెనింగ్‌కు ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా బేబీకోవో వ్యవస్థాపకురాలు దివ్య లక్ష్మీ బోరుగుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె సంగీ తారెడ్డి మాట్లాడుతూ ఇన్నోవేటివ్ గేర్ ద్వారా మహిళలు సైతం వ్యాపార,వా ణిజ్యరంగంలో రాణిస్తూ మహిళల అభివృద్ధికి తోడ్పాటు ఇవ్వాలని ఈ సందర్భంగా వారు అన్నారు.

ప్రశ్నించే వాళ్ల గొంతు నొక్కుతారా?

- రోహిన్ రెడ్డి



నవతెలంగాణ-బంజారాహిల్స్

నిరంకుశ పాలనలో నిర్బంధ అరెస్టులతో ప్రశ్నించే గొంతుకలను మక్కివేయడం సబాబు కాదని ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ సి.రోహిన్ రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చ రించారు. శనివారం బంజారా హిల్స్ లోని ఆయన నివాసంలో హౌస్ అరెస్ట్ చేయడంతో విద్యార్థుల తరపున మద్దతు ఇవ్వడానికి ప్రతిపక్షాలు కాక పోతే ఇంకెవరు వెళ్తారని 9 సం.రాలు నిద్రపోయిన ప్రభుత్వం ఎన్నికలు రాగానే హడావిడిగా నోటిఫికేషన్ వేసి డిమాండ్లను నెరవేర్చకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురిస్తుందన్నారు. గ్రూప్-2 వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి





- రానున్న ఎన్నికలలో బీసీలకు 50 శాతం టికెట్లు కేటాయించాలి
- బీసీల డిమాండ్లకు మద్దతు ఇవ్వని పార్టీలను ఓడిస్తాం
- రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య

నవతెలంగాణ-అంబర్‌పేట

వచ్చే ఎన్నికలలో బీసీలకు అన్ని రాజకీయ పార్టీలు 50 శాతం అసెంబ్లీ టికెట్లు కేటాయించాలని , దేశ జనాభాలో 56 శాతం జనాభా ఉన్న బీసీలకు చట్టసభలలో రిజర్వేషన్లు పెట్టడానికి పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. కాచిగూడ అభినందన్ హొటల్లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆర్.కృష్ణయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 24 రోజులుగా బీసీ డిమాండ్లపై ఢిల్లీలో ఆందోళనలు చేపట్టి మోడీను కలిసి బీసీల డిమాండ్లపై ప్రధానమంత్రి విధాన ప్రకటన చేయాలని కోరినట్లు ఆయన తెలిపారు. డిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్, 94 మంది పార్లమెంటు సభ్యులను, కేంద్ర మంత్రులను, ప్రతిపక్ష నేతలు కలిసి చర్చలు జరిపినట్లు వివరించారు. 14 డిమాండ్‌లపై అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలపాలని, లేనిపక్షంలో రానున్న ఎన్నికల్లో ఆయా పార్టీలకు బీసీలు గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం కల్లెపల్లి సుందరయ్య , కోట్ల శ్రీనివాస్ , వేముల రామకృష్ణ , అంగిరేకుల వరప్రసాద్ , డా కె శ్రీనివాస్ , శ్రీనివాస్ యాదవ్ , పడిల్లా సతీష్ , లింగయ్య , రామ్ దేవ్ తదితరులు పాల్గొన్నారు.

24న చలో కొల్లాపూర్

నవతెలంగాణ-అడిక్‌మెట్

పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టి చట్ట సభలలో 50 శాతం రిజర్వేషన్లు పెట్టాలని, కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తు ఆగస్ట్ - 24న కొల్లాపూర్‌లో వేలాదిమందితో బీసీల బహిరంగ సభ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు రాజ్యసభ జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య తెలిపారు. బీసీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు నీరడి భూపేష్ సాగర్ అధ్యక్షతన విద్యానగర్ బీసీభవన్‌లో వాల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఆర్ కృష్ణయ్య మాట్లా డుతూ బీసీలంటే ఉత్పత్తి కులాలు, దేశ సంపద సృష్టిస్తున్నారు. కాని సంపద అనుభవించే హక్కు, అవకాశం లేదన్నారు. నీరడి భూపేష్ సాగర్ మాట్లాడుతూ బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లను రిజర్వేషన్లు కల్పించాలని ఇందుకు రాజ్యాంగ సవరణ చేయాలన్నారు. ఈ సమావేశానికి గుజ్జ కృష్ణ, నందగోపాల్, రాజ్ కుమార్, వేముల రామ కృష్ణ, అనంతయ్య రాజేందర్, పాల్గొన్నారు.

50శాతం సీట్లు కేటాయించాలి

- మల్లికార్జున్ ఖర్గేకు వినతి



వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బీసీలకు 50 శాతం సీట్లు కేటాయించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ తంగేళ్ల పల్లి రాజ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు డిల్లీలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్య క్షులు మల్లికార్జున్‌ఖర్గేను కలిసి సమస్యలపై చర్చించి విన తిపత్రం అందజేశారు. ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో మాట్లాడుతూ జనాభాలో 56 శాతానికి పైగా ఉన్న బీసీలను గుర్తించి వారికి సీట్లు కేటాయిస్తేతేనే కాం గ్రెస్ పార్టీ బీసీల మద్ద తుతో అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీసీలను గుర్తించి సీట్లు కేటాయించే పార్టీలకే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీసీల మద్దతు ఉంటుందన్నారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాజ్య సభ సభ్యులు కృష్ణయ్య నేతృత్వంలో జాతీయ స్థాయిలో పలు రాజకీయ పార్టీలు అధినేతలను కేంద్ర మంత్రులను కలిసి బీసీల సమస్యలపై చర్చిస్తున్నట్లు తెలిపారు.

పేదలపై ఆర్థిక భారాన్ని నివారించేందుకు
మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్ నిర్మాణం

- బేగంపేటలోని పాటిగడ్డలో సెప్టెంబర్ 1వ తేదీన ప్రారంభం
- రూ.6 కోట్ల వ్యయంతో నిర్మాణం
- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-బేగంపేట్

పేద ప్రజల సౌకర్యార్థం బేగంపేటలోని పాటిగడ్డలో నిర్మిస్తున్న మల్టి పర్పస్ ఫంక్షన్ హాల్‌ను సెప్టెంబర్ 1వ తేదీన ప్రారంభించనున్నట్టు రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ వెల్లడించారు. శనివారం ఆయన వివిధ శాఖల అధికారులతో కలిసి ఫంక్షన్ హాల్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పాటిగడ్డలో అత్యధికంగా పేద ప్రజలు ఉన్నారని, దానిని దృష్టిలో ఉంచుకొని ఈ ప్రాంత ప్రజలకు మేలు చేయాలనే ఆలోచనతో రూ.6కోట్ల వ్యయంతో ఈ ఫంక్షన్ హాల్ నిర్మాణం చేపట్టినట్లు వివరించారు. పేద ప్రజలపై ఆర్థిక భారాన్ని నివారించేందుకు నిర్మిస్తున్న మల్టి పర్పస్ ఫంక్షన్ హాల్ ను పేదలకు అందు బాటులో ఉండే విధంగా అతితక్కువ ధరపై అద్దెకు ఇవ్వడం జరుగుతుందన్నారు.

ఎయిర్ లైన్స్ కాలనీ సమస్యలన్ని పరిష్కరిస్తాం : మంత్రి తలసాని

బేగంపేట డివిజన్‌లోని ఎయిర్‌లైన్స్ కాలనీలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ శనివారం వివిధ శాఖల అధికారులతో కలిసి పర్యటిం చారు. ఈ సందర్భంగా కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఎయిర్ లైన్స్ కాలనీలో సమస్యలను పరిష్కరించామని, డ్రయినేజీ, వాటర్ లైన్, రోడ్లు వంటి అనేక అభివృద్ధి పనులను వేగవంతం పూర్తి చేసిన విషయాన్ని గుర్తుచేశారు. సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. ప్రధానంగా కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరగా తన నియోజకవర్గ అభివృద్ధి నిధులతో ఏర్పాటు చేస్తామన్నారు.



కాలనీలో పార్క్‌ను ఎంతో అద్భుతంగా తీర్చిదిద్దుతామని, పార్క్‌లో చేపట్టవలసిన అభివృద్ధి పనులపై వెంటనే ప్రణాళికలను సిద్ధం చేయాలని అదే విధంగా ఓపెన్ జిమ్‌ను కూడా ఏర్పాటు చేయాలని అధికారు లను ఆదేశించారు. కాలనీ వాసులు మంత్రి దృష్టికి పలు సమస్యలను తీసుకురాగా, 2,3 నెలల్లో సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గతంలో వర్షాకాలం వచ్చిందంటే బేగంపేటలోని బ్రాహ్మణవాడి, వడ్డెరబస్తీ, మయూర్‌మార్గ్ తదితర ప్రాంతాలు వరద ముంపుకు గురయి ప్రజలు అవస్థలు పడేవారని పేర్కొన్నారు. కానీ సమగ్ర నాలా అభివృద్ధి కార్యక్రమం క్రింద రూ.65 కోట్ల వ్యయంతో బేగంపేట నాలాకు రిటైనింగ్ వాల్స్ నిర్మాణం, పూడిక తీయడం, ఆక్రమణలను తొలగించడం వంటి అభివృద్ధి పనులు చేపట్టిన ఫలితంగా ఈ సంవత్సరం వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపామని వివరిం చారు. కార్పొరేటర్ టి.మహేశ్వరి, మాజీ కార్పొరేటర్ తరుణి, జోనల్ కమిషనర్ రవి కిరణ్, డీసీ శంకర్, ఈఈ సుదర్శన్, వాటర్ వర్క్స్ సీజీఎం ప్రభు, టౌన్ ప్లానింగ్ ఏసీపీ క్రిస్టోఫర్, ఎలెక్ట్రికల్ డీఈ సుదీర్, హార్టికల్చర్ అధికారి గణేష్, స్ట్రీట్ లైట్ ఈఈ సంతోష్, బీఆర్ఎస్ నాయకులు శ్రీహరి, నరేందర్, శేఖర్, అఖిల్, ఆరీఫ్ తదితరులు ఉన్నారు. కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు నర్సింహ, కార్యదర్శి గిరిధర్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

శబ్ద కాలుష్యాన్ని సృష్టిస్తున్న వాహనాలు సీజ్

నవతెలంగాణ-కంటోన్మెంట్



ట్రాఫిక్ నిబంధనలను పాటించకుండా, సైలెన్సర్లను మార్చి శబ్ద కాలుష్యాన్ని సృష్టిస్తున్న వాహనాలపై బోయినపల్లి ట్రాఫిక్ పోలీసులు చర్యలు తీసుకున్నారు. శనివారం బోయినపల్లి పోలీసులు ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.షోరూమ్ నుండి కొనుగోలు చేసిన బైకులకు సైలెన్సర్ మార్చి శబ్ద కాలుష్యాన్ని సృష్టించిన వాహనాలను సీజ్ చేసి వాహనదారులపై కేసులు నమోదు చేశారు. పట్టుబడ బులెట్ బైక్‌ల సైలెన్సర్లను తిరిగి మార్చినట్లు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నాగయ్య తెలిపారు. ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి, ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, మితిమీరిన హారన్లు కొడుతూ షోరూం నుండి వచ్చిన సైలెన్సర్లకు బదులు వేరే సైలెన్సర్లు కలిగి వున్నా ద్విచక్ర వాహనాలను సీజ్ చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఎక్కువ శబ్దం వచ్చే సైలెన్సర్లను అమర్చి నడిపిస్తున్న పలు వాహనాలను పట్టుకుని వాటిని బోయినపల్లి ట్రాఫిక్ పోలీసులు సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో బోయినపల్లి ట్రాఫిక్ ఎస్సైలు ప్రభా కర్‌రెడ్డి, విజయ్ కాంత్ పెంటయ్య తదితర సిబంది పాల్గొన్నారు.

ఆరోగ్యకరమైన జీవనశైలియే లక్ష్యం

- ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి సీఎంవో డా.సర్దార్ జండా



నవతెలంగాణ-బంజారా హిల్స్

భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శక్తివంతమైన ఆరోగ్యకర జీవన శైలి సాధించడం అనే నినాదంతో ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి నుంచి ప్రారంభించినట్లు సీఎంవో డా.సర్దార్ జండా తెలిపారు. శనివారం ఆయన జెండా ఊపి ప్రారంభించినట్లు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బైక్ ర్యాలీ ఉదయం 6 గంటలకు అమీర్ పేట వద్ద నున్న ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి నుంచి ప్రారంభమై హుస్సేన్ సాగర్ వద్ద నున్న ట్యాంక్‌బండ్ వరకూ నిర్వహించినట్లు ఆయన తెలిపారు. జీవితంలో ఎన్నో రకాలైన పనులు చేయడానికి అవసరమైన స్వాతంత్ర్యాన్ని, మంచి ఆరోగ్యం ఎలా తీసుకొని రాగలదనే విషయాన్ని వివరించారు. ముఖ్యంగా వ్యాయామం, ఒత్తిడి లేని జీవన శైలి కొనసాగించగలగడం, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు వంటి పలు అంశాలపై అవగాహన కలిగి సాగించే జీవన శైలి అవసరమని ఆయన సూచించారు. శరీరం పలు సందర్భాలలో మనలను ఆరోగ్య సంబంధిత అంశాలపై హెచ్చరికలు జారీ చేస్తూ ఉంటుందని, వాటిని నిర్లక్ష్యం చేయకుండా గమనిస్తూ, అవసరమైతే వైద్య నిపుణులను సంప్రదించి పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ బైక్ ర్యాలీలో టైగర్ క్లబ్ సౌత్ జోన్ మోడియేటర్ ఎల్‌కె సన్నీ సింగ్, సర్బరస్ మోటార్‌సైకిల్లింగ్ లింగ్ క్లబ్ ఫౌండర్ పిజాన్, రైడర్స్ కమ్యూనిటీ ఆఫ్ ఇండియా సౌత్ ఇండియా హెడ్ శివన్ కుట్టీలతో పాటూ డా.సర్దార్, ఛీఫ్ మెడికల్ ఆఫీసర్, ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి, కె.అనిల్ రాజ్, బ్లడ్ బ్యాంక్ ఇన్‌చార్జి, ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి, నజీర్ ఖాన్, ఛీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్, సాయి చైతన్య, ప్రియాంక ప్రియ దర్శిని, బ్రాండింగ్ విభాగం, మొదలైన వారితో పాటూ ఇతర సిబ్బంది పాల్గొన్నారు. సుమారు 25 మందికి పైగా బైకర్లు తమ తమ సూపర్ బైక్స్‌తో ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

మరో స్వాతంత్ర్య పోరాటానికి విద్యార్థులు సిద్ధం కావాలి

- మాజీ జాతీయ అధ్యక్షులు వలీ ఉల్లా ఖాద్రీ
- ఏఐఎస్ఎఫ్ 88వ ఆవిర్భావ దినోత్సవం



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

మరో స్వాతంత్ర్య పోరాటానికి నేటి విద్యార్థులు సిద్ధం కావాలని, సమసమాజ స్థాపనకు కృషి చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) మాజీ జాతీయ అధ్యక్షులు వలీ ఉల్లా ఖాద్రీ పిలుపునిచ్చారు.ఏఐఎస్ఎఫ్ 88వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం హిమాయత్ నగర్ లోని, ఎస్.సత్యనారాయణరెడ్డి భవన్ వద్ద ఏర్పా టు చేసిన జెండాను వలీ ఉల్లా ఖాద్రీ ఎగుంవేశారు.అనంతరం "చదువుతూ పోరాడు-చదువుకై పోరాడు" అనే నినా దాలు చేశారు.ఈ సందర్భంగా వలీ ఉల్లా ఖాద్రీ మాట్లాడుతూ పోరాటాలు, త్యాగాలే ధ్యేయంగా ఏర్పాటైన ఈ విద్యార్థి సంఘం స్వాతంత్ర్యనంతరం ప్రభుత్వ విద్యా పరిరక్షణకై, శాస్త్రీయ విద్య, కామన్ విద్యా విధానం అమలుపై నిరంతరం పోరాటాలు సాగిస్తూ 87 సంవత్సరాలుగా విద్యార్థుల శ్రేయస్సు కోసం అశేష త్యాగాలు చేస్తూ ఆవిర్భావం నాటి నుండి నేటి వరకు దేశాన్ని ప్రగతిపథం వైపు నడిపించడానికి పోరాటాల మార్గాన్ని ఎంచుకుని గల్లి నుండి ఢీల్లీ వరకు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉద్యమాలే ఊపిరిగా, పోరాటాలే ప్రాణంగా, విద్యా రంగ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అలుపెరుగని సమరశీల పోరాటాలు చేసి దేశంలో ఎన్నో విజయాలు ఏఐఎస్ఎఫ్ సాధించిందన్నా రు. వేలాది మంది త్యాగాలు, బలిదానాల ద్వారా సాధించుకున్న స్వాతంత్ర్యాన్ని భగ్నం చేస్తూ మోడీ ప్రభుత్వం పని చేస్తోందని, విద్యార్థుల భవిష్యత్తు కాపాడాలంటే సంఘటిత పోరాటమే ఏకైక మార్గమని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మాజీ హైదరాబాద్ సహాయ కార్యదర్శి నెర్లకంటి శ్రీకాంత్, నేతలు అనీల్, సునీల్, కళ్యాణ్, వినీత్ గౌడ్, హరికృష్ణ, నజీర్, దీపక్, పవన్, మహేందర్, సుశాంత్, సాయిగౌడ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

'కాంట్రాక్టు,అసిస్టెంట్ ప్రొఫెసర్లను రెగ్యులరైజ్ చేయాలని కేటీఆర్‌కు వినతి

నవతెలంగాణ-హిమాయత్ నగర్



కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా పని చేస్తున్న వారందరినీ రెగ్యులరైజ్ చేయాలని యూనివర్సిటీ కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్ల జేఏసీ రాష్ట్ర మంత్రి కేటీఆర్ ను కోరింది. ఈ మేరకు శనివారం యూనివర్సిటీ కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్ల జేఏసీ రాష్ట్ర కో-కన్వీనర్ డాక్టర్ చిన్నాల వెంకటేశ్వర్లు, రాష్ట్ర మీడియా కో-ఆర్డినేటర్ డాక్టర్ సిహెచ్. పరంధాములు, నాయకులు డాక్టర్ మచ్చ రమేష్‌లు కలిసి రాష్ట్ర మంత్రి కేటీఆర్‌కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే కాంట్రాక్టు జూనియర్ లెక్చరర్లు, డిగ్రీ లెక్చరర్లు, పాలిటెక్నిక్ లెక్చరర్ లను ప్రభుత్వం రెగ్యులరైజ్ చేసిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.తమను అదే విధంగా రెగ్యులరైజ్ చేయాలని మంత్రిని కోరారు. రెగ్యులరైజేషన్ అంశం ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్లి తమ రెగ్యులరైజేషన్ ప్రక్రియను వెంటనే ప్రారంభించేందుకు కృషి చేయాలని వారు మంత్రిని వేడుకున్నారు.

రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు : ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

నూతన సీసీ రోడ్ పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-అంబర్‌పేట

రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. శనివారం అంబర్‌పేట డివిజన్ పరిధిలోని రఘునాథ్ నగర్ లో రూ.18 లక్షల అంచనా వ్యయంతో నూతన సీసీ రోడ్డు పనులను అంబర్‌పేట ఎమ్మెల్యే అంబర్‌పేట కార్పొరేటర్ ఇ.విజయ్‌కుమార్‌గౌడ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే రఘునాథ్‌నగర్‌లో పాదయాత్ర నిర్వహించి స్థానికంగా ఉన్న డ్రయినేజీ సమస్యను పరిశీలించి సంబంధిత అధికారికి వివరించి వెంటనే సమస్య పరిష్కారం చేయాలని ఆదేశించారు. అలాగే పరిసర ప్రాంతాల్లో ఉన్న చెత్తని ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని పారిశుధ్య సిబ్బందికి సూచించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబర్‌పేట డివిజన్‌లో ఇప్పటికే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామని, ప్రజల అవసరాల మేరకు ఇంకా అవసరమైన చోటా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలియజేశారు. కార్పొరేటర్ మాట్లాడుతూ రఘునాథ్‌నగర్‌లో సీసీ రోడ్డు పనులు ప్రారంభించామని, అంబర్‌పేట డివిజన్‌లో ప్రతిబస్తీలో అవసరమైన ప్రతి చోట నూతన డ్రయినేజీ లైన్లు మం చినీటి లైన్లు, నూతన సీసీ రోడ్లు వేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈ యాదగిరి రెడ్డి, వర్క్ ఇన్‌స్పెక్టర్ దుర్గ, రమేష్, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి జాఫర్, పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-2 అభ్యర్థులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి



- ఎస్ఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా నాయకుల డిమాండ్

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

టీఎస్‌పీఎస్‌సీ పరీక్షలను ఈనెల 29, 30వ తేదీలలో నిర్వహించే గ్రూప్-2లను మూడు నెలలు వాయిదా వేయాలని, గ్రూప్-2 అభ్యర్థుల పై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని,ఎస్ఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి కే అశోక్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని జూబ్లీ హిల్స్‌లో నిరసన నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడారు. 23వ తేదీ వరకు గురుకుల బోర్డు పరీక్షలు, జూనియర్ లెక్చరర్ల పరీక్షలు ఉన్నాయని, గ్రూప్-2 పరీక్ష ప్రిపరేషన్‌కు విద్యార్థులకు సమయం సరిపోక ఇబ్బందులకు గురవుతున్నట్లు, పరీక్ష సిలబస్ మారడంతో విద్యార్థులు ఇబ్బందికి లోనవుతున్నారన్నారు మూడు నెలలు పరీక్షలు వా యిదా వేసి అభ్యర్థులకు న్యాయం చేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న అభ్యర్థులపై, విద్యార్థి సంఘ నాయకులపై అక్రమ కేసులు బనాయించడం, లాఠీచార్జ్, అరెస్టులు చేయడం హేయమైన చర్య అన్నారు. తక్షణమే అక్రమ కేసులను ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సునీల్, నరసింహ, శ్రీను, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

వెయ్యి కోట్లతో పద్మశాలి డెవలప్‌మెంట్ అథారిటీ ఏర్పాటు చేయాలని వినతి

నవతెలంగాణ- హైదరాబాద్



పద్మశాలిల అభివృద్ధికి రూ. వెయ్యి కోట్లతో పద్మశాలి డెవలప్ మెంట్ అథారిటీ ఏర్పాటు చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు, తెలంగాణ చేనేత కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గుజ్జ సత్యం అన్నారు. మంత్రి కేటీఆర్ శనివారం పోచంపల్లిలో నేతన్న విగ్రహం ఆవిష్కరణ మహోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన సందర్భంగా ఆయనకు విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. నూతన రాష్ట్ర ఆవిష్కరణ సమయంలో 400 పైచిలుకు చేనేత సహకార సం ఘాలు ఉండగా నేడు 6 ఏండ్ల తరువాత కేవలం 160 నుండి 170 సంఘాలు మాత్రమే వృత్తి కొనసాగిస్తూ అంపశయ్యపై విలవిలలాడుతున్నాయన్నారు. సహకార సంఘాల ఎన్నికలు జరిపించి ఆ వ్యవస్థని పునరుత్తేజం చేయించాలన్నారు. పద్మశాలి సమాజ అభ్యున్నతి కోసం, అలాగే పద్మశాలీలు అన్ని రంగాల్లో ఎదుగుదలకు రూ.200 కోట్ల గ్రాంటును నైపుణ్యాల శిక్షణ అందజేయాలని వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు.రాజకీయ నైపుణ్యాల శిక్షణ, భారత రాజ్యాంగం పట్ల సాధికారికత, లీడర్‌షిప్, వ్యక్తిత్వ వికాస శిక్షణ ఇప్పించాలని మంత్రిని కోరినట్లు తెలిపారు.

ఓయూలో విద్యార్థులు పెద్ద ఎత్తున నిరసన



- పరీక్షలను వాయిదా వేయాలని బహుజన విద్యార్థి సంఘాల డిమాండ్

నవతెలంగాణ-ఓయూ

గ్రూప్-2 పరీక్షలను కనీసం మూడు నెలలు వాయిదా వేయాలని నిరుద్యోగ అభ్యర్థులు చేపట్టిన టీఎస్పీఎసి ముట్టడించిన నేపథ్యంలో టీఎస్పీఎసి ప్రభుత్వం నుంచి ఎటువంటి సమాధానం రాకపోవడంతో శనివారం బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షులు డా.ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు మద్దతుగా ఓయూలో బహుజన విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తక్ష ణమే గ్రూప్-2 పరీక్షలు వాయిదా వేయాలని విద్యార్థులు పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో బహు జన స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిగంటి వేణు గోపాల్, ఓయూ అధ్యక్షులు పోమాల అంబేద్కర్ పెద్ద ఎత్తున నిరుద్యోగులు ఈ నిరసన కార్యక్రమంలో పా ల్గొన్నారు. పులి గంటి వేణుగోపాల్, అంబేద్కర్ లు మాట్లా డుతూ అక్రమంగా అరెస్టు చేసిన బీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్య క్షులు, బహుజన విద్యార్థి సంఘాల ఛైర్మెన్ వేల్పుల సం జయ్ విద్యార్థి సంఘాల నాయకులను భేషరత్‌గా విడు దల చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా తక్షణమే గ్రూప్-2 పరీక్షలు వాయిదా వేయాలని లేని యెడల తీవ్ర పరిణామాలు వుంటాయని హెచ్చరించారు.

యుక్త వయస్సులోనే ఫెర్టిలిటీ అనే అంశంపై అవగాహన ఉండాలి

- విరించి ఆస్పత్రి చైర్‌పర్సన్, అండ్ మేనేజింగ్ ట్రస్టీ మాధవిలత



నవతెలంగాణ-బంజారాహిల్స్

మహిళలు తమ సమస్యలను ఇబ్బందులు పడకుండా దగ్గరగా ఉన్నవాళ్లతో చెప్పడం మంచిదని, ప్రస్తుత కాలంలో మహిళలు వారికున్న సమస్యలను బహిరంగంగా కాకపోయినా సన్నిహితులు, వైద్యులతో చర్చిం చుకోవాలని విరించి ఆస్పత్రి చైర్‌పర్సన్, అండ్ మేనేజింగ్ ట్రస్టీ, లతా మా ఫౌండేషన్ సభ్యులు మాధవిలత అన్నారు. శనివారం వార్షికోత్సవం సందర్భంగా బంజారాహిల్స్ విరించి ఆస్పత్రిలోని ఫెర్టిలిటీ సెంటరక్షలోని తల్లులైన పలువురు మహిళలు వారి పిల్లలతో ఘనంగా నిర్వ హించారు. ఫెర్టిలిటీ స్పెషలిస్టు,ఫెర్టిలిటీ సెంటర్ డా.దుర్గ మాట్లాడుతూ యుక్త వయస్సులోనే ఫెర్టిలిటీ అనే అంశంపై అవగాహన కలిగి ఉండడం ఎంత ఆవశ్యకతతో కూడిన అంశమని, ఫెర్టిలిటీ సంబంధించిన పరీక్షలను యుక్తవయస్సులోనే నిర్వహించాల్సిన అవసరం ఉందని సూచించారు. సాధారణ పరిస్థితులలో పిల్లలు లేని దంపతులకు ఇపుడు ఆధునిక వైద్య శాస్త్రంలో ఎన్నో రకములైన చికిత్సలు అందుబాటులో ఉన్నాయని ఆమె తెలిపారు. దాంపత్య సంబంధిత ఆరోగ్య సమస్యలు ఏర్పడినపుడు నిపుణులైన వైద్యులను సంప్రదించి సమస్యకు తగిన పరిష్కార మార్గాన్ని కనుగొనాలని ఆమె సూచించారు. మాధవి లత మాట్లాడుతూ దంపతులు తమ పిల్లలలో ఆడ, మగ అనే తేడాలు చూపించకుండా అందరికీ సరిసమానమైన అవకాశాలు అందించాలని సూచించారు. నేటి ఆధునిక సమాజంలో ఆడ పిల్లలు, మగ పిల్లలతో సమానంగా అన్ని రకములైన కుటుంబ బాధ్యతలను పోషించడంలో ముందంజలో ఉన్నారని పేర్కొన్నారు. అంతే గాకుండా నేటి సమాజంలో తల్లితండ్రులు తమ పిల్లలకు మంచి ఆదర్శాలను అందజేసి వారిని మంచి పౌరులుగా తీర్చిదిద్దాలని విజ్ఞప్తి చేశారు. చివరగా సీఈఓ డా.సాయి రవి శంకర్ మాట్లాడుతూ నేటి ఆధునిక జీవన శైలి కారణంగా ఏర్పడుతున్న వైపరీత్యాల వలన ఫెర్టిలిటీ సామర్థ్యంపై ఎలా ప్రభావం పడుతుందనే విషయాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో ఫెర్టిలిటీ వైద్యులు,నర్సింగ్, పారామెడికల్ సిబ్బంది, రోగులు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

బదిలీలపై టీచర్ల నిరసన

నవతెలంగాణ-బంజారాహిల్స్



ఉపాధ్యాయ బదిలీలలో జరుగుతున్న అన్యాయాలపై ఆదివారం ఇందిరాపార్క్ వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నట్లు తెలంగాణ నాన్ స్పౌజ్ టీచర్స్ అసోసియేషన్ (టీఎన్ఎస్‌టీఏ) తెలిపింది. శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అసోసి యేషన్ అధ్యక్షుడు కోపిల శేకర్, ప్రధాన కార్యదర్శులు సక్కుబాయి మాట్లాడారు. జీవో నెంబర్ 317 కింద చేపడుతున్న స్పౌజ్ బదిలీలలో పాటి స్తున్న ప్రత్యేక నిబంధనల నాన్‌స్పౌజ్ టీచర్లకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, బయటికి స్పౌజ్ బదిలీలని చెబుతున్నా ఉద్దేశపూర్వకంగా పట్టణ ప్రాంతాలకు బదిలీలపై వెళ్తున్నారన్నారు. దీంతో ప్రభుత్వంపై ఆర్థిక భారంతో పాటు నాన్ స్పౌజ్ లకు బదిలీలకు అవకాశం లేకున్నా పోతుందని అన్నారు. ఇప్పటికే ఈ విషయంపై న్యాయస్థానాన్ని ఆశ్రయించామని తమ సమస్యను పూర్తిస్థాయిలో ప్రభుత్వానికి తెలియజేసే నిమిత్తం ఆదివారం భారీ నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి మహేష్, కస్తూరిబాయి తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

- ఆటో యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు కొమరెల్లి బాబు



నవతెలంగాణ-ఓయూ

ఆటో యూనియన్ డ్రైవర్ల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆటో యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు కొమరెల్లి బాబు డిమాండ్ చేశారు. మెట్టుగూడ డివిజన్‌లోని మైలార్గడ్డ స్టాండ్‌పై జరిగిన ఆటో డ్రైవర్ల సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓలా, ఉబర్ సంస్థలు రావడం వల్ల ఆటో డ్రైవర్లు ఆటోలు నడవక తీవ్ర ఇబ్బందులకు గురవుతు న్నారని, తక్షణమే ఓలా, ఉబర్‌ను హైదరాబాదులో నిషేధించాలని, డ్రైవర్లకు సంక్షేమ దృష్టిలో ఉంచుకొని సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి లేనియెడల పెద్ద ఎత్తున హైదరాబాద్ మహానగరాన్ని స్తంభింప చేస్తామని హెచ్చరించారు.

మైలార్ గడ్డ నూతన కమిటీ ఎన్నిక: మైలార్గడ్డ ఆటో స్టాండ్ నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా జె.రాములు, కార్యదర్శి పి.బిక్షపతి, ఉపా ధ్యక్షులుగా యాకయ్య, సిల్వర్ శివ,ఆర్గనైజర్ గా టి.కుమార్ ఎన్నుకున్నారు.ఈకార్యక్రమంలో ఆటో యూనియన్ హైదరాబాద్ జిల్లా డిప్యూటీ సెక్రెటరీషేక్ లతీఫ్, జైరిపోతుల కుమార్, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

ఆసియా చాంప్ భారత్

- ఫైనల్లో మలేషియాపై 4-3తో గెలుపు
- నాల్గోసారి టైటిల్ అందుకున్న టీమ్ ఇండియా
- హాకీ ఆసియా చాంపియన్స్ ట్రోఫీ

నవతెలంగాణ-చెన్నై



హాకీ ఇండియా అదరగొట్టింది. టైటిల్ పోరులో మలేషియాను మట్టికరిపించి నాల్గోసారి ఆసియా చాంపియన్స్ ట్రోఫీ విజేతగా అవతరించింది. ఆద్యంతం రసవత్తరంగా సాగిన అంతిమ సమరంలో ఆతిథ్య టీమ్ ఇండియా అద్వితీయ ప్రదర్శన చేసింది. తొలి అర్థ భాగం ఆట ముగిసేసరికి 1-3తో వెనుకంజలో నిలిచిన భారత్... గొప్పగా పుంజుకుంది. 4-3తో మలేషియాను చిత్తు చేసి ఆసియా టైటిల్ సొంతం చేసుకుంది. జుగ్‌రాజ్ సింగ్, హర్మన్‌ప్రీత్ సింగ్, గుర్జంత్ సింగ్, ఆకాశ్‌దీప్ సింగ్‌లు భారత్‌కు గోల్స్ కొట్టారు. భారత్ చాంపియన్స్‌గా నిలువగా.. మలేషియా రన్నరప్‌తో సరిపెట్టుకుంది. కాంస్య పతకం కోసం జరిగిన పోరులో దక్షిణ కొరియాపై జపాన్ 5-3తో గెలుపొందింది.

ఆరంభంలో తడబాటు

గ్రూప్ దశలో మలేషియాను 5-0తో చిత్తు చేసిన హాకీ ఇండియా.. టైటిల్ పోరులో ఫేవరేట్‌గా బరిలోకి దిగింది. కానీ అంచనాల మేరకు మన్‌ప్రీత్‌సేన రాణించలేదు. మిడ్ ఫీల్డ్‌లో అసలు ఏమాత్రం ఆకట్టుకోలేదు. టీమ్ ఇండియా తప్పిదాలను సొమ్ము చేసుకున్న మలేషియా తొలి 30 నిమిషాల్లోనే మూడు గోల్స్ కొట్టింది. ఆతిథ్య జట్టును, అభిమానులను షాక్‌లోకి నెట్టింది. 9వ నిమిషంలో భారత్‌కు పెనాల్టీ కార్నర్ లభించగా.. మన్‌ప్రీత్ ఫీల్డ్‌లో లేకపోవటంతో జుగ్‌రాజ్ సింగ్ పీసీని గోల్‌గా మలిచాడు. భారత్‌ను 1-0తో ముందంజలో నిలిపాడు. కానీ 14వ నిమిషంలో అబు కమల్ అజ్రాయ్ గోల్ కొట్టి స్కోరు సమం చేశాడు. వరుసగా పెనాల్టీ కార్నర్‌లను సాధించిన మలేషియా 18వ నిమిషంలో రహీం, 28వ నిమిషంలో అమీనుద్దీన్ మహ్మద్ పీసీ గోల్స్‌తో 3-1తో తిరుగులేని ఆధిక్యం సాధించింది. 30 నిమిషాల ఆట అనంతరం ఆతిథ్య జట్టు రెండు గోల్స్ వెనుకంజలో నిలిచింది.

ఖతర్నాక్ షో

ద్వితీయార్థంలో హాకీ ఇండియా రెచ్చిపోయింది. తొలి రెండు క్వార్టర్లకు భిన్నమైన ప్రదర్శన కనబరిచింది. మిడ్‌ఫీల్డ్‌ను నియంత్రణలోకి తీసుకుని మలేషియాను ఉక్కిరిబిక్కిరి చేసింది. 45వ నిమిషంలో రెండు గోల్స్‌తో స్కోరు సమం చేసింది. హర్మన్‌ప్రీత్ సింగ్, గుర్జంత్ సింగ్ వరుస గోల్స్‌తో మలేషియాకు కోలుకోలేని షాక్ ఇచ్చారు. ఇక మరో నాలుగు నిమిషాల్లో ఆట ముగుస్తుందనగా ఆకాశ్‌దీప్ సింగ్ అదిరే ముగింపు అందించాడు. 56వ నిమిషంలో మెరుపు గోల్‌తో భారత్‌ను 4-3తో ముందంజలోకి తీసుకెళ్లాడు. 60 నిమిషాల ఆట అనంతరం ఓ గోల్ ఆధిక్యంలో నిలిచిన టీమ్ ఇండియా నాల్గోసారి ఆసియా చాంపియన్స్ ట్రోఫీని సొంతం చేసుకుంది.

ఫైనల్లో కిరాక్ హైదరాబాద్

- సెమీస్‌లో రోహతక్ రౌడీస్‌పై గెలుపు
- నేడు ఫైనల్లో కోచి కెడి'ఎస్‌తో ఢీ

ప్రొ పంజా లీగ్



న్యూఢిల్లీ : ప్రొ పంజా లీగ్ (ఆర్మ్ రెజ్లింగ్)లో కిరాక్ హైదరాబాద్ ఫైనల్లోకి ప్రవేశించింది. గ్రూప్ దశలో అగ్రస్థానంలో నిలిచిన కిరాక్ హైదరాబాద్ శనివారం న్యూఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇండోర్ స్టేడియంలో రోహతక్ రౌడీస్‌తో జరిగిన సెమీఫైనల్లో 20-18తో ఉత్కంఠ విజయం నమోదు చేసింది. అండర్ కార్డ్‌లో నాలుగు గేముల్లో కిరాక్ హైదరాబాద్ రెండు గెలుపొందగా.. మెయిన్ కార్డ్‌లోనూ అదే పునరావృతమైంది. కిరాక్ హైదరాబాద్ చాలెంజ్ గేమ్ సహా మరో గేమ్‌లో గెలుపొందగా.. రోహతక్ సైతం రెండు విజయాలతో సమవుజ్జీగా నిలిచింది. పూర్తి మ్యాచ్ అనంతరం 18-18తో స్కోర్లు సమమయ్యాయి. దీంతో విజేతను టైబ్రేకర్ ద్వారా తేల్చారు. కె.ఎస్ మధుర, స్టీవ్ థామస్, అస్కర్ అలీ టైబ్రేకర్‌లో ప్రత్యర్థులను పిన్ డౌన్ చేయటంతో.. కిరాక్ హైదరాబాద్ 20-18తో గెలుపొంది ఫైనల్స్‌కు చేరుకుంది. మరో సెమీస్‌లో ముంబయి మజిల్‌పై కోచి కెడి'ఎస్ గెలుపొందింది. నేడు జరిగే టైటిల్ పోరులో కోచి కెడి'ఎస్‌తో కిరాక్ హైదరాబాద్ తలపడనుంది.

జైస్వాల్, గిల్ దంచికొట్టారు

నాల్గో టీ20లో భారత్ ఘన విజయం

2-2తో సిరీస్ సమం చేసిన హార్దిక్ సేన

యువ బ్యాటర్లు వీరంగం చేశారు. యశస్వి జైస్వాల్ (84 నాటౌట్), శుభ్‌మన్ గిల్ (77) భారీ అర్థ సెంచరీలతో దండయాత్ర చేయగా నాల్గో టీ20లో ఆతిథ్య వెస్టిండీస్‌పై భారత్ ఘన విజయం సాధించింది. ఓపెనర్ల విశ్వరూపంతో 179 పరుగుల లక్ష్యాన్ని హార్దిక్‌సేన 17 ఓవర్లలోనే ఊదేసి సిరీస్‌ను 2-2తో సమం చేసింది.



నవతెలంగాణ-లాడర్‌హిల్

యశస్వి జైస్వాల్ (84 నాటౌట్, 51 బంతుల్లో 11 ఫోర్లు, 3 సిక్స్‌లు), శుభ్‌మన్ గిల్ (77, 47 బంతుల్లో 3 ఫోర్లు, 5 సిక్స్‌లు) కండ్లుచెదిరే ఇన్నింగ్స్‌లతో పరుగుల మోత మోగించారు. 179 పరుగుల ఛేదనలో యువ ఓపెనర్లు తొలి వికెట్‌కు 165 పరుగుల భారీ భాగస్వామ్యం నమోదు చేయటంతో టీమ్ ఇండియా అలవోకగా విజయం సాధించింది. మరో 18 బంతులు మిగిలి ఉండగానే 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ 20 ఓవర్లలో 8 వికెట్లకు 178 పరుగులు చేసింది. షిమ్రోన్ హిట్‌మయర్ (61, 39 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్స్‌లు), షాయ్ హోప్ (45, 29 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) రాణించారు. యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు అందుకున్నాడు.

కుల్దీప్ మాయ : కుల్దీప్ యాదవ్ (2/28) మాయజాలంతో వెస్టిండీస్ తొలుత 178 పరుగులే చేసింది. బ్యాటింగ్ పిచ్‌పై భారత బౌలర్లు అద్భుతంగా రాణించారు. పేసర్ అర్షదీప్ సింగ్ (3/38) సైతం మెరువటంతో 123/7తో వెస్టిండీస్ కష్టాల్లో కూరుకుంది. కానీ ఆరంభంలో షాయ్ హోప్ (45), చివర్లో హిట్‌మయర్ (61) విండీస్‌ను ఆదుకున్నారు. తొలి మూడు మ్యాచుల్లో విఫలమైన హిట్‌మయర్.. లాడర్‌హిల్‌లో మెరిశాడు. నాలుగు సిక్సర్లు, మూడు సిక్సర్లతో 35 బంతుల్లోనే అర్థ సెంచరీ సాధించాడు. డెత్ ఓవర్లతో ధనాధన్ మెరుపులతో వెస్టిండీస్ మెరుగైన స్కోరు సాధించింది.

ఓపెనర్లే ఊదేశారు! : కరీబియన్ టూర్‌లో నిలకడగా బ్యాటర్లు విఫలం కావటం, లాడర్‌హిల్‌లో రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేసిన జట్టుకు విజయావకాశాలు తక్కువగా ఉండటంతో భారత్‌పై కాస్త ఒత్తిడి కనిపించింది. కానీ కెరీర్ రెండో టీ20 ఆడుతున్న యశస్వి జైస్వాల్ (84 నాటౌట్) ఆరంభం నుంచీ బౌండరీల మోత మోగించాడు. శుభ్‌మన్ గిల్ మరో ఎండ్‌లో ఆచితూచి ఆడగా.. జైస్వాల్ దండయాత్ర చేశాడు. కాస్త సమయం తీసుకున్న తర్వాత గిల్ సైతం దూకుడుగా ఆడటంతో స్కోరు బోర్డు ఉరకలెత్తింది. పోటాపోటీగా బౌండరీలు బాదిన గిల్, యశస్వి తొలి వికెట్‌కు 165 పరుగుల భారీ భాగస్వామ్యం అందించారు. గిల్ 3 ఫోర్లు, మూడు సిక్సర్లతో 30 బంతుల్లో అర్థ సెంచరీ సాధించగా, జైస్వాల్ 9 ఫోర్లతో 33 బంతుల్లో తొలి ఫిఫ్టీ అందుకున్నాడు. చివర్లో గిల్ నిష్క్రమించినా.. తెలుగు తేజం తిలక్ వర్మ (7 నాటౌట్) తోడుగా యశస్వి జైస్వాల్ లాంఛనం ముగించాడు.

స్కోరు వివరాలు :

వెస్టిండీస్ ఇన్నింగ్స్ : 178/8 (హిట్‌మయర్ 61, హోప్ 45, అర్షదీప్ 3/38, కుల్దీప్ 2/28)

భారత్ ఇన్నింగ్స్ : 179/1 (యశస్వి జైస్వాల్ 84, శుభ్‌మన్ గిల్ 77, షెఫర్డ్ 1/35)



నేడు సిరీస్ డిసైడర్

భారత్, వెస్టిండీస్ సిరీస్ నిర్ణయాత్మక మ్యాచ్ నేడే. తొలి రెండు మ్యాచుల్లో విండీస్, తర్వాతి రెండు మ్యాచుల్లో భారత్ నెగ్గటంతో నిర్ణయాత్మక ఐదో మ్యాచ్‌లో సిరీస్ ఫలితం తేలనుంది. హార్దిక్ సారథ్యంలో 4 సిరీస్‌లు ఆడిన భారత్ నాలుగింటా గెలుపొందింది. మ్యాచ్ రాత్రి 8 గంటలకు ఆరంభం.

జిమ్నాస్టిక్స్‌ను నాశనం చేశారు!

సాయ్ రూల్స్‌పై దీప కోచ్ నంది ఆగ్రహం



న్యూఢిల్లీ : భారత జిమ్నాస్టిక్స్‌ను నాశనం చేస్తున్నారు. జీవితంలో ఏ ఒక్క అథ్లెట్‌కు శిక్షణ ఇవ్వని వ్యక్తులు సైతం క్షేత్రస్థాయి పరిస్థితులపై అవగాహన లేకుండా నిబంధనలు రూపొందిస్తున్నారు. అర్థ రహిత రూల్స్ కారణంగా అత్యుత్తమ జిమ్నాస్ట్‌లు ఆసియా క్రీడల్లో పోటీపడలేని దుస్థితి వచ్చిందని స్టార్ జిమ్నాస్ట్ దీప కర్మాకర్ కోచ్ బిశ్వేశ్వర్ నంది ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఉదయం మూడు గంటల పాటు కఠోర సాధన చేసిన అనంతరం కన్నీంటి పర్యంతమైన దీప కర్మాకర్.. ఆసియా క్రీడల జట్టులో చోటు దక్కకపోయినా.. సాధన కొనసాగిస్తానని కోచ్‌తో తెలిపింది.

దీపపై వేటు : రియో ఒలింపిక్స్‌లో పతకానికి అత్యంత చేరువగా ఆగిపోయిన దీప కర్మాకర్.. డోపింగ్ నిషేధం కారణంగా గత రెండేండ్లు పోటీలకు దూరమైంది. తాజాగా నిషేధం ఎత్తివేయటంతో భువనేశ్వర్‌లో జరిగిన జాతీయ సెలక్షన్ ట్రయల్స్‌కు హాజరైంది. ట్రయల్స్‌లో దీప కర్మాకర్ అత్యుత్తమ ప్రదర్శన చేసింది. ఆసియా క్రీడల భారత జట్టులో చోటు దక్కించుకుంది. కానీ భారత జిమ్నాస్టిక్స్ సమాఖ్య పంపించిన జాబితా నుంచి దీప కర్మాకర్ పేరును భారత క్రీడా ప్రాధికార సంస్థ (సాయ్) అధికారులు తొలగించారు. నూతన నిబంధనల ప్రకారం 2018 జకర్తా ఆసియా క్రీడల్లో ఎనిమిదో స్థానంలో నిలిచిన జిమ్నాస్ట్‌తో సమానమైన ప్రదర్శన చేయాలి. గత ఏడాది కాలంలో చేసిన ప్రదర్శనను ఇందుకు ప్రామాణికంగా తీసుకుంటారు. సెలక్షన్ ట్రయల్స్‌లో దీప కర్మాకర్ సాధించిన స్కోరు పరిగణనలోకి తీసుకుంటే.. అంతకంటే మెరుగ్గానే ఉంది. కానీ సాయ్ అధికారులు దీప కర్మాకర్ గత ఏడాది కాలంలో ఎటువంటి పోటీల్లో పాల్గొనలేదనే కారణంగా ఆమెను జట్టు నుంచి తప్పించారు.

దీప కర్మాకర్‌ను ఆసియా క్రీడల జట్టు నుంచి తప్పించటంపై భారత జిమ్నాస్టిక్ సమాఖ్య బాధ్యత నుంచి తప్పుకుంది. 'జాతీయ ట్రయల్స్‌కు ముందు సాయ్ రూల్స్ విస్పష్టంగా లేవు. వాటిని ఏ విధంగానైనా అన్వయించుకోవచ్చు. దీప కర్మాకర్ ఆసియా క్రీడలకు అర్హత సాధించిందనే అనుకున్నాం. కానీ, క్రీడాశాఖ తీసుకున్న నిర్ణయాన్ని మేము సవాల్ చేయలేమని' జిఎఫ్ఐ అధ్యక్షుడు సధీర్ మిట్టల్ తెలిపారు. ఆసియా క్రీడల్లో దీప కర్మాకర్ పతకం సాధించగల అథ్లెట్. పోటీల్లో ఆమె అత్యుత్తమ ప్రదర్శన చేయగలదని దీప ప్రాక్టీస్ చూసిన వాళ్లు ఎవరైనా చెప్తారు. దీప కర్మాకర్‌ను ఎంపిక చేసేందుకు ఇంకా సమయం ఉంది. క్రీడాశాఖ మంత్రి ఈ అంశంలో జోక్యం చేసుకోవాలని బిశ్వేశ్వర్ నంది పేర్కొన్నారు.

అది నిజం కాదు!

ఇన్‌స్టాగ్రామ్ ఆదాయంపై కోహ్లి



న్యూఢిల్లీ : సోషల్ మీడియాలో పోస్టుల ద్వారా ఆదాయం ఆర్జిస్తున్న క్రీడాకారుల్లో భారత స్టార్ విరాట్ కోహ్లి ప్రపంచంలోనే మూడో స్థానంలో నిలిచాడని ఓ ఆన్‌లైన్ మార్కెటింగ్ సంస్థ ఓ నివేదికలో వెల్లడించిన సంగతి తెలిసిందే. ఆ సంస్థ గణాంకాల ప్రకారం విరాట్ కోహ్లి ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రతి పోస్టుకు రూ.11.45 కోట్లు ఆర్జిస్తున్నాడు. ఫుట్‌బాల్ సూపర్‌స్టార్స్ క్రిస్టియానో రొనాల్డో, లియోనల్ మెస్సి మాత్రమే విరాట్ కోహ్లి కంటే ముందున్నారు. ఇక ప్రపంచవ్యాప్తంగా టాప్-25 జాబితాలో భారత్ నుంచి విరాట్ కోహ్లి ఒక్కడే చోటు దక్కించుకున్నాడు. అయితే, ఈ జాబితాపై విరాట్ కోహ్లి ట్విట్టర్ వేదికగా స్పందించాడు. ప్రతి పోస్టుకు రూ.11.45 కోట్లు ఆర్జిస్తున్నాననే గణాంకాలు వాస్తవం కాదని వివరణ ఇచ్చాడు. ' నా జీవితంలో నేను పొందినవాటికి అందరికీ ఎంతో కృతజ్ఞుడిని. సోషల్ మీడియాలో నేను ఆర్జిస్తున్న ఆదాయంపై వస్తున్న వార్తల్లో ఎటువంటి వాస్తవం లేదు' అని విరాట్ కోహ్లి ట్వీట్ చేశాడు. వెస్టిండీస్‌తో టెస్టు, వన్డే సిరీస్ అనంతరం విశ్రాంతి తీసుకున్న విరాట్ కోహ్లి.. ఆసియా కప్ కోసం సన్నద్ధం అవుతున్నాడు.

ఆసియా గేమ్స్‌కు ప్రాబబుల్స్‌లో రాణికి దక్కని చోటు



న్యూఢిల్లీ : ఆసియా క్రీడల ప్రాబబుల్స్‌లో భారత మాజీ కెప్టెన్ రాణి రాంపాల్‌కు చోటు దక్కలేదు. ఆసియా క్రీడలకు 34 మందితో కూడిన ప్రాబబుల్స్‌ను హాకీ ఇండియా శనివారం ప్రకటించింది. ఆసియా క్రీడల శిక్షణ శిబిరం ఆదివారం మొదలై సెప్టెంబర్ 18న ముగియనుంది.

నవచిత్రం

నవ్విస్తూనే భయ పెట్టే భూతాల బంగ్లా

తమిళ నటుడు సంతానం హీరోగా నటించిన హిలేరియస్ యూనిక్ హర్రర్ కామెడీ ఎంటర్‌టైనర్ 'డీడీ రిటర్న్స్'. సురభి హీరోయిన్‌గా నటించిన ఈ చిత్రానికి యస్. ప్రేమ్ ఆనంద్ దర్శకత్వం వహించారు. ఆర్కే ఎంటర్‌టైన్‌మెంట్ పై సి. రమేష్ కుమార్ నిర్మించిన ఈ చిత్రం జూలై 29న తమిళంలో విడుదలై బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకుని, ఇప్పటికీ సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది. ఇప్పుడు ఈ చిత్రం తెలుగు ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.

ప్రతిష్టాత్మక నిర్మాణ, డిస్ట్రిబ్యూషన్ సంస్థ సూపర్ గుడ్ ఫిలిమ్స్ బ్యానర్ పై నిర్మాతలు ఆర్ బి చౌదరి, ఎన్ వి ప్రసాద్ ఈనెల 18న ఈ చిత్రాన్ని 'డీడీ రిటర్న్స్ భూతాల బంగ్లా' పేరుతో తెలుగులో గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో యూనిట్ తెలుగు ట్రైలర్‌ని లాంచ్ చేసింది.



సురభి, సంతానం

హీరో సంతానం మాట్లాడుతూ.. 'నా సినిమాని తెలుగులో విడుదల చేయడం నా డ్రీమ్. మంచి ప్రాజెక్ట్ కోసం ఎదురుచూశాను. నా సినిమా విడుదలైతే అందరూ ఎంజాయ్ చేసేలా ఉండాలని అనుకున్నాను. ఇప్పుడు 'డీడీ రిటర్న్స్ భూతాల బంగ్లా' చిత్రంతో తెలుగులోకి రావడం ఆనందంగా వుంది. అందరూ ఎంజాయ్ చేసే చిత్రమిది. తెలుగు ప్రేక్షకులు రియల్ సినిమా లవర్స్. ఇక్కడి ప్రేక్షకుల ప్రేమ ప్రోత్సాహంతో 'ఆర్ఆర్ఆర్' ఆస్కార్‌ని సాధించింది. ఒక మంచి చిత్రాన్ని మీ ముందుకు తీసుకొస్తున్నాం. ఇదొక రోలర్ కోస్టర్ ఫన్ రైడ్. హర్రర్ కామెడీ విత్ గేమ్‌తో ఉన్న ఈ చిత్రాన్ని పిల్లలు కూడా చాలా ఎంజాయ్ చేస్తారు. చాలా యూనిక్‌గా ఉంటూ ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇస్తుంది' అని తెలిపారు. 'తెలుగులోనూ ఈ సినిమా పెద్ద హిట్ అవుతుందని ఆశిస్తున్నాం. సంతానంతో పని చేయడం గొప్ప అనుభవం' అని సురభి చెప్పారు.

దర్శకుడు ప్రేమ్ ఆనంద్ మాట్లాడుతూ,'ఇది నా మొదటి చిత్రం. ఈ చిత్రం తెలుగులో విడుదల కావడం గౌరవంగా భావిస్తున్నాను. ఇది చాలా జాయ్ ఫుల్ మూవీ. ఫ్యామిలీ, కిడ్స్ ప్రత్యేకంగా ఎంజాయ్ చేస్తారు' అని అన్నారు. 'ఈ చిత్రం సంతానం కెరీర్‌లోనే బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది. దాదాపు నలభై కోట్లు కలెక్ట్ చేసింది. ఇంటిల్లాపాది చూడదగ్గ చిత్రమిది. తమిళ్ లానే తెలుగు ప్రేక్షకులకు కూడా ఇది బాగా నచ్చుతుంది' అని నిర్మాత ఎన్వీ ప్రసాద్ చెప్పారు. మరో నిర్మాత వాకాడ అప్పారావు మాట్లాడుతూ, 'ట్రైలర్ అద్భుతంగా ఉంది. ఇలాంటి సినిమాలు రావడం అరుదు' అని తెలిపారు.

సరికొత్త అనుభూతినిచ్చే చిత్రం

ఎస్‌విఆర్ ప్రొడక్షన్, ఎస్ఐడిఎస్ క్రియేటివ్ వరల్డ్ బ్యానర్లపై నవీన్ కురవ, కిరణ్ కురవ సంయుక్తంగా నిర్మిస్తున్న తాజా చిత్రం 'ఏం చేస్తున్నావ్'. భరత్ మిత్ర దర్శకత్వంలో విజయ్ రాజ్ కుమార్, నేహా పఠాని ఇందులో హీరో, హీరోయిన్లుగా నటిస్తున్నారు. గోపి సుందర్ సంగీత సారథ్యంలో వస్తున్న ఈ చిత్రానికి సంబంధించిన పాటలు ఇప్పటికే విడుదలై శ్రోతల్ని ఆకట్టుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా మూవీ టీజర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ వేడుకకు హీరో శ్రీ విష్ణు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ, "ఏం చేస్తున్నావ్' ఇది నా జీవితంలోనూ ఎక్కువగా ఎదురైన ప్రశ్న. ఇందులో చాలా అర్థాలు ఉంటాయి.



ఈ సినిమాకి పెట్టిన టైటిల్, టీజర్ బాగున్నాయి. గోపి సుందర్ మ్యూజిక్, సాంగ్స్ చాలా బాగున్నాయి. డైరెక్టర్ భరత్‌కు మంచి విజన్ ఉంది. తను మంచి స్టోరీ టెల్లర్ అవుతాడు. అలాగే హీరో మంచి విజయం సాధించాలి. ఈనెల 25న అందరూ తప్పకుండా థియేటర్లో ఈ చిత్రం చూడాలని కోరుకుంటున్నా' అని తెలిపారు. డైరెక్టర్ భరత్ మిత్ర మాట్లాడుతూ, 'ఈ సినిమా 18- 30 వయసు గల వారికి బాగా కనెక్ట్ అవుతుంది. మంచి సినిమా తీశాం. థియేటర్లోకి ఎంతమంది వచ్చినా.. వచ్చినవారు కచ్చితంగా మంచి అనుభూతితో థియేటర్ నుండి బయటకి వెళ్తారు' అని అన్నారు. సినిమా మస్త్ ఉంటదని, ఫస్ట్ ఆఫ్ డీసెంట్‌గా ఉంటుందని, సెకండ్ హాఫ్ తల తిప్పుకోలేని సన్నివేశాలు ఉంటాయని హీరో విజయ రాజ్ కుమార్ తెలిపారు. సినిమాలో ప్రతి పది నిమిషాలకు ఒక హై ఉంటుందని, హాలీవుడ్ సినిమాలో కూడా చూడని ఒక హెలికాప్టర్ సీక్వెన్స్ ఉంటుందని ఆయన చెప్పారు.

అంచనాలకు మించి..



రామ్, శ్రీలీల

హీరో రామ్ పోతినేనితో 'అఖండ' బ్లాక్‌బస్టర్ విజయం తర్వాత బోయపాటి శ్రీను తెరకెక్కిస్తున్న మాస్ యాక్షన్ పాన్ ఇండియా ఎంటర్‌టైనర్ 'స్కంద- ది ఎటాకర్'. శ్రీలీల కథానాయికగా నటిస్తున్న ఈ సినిమా షూటింగ్ ఇటీవల పూర్తయ్యింది. ఇప్పటికే సినిమాకు సంబంధించిన ప్రమోషన్ కార్యక్రమాలు జోరుగా జరుగుతున్నాయి. టైటిల్ గ్లింప్స్‌కు అద్భుతమైన స్పందన లభించగా, తమన్ స్కోర్ చేసిన ఫస్ట్ సింగిల్ మ్యూజిక్ చార్ట్‌లలో టాప్‌లో ఉంది. దీంతో మేకర్స్ ఆఫ్‌లైన్ ప్రమోషన్‌లను ప్రారంభించారు. ఈ ఫిల్మ్ స్టాండీలు విడుదలయ్యాయి, అన్ని చోట్ల ఏర్పాటు చేయబడ్డాయి. స్టాండీ ఇమేజస్ ఒకదానిలో రామ్ యాక్షన్-ప్యాక్డ్ అవతార్‌లో కనిపిస్తున్నారు. మరొక ఇమేజ్ రామ్, శ్రీలీల రొమాంటిక్ కెమిస్ట్రీని ప్రజెంట్ చేస్తోంది. యాక్షన్ పోస్టర్ మాస్‌ని ఆకట్టుకుంటే, రొమాంటిక్ పోస్టర్ ఫ్యామిలీ ఆడియన్స్‌ని మెప్పిస్తుంది.

ఈ సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి, సినిమా చూడాలనే క్యూరియాసిటీని మరింత పెంచడానికి రెగ్యులర్ అప్‌డేట్‌లతో ముందుకు రావాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.

శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై అత్యున్నత సాంకేతిక ప్రమాణాలు, నిర్మాణ విలువలతో భారీ బడ్జెట్‌తో శ్రీనివాస చిట్టూరి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి సంతోష్ డిటాకే కెమెరామెన్‌గా పని చేస్తున్నారు. ఈ చిత్రాన్ని జీ స్టూడియోస్ సౌత్, పవన్ కుమార్ సమర్పిస్తున్నారు.

తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో సెప్టెంబర్ 15న ప్రపంచ వ్యాప్తంగా ఈ సినిమా విడుదల కానుంది.

కదిలించే ఎమోషనూ ఉంది

సయ్యద్ సోహైల్ రియాన్, రూపా కొడవాయుర్ జంటగా నటిస్తున్న చిత్రం 'మిస్టర్ ప్రెగ్నెంట్'. ఈ సినిమా అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని ఈ నెల 18న రిలీజ్‌కు రెడీ అవుతోంది.

ప్రముఖ పంపిణీ సంస్థ మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూషన్ ద్వారా ఈ సినిమా నైజాంలో విడుదల కానుంది. ఈ చిత్రాన్ని మైక్ మూవీస్ పతాకంపై దర్శకుడు శ్రీనివాస్ వింజనంపాటి రూపొందించారు. తాజాగా ఈ సినిమా నుంచి 'ఉల్టా పల్టా..' సాంగ్‌ను మీడియా ప్రతినిధుల చేతుల మీదుగా మేకర్స్ రిలీజ్ చేశారు.



సోహైల్ రియాన్, రూపా కొడవాయుర్

ఈ కార్యక్రమంలో దర్శకుడు శ్రీనివాస్ వింజనంపాటి మాట్లాడుతూ, 'ఈ కాన్సెప్ట్ క్రియేట్ చేసేందుకు నా రియల్ లైఫ్ ఇన్సిడెంట్స్‌ను స్ఫూర్తిగా తీసుకున్నాను. నా వైఫ్ ప్రెగ్నెంట్‌గా ఉన్నప్పుడు అన్ని దగ్గరుండి చూసుకున్నాను. ఏం చేసినా మనం వైఫ్‌కు హెల్ప్ చేయగలం కానీ మనం ఆ బాధను తీసుకోలేం. మా పాప పుట్టినప్పుడు ఆమెను నా చేతికి ఇచ్చారు డాక్టర్స్. ఆ ఫీలింగ్ మాటల్లో చెప్పలేను. అలాంటి అమ్మతనం అనే బాధ్యతను ఒక అబ్బాయి తీసుకుంటే ఎలా ఉంటుందనే ఆలోచన నుంచి ఈ కథ రాసుకున్నా. ఇదొక సెన్సిటివ్ సబ్జెక్ట్. ఏమాత్రం బ్యాలెన్స్ తప్పినా వెకిలిగా, పిచ్చి కామెడీ చేశారని అంటారు. అందుకే చాలా జాగ్రత్తగా, కత్తి మీద సాములా రూపొందించాం. సోహైల్, రూపా పోటీ పడి పర్ ఫార్మ్ చేశారు. ఈ సినిమాలో హిలేరియస్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు కదిలించే ఎమోషన్ కూడా ఉంటుంది. కుటుంబ సభ్యులు, లవర్స్ ఇలా.. ఎవరైనా కలిసి చూసేలా ఈ సినిమా ఉంటుంది' అని తెలిపారు.

'దర్శకుడు ఈ కథ చెప్పినప్పుడు చాలా ఇన్నోవేటివ్‌గా అనిపించింది. రియల్‌గా ప్రెగ్నెన్సీ అంత బరువుండే ప్రోత్సటిక్స్ వాడాము. ఈ సినిమా మొదలైన కొత్తలో కొన్ని ట్రోల్స్ వచ్చాయి. కానీ ఇది కుటుంబ సమేతంగా అందరూ కలిసి చూసేలా ఉంటుంది. ఎక్కడా ప్రెగ్నెన్సీ మీద కామెడీ డైలాగ్స్ పెట్టలేదు. హుందాగా ఒక కథను తెరకెక్కించాం. సినిమా చూశాక మీ సిస్టర్స్, మదర్‌ను హగ్ చేసుకుంటారు' అని హీరో సోహైల్ అన్నారు. హీరోయిన్ రూపా కొడవయూర్ మాట్లాడుతూ, 'ఈ సినిమాలో ఎంత ఫన్ ఉంటుందో అంత ఎమోషన్ ఉంటుంది. ఇదొక బ్యూటీఫుల్ మూవీ' అని చెప్పారు. నిర్మాతలు మాట్లాడుతూ, 'ట్రైలర్ రిలీజైన కొద్ది రోజుల్లోనే అన్ని ఏరియాల బిజినెస్ కంప్లీట్ అయ్యింది. చిన్న సినిమాగా మొదలై..ట్రేడ్‌లో మంచి రెస్పాన్స్ తెచ్చుకుంది. ఒక స్పెషల్ కాన్సెప్ట్ తో ఈ మూవీని నిర్మించాం. పెద్ద పెద్ద డిస్ట్రిబ్యూటర్స్ మా సినిమాను చూశారు. ఒక మంచి సినిమా చేశారని అప్రిషియేట్ చేశారు. ఇంట్లో సోదరి, తల్లితో కలిసి ఈ సినిమా చూస్తారని ఆశిస్తున్నాం' అని అన్నారు.

భిన్న కాన్సెప్ట్‌తో హూ..?

జేడీ చక్రవర్తి, శుభ రక్ష, నిత్య హీరో, హీరోయిన్స్‌గా తెరకెక్కిన చిత్రం 'హూ'. ఇటీవలే ఈ చిత్రం డబ్బింగ్, ఎడిటింగ్ వంటి తదితర పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తి చేసుకుంది. ఈ నేపథ్యంలో సినీ ప్రముఖుల సమక్షంలో వైభవంగా ఈ చిత్ర ట్రైలర్ విడుదల కార్యక్రమం జరిగింది. చిత్ర ట్రైలర్‌ను నిర్మాత, ప్రొడ్యూసర్ కౌన్సిల్ ట్రెజరర్ ప్రసన్న కుమార్, ఆర్టిస్ట్ నాగ మహేష్‌లు సంయుక్తంగా ఆవిష్కరించగా, పోస్టర్‌ను నిర్మాతలు ఆచంట గోపీనాథ్, శోభారాణి, ఛాంబర్ వైస్ ప్రెసిడెంట్ కొల్లి రామకృష్ణ రిలీజ్ చేశారు.



ఇంకా ఈ వేడుకలో చిత్ర సంగీత దర్శకుడు ఈశ్వర్, బలగం ఫేం సంజయ్, నిర్మాత విజయ్, డిస్ట్రిబ్యూటర్స్ మురళి కృష్ణ, రాందేవ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత రెడ్డమ్మ కే బాలాజీ మాట్లాడుతూ,'జెడి చక్రవర్తి స్వీయ దర్శకత్వంలో తెలుగు, కన్నడ భాషల్లో రూపుదిద్దుకున్న ఎమోషనల్ థ్రిల్లర్ ఇది. ఇందులో జెడి నటన చాలా వైవిధ్యంగా ఉంటుంది. ఆయన రీసెంట్‌గా చేసిన 'దయ' వెబ్ సిరీస్ ఓ సంచలనం. ఆ సిరీస్ లాగానే మా సినిమా కూడా హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను. ఈ చిత్రాన్ని త్వరలో విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నాం' అని అన్నారు.వినయ్ ప్రసాద్, విజయ్ చందర్, సునీల్ పూర్ణిక్, రమేష్ పండిట్, హర్షిత, ఉగ్రం రవి, శరణ్య, సనత్, నాగేంద్ర తదితరులు నటించిన ఈ చిత్రానికి సంగీతం: ఈశ్వర్ చంద్, ఎడిటింగ్: జేడీ చక్రవర్తి, కెమెరా: అల్లికట్టి, విజువల్ ఎఫెక్ట్స్: చందు, ప్రొడ్యూసర్: రెడ్డమ్మ కే బాలాజీ, దర్శకత్వం: జేడీ చక్రవర్తి.

ఎల్బీనగర్ నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తాం

- బీజేపీ రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షుడు సామ రంగారెడ్డి

ప్రజల అభివృద్ధికోసం తాను పార్టీ మారుతున్నానని చెప్పి, పార్టీ మారాక ఇచ్చిన హామీలను నెరవేర్చని ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డిని ఓడించే సత్తా,దమ్ము,ధైర్యం కేవలం బీజేపీకే ఉందని నిరూపిస్తా.. అదేవిధంగా అతను చేసిన అవినీతి వివరాలు తన వద్ద ఉన్నాయి.. సమయం వచ్చినప్పుడు వాటిని పూర్తి ఆధారాలతో మీడియాకు చూపుతానంటున్న బీజేపీ రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షుడు సామ రంగారెడ్డితో నవతెలంగాణ ముఖాముఖి

నవతెలంగాణ-సిటీబ్యూరో

నవతెలంగాణ : వైద్యం,విద్య పరిస్థితి బీఆర్ఎస్ ప్రభుత్వం లో ఎలా ఉంది?

సామ రంగారెడ్డి : ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలో పలు జిల్లాల నుంచి వచ్చిన వారు ఎక్కువగా ఉండడం,అందులో కూడా మధ్య తరగతి కుటుంబాలకు చెందిన వారు అధికంగా ఉండటంతో చాలా మంది పిల్లలకు నాణ్యమైన విద్య అందట్లేదు. పేరుకే మన బడి కార్యక్రమం ఉన్నా, ప్రచారానికి, వైద్యానికి సరిపడా నిధులు లేవు. రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో సరిపడా ఉపాధ్యాయులు లేరు.. అలాగే సరిపడా తరగతి గదులు లేవు. స్కావేంజర్లు, ఆయాలు,వాచ్ మెన్ లు లాంటి పోస్టులు ఇప్పటికీ భర్తీ చేయకపోవడం వల్ల తరగతి గదులు అపరిశుభ్రంగా ఉంటున్నాయి. దానికి తోడు ప్రయివేటు పాఠశాలల ఫీజుల నియంత్రణ చేయకపోవడం లాంటివి ఉండటంతో పాటు కేజీ టు పీజీ ఉచిత నిర్బంధ విద్య 9 సంవత్సరాలు గడిచినా ఇప్పటికీ అమలు కాకపోవడం చాలా సిగ్గు చేటు. అదేవిధంగా వైద్యం కూడా అందని ద్రాక్ష గానే తయారైంది. 9 సంవత్సరాలు గడిచినా చాలా మందికి రేషన్ కార్డులు లేకపోవడంతో ఆరోగ్య శ్రీ కింద వైద్యం అందని పరిస్థితి. ప్రయివేటు హాస్పిటల్స్ లో లక్షలు వెచ్చించలేని దుస్థితి నెలకొంది. కేంద్రం ఆయుష్మాన్ భారత్ తో పేదలకు రూ. 5 లక్షల ఉచిత వైద్య బీమా సౌకర్యం కల్పిస్తున్నా దానిని తెలంగాణ లో అమలు చేయక పోవడంతో చాలా మంది నిరుపేదలు నాణ్యమైన వైద్యానికి కొంతకాలం దూరం అయ్యారు.

నవతెలంగాణ : సుదీర్ రెడ్డి పార్టీ మారాక ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చారా?

సామ రంగారెడ్డి : మున్సిపల్ పరిధిలో పన్ను తగ్గిస్తానని వాగ్దానం చేసి 161 జీవో తెచ్చారు. అది రిబెట్ జీవో కావడంతో ఎలాంటి పన్నులు తగ్గలేదు. బఫర్ జోన్,ఎఫ్టీఎల్‌లకు హద్దులు లేకుండా చెరువులు పూర్తిగా కబ్జా అయ్యాయి. వెంటనే వాటికి హద్దులు ఏర్పాటు చేసి, ఫెన్సింగ్ వేయాల్సిన అవసరం ఉంది. ఆటో డంపింగ్ యార్డ్ తరలించి అక్కడ ఉద్యానవనం అన్నారు. ఇప్పటికి అదీగతి లేదు.అక్కడ కుక్కల కళేబరం తప్పా ఏమీ లేదు. భూ రిజిస్ట్రేషన్ సమస్య పరిష్కరిస్తానని 118జీవో తెచ్చాడు. హుడా లే అవుట్ లో ఇండ్లు నిర్మించుకున్న వారి ఇండ్లను(21)బీ కింద బ్లాక్ చేశారు. జీవో పేరుతో బ్లాక్ మెయిల్ చేస్తూ అనుమతితో ఇల్లు కట్టుకున్న వారిని కబ్జా కోరులుగా చిత్రీకరిస్తున్నారు.



నవతెలంగాణ: మీ పాదయాత్రతో నియోజకవర్గ పరిధిలో ఏ ఏ సమస్యలు గుర్తించారు?

సామ రంగారెడ్డి : నియోజకవర్గ స్థాయిలో ముఖ్యంగా 20సంవత్సరాల కిందట ఏర్పాటు చేసిన డ్రయినేజీ, మంచి నీటి పైప్ లైన్ వ్యవస్థనే కొనసాగుతున్నది.కానీ ప్రస్తుతం ఉన్న జనాభాకు అనుగుణంగా డ్రయినేజీలు లేకపో వడంతో పాటు బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ తరహాలో పన్నులు వసూలు చేస్తున్నారు. శివారు ప్రాంతాలు ఎక్కువగా వెలిశాయి.దానికి సంబంధించిన మౌలిక వసతులు లేవు. 9 సంవత్సరాల క్రితం ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న రేషన్ కార్డులే నేటికి ఉండడం, ఇప్పటికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వకపోవడం సరికాదు. పాత వారికి సమయానికి పెన్షన్లు ఇవ్వకపోగా, ఆసరా,వితంతువులు, వృద్ధులు 50 సంవత్సరాలు నిండిన వారికి సైతం పెన్షన్లు ఇస్తామని కాలయాపన చేస్తున్నారు.

నియోజకవర్గంలో చెరువుల కబ్జాలపై మీ అభిప్రాయం

సామ రంగారెడ్డి : నియోజకవర్గ పరిధిలో మొత్తం 10 చెరువులు ఉండగా, 2009 నుంచి 2014 మధ్యలో ఇదే సుదీర్ రెడ్డి ఎమ్మెల్యే గా ఉన్న సమయంలో తన అనుచరులు 16 ఎకరాలను కబ్జా పెట్టారు.బైరామల్ గూడ చేపల చెరువు 6 ఎకరాలు పూర్తిగా కబ్జాగా మారి ఇప్పుడు బొండాబావిగా ఏర్పడింది మిగతావి ఏమైంది... ఇప్పుడు దానిని పార్కింగ్ యార్డుగా మార్చారు.సరూర్ నగర్ చెరువు 150 ఎకరాలు కాగా ప్రస్తుతం90ఎకరాలు మిగిలింది. మన్సూరాబాద్ బఫర్ జోన్ లో నిర్మాణాలు జరుగుతున్నాయి. ఎల్బీ నగర్‌లో బీజేపీ గెలవగానే అన్ని చెరువులను సర్వే చేయించి, హద్దులు ఏర్పాటు చేసి ఫెన్సింగ్ చేయిస్తాం.

నియోజకవర్గంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల విషయంలో లబ్దిదారులకు న్యాయం జరుగుతోందా..?

సామ రంగారెడ్డి : తెలంగాణలో బీఆర్ఎస్ రెండో సారి అధికారం చేపట్టిన తర్వాత ఎల్ బి నగర్ నియోజకవర్గ పరిధిలో రెవెన్యూ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం 70వేల మంది దరఖాస్తులు చేసుకుంటే వారందరినీ అర్హులుగా తేల్చినా ఇప్పటి వరకు 1300 ఇండ్లు కడితే అందులో 350మందికి మాత్రమే కేటాయించారు. అందులో కొందరు ఎమ్మెల్యే అనుచరులు ఉండటం విశేషం. ప్రధాన మంత్రి ఆవాజ్ యోజన పథకం కింద ఇండ్లు లేని పేదలకు ఇండ్లు కేంద్రం ఇచ్చేందుకు ముందుకు వస్తున్నా, ఇప్పటికి లబ్దిదారుల జాబితా ఇవ్వకపోవడంతో ఆ నిధులు వెనక్కి వెళ్లాయి.

నియోజకవర్గ పరిధిలోని ముంపు ప్రాంతాలు ఎక్కడ ఎక్కువగా ఉన్నాయి. ఆ సమస్యలు తీరకపోవడానికి గల కారణాలు?

సామ రంగారెడ్డి : వర్షం వచ్చిన ప్రతి సారీ ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలో ముఖ్యంగా చేపల చెరువు కబ్జా అవుతోంది. తెలంగాణ లో మొత్తం గొలుసుకట్టు చెరువులు ఉండటం, వర్షపు నీరు ఎక్కడా నిల్వకు అనువుగా లేకపోవడంతో ఇండ్లల్లోకి వస్తోంది. చెరువుల పరిరక్షణ లేకపోవడంతో కాలనీలు మునిగిపోతున్నాయి.శాశ్వత పరిష్కారం కోసం సభలు, సమావేశాలు పెట్టి బాక్స్ నాళాలు 30శాతం కూడా పూర్తి చేయకపోవడం, గ్రావిటీ లెవల్ సరిపోకపోవడంతో లెవల్స్ కలవక బాక్స్ లైన్‌లు నిరుపయోగంగా ఉండిపో తున్నాయి. దీంతో కాలనీ లు నీట మునిగి పోతున్నాయి.

నియోజకవర్గంలో అభివృద్ధి జరుగుతున్నదా?

సామ రంగారెడ్డి : తెలంగాణ నుంచి కేంద్రానికి వెళ్తున్న నిధులపై నిందారోపణలు చేస్తూ, తప్పించుకుంటూ నగరంపై వచ్చిన ఆదాయం జిల్లాల్లో పెట్టకుండా నగరంలో పెడుతున్నారు. అలాగే జీహెచ్ఎంసీలోనే ఎల్బీనగర్ నుండి ట్యాక్స్ ల రూపంలో అధిక నిధులు వసూలు అవుతున్నాయి. కానీ పాత బస్తీలో ట్యాక్స్ లు లేవు. శివారు ప్రాంతాల నిధులు పాత బస్తీకే పెడుతున్నారు. 9 సంవత్సరాల కాలంలో జీహెచ్ఎంసీ కి నిధులు ఇవ్వని సర్కారు బీఆర్ఎస్ మాత్రమే.

ఎల్బీనగర్ అంతా బీజేపీ కార్పొరేటర్ లేగా అభివృద్ధి చేయలేరా?

సామ రంగారెడ్డి : కార్పొరేటర్ లకు ప్రత్యేకంగా నిధులు అంటూ ఏమీ ఉండవు. కానీ నిరంతరం ప్రజల మధ్య ఉంటూ, ఉన్నంతలో జీహెచ్ఎంసీ నుంచి నిధులు మంజూరు చేయిస్తున్నారు.ప్రస్తుతం ఎల్బీనగర్ లో చేసిన అభివృద్ధి అంతా జీహెఎంసీ,హెచ్ఎండీఏ నిధులు మాత్రమేనని ప్రజలు గుర్తెరగాలి.

58,59,118 జీవోల పేరుతో ప్రభుత్వ భూములను బీఆర్ఎస్ నేతలు కబ్జాలు చేశారని ఆరోపణలు వస్తున్నాయి.. అవి నిజమేనా?

సామ రంగారెడ్డి : 2014 డిసెంబర్‌లో మొదట వచ్చిన జీవో అప్పుడు ప్రజల కోసం వస్తే మరో రెండు సార్లు రాజకీయ స్వార్థం కోసం వచ్చిందని చెప్పవచ్చు.అందుకు ప్రధాన కారణం 59జీవో పేరుతో ప్రభుత్వం ఖాజానా కోసం ఇండ్లు నిర్మించుకున్న వారిని ఇబ్బందులు పెట్టేవిధంగా ఉన్నా, 58జీవో పేదలకు అన్నారు. కానీ అందులో దరఖాస్తులు ఎక్కువగా బీఆర్ఎస్ కార్యకర్తలవి ఉన్నట్టు సమాచారం. అనుమతి లేకుండా నిర్మాణం చేశారని రెండింతలు ట్యాక్స్, నల్లా బిల్లులు వసూలు చేస్తున్నారు. ఈ జీవోతో ఎక్కువగా ప్రయోజనం పొందినది మొదట ప్రభుత్వం అయితే ఆ తరువాత బీఆర్ఎస్ నేతలు,కార్యకర్తలు అని చెప్పవచ్చు.

ఎల్బీనగర్‌లో వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ కు ప్రత్యామ్నాయ పార్టీ ఏది?

సామ రంగారెడ్డి : ఎల్బీనగర్ లో ప్రజా సమస్యలపై బీఆర్ఎస్‌ను ఢీకొంటున్నది బీజేపీ మాత్రమే. ఎందుకంటే ఎక్కడ సమస్య ఉన్నా అక్కడ బీజేపీ పోరాటం చేస్తుంది. బీఆర్ఎస్ ప్రజలను అన్ని విధాలుగా మోసం చేస్తోంది. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు సరిపడా లేవు .రేషన్ కార్డుల ఊసే లేదు. నూతన పింఛన్లు మంజూరు లేవు. అభివృద్ధి కోసం పార్టీ మారిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సైతం తన ఆస్తులు పెంచుకున్నారు. బీజేపీ కి ఎందుకు ఓటు వేయాలి అంటే ఇచ్చిన హామీల కంటే ఎక్కువగా నిధులు కేంద్రం ఇచ్చింది... ఆపదలో ఉన్న పేదలకు 5కేజీల బియ్యం, ఆయుష్మాన్ భారత్ పేరుతో పేదలకు కార్పొరేట్ హాస్పిటల్స్‌లో రూ. 5 లక్షల వరకు ఉచిత బీమా, రైల్వేలు,వందే భారత్, హైవేల విస్తరణ, గ్రామ పంచాయతీ లో ఆవాజ్ యోజన కింద పక్కా గృహాలు, స్ట్రీట్ వెండర్ కు 10వేల ఆర్థిక సాయం లాంటివి చేయడం. ఎల్బీనగర్‌లో బీజేపీని గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తాం.

నాగోల్‌ను రోల్ మోడల్ డివిజన్‌గా తీర్చిదిద్దుతాం

- కార్పొరేటర్ చింతల అరుణా సురేంద్ర నాథ్ యాదవ్

నవతెలంగాణ -నాగోల్



రోజురోజుకు విస్తరిస్తున్న హైదరాబాద్‌లోని నాగోల్ డివిజన్‌లో తగిన సౌకర్యాలను కల్పిస్తూ అన్ని రంగాలలో అభివృద్ధి పరిచి నగరంలోని 150 డివిజన్‌లలో నాగోలు డివిజన్‌ను ఒక రోల్ మోడల్ డివిజన్‌గా తీర్చిదిద్దడానికి కట్టుబడి ఉన్నామని కార్పొరేటర్ చింతల అరుణా సురేందర్ నాథ్ యాదవులు అన్నారు. శనివారం నవ తెలంగాణతో వారు మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధి విషయంలో ఎటువంటి రాజకీయాలకు తావు ఇవ్వకుండా డివిజన్ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రజల సంక్షేమమే తమ లక్ష్యంగా అందరిని కలుపుకుని ముందుకు సాగుతున్నట్టు వారు తెలిపారు. గడిచిన రెండు మూడు సంవత్సరాలుగా కురుస్తున్న భారీ వర్షాలకు డివిజన్‌లోని పలు కాలనీలు వరద ముంపునకు గురవుతున్నాయని, దీంతో ముంపు సమస్యను అధిగమించాలని ప్రభుత్వానికి ప్రతిపా దించి మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ల సహకారాలతో ఎస్ఎన్‌డీపీ కింద 49 కోట్ల రూపాయల వ్యయంతో మన్సురాబాద్ పెద్ద చెరువు నుంచి బండ్లగూడ చెరువుకు, బండ్లగూడ చెరువు నుంచి నాగోల్ చెరువుకు, నాగోల్ చెరువు నుంచి మూసీకి చేరే విధంగా బాక్స్ డ్రైన్ నిర్మాణం చేపట్టామని పేర్కొన్నారు.

మన్సూరాబాద్ పెద్ద చెరువు నుంచి బండ్లగూడ చెరువు, బండ్లగూడ చెరువు నుంచి నాగోల్ చెరువుకు వచ్చే బాక్స్ డ్రైన్ పనులు పూర్తి కాగా నాగోల్ చెరువు నుంచి మూసీకి వెళ్లే బాక్స్ డ్రైన్స్ పనులు జరుగుతున్నాయని ఆ పనులలో కూడా వేగం పెంచి త్వరలో పూర్తిచేసి అందుబాటులోకి తెస్తామని తెలిపారు. దీంతో వరద ముంపు బాధలు తొలగిపోతాయని చెప్పారు. ఈ ఆర్థిక సంవత్సరంలో డివిజన్ అభివృద్ధిలో భాగంగా సీసీ రోడ్లు, కమ్యూనిటీ భవన నిర్మాణాలు, యూజీడీ, ఆర్‌సీసీ బాక్స్ డ్రైన్ పనులు గాను 9 కోట్ల రూపాయల వ్యయంతో శంకుస్థాపనలు చేసి పనులను ప్రారంభించామని, దానిలో భాగంగానే రూ. 38.70 లక్షలతో శ్రీనివాస ఎన్‌క్లేవ్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణం, రూ. 11 లక్షలతో అరుణోదయ కాలనీలో రోడ్డు వెడల్పు పనులు, రూ. 25.50 లక్షలతో హరిజన బస్తీ కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తు నిర్మాణం, రూ. 64 లక్షలతో గోపాల కృష్ణ పురం కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణం, రూ. 99.50 లక్షలతో వాంబే కాలనీ యందు ఆర్‌సీసీ బాక్స్ డ్రెయిన్ పనులు, రూ. 56 లక్షలతో వాంబే కాలనీ యాదవ సంఘం గ్రేవ్ యార్డ్ యందు ఆధునీకరణ పనులు, రూ. 13 లక్షలతో ఇంద్రప్రస్థ కాలనీ లో వీడీ సీసీ రోడ్డు పనులు, రూ. 56 లక్షలతో బాలాజీ నగర్ లో సీసీ రోడ్డు నిర్మాణం, రూ. 12.50 లక్షలతో గ్రీన్ ఫీల్డ్ కాలనీలో సీసీ రోడ్డు, రూ. 64 లక్షలతో అనంతుల జంగారెడ్డి కాలనీలో సీసీ రోడ్డు, రూ. 65 లక్షలతో నరసింహస్వామి కాలనీ ఫేస్ వన్‌లో సీసీ రోడ్డు, రూ. 80 లక్షలతో నరసింహస్వామి ఫేజ్ 2 లో సీసీ రోడ్డు , రూ. 23.50 లక్షలతో దివ్యాంగుల కాలనీలో దివ్యాంగుల కళా భవనం కమ్యూనిటీ హాల్ ఆధునికరణ, వాచ్‌మెన్ గది, మూత్రశాలల నిర్మాణం, రూ. 89 లక్షలతో సర్వే నెంబర్ 58 కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపనలు చేసి పనులను ప్రారంభించామని తెలిపారు. ఇవి కాక అరుణోదయ నగర్, సాయి గణేష్ నగర్, జైపూర్ కాలనీ ,రామాంజనేయ కాలనీ, న్యూ ఫతుల్లగూడలతో పాటు పలు కాలనీలలో సీసీ రోడ్ల నిర్మాణం పూర్తి చేసుకోవడం జరిగిందని అన్నారు.

తాను కార్పొరేటర్‌గా ఎన్నికైన రెండున్నర సంవత్సరాల కాలంలో నాగోల్ డివిజన్ ఎంతో అభివృద్ధిని సాధించడం జరిగిందని, శివారు ప్రాంతాలలో కూడా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిని సారించానన్నారు. అధిక మొత్తంలో నిధులను మంజూరు చేయించుకుని సీసీ రోడ్లు, తాగునీటి సరఫరా తదితర అభివృద్ధి పనులను ప్రారంభించుకోవడం జరిగిందని తెలిపారు. ఇవి కాకుండా దేశంలో ఎక్కడలేని విధంగా మూడు మతాలకు సంబంధించిన ముక్తిఘాటును ఏర్పాటు చేసుకోవడం, నిత్యం రద్దీగా ఉండే నాగోల్ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్యలు లేకుండా ఫ్లై ఓవర్‌ను నిర్మించుకున్నామన్నారు. అదేవిధంగా శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా నూతన పోలీస్ స్టేషన్ ప్రారంభించుకోవడం, జంతువుల సంరక్షణ కేంద్రం, జంతువుల స్మశాన వాటికను కూడా ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు.

నాగోల్‌లోని ఉన్నత పాఠశాలలో అదనపు గదుల నిర్మాణాలను జరుపుకుంటున్నట్టు వారు వివరించారు. నాగోల్ నుంచి ఎల్బీనగర్ వైపు వెళ్లే ప్రధాన రహదారి గుండా పాదచారులు వెళ్లడానికి వాకింగ్ ట్రాక్‌ను నిర్మించుకోవడం జరిగిందన్నారు. వాకింగ్ ట్రాక్‌తో పాటు ఫ్లైఓవర్ కింద భాగాన పచ్చని పూల మొక్కలతో గార్డెన్ ఏర్పాటు చేస్తున్నట్టు వారు తెలిపారు. త్వరలో నాగోల్ చెరువును సుందరీ కరణ చేసి పలు పూల మొక్కలతో వాకింగ్ ట్రాక్‌ను నిర్మించనున్నట్టు కార్పొరేటర్ చెప్పారు.

నాగోల్ డివిజన్ ప్రజలు ఏ నమ్మకం పెట్టుకొని గెలిపించారో వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఎలాంటి రాజకీయ లకు తావు ఇవ్వకుండా డివిజన్‌లో ఏ ప్రాంతంలో ఎక్కడ ఏ సమస్య వచ్చినా వెంటనే ఆ కాలనీకి వెళ్లి సందర్శించడం చేస్తున్నానన్నారు. కాలనీ వాసులను వారి సమస్యలను అడిగి తెలుసుకుని వెంటనే అధికారులతో చర్చించి పరిష్కరిస్తూ నిత్యం ప్రజలతో మమేకమై ఉంటున్నట్టు వారు వివరించారు. రాజకీయాలను ఎన్నికల వరకే పరిమితం చేస్తూ అందరితో కలిసిపోయి నాగోల్ డివిజన్ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తూ ముందుకు వెళుతున్నామని అన్నారు. ఇప్పటికే ఎంతో అభివృద్ధి చేశామని ఇంకా కొన్ని పెండింగ్‌లో ఉన్నాయని వాటిని కూడా దశలవారీగా పరిష్కరించడానికి కృషి చేస్తామని తెలిపారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

నుహ్ హింసపై తప్పుడు పోస్ట్

- సుదర్శన్ టీవీ ఛానెల్ ఎడిటర్ అరెస్టు

న్యూఢిల్లీ: హర్యానాలోని నుహ్, ఇతర జిల్లాల్లో జరిగిన మత హింసకు సంబంధించి సోషల్ మీడియాలో తప్పుదారి పట్టించే, రెచ్చగొట్టే పోస్టులను షేర్ చేసినందుకు హిందీ న్యూస్ ఛానెల్ ఎడిటర్‌ను గురుగ్రామ్ పోలీసులు అరెస్టు చేశారు. సుదర్శన్ న్యూస్ రెసిడెంట్ ఎడిటర్ ముఖేష్ కుమార్‌ను గురుగ్రామ్ సెక్టార్ 17 నుంచి అరెస్టు చేసినట్టు పోలీసులు తెలిపారు. శ్రీ కుమార్‌ను కొందరు కిడ్నాప్ చేశారని సుదర్శన్ ఛానెల్ మొదట పేర్కొన్నది. అయితే, సైబర్ క్రైమ్ విభాగం అతడిని అరెస్టు చేసినట్టు గురుగ్రామ్ పోలీసులు స్పష్టం చేశారు. " కతర్ కేంద్రంగా పని చేసే అల్‌జజీరా న్యూస్ చానెల్ నుంచి వచ్చిన ఒత్తిళ్ల కారణంగానే గురుగ్రామ్ పోలీసులు 'హిందూ కార్యకర్తల'కు వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్నారు" అని ముఖేశ్ కుమార్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. నుహ్‌లో చోటు చేసుకున్న మత ఘర్షణల్లో ఆరుగురు చనిపోగా, పలువురు గాయపడిన విషయం విదితమే.

రెండు నెలల్లో పురోగతి నివేదికను సమర్పించండి

- మణిపూర్ దర్యాప్తు పర్యవేక్షకులు, మాజీ హైకోర్టు న్యాయమూర్తుల ప్యానెల్‌కు
- సుప్రీంకోర్టు ఆదేశం

న్యూఢిల్లీ : మణిపూర్‌లో పరిస్థితులపై రెండు నెలల్లో పురోగతి నివేదికను సమర్పించాలని దర్యాప్తు పర్యవేక్షక అధికారి, మాజీ హైకోర్టు న్యాయమూర్తుల ప్యానెల్‌ను సుప్రీంకోర్టు ఆదేశించింది. మణిపూర్‌లో హింస ఆగిపోయేలా చూడాల్సిన అవసరం ఉన్నదని కోర్టు స్పష్టం చేసింది. చట్టం ద్వారా ఏర్పాటు చేయబడిన విధానం ప్రకారం హింసకు పాల్పడినవారు శిక్షించబడతారనీ, తత్ఫలితంగా, న్యాయ వ్యవస్థపై సమాజం విశ్వాసం పునరుద్ధరించబడుతుందని వెల్లడించింది. ఈ మేరకు మణిపూర్ రాష్ట్రంలో జాతి ఘర్షణల కారణంగా తలెత్తే కేసుల దర్యాప్తును పర్యవేక్షిస్తున్న మహారాష్ట్ర మాజీ డీజీపీ దత్తాత్రయ్ పద్సాల్గికర్‌తో పాటు మానవతా దకృథాలను పరిశీలిస్తున్న ముగ్గురు మాజీ హైకోర్టు న్యాయమూర్తుల కమిటీ పురోగతిని సమర్పించాల్సిందిగా సుప్రీంకోర్టు కోరింది. ఈ మేరకు న్యాయస్థానం వారికి రెండు నెలల సమయాన్ని కేటాయించింది.

ప్రధాని తీరుతో నిరాశలో గిరిజనులు

- మణిపూర్ సమస్యపై ఆయన కేటాయించిన సమయం సరిపోదు
- ఎన్డీయే భాగస్వామి ఎంఎన్ఎఫ్ ఎంపీ అసంతృప్తి

న్యూఢిల్లీ : జాతి హింసతో అట్టుడుకుతున్న మణిపూర్ విషయంలో ప్రధాని మోడీ తీరుపై మిజో నేషనల్ ఫ్రంట్ (ఎంఎన్ఎఫ్) ఎంపీ అసంతృప్తిని వ్యక్తం చేశారు. పార్లమెంటులో ఆయన మణిపూర్‌పై కేటాయించిన సమయం ఏ మాత్రమూ సరిపోదని అన్నారు. మోడీ తీరుతో మిజోరాం, మణిపూర్‌లోని గిరిజనులు నిరాశకు గురయ్యారని తెలిపారు. ప్రతిపక్షాలు కేంద్రానికి వ్యతిరేకంగా ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానానికి ఇచ్చిన సమాధానంలో భాగంగా ప్రధాని మోడీ రెండు గంటల 13 నిమిషాల రికార్డు స్థాయి సుదీర్ఘ ప్రసంగాన్ని వినిపించిన విషయం విదితమే.అయితే, ఆ ప్రసంగంలో ఆయన మణిపూర్ అంశాన్ని అంతగా తీసుకురాకుండా జాగ్రత్త పడ్డారు. ఎంఎన్ఎఫ్ లోక్‌సభ సభ్యుడు సి. లాల్‌రోసంగ ఒక వార్త సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన ఆందోళనను వెలిబుచ్చారు. " మోదీ తన ప్రసంగంలో మణిపూర్‌కు కేటాయించిన సమయం సరిపోదు. అన్నింటికంటే ముందుగా అతను ముందుగా మణిపూర్ సమస్యను పరిష్కరిస్తాడని నేను ఊహించాను. అభివద్ధి గురించి మాట్లాడే ముందు, చాలా విషయాలు చెప్పుకునే ముందు, అతను మొదట మణిపూర్ గురించి మాట్లాడాలి. పార్లమెంటు వర్షాకాల సమావేశాల ప్రారంభానికి ముందే ఆయన మణిపూర్ గురించి మాట్లాడి ఉండాల్సింది" అని ఎంఎన్ఎఫ్ ఎంపీ అన్నారు.

ఆర్థిక బహిష్కరణ పిలుపు ఆమోదయోగ్యం కాదు

- నూహ్ హింసపై సుప్రీం వ్యాఖ్య

న్యూఢిల్లీ : హర్యానాలోని నూహ్‌లో మత ఘర్షణలు జరిగిన తర్వాత ముస్లింలను ఆర్థికంగా బహిష్కరించాలని పిలుపునివ్వడం ఆమోదయోగ్యం కాదని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. హింసాకాండ జరిగిన తర్వాత కొందరు విద్వేషపూరిత ప్రసంగాలు చేసినట్లు వచ్చిన ఆరోపణలను పరిశీలించేందుకు హర్యానా డీజీపీ నేతృత్వంలో కమిటీని ఏర్పాటు చేయాలని సూచించింది. ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాల్సిందిగా పోలీసు అధికారులను ఆదేశించాలని జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఎస్‌వీఎన్ భట్టితో కూడిన బెంచ్ తెలిపింది. నూహ్‌లో గత నెల 31న వీహెచ్‌పీ నిర్వహించిన ప్రదర్శన సందర్భంగా హింస చెలరేగిన విషయం తెలిసిందే. ఆ తర్వాత రాష్ట్రంలో 27 ర్యాలీలు జరిగాయని, వక్తలు విద్వేషపూరిత ప్రసంగాలు చేశారని షహీబ్ అబ్దుల్లా అనే పాత్రికేయుడు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదిస్తూ ప్రజలకు సుప్రీంకోర్టు రక్షణ కల్పించాలని, ఇలాంటి ద్వేషపూరిత చర్యలను అనుమతించరాదని కోరారు. దీనిపై జస్టిస్ ఖన్నా స్పందిస్తూ రెండు తెగల మధ్య సామరస్యాన్ని సాధించాల్సిన అవసరముందని చెప్పారు. సమస్యను పరిష్కరించాల్సిందేనని తెలిపారు.

అదానీ పోర్ట్స్ ఆడిటర్‌గా వైదొలగనున్న డెలాయిట్

న్యూఢిల్లీ : అదానీ పోర్ట్స్ కంపెనీకి ఆడిటర్‌గా వైదొలగాలని చేయాలని డెలాయిట్ నిర్ణయించింది. అదానీ గ్రూపు సంస్థల లావాదేవీల గురించి అమెరికాకు చెందిన సంస్థ హిండెన్‌బర్గ్ తన నివేదికలో ఆందోళనలు వ్యక్తం చేయడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. హిండెన్‌బర్గ్ ప్రస్తావించిన నిర్దిష్ట లావాదేవీలపై మే నెల్లో డెలాయిట్ తన అభిప్రాయం వెల్లడించింది. ఆడిటర్ చర్యతో అదానీ గ్రూపు ఆర్థిక నిర్వహణపై కొత్త అనుమానాలు తలెత్తుతున్నాయి. పన్ను రాయితీలను అనుచితంగా ఉపయోగించుకోవడం, సంబంధిత పక్షాల లావాదేవీలు సరిగా లేకపోవడం, గ్రూపుకున్న రుణ స్థాయిల గురించి హిండెన్‌బర్గ్ ఆరోపణలు చేస్తూనే వుంది. వాటిని కంపెనీ తిరస్కరిస్తూనే వుంది. హిండెన్‌బర్గ్ ప్రస్తావించిన సంబంధిత పక్షాల లావాదేవీలపై స్వతంత్ర విచారణ నిర్వహించాలంటూ డెలాయిట్, అదానీ పోర్ట్స్‌ను కోరింది. కానీ కంపెనీ అందుకు అంగీకరించలేదు. దాంతో రాజీనామా వ్యవహారం బయటకు వచ్చిందని సంబంధిత వర్గాలు తెలిపాయి. కాగా, ఈ కథనాలపై డెలాయిట్ గానీ అదానీ పోర్ట్స్ గానీ వెంటనే ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు.

టాటా ఇవి కార్లపై భారీ డిస్కౌంట్

న్యూఢిల్లీ : దిగ్గజ వాహన కంపెనీ టాటా మోటార్స్ ఉత్పత్తి చేస్తున్న విద్యుత్ కార్లపై భారీగా డిస్కౌంట్‌లను ప్రకటించింది. టాటా టిగోర్ ఇవి, టాటా నెక్సాన్ ఇవిలపై రూ.80వేల వరకు తగ్గింపును ఇస్తోన్నట్లు తెలిపింది. టాటా టిగోర్‌పై రూ.80 వేల రాయితీ ఆఫర్‌ను ప్రకటించింది. ఇందులో నగదు తగ్గింపు, ఎక్చేంజ్ బోనస్, కార్పొరేట్ తగ్గింపు, అదనపు వారంటీ లేదా ఉపకరణాలు ఉన్నాయి. దీని ఎక్స్‌షోరూం ధర రూ.12.49-13.75 లక్షలుగా ఉంది. నెక్సాన్ ఇవిలోని రెండు వేరియంట్‌లు అయినా ప్రైమ్, మ్యాక్స్‌పై వరుసగా రూ.61,000, రూ.56,000 డిస్కౌంట్‌ను అందిస్తుంది. ఎక్స్‌షోరూం వద్ద వీటి ధర రూ.14.49 లక్షల నుంచి రూ.17.19 లక్షలుగా ఉంది.

జియో నుంచి రెండు స్మార్ట్‌ఫోన్లు..!


న్యూఢిల్లీ : రిలయన్స్ జియో కొత్తగా రెండు 5జి స్మార్ట్‌పోన్లను విడుదల చేయనుందని తెలుస్తోంది. ఈ నెల 28న జరగనున్న రిలయన్స్ వార్షిక సర్వసభ్య సమావేశంలో వీటిపై జియో ఛైర్మన్ ఆకాశ్ అంబానీ ప్రకటన చేస్తారని సమచారం.

'కాందిశీకుల' వెనుక శాండ్ కాంట్రాక్టర్

భూమి స్వాహా చేసేందుకు స్కెచ్

- చక్రం తిప్పిన ఓ బీఆర్ఎస్ ఎమ్మెల్యే?: కలెక్టర్ బదిలీ అందుకేనా? అంటూ ప్రచారం





నవతెలంగాణ- నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

కాందిశీకుల భూములను మాయం చేసేందుకు పెద్ద పథకమే నడిచింది. ఎప్పుడో స్వాతంత్ర్య కాలంలో కేటాయించిన భూమిని కాజేసేందుకు వారసులంటూ తెరపైకొచ్చారు. దీని వెనుక యాదాద్రిభువనగిరి జిల్లాకు చెందిన ఇసుక కాంట్రాక్టర్ స్కెచ్ వేశారని సమాచారం. చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం పరిధిలోని కాందిశీకుల భూమిని కాజేయాలనే పన్నాగంలో ఓ బీఆర్ఎస్ ఎమ్మెల్యే సహకరించి చక్రం తిప్పినట్టు తెలుస్తోంది. అందుకు సహకరించనందునే యాదాద్రి భువనగిరి కలెక్టర్ పమేలా సత్పతిపై బదిలీ వేటుపడినట్టు ప్రచారమూ జరుగుతోంది.

కాందిశీకుల భూస్వాహా వ్యవహారంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన ఓ అధికార పార్టీ ఎమ్మెల్యే అంతా తానై వ్యవహరించినట్టు తెలుస్తోంది. కాందిశీకుల భూమిని స్వాహా చేయాలనే కుట్రకు సాండ్ కాంట్రాక్టర్ తెరలేపితే.. మిగతా వ్యవహారన్నంతా సదరు ఎమ్మెల్యే తన భుజస్కంధాలపై వేసుకుని నడిపించినట్టు సమాచారం. ఈ క్రమంలోనే తహసీల్దారు నుంచి ఆర్డీఓ, కలెక్టర్ వరకు ఒత్తిడి తీసుకొచ్చినట్టు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. అయితే ఇందుకు కలెక్టర్ ససేమిరా అనడం.. తాను ఇబ్బందుల్లో పడతానని సుతిమెత్తగా తిరస్కరించడంతో ఆ ఎమ్మెల్యేకు కోపమొచ్చిందట. దీంతో అప్పటికప్పుడు వెయిటింగ్ జాబితాలో ఉన్న మరో కలెక్టర్‌ను యాదాద్రిభువనగిరి జిల్లాకు తీసుకొచ్చారని రాజకీయ సర్కిళ్లలో గుసగుసలు వినిపిస్తున్నాయి.

రూ.కోట్ల విలువైన భూములపై కన్ను..

రూ.వందల కోట్ల విలువైన ఆ భూములపై కన్నేసిన సదరు ఇసుక కాంట్రాక్టర్.. అధికార పార్టీ ఎమ్మెల్యే సాయంతో పక్కాగా పావులు కదిపారు. కానీ అధికారి అందుకు ఒప్పుకోక పోవడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. వాస్తవానికి రాష్ట్ర ప్రభుత్వం దండు మల్కాపురం రెవెన్యూ గ్రామపరిధిలో ఇండస్ట్రీ యల్ పార్కును ఇప్పటికే ప్రారంభించింది. దీంతో భూముల ధరలు అమాంతం పెరిగి పోయాయి. ఇండస్ట్రియల్ పార్కు భూములకే ఎకరాకు రూ.65 లక్షల చొప్పున పరిహారం ఇచ్చింది. ఇక ఓపెన్ మార్కెట్‌లో ఎకరా ధర రూ.2 కోట్ల వరకు పలుకుతోంది. అందుకే ఆ భూముల స్వాహాకు పథకం వేశారని తెలుస్తోంది.

అసలు ఏం జరిగిందంటే..?

దేశ విభజన సమయంలో ఇండియాను వదిలివెళ్లిపోయిన వారికి సంబంధించిన భూములను పాకిస్థాన్ నుంచి వలసొచ్చిన కాందిశీకులకు ఇచ్చేందుకు అప్పటి భారత ప్రభుతం నిర్ణయించింది. అందులో భాగంగానే పాకిస్థాన్ నుంచి భారత్‌కు తిరిగొచ్చిన రాధాబాయి, తహిల్మిల్ కుటుంబాలకు చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం రెవెన్యూ గ్రామపరిధిలోని 401 ఎకరాలను 1952లో కేటాయించింది. అయితే, మహారాష్ట్రలోని కల్యాణ్‌లో రాధాబాయి, కొల్హాపూర్‌లో తహిల్మిల్ కుటుంబాలు స్థిరపడిపోయాయి. రాధాబాయి కుటుంబానికి 141 ఎకరాలు, తహిల్మిల్ కుటుంబానికి 260 ఎకరాలను కేటాయించగా, వారు వాటిని ఏనాడూ సేద్యం చేసుకున్న దాఖలాల్లేవు. కనీసం తమ భూములకు హద్దురాళ్లు పాతుకున్న సందర్భాలు లేవు. దీంతో నాటి నుంచి ఆ భూములను నిషేధిత జాబితాలో పెడుతూ వస్తున్నారు.

ఆకాశం నుంచి ఊడిపడిన వారసులు

ఇంతవరకు బాగానే ఉంది. కానీ తాజాగా సదరు కాందిశీకుల కుటుంబాలకు వారసులమంటూ కొంతమంది యాదాద్రిభువనగిరి జిల్లా రెవెన్యూ అధికారులను సంప్రదించారు. నిజానికి సర్వే నంబరు 115, 123, 137, 141, 267లో 141.14 ఎకరాలు కల్యాణ్‌కు చెందిన రాధాభాయికి కేటాయించినవి. సర్వే నంబరు 114లో 260.12 ఎకరాలను కొల్హాపూర్‌కు చెందిన తహిల్మిల్‌కు కేటాయించినవి. అప్పటి నుంచి రెవెన్యూ అధికారులు వారి పేర్లను రెవెన్యూ రికార్డుల్లో అప్‌డేట్ చేస్తూ వచ్చారు. 1955-58 నాటి చెస్సాల పహాణీలోని పట్టేదార్ యజమాని కాలంలో వారి పేర్లు నమోదు చేశారు. తాజాగా వచ్చిన ధరణి రికార్డుల వరకు వారి పేర్లే నమోదవుతూ వచ్చాయి. దీన్ని ఆసరాగా తీసుకున్న కొంతమంది అక్రమార్కులు.. వారసుల పేరుతో కొంతమందిని రంగప్రవేశం చేయించినట్టు తెలుస్తోంది. వచ్చినోళ్లు అసలైన వారసులా? కాదా? అన్నది ఇంకా నిర్ధారణ కాలేదు. వారసులు నిజమో కాదో తేల్చాలంటూ యాదాద్రి కలెక్టర్ 2019లో మహారాష్ట్రకు చెందిన అక్కడి కలెక్టర్లు ఇద్దరికీ లేఖ రాశారు. కానీ నేటికీ సమాధానం రాకపోవడం గమనార్హం.

హవాయిలో ఎటుచూసినా హృదయ విదారక దృశ్యాలే

- కార్చిచ్చు ధాటికి తల్లడిల్లుతున్న చారిత్రక నగరం
- 80కి పెరిగిన మృతుల సంఖ్య

లాహైనా, హవాయి : హవాయిలోని మౌయి ద్వీపంలో ఈ నెల 8వ తేదీ అర్ధరాత్రి మొదలైన కార్చిచ్చు పెనుబీభత్సం సృష్టించింది. ఇప్పటి వరకు 80 మంది వరకు చనిపోయారు. పదుల సంఖ్యలో గాయపడ్డారు. వందలాది మంది నిరాశ్రయులయ్యారు. శతాబ్దాల నాటి నగరమైన లాహైన్‌లో ఎక్కడ చూసినా శిథిలాల కుప్పలు కనిపిస్తున్నాయి. విషాద మేఘాలు కమ్ముకున్నాయి. ఇంకా ఎవరైనా శిథిలాల కింద చిక్కుకుపోయారేమోనని సహాయ బృందాలు అన్వేషిస్తున్నాయి. అయితే సుదూర ప్రాంతంలోని తుపాను ప్రభావం కారణంగా బలమైన గాలులు వీచడంతో మంటలు చాలా వేగంగా వ్యాపించాయి. చూస్తుండగానే మంటలు చుట్టుముట్టాయి.

కార్చిచ్చు ధాటికి వేల సంఖ్యలో నివాసాలు, ఇతర భవనాలు కాలిబూడిదయ్యాయి. రోడ్డు మీద నిలిపి ఉంచిన వాహనాలు నామరూపాల్లేకుండా దగ్ధమయ్యాయి. ఇప్పటికీ కొన్ని ప్రాంతాల్లో మంటలు చెలరేగుతూనే ఉన్నాయి. వందల సంఖ్యలో పిల్లులు, పక్షులు, ఇతర జంతువులు మంటల్లో కాలిపోయాయి. కార్చిచ్చు కారణంగా వేల మంది నిరాశ్రయులయ్యారు. సర్వం కోల్పోయి తమ భవిష్యత్తు ఏంటో తెలియక అంధకారంలో కూరుకుపోయారు. దాదాపు 1500మంది అత్యవసర సహాయ శిబిరాల్లో తల దాచుకున్నారు.

ఆస్తినష్టం పరంగా హవాయి చరిత్రలోనే రెండో అతిపెద్ద విపత్తు ఇదని అధికారులు పేర్కొన్నారు. మౌయి దీవిలో ఉండే ఈ పట్టణానికి శతాబ్దాల చరిత్ర ఉంది. ఒకప్పుడు హవాయిన్ రాజ కుటుంబం ఇక్కడ నివసించింది. ప్రస్తుతం ఇక్కడ 12వేల మంది నివాసముంటున్నారు. పర్యాటకంగానూ ఈ నగరం ప్రత్యేకమైనది. ఈ వారంలో మౌయి ద్వీపంలో మూడు దావానలాలు చెలరేగాయి. మంటలు చెలరేగి మూడు రోజులు గడిచినా ఇంకా అక్కడక్కడ మంటలు పూర్తిగా అదుపులోకి రాలేదు. అయితే తమ ఇళ్లకు జరిగిన నష్టాన్ని అంచనా వేసుకునేందుకు, ఇంకా ఏమైనా మిగిలితే తీసుకెళ్లేందుకు ప్రజలను అనుమతించారు. ట్రాఫిక్ పూర్తిగా స్తంభించింది. కాగా ప్రజలను మంటల గురించి హెచ్చరిస్తూ వార్నింగ్ బెల్స్ కూడా మోగలేదని చెబుతున్నారు. దీనిపై దర్యాప్తు జరపనున్నట్లు హవాయి అటార్నీ జనరల్ తెలిపారు.

నైజర్‌పై దాడి అవకాశాలను చర్చించేందుకు

- త్వరలో సమావేశం కానున్న పశ్చిమాఫ్రికా దేశాల సైన్యాధ్యక్షులు

నియామె : నైజర్‌పై దాడి చేయడానికి గల అవకాశాల గురించి చర్చించడానికి త్వరలో సమావేశమవాలని పశ్చిమ ఆఫ్రికా ప్రాంతీయ కూటమి అయిన ఎకోవాస్ బ్లాక్‌కి చెందిన దేశాల సైన్యాధ్యక్షులు భావిస్తున్నారు. జులై 26వ తేదీన నైజర్‌లో అధికారాన్ని స్వాధీం చేసుకున్న నైజర్ జుంటాను పదవి నుండి వైదొలగేలా చేసేందుకు సాయుధ జోక్యం అవసరమంటూ నైజీరియా అధ్యక్షుడు బోలా అహ్మద్ టింబు పార్లమెంట్‌ను కోరారు. కానీ నైజీరియా పార్లమెంట్ ఆ ప్రయత్నాన్ని తిప్పికొట్టింది. అయినప్పటికీ తాము సైన్యానికి బాసటగా నిలిచేందుకు సిద్ధమవుతున్నట్లు పశ్చిమాఫ్రికా ప్రాంతీయ బ్లాక్ ఎకోవాస్ తెలిపింది. నైజర్ సైన్యంలో దాదాపు 5వేల మంది సైనికులు వున్నారు. అయితే, ఏ ఏ దేశాలు సాయం చేయడానికి ముందుకు వస్తాయనేది ఇంకా స్పష్టం కాలేదు. తాము 850మంది సైనికులను పంపిస్తామని ఐవరీ కోస్ట్ ఒక్కటే ఇప్పటివరకు ప్రకటించింది. ఒక బెటాలియన్‌ను పంపి, అవసరమైన ఆర్థిక ఏర్పాట్లు అందచేయనుంది. పదవీచ్యుతుడైన అధ్యక్షుడు మహ్మద్ బజూమ్‌ను తిరిగి పదవిలో కూర్చోబెట్టేందుకు కృత నిశ్చయంతో వున్నామని ఐవరీ కోస్ట్ అధ్యక్షుడు తెలిపారు. ఆఫ్రికన్ యూనియన్ ఆ ప్రకటనకు మద్దతునిచ్చింది. అయితే నియామె వీధుల్లో మాత్రం నిరసనలు వెల్లువెత్తాయి. 'ఇది మా స్వంత వ్యవహారం, వారిది కాదు' అని కుట్ర అనుకూల ప్రదర్శకుడైన వ్యక్తి వ్యాఖ్యానించారు. అసలు ఈ కుట్ర ఎందుకు జరిగిందనే కారణం కూడా వారికి తెలియదని అన్నారు. ఒకవేళ ఎకోవాస్ బ్లాక్ దాడి చేసినట్లైతే తాము నైజర్‌కు సాయంగా వస్తామని పొరుగుదేశాలైన మాలి, బుర్కినా ఫాసోలు ప్రకటించాయి. విదేశీ శక్తులు దాడి చేస్తే ప్రస్తుతం గృహ నిర్బంధంలో వున్న అధ్యక్షుడు మహ్మద్ బెజూమ్‌ను చంపేస్తామని జుంటా ప్రతినిధులు అమెరికా విదేశాంగ శాఖ సహాయ మంత్రి విక్టోరియా నూలాండ్‌కి చెప్పారని అమెరికన్ అధికారి ఒకరు చెప్పారు.

ఇంటర్నెట్ బంద్‌కు వంద రోజులు

న్యూఢిల్లీ: మణిపూర్‌లో జాతుల ఘర్షణలు చెలరేగి శనివారం నాటికి నూట ఒక్క రోజులు కావస్తోంది. అప్పటి నుంచి ఇంటర్నెట్ సేవలను బిజెపి ప్రభుత్వం నిలిపివేసింది. నేటికి వంద రోజులైనా నిషేధం ఇంకా కొనసాగుతూనే ఉంది. ఇంటర్నెట్ సేవల పాక్షిక పునరుద్ధరణ కోసం హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని శనివారం ఆదేశించింది. పాక్షిక పునరుద్ధరణ రాష్ట్ర జనాభాలో చాలా తక్కువ మంది అవసరాలను మాత్రమే తీరుస్తుంది.

ఇంటర్నెట్ షట్‌డౌన్‌ను నిరవధికంగా కొనసాగించడాన్ని ఇంటర్నెట్ ఫ్రీడమ్ ఫౌండేషన్ ఖండించింది. "మణిపూర్ పౌరులు తమ ప్రాథమిక మానవ హక్కులను కోల్పోతున్నారు" అని ఫౌండేషన్ ఒక ప్రకటనలో పేర్కొంది. రీసెర్చ్ అండ్ అడ్వకేసీ ఆర్గనైజేషన్ ఈ నిరవధిక షట్‌డౌన్ పట్ల ఆందోళన వ్యక్తం చేసింది. ప్రజలు తాము విన్నదానిని స్వతంత్రంగా నిర్ధారించుకునే అవకాశం లేకుండాపోతుందని తెలిపింది.

మణిపూర్ పౌరులు వారి ప్రాథమిక మానవ హక్కులను ఎలా కోల్పోతున్నారో చూశాక మనసు చివుక్కుమందని ఫౌండేషన్ పేర్కొంది. ఇది మానవ హక్కుల ఉల్లంఘనేనని, దీనికి ప్రభుత్వం సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేసింది.

మే 3న విధించిన ఇంటర్నెట్ యాక్సెస్ సస్పెన్షన్‌ను విధించింది. జులై 25న బ్రాడ్‌బ్యాండ్ సేవలను కొంతమేర సడలించింది. అయితే ఈ బ్రాడ్‌బ్యాండ్ (ఇంటర్నెట్ లీజుకు తీసుకున్న లైన్ మరియు ఇంటికి ఫైబర్) ను వినియోగిస్తున్నది కేవలం 3 శాతం మాత్రమే. అనురాధ భాసిన్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీం కోర్టు ఇలా పేర్కొంది. ఇంటర్నెట్ సేవలపై ఏవైనా ఆంక్షలు విధిస్తే పదిహేను రోజులకు మించి ఉండకూడదని చట్ట నిబంధనలు చెబుతున్న విషయాన్ని గుర్తు చేసింది.

ఇంటర్నెట్ సేవల పాక్షిక పునరుద్ధరణకు కూడా ప్రభుత్వం అనేక షరతులు పెట్టింది. మొబైల్ డేటా సేవలు నిలిపివేయబడ్డాయి. బ్రాడ్‌బ్యాండ్ వినియోగదారులకు స్థానిక స్థాయిలో సోషల్ మీడియా వెబ్‌సైట్ల నిలిపివేతను కొనసాగించింది.

మణిపూర్ పౌరుల్లో అత్యధికులకు ఇంటర్నెట్ సేవలు గత వంద రోజులుగా నిలిచిపోవడంతో ఆరోగ్య సంరక్షణ, విద్య, బ్యాంకింగ్ సేవలు స్తంభించిపోయాయి. జీవనోపాధి దెబ్బతింది. అంతిమంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ కుప్పకూలే స్థితి ఏర్పడింది. ఇంటర్నెట్ షట్‌డౌన్ ప్రభావం ఉపాధిపై ఎలా ఉంటుందో హ్యూమన్ రైట్స్ వాచ్, ఐఎఫ్ఎఫ్ సంయుక్త నివేదిక వెల్లడించింది. గ్రామీణ ఉపాధి హామీ పథకాలపై ఆధారపడిన కార్మికులు, ఇంటర్నెట్ సస్పెన్షన్ కారణంగా ప్రభుత్వ యాప్‌లో తమ హాజరును గుర్తించలేక వేతనాలను కోల్పోయిన ఉపాధి కూలీల పరిస్థితిని ఆ నివేదిక బయటపెట్టింది. అంతేకాదు, ఇంటర్నెట్ షట్‌డౌన్ వల్ల వాస్తవిక సమాచారం తెలుసుకునే అవకాశం ప్రజలకు లేకుండా పోయింది. మణిపూర్ వెలుపల ఉన్న ప్రజలకు రాష్ట్రంలో ఏం జరుగుతుందో తెలియక తీవ్ర ఆందోళనతో ఉన్నారు. శాంతిభద్రతల సమస్యలను నివారించడంలో ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చేందుకు ఇంటర్నెట్ షట్‌డౌన్‌ను ప్రభుత్వం ఇలా నిరవధికంగా కొనసాగించడం దారుణమని పలువురు నిపుణులు పేర్కొన్నారు.

బ్రిజ్ భూషణ్ బాధితులను పరామర్శించండి

- స్మృతి ఇరానీకి రాబర్ట్ వాద్రా హితవు

న్యూఢిల్లీ : కేంద్ర మంత్రి స్మృతీ ఇరానీపై కాంగ్రెస్ నాయకులు ప్రియాంక గాంధీ భర్త రాబర్ట్ వాద్రా ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంపై ప్రతిపక్షాల కూటమి 'ఇండియా' ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై చర్చ సందర్భంగా పారిశ్రామిక వేత్త గౌతమ్ అదానీతో రాబర్ట్ వాద్రాకు సన్నిహిత సంబంధాలున్నాయంటూ అదానీతో ఆయన కలిసివున్న ఒక ఫొటోను లోక్‌సభలో స్మృతీ ఇరానీ చూపించారు. దీనిపై శనివారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ అదానీతో తనకు సన్నిహిత సంబంధాలుంటే నిరూపించాలని సవాలు విసిరారు. ఒకవైపు మణిపూర్ మండిపోతుంటే, మరోవైపు పార్లమెంట్‌లో తన గురించి వ్యతిరేకంగా ఆమె (స్మృతీ ఇరానీ) మాట్లాడటం సిగ్గుచేటు అని ఆయన పేర్కొన్నారు. 'బిజెపి ఎంపీ బ్రిజ్ భూషణ్ తమను లైంగికంగా వేధించినట్లు అనేక మంది రెజర్లు ఆరోపిస్తున్నారు. ముందు వెళ్లి వారిని పరామర్శించండి.

18న పిరమిడ్ ఐపిఒ ప్రారంభం

హైదరాబాద్ : ఇండస్ట్రీయల్ ప్యాకేజింగ్ కంపెనీ పిరమిడ్ టెక్నోప్లాస్ట్ పబ్లిక్ ఇష్యూకు రానుంది. ప్రధానంగా పాలిమర్ డ్రమ్ముల తయారీలో ఉన్నా పిరమిడ్ ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపిఒ) ఆగస్ట్ 18న ప్రారంభమై 22న ముగియనుంది. ఇష్యూ ధరల శ్రేణీని రూ.151-166గా నిర్ణయించింది. ఐపిఒ ద్వారా రూ.153 కోట్లు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

PYRAMID Technoplast Ltd. Strong · Safe · Superior

ఇందుకోసం 92.2 లక్షల ఈక్విటీ షేర్లను విక్రయించనుంది. వీటిలో 55 లక్షల షేర్లను కంపెనీ ఆఫర్ చేయ నుండగా.. 37.2 లక్షల షేర్లను ప్రమోటర్ గ్రూప్ క్రెడెన్స్ ఫైనాన్సీయల్ కన్సల్టెన్సీ ఎల్ఎల్‌పి విక్రయానికి ఉంచనుంది. రిటైల్ ఇన్వెస్టర్లు కనీసం 90 షేర్లకు(ఒక లాట్) దరఖాస్తు చేయవలసి ఉంటుంది. 2022-23 మార్చితో ముగిసిన ఏడాదిలో రూ.482 కోట్ల ఆదాయంతో.. రూ.32 కోట్ల నికర లాభాలు సాధించింది.

సెంచరీ నుంచి జెల్ లాటెక్స్ మ్యాట్రెస్ ఆవిష్కరణ

హైదరాబాద్ : ప్రముఖ పరుపుల ఉత్పత్తి కంపనీ సెంచరీ మ్యాట్రెస్ కొత్తగా హైబ్రిడ్ కలెక్షన్ జెల్ లాటెక్స్ మ్యాట్రెస్‌ను ఆవిష్కరించింది. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన పార్టనర్ కనెక్ట్ మీట్‌లో వీటిని శ్రీమలానీ గ్రూప్ సిఎండి పురుషోత్తమ్ మలానీ వీటిని ఆవిష్కరించారని ఆ సంస్థ తెలిపింది. వివిధ రకాల మందంతో 18 పరిమాణాలల్లో జెల్ లాటెక్స్ మ్యాట్రెస్‌ను పరిచయం చేసినట్లు పేర్కొంది. "తాజా ఆవిష్కరణలు మా అమూల్య కస్టమర్‌లకు అసమానమైన నిద్ర అనుభవాలను అందించడంలో మా తిరుగులేని నిబద్ధతను గుర్తు చేస్తాయి." అని పురుషోత్తమ్ పేర్కొన్నారు. వీటి ప్రారంభ ధరను రూ.19,500గా నిర్ణయించామన్నారు.

నైట్‌ఫ్రాంక్ రిపోర్ట్

హైదరాబాద్ : ప్రస్తుత ఏడాది జులైలో హైదరాబాద్‌లో 5,557 నివాసాల అమ్మకాలు జరిగాయని నైట్‌ఫ్రాంక్ ఇండియా ఓ రిపోర్ట్‌లో తెలిపింది. ఇంతక్రితం ఏడాది ఇదే నెల అమ్మకాలతో పోల్చితే 26 శాతం వృద్ధి చోటు చేసుకుందని వెల్లడించింది. వీటి విలువ రూ.2,878 కోట్లుగా ఉందని తెలిపింది. విలువ పరంగా 35 శాతం వృద్ధి నమోదయ్యిందని పేర్కొంది. హైదరాబాద్, మెడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి, సంగారెడ్డి పరిధిలోని నివాస మార్కెట్‌ను పరిగణలోకి తీసుకుని ఈ రిపోర్ట్‌ను రూపొందించింది. 1000-2000 చదరపు అడుగుల విస్తీర్ణం కలిగిన నివాసలకు డిమాండ్ కొనసాగిందని నైట్‌ఫ్రాంక్ ఇండియా సీనియర్ బ్రాంచ్ డైరెక్టర్ సామ్సన్ అర్థూర్ పేర్కొన్నారు.

సెంచరీ నుంచి జెల్ లాటెక్స్ మ్యాట్రెస్ ఆవిష్కరణ

హైదరాబాద్ : ప్రముఖ పరుపుల ఉత్పత్తి కంపనీ సెంచరీ మ్యాట్రెస్ కొత్తగా హైబ్రిడ్ కలెక్షన్ జెల్ లాటెక్స్ మ్యాట్రెస్‌ను ఆవిష్కరించింది. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన పార్టనర్ కనెక్ట్ మీట్‌లో వీటిని శ్రీమలానీ గ్రూప్ సిఎండి పురుషోత్తమ్ మలానీ వీటిని ఆవిష్కరించారని ఆ సంస్థ తెలిపింది. వివిధ రకాల మందంతో 18 పరిమాణాలల్లో జెల్ లాటెక్స్ మ్యాట్రెస్‌ను పరిచయం చేసినట్లు పేర్కొంది. "తాజా ఆవిష్కరణలు మా అమూల్య కస్టమర్‌లకు అసమానమైన నిద్ర అనుభవాలను అందించడంలో మా తిరుగులేని నిబద్ధతను గుర్తు చేస్తాయి." అని పురుషోత్తమ్ పేర్కొన్నారు.

టాటా ఇవి కార్లపై భారీ డిస్కౌంట్

న్యూఢిల్లీ : దిగ్గజ వాహన కంపెనీ టాటా మోటార్స్ ఉత్పత్తి చేస్తున్న విద్యుత్ కార్లపై భారీగా డిస్కౌంట్‌లను ప్రకటించింది. టాటా టిగోర్ ఇవి, టాటా నెక్సాన్ ఇవిలపై రూ.80వేల వరకు తగ్గింపును ఇస్తోన్నట్లు తెలిపింది. టాటా టిగోర్‌పై రూ.80 వేల రాయితీ ఆఫర్‌ను ప్రకటించింది. ఇందులో నగదు తగ్గింపు, ఎక్చేంజ్ బోనస్, కార్పొరేట్ తగ్గింపు, అదనపు వారంటీ లేదా ఉపకరణాలు ఉన్నాయి. దీని ఎక్స్‌షోరూం ధర రూ.12.49-13.75 లక్షలుగా ఉంది. నెక్సాన్ ఇవిలోని రెండు వేరియంట్‌లు అయినా ప్రైమ్, మ్యాక్స్‌పై వరుసగా రూ.61,000, రూ.56,000 డిస్కౌంట్‌ను అందిస్తుంది. ఎక్స్‌షోరూం వద్ద వీటి ధర రూ.14.49 లక్షల నుంచి రూ.17.19 లక్షలుగా ఉంది.

తయారీ రంగం డీలా

- మూడు నెలల కనిష్టానికి పారిశ్రామికోత్పత్తి
- జూన్‌లో 3.7 శాతానికి తగ్గుదల



న్యూఢిల్లీ : భారత తయారీ రంగం డీలా పడింది. ప్రస్తుత ఏడాది జూన్‌లో పారిశ్రామిక ఉత్పత్తి సూచీ (ఐఐపి) వృద్ధి 3.7 శాతానికి పడిపోయి.. మూడు నెలల కనిష్ట స్థాయి వద్ద నమోదయ్యింది. ఇంతక్రితం మాసంలో ఇది 5.3 శాతం పెరుగుదలను కనబర్చింది. 2022 జూన్‌లో ఏకంగా 12.6 శాతం వృద్ధి నమోదయ్యింది. మే ఐఐపిని 5.2 శాతం నుంచి 5.3 శాతానికి సవరిస్తూ కేంద్ర గణాంకాల శాఖ నిర్ణయం తీసుకుంది. గడిచిన జూన్‌లో తయారీ రంగం ఏకంగా 3.1 శాతానికి క్షీణించింది. ఇంతక్రితం మాసంలో ఇది 5.8 శాతం పెరిగింది. "ఏడాదికేడాదితో పోల్చితే గడిచిన జూన్ ఐఐపి 3.7 శాతనికి తగ్గి.. మూడు మాసాల కనిష్టానికి పడిపోయింది. కీలక రంగాలు రాణించలేకపోయాయి." అని ఇక్రా చీఫ్ ఎకనామిస్ట్ ఆదితి నయర్ పేర్కొన్నారు. క్రితం మేలో గనుల రంగం ఉత్పత్తి 6.4 శాతంగా ఉండగా.. జూన్‌లో 7.6 శాతానికి పెరిగింది. విద్యుత్ రంగం ఉత్పత్తి 4.2 శాతంగా పెరిగింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి జూన్‌తో ముగిసిన కాలంలో ఐఐపి 4.5 శాతానికి పరిమితమయ్యింది. గతేడాది ఇదే సమయంలో ఏకంగా 12.9 శాతం వృద్ధి నమోదయ్యింది. మొత్తం ఐఐపిలో తయారీ రంగం 77.63 శాతం వాటాను కలిగి ఉంది. అత్యంత కీలకమైన తయారీ రంగం ఉత్పత్తులకు డిమాండ్ తగ్గడంతో ఆ ప్రభావం పారిశ్రామిక ఉత్పత్తిపై పడింది. ఇటీవలి కాలంలో ప్రజల ఆదాయాలు, పొదుపు స్థాయిలు భారీగా పడిపోవడంతో ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడుతోంది. సంపదను కొద్ది మంది వద్ద పోగబడకుండా చూడటంతో పాటుగా ప్రజల కొనుగోలు శక్తి పెంచడం ద్వారానే పారిశ్రామిక రంగానికి మద్దతు లభించనుంది.